THE BOOK WAS DRENCHED

UNIVERSAL
LIBRARY
OU_204743
UNIVERSAL
LIBRARY

OUP-43-30-1-71—5,000

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. 82/V46V Accession No. 11002

Author

Title [illegible]

This book should be returned on or before the date last marked below.

ఉత్తరరామ చరిత నాటకము

వేదము వేంకటరాయ శాస్త్రిచే

భవభూతి నాటకమునుబడి

ఆంధ్రమున రచితము,

ప్రథమ ముద్రణము.

చెన్నపురి:

[illegible] ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె.

1920.

దీని వెల రు. 1-0 0. *All Rights Reserved.*

విజ్ఞప్తి

ఈచిన్ని పొత్తమును నేను భవభూతికృతిమైన యుత్తరరామచరిత నాటకమున కనువాదముగా రచించియుంటినని సన్మిత్రులును కావలి వాస్తవ్యులు నైన శ్రీయుత దొడ్లా వెంకటరామరెడ్డిగారి వలన విని తత్ప్రియ బాంధవులు కావ్యనాటకాలంకారాది సాహిత్యరసజ్ఞులు నెల్లూరు జిల్లాలోని యల్లూరుగ్రామ న్యాయాధికారులు "నివేశః శైలానాం తదిద మితి బుద్ధిం ద్రఢయతి" అని వర్ణనీయములగు కుటుంబములలో సన్నుతములు విద్వద్భోగ్య భాగధేయులు

శ్రీయుత పొణకా పేరారెడ్డిగారు

ఏతత్ప్రకటనకు వలయు సర్వధనంబును నాకొసంగి మదీయ గ్రంథకరణారంభమును సఫలీకరించినారు.

నేను దీనికి తొలుత ఉపోద్ఘాతము వ్రాయ సుద్యమించియుంటిని. దానిని వారిప్రేరణచేత పిమ్మట వ్రాసెదను. అత్యంతకృతజ్ఞుడనై నాయందు ఎప్పటికిని నిజసంపూర్ణకటాక్షముం జూపుచుందురు గాక యని లక్ష్మీనృసింహస్వాములను వేడుచున్నాను.

మదరాసు,
15-6-20.

వేదము వేంకటరాయశాస్త్రి.

ఉపోద్ఘాతము

భవభూతి.

అతని గ్రంథములు.

1 ఈకవి రచించినవి మూఁడు రూపకములు - మాలతీమాధవము, మహావీరచరిత్రము, ఉత్తరరామచరిత్రము ననునవి ప్రసిద్ధములై యున్నవి. కావ్యసంగ్రహములో గుణరత్న మని కతిపయశ్లోకముల నీతిప్రబంధ మొకటి ఏతద్రచితముగా కనఁబడు చున్నది.[1] ఈగ్రంథములలో లేనివి కొన్నిశ్లోకములు ఈయనవిగా ఇతరవిద్వత్సంకలిత గ్రంథములలో ధృతములై యున్నవి. ఉదా.—

"నిరవద్యాని పద్యాని యద్యనాథస్య కా క్షతిః?
భిక్షుణా కక్షనిక్షిప్తః కి మిక్షు ర్నీరసో భవేత్?" — శార్ఙ్గధరసంహిత.

"అలిపటలై రనుయాతాం । సహృదయహృదయజ్వరం విలుంపన్తీమ్
మృగమదపరిమళలహరీం । సమీర కిం పామరేషు రే కిరసి?" రసికజీవనము.

"కిం చన్ద్రమాః ప్రత్యుపకారలిప్సయా
కరోతి గోభిః కుముదావబోధనమ్?
స్వభావ ఏవోన్నతచేతసాం సతాం,
పరోపకారవ్యసనం హి జీవితమ్."— — రసికజీవనము.

ఇందువలన నివి చాటుమాత్రములో కాక ఈయన రచించిన గ్రంథములు ఇంక నేవేని కలవో యని సంశయము పొడముచున్నది.

ఈతని జీవితవృత్తాంతములు.

ఈతనియాభిజాత్యాది వృత్తాంతములు పైరూపకములవలన కొంచెము తెలియు చున్నవి:— "దక్షిణాపథమందు విదర్భదేశంబున పద్మపురమునందు ఉదుంబరు లను తెగ బ్రాహ్మణులు చరణగురువులు పంక్తిపావనులు ధృతవ్రతులు సోమపీథులు కలరు. భవభూతి ఆతెగవాఁడు, కాశ్యపగోత్రుఁడు, కృష్ణయజుశ్శాఖాధ్యాయి, మహాకవి యను పేరి వాజపేయయాజికి అయిదవ తరమువాఁడు, భట్టగోపాలుని మనుమఁడు, జాతూ(జతు)కర్ణీ నీలకంఠుల పుత్త్రుఁడు, భట్టశ్రీకంఠుఁ డను పేరివాఁడు, భవభూతి యని వ్యవహృతుఁడు.)

విదర్భదేశ మనఁగా ఇప్పటి బిరారు (Berars) దేశమనియు, ఇప్పటికిని నాగపూరుసీమలో చాందా (లేక చంద్రపురము) అను నగరము సమీపమున ఉదుంబరులు నివసించిన నాఁటి ప్రాంతమున మహారాష్ట్రులు (దేశస్థులు) తైత్తిరీయ బ్రాహ్మణులున్నారనియు, భండార్కర పండితులు మాలతీమాధవ పీఠికయందు వ్రాసియున్నారు. అన్నింటిఁబట్టి చూడఁగా, భవభూతి మహారాష్ట్రుఁడో ఆంధ్రుఁడో, అందును వెలనాటివాఁడో తెలగాణ్యుఁడో యని సందేహము కలుగుచున్నది.

ఈతని రూపకముల ప్రస్తావనలలో సూత్రధారుఁడు కాలప్రియనాథుని యాత్రోత్సవమున తాను ఆరూపకమును ఆడించినట్లు వచించుచున్నాఁడు. ఆ దేవుని క్షేత్రమైన యూరనఁగ నేదో యిప్పటికి నిరూపితము కాలేదు. కాలప్రియనాథుఁడనఁగా మహాకాళక్షేత్రవాసి యగు శంభుఁడని త్రిపురారిటీక. వీరరాఘవాచార్య టీకలో "కాలప్రియానాథస్య" అని పాఠంబును, కాలప్రియ యను పేరి యంబికకు పతి యని వివరణంబును, గన్పట్టుచున్నది. మహాకాళక్షేత్ర మనఁగా ఉజ్జయిని, అవన్తిపురియే యుజ్జయినీ పట్టణము, ప్రసిద్ధమయిన మహాకాళనామమున ప్రకాశించు చుండెను. కావున సూత్రధారుఁడు ఆరూపకముల నాడించిన నగరము ఉజ్జయిని కాదని యూహించుటకవకాశమున్నది. మఱి భవభూతి కన్యాకుబ్జరాజసభ నలంకరించినవాఁడు గావున, కన్యాకుబ్జమందు కాలప్రియనాథాలయము ఉండెనేని సత్యమును కనుఁగొనవలెను.

ఈతనికి కన్యాకుబ్జరాజు యశోవర్మ —

"తపస్వీ కాం గతోఽవస్థామితి స్మేరాననామివ
గిరిజాయాః స్తనౌ వన్దే భవభూతిసితాననౌ." ,

అను నీతఁడు రచించిన శ్లోకమును మెచ్చి "భవభూతి" యను వ్యవహారనామము నొసంగి నట్లు ఐతిహ్యమని వీరరాఘవటీకలో నున్నది.

భవభూతికాలము.

ఈతని కాలమును చారిత్రాన్వేషులు కొంచెము హెచ్చుతగ్గుగా నిర్ణయించి యున్నారు. కాశ్మీరరాజుల చరిత్ర యగు రాజతరంగిణియందు—

"కవిర్వాక్పతిరాజశ్రీ భవభూత్యాదిసేవితః
జితో యయౌ యశోవర్మా తద్గుణస్తుతివన్దితామ్."

"సోఽభూత్తస్యం యశోవర్మ లలితాదిత్యయో గతి
విశేషోఽభూద్దశః దనఘ్నత్వం నిప నృపోః."

అనునిత్యాదిగ్రంథములవలన కాశ్మీరరాజు లలితాదిత్యునిచే యశోవర్మను జయింపఁబడెనని తెలియవచ్చుచున్నది. ఆజయము క్రీ. శ. 710-వ సంవత్సరమునకు కొంచెము ముందు జరిగినట్లు ఆగ్రంథములవలననే యేర్పడుచున్నది. కావున భవభూతి అప్పటివాఁడని తలంచుట యొప్పును. 7-వ శతాబ్దివాఁడగు బాణుఁడు హర్షచరిత్రపీఠికయందు పలువుర మహాకవులం బ్రస్తావించి భవభూతిని ప్రస్తావింపమియు, 8-వ శతాబ్దివాఁడగు వామనుఁడు తన కావ్యాలంకారసూత్రవృత్తియందు భవభూతినాటకమునుండి శ్లోకములను దాహరించుటయు, పైనిర్ణీతభవభూతికాలమునకు అనుకూలమే.

శంకరపాండురంగపండితులు ఎమ్. ఏ. గారు సంపాదించిన మాలతీమాధవ (లిఖిత) పుస్తకములో, భవభూతి కుమారిలభట్టశిష్యుఁడనియు, ఉంబేకాచార్యుఁడను నామాంతరముం బొందియుండెననియు, కొన్ని సంకేతములుగూడను గ్రంథములు ఉన్నవని తెలిపియున్నారు. ఈసంబంధము నేరుట నాటకత్రయముచే నానంతరము కానేరదు. కానిచో అందు ఏతద్గురుప్రస్తావము లేకపోవుటచే,

"గద్యైః స్తుతాం న నమ కో గుణైః ప్రఖ్యాపితో భవేత్
యథార్థనామా భగవాన్ యస్య జ్ఞాననిధిర్గురుః"

అని బాలవిప్రప్రస్తావనముండుటయు, సంగతమగును. ఈయన కుమారిలభట్టశిష్యుఁడయెని, ఆయనతో శ్రీశంకరాచార్యులవారు వాదము సేయ వచ్చుటయు నిజమయెని, ఈయన శంకరునకు కాలికుఁడగును. అందువలన శంకరమతము అప్పుడప్పుడే తలయెత్తుచున్నకతంబునను, ఇంకను సుస్థిరముగా నగుటను, బౌద్ధపరివ్రాజికను అత్యంతోత్కృష్టస్థానంబునఁ దెచ్చు ప్రకరణమును (మాలతీమాధవమును) ఈతఁడు రచించుట సంగతమగును.

అతని విద్యావిశేషములు.

భవభూతి తాను పదవాక్యప్రమాణాభిజ్ఞుఁడనియు,

"యద్వేదాధ్యయనం, తథోపనిషదాం సాంఖ్యస్య యోగస్య చ
జ్ఞానం, తత్కథనేన కిం న హి తతః కశ్చిద్గుణో నాటకే;
యత్ప్రౌఢత్వముదారతా చ వచసాం, యచ్చార్థతో గౌరవమ్,
తచ్చేదస్తి తతస్తదేవ గమకం పాండిత్యవైదగ్ధ్యయోః".

అని తాను వేద వేదాంత సాంఖ్య యోగ పారగుఁడనియుం, దెలుపుకొన్నాఁడు.

ఈయన నీతివిద్యావిశారదుఁడు; అందులకు మాలతియందలి కామందకియు తన్నామమును సైతమును, మహావీరచరిత్రయందలి మాల్యవన్మంత్రియు నిదర్శనములు. నీతివిద్యారహస్యమును భవభూతి యిట్లు వాక్రుచ్చినాఁడు.—

"బహిః స్సర్వాకారప్రగుణరమణీయం వ్యవహరన్,
పరాభ్యూహస్థానా న్యపి లఘుతరాణి స్థగయతి;
జనం విద్వా నేకః స్సకల మతిసంధాయ కపటైః,
తటస్థః, స్వా నర్థాన్ ఘటయతి చ మౌనం చ భజతే."

ఇందులకు భూరివసువును లక్ష్యముగా నిబంధించినాఁడు. మఱియు.—

"శాస్త్రేషు నిష్ఠా, సహజశ్చ బోధః। ప్రాగల్భ్య, మభ్యస్తగుణా చ వాణీ,
కాలానురోధః, ప్రతిభానవత్త్వమ్। ఏతే గుణాః కామదుఘాః క్రియాసు."

అని కార్యసాధకగుణములం జెప్పినాఁడు. అందులకు కామందకియే లక్ష్యము. ఈతని యోగసాంఖ్యవిద్యా ప్రాగల్భ్యమును "మమ హి సంప్రతి......" అను మాధవ వాక్యంబును (మాలతి 5 అం.), "అయి వత్స, కి మనయా......" అను వసిష్ఠవాక్యంబును (మహావీర. 3 అం.), సూచించుచున్నవి. శ్రౌతస్మార్తాగ్నినివేశమును "కః కోఽత్ర భోః ..ఆఙ్గిరసః" అను (మ. వీ.) వాక్యము తెలుపుచున్నది.

"షడధికదశనాడీచక్రమధ్యస్థితాత్మా
హృది వినిహితరూపః సిద్ధిద స్తద్విదాం యః
అవిచలితమనోభి స్సాధకై ర్మృగ్యమాణః
స జయతి పరిణద్ధః శక్తిభి శ్శక్తినాథః."

"విష్వగ్వృత్తి ర్జటానాం ప్రచలతి నిబిడస్కన్ధనద్ధోఽపి భారః,
సంసక్తకర్ణాగర్భం పటు ఘటతి కృతావృత్తి ఖట్వాఙ్గఘణ్టా,
ఊర్ధ్వం ధూనోతి వాయు ర్వివృతశవశిరః శ్రేణిరన్ధ్రేషు గుఞ్జన్
ఉత్తాలః కిఙ్కిణీనా మనవరతరణత్కారహేతుః పతాకామ్."

ఇత్యాదివర్ణనలును, మహామాంసవిక్రయంబును, ఏతదీయ కాపాలికాద్యాగమజ్ఞానమును వెల్లడించుచున్నవి.

(ఉ. రా. చరితములోని వివర్తశబ్దప్రయోగములచే నితని వేదాంతశాస్త్రజ్ఞానము గోచరించుచున్న దని కొందఱు తలంచిరి.)

భవభూతి క్షత్త్రియ బ్రహ్మచారి వర్ణనలో పైప్పలదండమును చెప్పినాఁడు. మనువు—

"బ్రాహ్మణో బైల్వపాలాశౌ, క్షత్త్రియో వటఖాదిరౌ,
పైలవౌదుమ్బరౌ వైశ్యో, దణ్డా నర్హన్తి ధర్మతః."

అని క్షత్త్రియునికి వటఖాదిరములం జెప్పినాఁడు. అట్లుండ, ఈకవి యిట పైప్పలమును (రావిని) చెప్పుట యెట్లు? అన్నచో, "కృతే తు మానవా ధర్మా, స్త్రేతాయాం గౌతమాః స్మృతాః" అను స్మృతిప్రమాణమువలన త్రేతాయుగము

వారైన శ్రీరామాదులకు గౌతమధర్మములను చెప్పవలయును. గౌతములవారు "బైల్వ పాలాశౌ బ్రాహ్మణస్య దణ్డౌ, ఆశ్వత్థ పైలవౌ శేషే." అని క్షత్త్రియునికి రావి కోలం జెప్పినారు. ఈసూక్ష్మభేదమును మెలఁకువతో నెలకొలిపినందున ఈతనికి ధర్మశాస్త్రమున గలనిష్ఠ స్పష్టపడుచున్నది.

ఇతని కవనప్రశస్తి.

(భోజమహారాజు సరస్వతీకంఠాభరణమందును, ధనికుఁడు దశరూపకావలోకమందును, క్షేమేంద్రుఁడు ఔచిత్యచర్చయందును, హేమచంద్రుఁడు కావ్యానుశాసనమందును, వామనుఁడు కావ్యాలంకారసూత్రవృత్తియందును, మమ్మటుఁడు కావ్యప్రకాశమందును, ఇతని నాటకములనుండి బహుళముగా శ్లోకముల నుదాహరించుటచే నితనియందు వారికిం గలబహూకృతి తెలియుచున్నది.)

ఇతరకవులును ఈయనను శ్లాఘించినవిధముం గనవచ్చును:—

"సుకవిద్వితయం జానే నిఖిలేఽపి మహీతలే—
భవభూతిశ్శుకశ్చాయం వాల్మీకిస్తు తృతీయకః." భోజప్రబంధ కాళిదాసోక్తి.

"అహో! మే సౌభాగ్యం! మమ చ భవభూతేశ్చ భణితీ
తులాయామారోప్య ప్రతిఫలతి తస్యాం లఘిమని,
గిరాం దేవీ సద్యః శ్రుతికలితకల్హారకలికా
మధూళీమాధుర్యం క్షిపతి పరపూర్త్యై భగవతీ."   సా. ప్ర. కాళిదాసు.

గా. భవభూతిజలధినిర్గత కావ్యామృతరసకణా ఇవ స్ఫురన్తి
యస్య విశేషా అద్యాపి వికటేషు కథానిబన్ధేషు.

అని భవభూతిశిష్య వాక్పతిరాజ కృత గౌడవధ మహాకావ్యము.

"బభూవ వల్మీకభవః పురా కవిః, । తతః ప్రపేదే భువి భర్తృమేణ్ఠతామ్,
స్థితః పునర్యో భవభూతిరేఖయా, । స వర్తతే సంప్రతి రాజశేఖరః."
— రాజశే.

"ప్రాచేతసేన యా సీతా పాలితా భవభూతినా
సగర్భేవ కృతా వాణీ సైవాద్య కవిమానిభిః."   నీలకణ్ఠదీక్షితుఁడు.

"భవభూతికవే ర్వాచః స్వదన్తే రసరఞ్జితాః
సుమనోభ్యః సుధాస్యన్ది బన్ధమాధుర్యబన్ధురాః."

"భవభూతి మనాదృత్య నిర్వాణమతినా మయా
మురారి పదచిన్తాయా మిద మాధీయతే మనః."

(భవభూతిని వదిలి, బాణుని ముగించి మురారిం దొడంగితి నని భా.)

"రత్నావళీపూర్వక మన్యదాస్తాం । అసీమభోగస్య వచోమయస్య,
పయోధరస్యేవ హిమాద్రిజాయాః । పరం విభూషా భవభూతిరేఖా."

పై నాటకముల రచనాక్రమ మేమి?

నిర్దేశ క్రమమే రచనాక్రమ మని తోఁచుచున్నది. ప్రాజ్ఞు లౌకరు వీరచరిత మొదటి దనియు మాలతి రెండవ దనియు, తలంచిరి. వీరచరితను లోకులు మెచ్చ నందున ఆకోఅంతను మాలతిలో—

"యే నామ కేచి దిహ నః ప్రథయ న్త్యవజ్ఞాం,
జానన్తి తే కిమపి, తాన్ ప్రతి నైష యత్నః;
ఉత్పత్స్యతే౽స్తి మమ కో౽పి సమానధర్మా,
కాలో హ్యయం నిరవధి, ర్విపులా చ పృథ్వీ."

అను శ్లోకముచేఁ దెలుపుకొన్నాఁ డనియు ఉపపత్తి చెప్పిరి. నా మత మది కాదు. ఈకవికి రూపకోచితపాత్రరచనా శక్తి మాలతిలో కుదురుపడలేదు. అది వీరచరితములో కుదురుకొన్నది. ఇందులకు మాలతీతృతీయ సప్తమాంకములలో లవంగికామదయంతికలు కావించిన ద్రాఘిష్ఠోపన్యాసములే చాలిననిదర్శనములు. ఇట్టి నిడుద పాత్ర్యములు కడ నెంటను లేవు. ఇది గాక మాలతిలో కవి తన పెద్దల యుత్కర్షను తన విద్యావిశేషములను విస్తరించి చెప్పినాఁడు. మాలతీమాధవ ప్రకరణసౌభాగ్యమును గూడ వర్ణించినాఁడు. కావున, మాలతీమాధవమే యాతని తొలినాటకము. నతి యాకోఅంతపలుకు లేల యన?—అవి యుద్ధతోక్తులే గాని, కోఅంతపలుకులు గావు, అని సర్వజ్ఞసింగమనాయనివారి వాక్కు.—"పరాపవాదాత్మోత్కర్షోపాధి రుద్ధత ఉచ్యతే । యథా మాలతీమాధవే 'యేనామ' । అత్ర 'జానన్తి తే కిమ' పీతి, పరాపవాదాత్ 'సముత్కో౽పిసమానధర్మ' ఇత్యాత్మోత్కర్షకథనాచ్చ భవభూతే రుద్ధతత్వమ్." ఇట్లు గాఁదలఁచుచేని, ఈయన మాలతికిముందు కొన్ని చిల్లరకవనము లేమేని చేసియుండి వానిని లోకులు మెచ్చనందులకై యావాక్యముం బల్కియుండవచ్చును. మాలతిచేతఁ గూడ స్ఫుటముగా నెల్లరను మెప్పింపలేక, శృంగారమున తనకు ప్రజ్ఞ చాల దని యెఱుఁగుకొన్నవాఁడై, ఆరసమును మానుకొని, చాలమి గ్రమ్ముకొనుటకై వీరాద్భుతప్రియతోపన్యాస పూర్వకముగా వీరచరితముం దొడంగినాఁడు—

"తే వేద ముద్ధృతజగత్త్రయమన్యుమూల । మస్తోకవీర మురుసాహస మద్భుతం చ
వీరాద్భుతప్రియతయా రఘునన్దనస్య । ధర్మద్రుహాం దమయితుశ్చరితం నిబద్ధమ్."

లోకులు వీరచరితమును గూడ ఎక్కువగా మెచ్చుకొనలేదు. ఆన్యూనతను 'యథా స్త్రీణాం తథా వాచాం సాధుత్వే దుర్జనో జనః." అని ఉ. రా. చ. లో

సూచించినాఁడు. అయినను ఆదినుండి తనసారమందు తనకుం గలవిశ్వాసము క్రమ క్రమముగా ప్రదిష్ఠమైనందున ఉ. రా. చ. తుదిని—

"తా మేతాం పరిభావయ న్త్వభినయై ర్విన్యస్తరూపాం బుధాః
శబ్దబ్రహ్మవిదః కవేః పరిణతప్రజ్ఞస్య వాణీ మిమామ్."

అని తనవాక్కునే సూచించినాఁడు.

భవభూతి ప్రతిభాదికము.

[చదివినవిద్య యెట్లు ప్రశస్తమై యుండెనో, ఈయన పర్వతారణ్య నదీతత్సంగమ జనపద జన వృత్తాదికమును ప్రత్యక్షముగా పరిశీలించికొన్నాఁడో యనునట్లు పరికించినాఁడు. వర్ణనచే వర్ణ్యమును ప్రత్యక్షకల్పముం జేయఁగలఁడు.

ఏనుఁగులు దురదచే వృక్షగ్రంథులకు గండగ్రంథుల నొరసికొని గోదావరి లోనికి పుష్పవృష్టిం గురియించుట; ఎండకు డస్సి యడవికోళ్లు చెట్లపై పరుండి కూయుచుండుట; నదీసంగమములలో ఒకయేటియలలు సెలయేటి యలలపైకి లేచి, అమ్ముపోటు లాడి పొరలి యుఱుకుట; అటవీగహ్వరములలోని సింహముల గర్జనలకును, పులుల గాండ్రు గాండ్రు ధ్వనులకును, గుహలలోని యెలుఁగుబంట్ల యంబాకృతములకును, అడవి యెల్లను దిక్కు లెల్లను శ్రోతలకు ఒడలు గగురు పొడుచునట్లు మాఱు సెలంగుట; ఎక్కడనో పాతాళమున ఇంచుక జలము మెఱయుచున్న లోయలలోని పణఁదోల నడిచు నదేయులు; దప్పికిం దూలిన తొండలు అజగరముల చెమటగారాడికలను త్రాగుట— ఇట్టివర్ణనలచేత నుత్తరదేశ నగరికి నీనుల కొంగ్రాఘుం జూపుచున్నాఁడు.

కరియును కరేణువును నతికి తొండములతో కంజాతోత్సుంబోతె, నీటిసోనను బ [illegible] నంగోత, [illegible] లుదుటు, [illegible] బట్టుట; [illegible] తనకు [illegible] సీటిని తనపుక్కిటినుండి దానికి పుక్కిటను బట్టుట;— ఇట్టి యనేక వర్ణనలచేతను ఈకవి రసికహృదయములను వశీకరించుచున్నాఁడు.

ఆకాశసంచారి [illegible] కన్యాబలిదాత్య కపాలిక, చాముండాపూజా, మహామాంస విక్రయ [illegible] దృశ్యాదృశ్య ఘూర్ణిత ప్రేత పిశాచ వృత్తి, శ్మశాన వైచిత్రీయా మాంధకారవిజృంభణ వర్ణనలచే ద్రష్టృ శ్రోతృ పఠితృ జనముల చిత్తములకు పుచ్చుచల్లినవాఁడు.

[సాత్త్వికవ్యభిచారాది భావములయొక్క సూక్ష్మసూక్ష్మతర భేదములను తత్సంసృష్టి సంకరములను వర్ణించుటయందు ఈయన కవిలోకైకవిభుఁడుగా నున్నాఁడు. ఈ విషయములో ఇతరకవులు ఈయనకు సాటిగాఁ జాలరైరి.]

ఈయన తాను వశ్యవాక్కని చెప్పుకొన్నాఁడు. వశ్యవాక్కుఁడని మనము చెప్పవలయును. మురారి శ్రీహర్షాదులు కొందఱు తప్ప ఇతరకవులు కాళిదాసుమార్గమున నడుగిడ లేక ప్రాయికముగా ఈయనకవనమును ఒరవడిగాఁ గొని యల్లియు, ఈప్రజ్ఞ లేమిని ఈవాక్కును రామిని, భగ్నప్రాయులైనారు. ఈయనకు భాషయు బంధమును రీతియు వృత్తియు అన్నియు వర్ణ్య భావ దశా విశేషానుగుణముగా మాఱుచునే ఉండును. వాగుత్కర్ష ఉ. రా. చ. లో పరమావధిం బొందినది. బుడుతల గుఱ్ఱంపువర్ణనము, కొంటెవటుని హేళనోక్తి, కుపితజనక కఠోరోక్తి, శాంతజనక క్షమోక్తి, అరుంధతమ్మ వేదకల్పోక్తి, బాలయోధుల వీరవాదములు, ఇత్యాదులు నిదర్శనములు. అక్షరమును బంధంబును అర్థానుగుణముగ సంగులకు లవచంద్రకేతుల యుద్ధోద్యమవచనము. ఒక యుదాహరణము:—

"జ్యాజిహ్వయా వలయితోత్కటకోటిదంష్ట్ర
ముద్గారి ఘోర ఘన ఘర్ఘర ఘోష మేతత్
గ్రాస ప్రసక్త హస దన్తక వక్త్రయన్త్ర
జృమ్భా విడమ్బి వికటోదర మస్తు చాపమ్."

ఈతని తాటకావర్ణనముపై ఈసు రేఁగి, మురారి రాజశేఖరాదులు పోటికి అల్లిన తాటకావర్ణనపద్యములను వారినాటకముల యందుం గనవచ్చును; మఱియు విమర్శ వినోదమందేని కననగును. కావ్యాదర్శదండి పదలాలిత్యాధిదైవతము. ఆ లాలిత్యమునందే అతఁడు జనించినవాఁడు గాని, అతనినుండి లాలిత్యము జనింపలేదు. భవభూతియు కాళిదాసును అర్థముబడి లలితపదములం బ్రయోగించినవారేగాని, లాలిత్యార్థమై తద్గుణోజ్జ్వల పదాన్వేషణముం గావించినవారు గారు. ఈకిటుకుం గనిపట్టి పాలేటిదరి యుద్దండకవి (కాళిదాసమార్గమునుం దలపెట్టలేక) మాలతిని మించువాఁడై మల్లికం దొడంగెను. ఇంచుక తారతమ్యప్రదర్శనము:—ఇతఁడు మల్లికలో ప్రాయికముగా భవభూతిపద్యములకు పోటిగా పద్యము లల్లినాఁడు. మల్లిక కథ మాలతికథకు ప్రతిబింబ మనందగును. మాలతిలోని "చూడాపీడకపాలే" త్యాది బాంగిగతపద్యమునకు ఉద్వేజకప్రాయమునకు పోటిగా తనరూపకములో "చూడాశితకరే"త్యాది పద్యమును అల్లినాఁడు. వానిని మఱియు విమర్శ వినోదమందేని ఆరూపకములయందేని కనవచ్చును. భవభూతిపద్యములో భక్తిపారవశ్యంబును ఉద్దండకవి పద్యములో వరదానంబును అగపడుచున్నవి. "సంతాపం శమయాన్తు" అను చతుర్థపాదముం జదువుచున్నప్పుడు సంతాపము శమించుచున్నట్లే తోఁచెడిని.

భవభూతికన్న కాళిదాసు వ్యంగ్యప్రధానుఁడు, కాళిదాసుకన్న భవభూతి వాచ్యప్రధానుఁడు. కుమారసంభవమున రతివిలాపమున—

"తమవేక్ష్య రురోద సా భృశం । స్తనసంబాధ మురో జఘాన చ
స్వజనస్య హి దుఃఖ మగ్రతో । వివృతద్వార మివోపజాయతే."

ఇందలి యుత్తరార్ధమునకు ఉ. రా. చరిత్రములో—

"సంతానవాహీ న్యపి మానుషాణాం । దుఃఖాని సద్బంధు వియోగజాని
దృష్టే జనే ప్రేయసి దుస్సహాని । స్రోతస్సహస్రైరివ సంప్లవన్తే."

"దుస్సహత్వము" ఇందు కంఠోక్తము, అందు ఉపమానముచే సూచితము.

భవభూతికృతనాటకములను వ్యాఖ్యాతలకన్న అనుకర్తలే చక్కగా గ్రహించినారు. మాలతిని త్రిపురారి నాన్యదేవ జగద్ధరులకన్న ఉద్దండకవియు, మహావీరచరితమును వీరరాఘవమనీషికన్న మురారియును చక్కగా గ్రహించినారు. ఇందులకు నిదర్శనము 'కపోల మసృక్రమాని" "అపితాటకారిః" అనువానిపై మదీయ విమర్శవినోదభాగమునం గనవచ్చును. పరశురామాభియోగమును వీరచరితమందుండుం గని బాలరామాయణానర్ఘరాఘవ ప్రసన్నరాఘవాదులందు తత్కర్తలు నిబంధించుకొనిరి.

ఇతనియొరవడి దొరకిన తర్వాత పూర్వరామచరితము నధికరించి పలువురు పలువగల రామనాటకములను రచించినారు. అందు గొన్ని — 1. బాలరామాయణము, 2. అనర్ఘరాఘవము, 3. ప్రసన్నరాఘవము, 4. ఉదాత్తరాఘవము, 5. మహానాటకము, 6. జానకీపరిణయము, 7. ఉన్మత్తరాఘవ ప్రేక్షణికము, 8. అద్భుత దర్పణము ఇత్యాదులు. వీరందఱును వశ్యవాక్కులే. ఇందఱిలోను అనర్ఘరాఘవకారుఁడు మురారి పాండిత్యపరమోచ్చపదంబున దీపించుచున్నాఁడు. పరశురామాభియోగములో భవభూతిని మించినాఁడు. కవులు పూర్వరామచరితము నిట్లు సాధించిరి గాని, ఉత్తరరామచరితములోని లోకాతీత సంవిధాన కల్పనం గని భవభూతిప్రతిభ కాశ్చర్యపడి, ఆమార్గము తమ కసాధ్య మని యెఱింగి అందుం బద మిడరైరి. జయదేవుఁడు ప్రసన్నరాఘవములో ఉ. రా. చ. మార్గమున నదీదేవతలను రంగమునకుం దెచ్చినాఁడు.

భవభూతి ప్రతిభోజ్జ్వలుఁడు గావున వలసినప్పుడు అపూర్వోపమానములం గల్పించుకొనును. ఉదా.—

"బాష్పాంభసా మృగదృశో విమలః కపోలః
ప్రక్షాళ్యతే; సపది రాజత ఏవ యస్మిన్
గణ్డూషపేయ మివ కాన్త్యమృతం పిపాసు
రిన్దు ర్నివేశితమయూఖ మృణాళదణ్డః." మాలతి.

"ప్రకిరతి శకృత్పిణ్డకా నామ్రమాత్రాన్. ["ఆమ్రమాత్రములుగా దించుక శకృత్పిండముల్." 59 (24). గుజ్జమును వటువులు వర్ణించుట- ఉ. రా. చ.]

"దళయతి పరిణమత్ప్రేఙ్ఖత్తాళీఫలపాణ్డు
స్తిమితనికర ముగ్ధస్నిగ్ధవక్ప్రాక్పరికోశః." మాలతి.

ఈతాటియాకే పిమ్మట అల్లసాని పెద్దనగారి దంతపుదువ్వెన యైనది.

"అభినవకరిదన్తచ్ఛేదకాన్తః కపోలః."—మాలతీవర్ణన.

మఱి యీకవి యుమాలోకామృత నిర్ఝరిణి యను మేఘసందేశంపు ఫక్కిక ననుసరించి మాలతి 9-వ యంకములో మూఁడు శ్లోకము లల్లినాఁడు.— "కచ్చిత్సౌమ్య" (25), "దైవాత్పశ్యేః" (26), "భవద్భిస్సరోహ్వాఙ్గ"(29).

భవభూతి నాటకముల విమర్శ.

ఈయుపోద్ఘాతమున ఉ. రా. చరిత్రమే ప్రధానమయినను, కడమ రెంటిం గూర్చి అల్లుకొనుచున్న కొన్ని పొరఁబాట్లను తొలఁగించుటకై వానిం గూడ నిట పరామర్శింపవలసి యున్నది.

మాలతీమాధవ కథ.

ఇది పద్మావతిలో జరిగినది. కామందకి యను బౌద్ధపరివ్రాజిక యొద్ద కుండినపురమువాఁడు దేవరాతుఁడును పద్మావతీపురమువాఁడు భూరివసువును విద్య నేర్చుచుండిరి. ఆ దినములలో ఆ యిద్దఱును కామందకీశిష్యాసమక్షమున "మనము తప్పక ఒకరితో నొకరము వియ్య మందవలయును," అని ప్రతిజ్ఞ చేసికొనిరి. ఇరువురును తమతమ తావుల మంత్రులైరి. దేవరాతునికి మాధవుఁ డను కుమారుఁడును, భూరివసువునకు మాలతి యను కూఁతురును, కలిగిరి. వీరికి యుక్తవయస్సు వచ్చినంత మాధవుఁడు ఆన్వీక్షికీవిద్య నేర్చుకొనుటకు పద్మావతికి వచ్చెను. కామందకియు ఈనగరముననే ఉండెను. పద్మావతీరాజు తన నర్మసచివుఁ డగు నందనునికి మాలతి నిమ్మని భూరివసువును అడిగెను. దానికి ఇష్టపడక భూరివసువు మాధవుని తెలిసికొన్నవాఁడై మాలతికిని మాధవునికిని చౌర్యవివాహము జరుపుమని కామందకిని కోరెను. నాయికానాయకులు మదనోద్యానములో ఒండొరులం గాంచి కాముబారిం బడుదురు. మాలతికి చేటి లవంగిక యను వేశ్య, మాధవునకి చెలికాఁడు మకరందుఁడు, అనుచరుఁడు కలహంసకుఁడు. నందనుని చెల్లెలు మదయంతిక మాలతికి సహపాంసుక్రీడ మొదలుకొని చెలికత్తె. మాధవుఁడు గ్రుచ్చిన పొగడదండను లవంగిక కొనిపోయి మాలతి కిచ్చును. మాలతి నిరంతరము దానిం దాల్చియే యుండును. మాలతి చిత్రఫలకమున మాధవుని ప్రతిమను వ్రాయును. అది లవంగిక మూలముగా

కలహంసుని చేతిమీఁదుగా మాధవునికిం జేరును. మాధవుఁడు దానియందు తన ప్రతిమప్రక్కను మాలతిప్రతిమను వ్రాయును. అనంతరము ఆచిత్రఫలకము మరల మాలతిచేతికిం బోవును. ఇట్లుండ, పెద్దపులి యొకటి మఠమునుండి విడఁబడి మదయంతిపైకి వచ్చును. మకరందుఁడు ఆమెను ఆపులి కొత్తుకొనిపోయి కాపాడును. ఆసందర్భమున నాయిరువురకు కన్యావ్యామోహము జనించి వర్ధిల్లును. ఇట్లుండ, మాలతిని నందనున కిచ్చునట్లుగా భూరివసువు నిశ్చితార్థముం గావించును. అందలి గుట్టెఱుఁగక మాలతీమాధవులు నెగులొందుచుందురు. మాధవుఁడు తనయభీష్టమును సాధించుటకు మార్గాంతరములేమిం గని ఆరాత్రి శ్మశానమున మహామాంసవిక్రయముం దొడంగును. ఆరాత్రియే అఘోరఘంటుఁ డను కాపాలికుఁడు మాలతిని మేడయందు నిద్రించుచున్న దానిని తనశిష్య యగు కపాలకుండలచే తెప్పించి శ్మశాన మందలి కరాళాయతనములో కరాళాదేవికి బలి వేయం గడంగును. మెడ గొట్టం గత్తి యెత్తి అఘోరఘంటుఁడు ఇష్టవస్తుస్మరణము చేసికొమ్మని మాలతిని హెచ్చరింపఁగా, "హా! మాధవా, నే నిదె పరలోకమున కేఁగుచున్నాను. నన్ను నీవు మఱవకుము. అమరకర్తులు స్మరించుచున్నజనము మృతము కాదు గదా." అని మాలతి మాధవుం గూర్చి మొఱ యిడెను. ఆమొఱయి మాధవుఁడు విని గుడిలో చొరఁబడి అఘోరఘంటుని అమ్మవారికి బలిం గావించి మాలతిని రక్షించెను. పిమ్మట మాలతి కులాంగనాచారము ప్రకారము పెండ్లికి ముందు గ్రామదేవతగుడికి పూజార్థము పోవును. మాధవమకరందులు ఆగుడిలో దాఁగియుందురు. అచట మాలతీవేషమును మకరందుఁడు ధరించి నందనుని యింటి కేఁగి వానిప్రక్కను పెండ్లికూఁతు రగును. మాధవుఁడు మాలతిం దోడ్కొని గుడినుండి మఱియొకయుద్యానమునందు కామందకీ సంవిధానముచేత చౌరికావివాహముం బడసి యుండును. ఈలోపల మకరందుఁడు పెండ్లికూఁతురుగా నందనునిచెట్టపట్టి ఆతనియింట నుండఁగా, ఆతఁడు వానితో సరసము లాడవచ్చును. మకరందుఁడు పాదములతో ఉత్తరము చెప్పి, వానిచెల్లెలిని మదయంతిని తోడ్కొని పలాయితుఁ డగును. అతనిని వీథిలో తలారు లడ్డగింతురు, అంత నాతఁడు మదయంతికను మాలతి యున్నకడకుఁ బంపి తలారిదండును రూపు మాపును. ఈకయ్యమును కలహంసకునివలన విని మాధవుఁడు మాలతిని ఉన్నచోటన యుంచి, తానేఁగి మకరందునికిం దోడ్పడును. తలారులం ద్రుంచి యిరువురును మాలతిం గలియఁ రాఁగా ఆమె లేదు. ఆమెను కపాలకుండల తనగురువును అఘోరఘంటుని మాధవుఁడు కడపినపగ దీర్చుకొనునదై యెత్తుకొని యాకాశమార్గమున శ్రీశైలమునకుం బోయెను. ఆమె నిచ్చట మాధవాదులు వెదకి వెదకి వేసారుదురు. కపాలకుండల మాలతిం గొనిపోయి యుండు నని వీరికి కామందకి చెప్పెను. అయి

నను దుఃఖము పట్టలేక మాధవుఁడు మూర్ఛితుఁ డాయెను. బ్రదుకఁ డని వెఱచి మకరందుఁడు 'భృగుపతనమునకు' సమకట్టి కొండకొత్తమునుండి క్రిందికి పడ నుండెను. భూరివసువు మాలతీనాశమును విని దుఃఖము పట్టలేక అగ్ని ప్రవేశాగ్రహై యత్నపడెను. ఇంతలో శ్రీశైలమందు సౌదామని మాలతి నెఱింగి కపాలకుండలను నిర్భర్త్సించి ఆకాశమార్గమున మాలతిం గొనివచ్చి మాధవాదులకును భూరివసువునకును చూపి అందఱను రక్షించినది. తిరారులను కొట్టినపరాక్రమమును ఈయుత్కృష్టానురాగములను విని రాజు సంతసించి మాలతిని మాధవునికిని మదయంతిని మకరందునికిని ఇప్పించి బహూకరించెను.

మాలతీ విమర్శ.

మాలతి దశవిధరూపకములలో ప్రకరణ మనఁ బరఁగునది. అందులకు.—

"యత్ర కవి రాత్మబుద్ధ్యా । వస్తు శరీరం చ నాయకం చైవ
ఔత్పత్తికం ప్రకురుతే । ప్రకరణ మితి త ద్బుధై ర్జ్ఞేయమ్."

అని భరతోక్తి. విస్తరము తత్సూత్రమందుం గనవచ్చును.

"భవే త్ప్రకరణే వృత్తం లౌకికం కవికల్పితమ్,
శృఙ్గారోఽఙ్గీ నాయక స్తు విప్రోఽమాత్యోఽథవా వణిక్,
సాపాయధర్మకామార్థ పరో ధీరప్రశాన్తకః॥" సా. ద.

ఇందువలన 10 అంకము లున్న మాత్రాన ప్రకరణ మనఁబడు నని యొకానొకరు వ్రాసినవ్రాఁత యపాస్తము. మాలతినిగూర్చి లక్షణకారు లేమి, విమర్శకు లేమి, అందు ఇతివృత్తము కేవలము ఉత్పాద్య మని వక్కాణించిరి.

"His Malatimadhava is a romantic drama, the plot being the creation of his own masterly genius." Kale.

"The Malatimadhava is a Prakarana of ten acts. The plot has been spun out purely from the imagination of our poet." M. Krishnamachary.

కాని, యీరూపకము బృహత్కథామూలకము. మల్లికామారుతము ప్రకరణము అయ్యును మాలతికి ప్రతిబింబ మనం దగిన యనుకృతిగా నున్నది. అట్లే మాలతియు బృహత్కథలోని మదిరావతీకథకు ప్రతిగా నున్నది. బృహత్కథ పైశాచీభాషలో నున్నది. అందులకు సరియైన సంస్కృతానువాదము సోమదేవ భట్టుని కథాసరిత్సాగరము.

"యథామూలం తథై వేదం న మనా గ ప్యతిక్రమః,
గ్రన్థవిస్తరసంక్షేప మాత్రం భాషా చ భిద్యతే."

అని యాతనిప్రతిజ్ఞ. అందు మదిరావతికథక్రింద "ఇయ మేవ కథా మాలతీమాధవస్య మూలభూతా." అని అధోజ్ఞాపిక కలదు. శిశువును యువతిం గావించినట్లుగా ఆకథను భవభూతి పోషించి పండితమోహినిం గావించినాఁడు. దానిం జదివిన, ఈతనిప్రజ్ఞ సరగా ఇంత యని యేర్పడును. ఆకథను ఈక్రింద సంగ్రహముగా వ్రాయుచ్చెద.—

మదిరావతికథ.

కళింగదేశములో శోభావతీనగరమందు యశస్కరుఁడని బ్రాహ్మణుఁడుండెను. ఆయనభార్య మేఖల. వారికి నే నొక్కరుండన కుమారుఁడ నుద్భవించితిని. బాల్యంబున నే నధ్యయనము చేయుచుండఁగా నతిమనోహరమయిన కవిత్వ కలిగెను. దానంజేసి నాయన అమ్మతోఁగూడ నన్నుం దోడ్కొని ఘనపరిచ్ఛదసంయుతముగా విశాలానగరమునకు పోయి, అచట నెలకొనెను. నేనును నాయీడు సహాధ్యాయులతోఁగూడ నొకగురువరునివలన విద్య నేర్చుచు నుంటిని. వారిలో గుణవంతుఁడు మహాధనికుని కుమారుఁడు విజయసేనుఁ డనుక్షత్రియపుత్త్రుఁడు నాకు నెచ్చెలి యాయెను. ఒకనాఁడు మాయుపాధ్యాయునింటికి అతనితోఁగూడ నతనితోఁబుట్టువు మదిరావతి యనుకన్య వచ్చెను. ఆకుమారిం గని మిత్రునివలన తదీయనామాన్వయము లెఱింగి వెంటనే తలఁగరానితగులమై మరునానకు బానిస నైతిని. ఆశుభాంగియు చెలిమి తొలఁకు మనోహరవీక్షణంబుల నన్నుం గాంచుచు, మొలకలెత్తినకూరిమిని చెక్కుల పులకపటలిచే తెలుపుచు, ఆటమిమచే తద్దయుం బ్రొద్దు గసలి, అనంతరము ప్రణయదూతియగు వలితాపాంగనిరీక్షణ మాలికను నాదెసకు ప్రేరించుచు, నెట్టకేలకు తన యింటి కరిగెను. అంత నేనును ఆయెడఁబాపునకు డిల్లవోయి ఇంటి కరిగి నేలంబడి నేలంబడినమీనువోలె పొరగిలుచు వెదకిలంబడుచు దొంగ్రడిలుచు నుంటిని ఆయహోరాత్రంబు గడపి నేను మఱునాఁడు ఉపాధ్యాయులయింటి కేఁగితిని.

అచట విస్రంభసంభాషణంబున నాచెలికాఁడు విజయసేనుఁడు హర్షోత్ఫుల్లవదనాంబుజుండై నాతో నిట్లనియె.—'మిత్రమా, నాచెల్లెలు మదిరావతివలన నాచెలికానిని నిన్ను ఇట్టివాఁడ వని విని నెయ్యంబున మాతల్లి గాంచఁ గోరియున్నది. కావున నామీఁద స్నేహముకలదేని నాతోఁగూడ మాయింటికి రమ్ము. నీయడుగుందామరలరజంబుచే మాయిల్లు విభూషిత మగునుగాక.' మరుభూమి తెరువరికి జడివానవోలె ఈమాట నాకు తాపనిర్వాపణం బాయెను. నేను వల్లెయని యాతనియింటి కేఁగి యాతనితల్లిచే సత్కృతుండనై ప్రేయసీదర్శనముచేత సుఖితుండ నైతిని. అంతలో తండ్రి పిలువనంపఁగా విజయసేనుఁడు నాయొద్దనుండి వెడలిపోయెను. అంతట మదిరావతి దాదికూఁతురు నాకడ కేతెంచి మ్రొక్కి యిట్లనియె:—'భర్తృ

దారకా, మాభర్తృదారిక మదిరావతి యుద్యానంబులో నొకమాలతీలతం బెంచినది. దాన నిపుడు మధుసంగమసానంద విలాసహసితోజ్జ్వలంబు పుష్పభరోద్గమంబు సెరసి యున్నది. అందుండి పైఁబడుచున్న పూవింటి శిలీముఖంబుల నోర్చి భర్తృదారిక స్వయముగా మొగ్గలం గోసి ముత్తియంబులం బోనియామొగ్గలతో ఈయొంటిపేటపేరు గ్రుచ్చి నీకు కానుక పంపినది. క్రొత్తపదార్థమును ముందుగా ప్రియతమునికిఁగదా ఈవలసినది.' ఇట్లు చదురుగాఁబలికి ధాత్రేయి ఆపూదండను పంచపలకర్పూరసంయుత తాంబూలదళంబులతోఁగూడ నా కొసంగెను. నాప్రాణప్రియ తన చేతులతో గ్రుచ్చినయాపూదండను నేను మెడం దాల్చి, తదీయాలింగనంబుకన్న నెక్కుడగు ననిర్వచనీయ సౌఖ్యముం బొందితిని. ఆతాంబూలాలను వైచికొని యాప్రియాసఖితో 'ఓకల్యాణీ, ఏమి చెప్పుదును, నాయుదయందలి కామ మెట్లున్న దన, నీచెలికొఱకు నాప్రాణములను వదలుదు నేని అదియే నాజన్మఫలము, నాప్రాణములు నీచెలివిగదా,' అని పల్కి దానిం బంపి నేను అంతలో వచ్చిన విజయసేనుంగూడి ఒజ్జయింటి కరుదెంచితిని.

మఱునాఁడు విజయసేనుఁడు మదిరావతిం దోడ్కొని మాయింటి కరుదెంచెను. వారిరాకకు నాతలిదండ్రులు కరము సంతసిల్లిరి. ఇక్కరణిని నాకును మదిరావతికిని మాటిమాటికి నేకస్థానస్థితిచేత ననురాగము గూఢముగానే పెచ్చుపెరుఁగుచుండెను. ఇట్లుండ నొకనాఁడు మదిరావతిదాసి వచ్చి నాతో నేకతంబున నిట్లనియె: 'మహాభాగా, నాపలుకులు శ్రద్ధతో నవధరింపుము. ఒజ్జలయింట నిన్నుఁ గన్న యప్పటినుండి మదిరావతి పడునట్టినవస్థ వాక్రువ్వ నలవి గాదు. ఆలేమ తన మనస్సు నీమీఁద తగులుకొనియున్న దని నాతోఁ బల్కినది. కావున నోసాబగుఁడా ఆకుమారిజీవితము నీ కిష్టమేని తన్మనోరథ మెమ్మార్గంబున ఫలించునో ఆవిధ మాచరింపుము.' ఈవాగ్వ్యూహంబున నానందమగ్నుండనై 'ఈపని మీచేతిలోనిది, నేను మీ స్వాధీనుండన' అని యుత్తర మొసంగితిని. ఆమాటకు దాసి సంతోషించి వచ్చిన యట్లే పోయినది. నేనును ఆసందర్శనంబుచే నాస్థ వొడమి నెవులు దీఱి యుంటిని.

ఆమఱునాఁడు ఉజ్జయినినుండి గొప్పవాఁడొకక్షత్త్రియకుమారుఁడు వచ్చి మదిరావతిని తన కిమ్మని తజ్జనకు నడిగెను. తండ్రియు నతని కీయ నంగీకరించెను. అంతట లగ్నము నిశ్చితమాయెను. మహోత్సవపూర్వకంబుగా పెండ్లిదినము వచ్చినది. తూర్యములమ్రోఁతతో పెండ్లికుమారుని రాక కోలాహలపడుచుండెను. అంత నేను ఆసలుడిగి బ్రదుకుటకు మనసు భరింపఁజాలక విరహముకన్న మరణము మేలనియెంచి ఊరివెలి కరిగి అట నొకమఱ్ఱిమ్రానెక్కి యందొకయురిగట్టి మెడకుఁ దవిలించుకొని చెట్టునుండి నన్నును ప్రియాప్రాప్తమనోరాజ్యంబును ఒక్కట దిగఁద్రోచితిని. క్షణ

ముసేపటికి చైతన్యమును మరలం బొంది కనుదెఱచి చూచునంతట నా యురి త్రెస్సి నే నొక ప్రాయపువానియొడి నుంటిని. అతఁడే నాప్రాణమును గాచె నని తలంచి, యాతనితో ‘మహానుభావా, నీ వేమో కరుణ చూపితివి గాని, విరహాతురునికి నాకు మృత్యువు ఇష్టముగాని ప్రాణము గాదు.’ అని వచించి, యాయాపద్బాంధవుని ప్రశ్న కుత్తరముగా మదీయంబయిన మదిరావతీవృత్తాంతమును నివేదించితిని. అంత నాస జ్జనుఁడు ‘ఏల ప్రాజ్ఞుఁడవయ్యు నిట్లు మోహంబునం బడెదవు. సకలంబును దేనికొఱ కో ఆయాత్మను త్యజించుట నేమిఫలము? ఇందులకు నిదర్శనముగా నావృత్తాంతముం జెప్పెద వినుము’ అని యిట్లు వక్కాణించెను.

హిమవంతముచెంత నిషధుని దేశ మొండు గలదు. అందు శ్రుతశీలసంపన్నుం డయిన యొకబ్రాహ్మణునికి నేను తనయుండను. నేను దేశాంతరములు గన వేడుకయై యిలు వెడలి దేశములు తిరుగుచు ఒజ్జలం గనుచు క్రమంబున శంఖపురమునకుం జనుదెంచితిని. ఆనగరంబుకడ శంఖపాలుఁ డనునాగరాజుది పావనము శంఖహ్రాద మనుమహాసరోవరము స్వచ్ఛోదకము కలదు. అప్పురంబున సుగుణులవాసము సేయు చుండి నేనొకనాఁడు స్నానయాత్రోత్సవంబున శంఖహ్రాదమునకుం బోయితిని. సురాసురులచేత మహాసముద్రమువోలె ఆతటాకము దరులనెల్ల నానాదిగంతాగతు లైనజనులచే నిండి అంతటను కలగుండుపొందుచుండెను. మడువునకు దక్షిణంబున చెట్లగుబురులో నొకవరకన్యక గుఱివెందతీవ పందిరిద్వారంబునం బూలు గోయుచుం డెను. ఆలేడికంటి నాకంటంబడినమాత్రాన ముల్లోకములను మోహంబునంబుచ్చు మారుని కైబల్లెమువోలె నాయెద నడగంటఁ జొచ్చినది. తానును నన్నుం గాంచిన మాత్రాన వలఱేనికి దాసియై నన్ను అపాంగవిశ్రాంతతారకాంతింపు విలోకితంబునం బరికించుచుండెను. ఇట్లొక్కనిముసంబ మేమిరువురము ఒండొరువులం గాంచుచు న్నంతలో మదపుటేనుం గొండు రేఁగి గొలుసు తెంపుకొని మావటీనిం బడఁద్రోచి చెవిమీఁదియంకుసమును నేల రాల్చి పరువున వచ్చుచుండెను. దానిం గని పరిజను లెల్లం బలాయితులు గాఁగా నేను వెఱగూరినయాప్రేయసిని అక్కున నెత్తుకొని జనుల నడిమికి తెచ్చితిని. అక్కన్నియ దిగులుతీఱి తత్పరిజనము వచ్చి కూడునంతలో జనుల కోలాహలంబునకు గనలి యా మత్తవారణ మచ్చటికే దుముకుచు వచ్చెను. ఆభయ మునకు జనులెల్లం బరువులువాఱ పరిజనులు ఆవరకన్య నవ్వలి కెవటికో కొనిపోయిరి. నేను వేఱొకచక్కటి కేఁగితిని.

ఏనుఁగుభయము తీఱినతర్వాత ఆనింగినడుముదాని నెచటనుం గానక, పేరని కులమేని నెలవేనియు నెఱుంగక, శూన్యహృదయుండనై విద్య కోలుపోయిన విద్యా

ధరుండుంబోలెఁ ద్రిమ్మరుచు నుంటిని. క్రమముగా ధైర్య మవలంబించినవాఁడనై ఆ కన్నియ యీనగరంబున నొకవేళ నుండునో యని యిటకు వచ్చితిని. ఇట కంఠమున నురిఁబోసికొన్న నిన్నుం గంటిని. ఉరి తొలఁగి నీవు నీదుఃఖము చెప్పితివి. నేనును నాదుఃఖమును చెప్పితిని. మిత్రుఁడా, యివ్విధమున నేను ఊరుం బేరుం దెలియని యాసుందరాంగికై పురుషకారమునకు దాఁగియగపడనివిషయంబున యత్నము సేయుచున్నాఁడను. మదిరావతి నీగోచరమంద యున్నను నీవు తత్ప్రాప్తికై పురుషకారము మాని దిగులునం గూలెదవేల? రుక్మిణీదేవినిగూర్చిన పురావృత్తమును నీవు విన లేదా? చేదిపతి కిచ్చినను మురారి యామెను పొందలేదా ?

ఇట్లా చెలికాఁడు పలుకుచుండఁగా మంగళవాద్యనాదపురస్సరంబుగా మదిరావతి సపరిజనయై నాయెదుటనే వచ్చినది. అంతట మిత్రునితో నిట్లు చెప్పితిని — 'వివాహమునకు ముందు ఈయమ్మవారిగుడిలో కులకన్యకలు కామదేవునిని బూజింతురుగదా, కాన నిటకు వచ్చినప్పుడు మదిరావతి తనకై ప్రాణమువిడిచిన నన్ను చూచునుగాక యని ఈగుడిముందఱనే మఱ్ఱిచెట్టునకు నేనురిఁబోసికొంటిని.' ఆమాట విని ధీరాత్ముండా చెలికాఁడు 'అటయిన శీఘ్రముగా ఈగుడిలోనే ప్రవేశించి గర్భగృహములో మాతృదేవతలవెనుక దాఁగియుందము, మన కేమయిన నుపాయము దొరకునో దొరకదో చూతము రమ్ము' అనెను. నేను సరియే యని యాసఖునితోఁ గూడ దేవళంబు సొచ్చితిని. అట్లే దాఁగియుంటిమి. అంతట పెండ్లి పాటలతోఁ గూడ మదిరావతి మెల్లన ఆదేవళమునకు వచ్చినది. తాను మనస్సులోని వరమును ఒరులకుఁ దెలియకుండునట్లుగా కామదేవుని వేఁడుకొనందలంచినట్లు కారణము చెప్పి సఖీజనమును పరివారమును బయటన నిలిపి, ఒంటిగా లోనికరిగి కామదేవునర్చించి యిట్లు విన్నవించినది.—'దేవా, నీవు మనస్సునం బుట్టినవాఁడ వయ్యును నామనస్సులోని నాప్రియుని ఎఱుంగవైతి వేల ? ఏల నన్ను వంచించి కీడు పఱిచితివి ? ఈజన్మమందు నీవు వరదాన సమర్థుఁడవు కావేని జన్మాంతరమం దేని, ఓ రతినాయకా, ఆ విప్రకుమారుఁడే నాకు భర్త యగునట్లు ప్రసాదింపుము.'

ఆ బాలిక మేము కనుచును వినుచు నుండఁగా నిట్లు పలికి, చిలుకఁగొయ్యకు ఉత్తరీయమును కట్టి కంఠమున నురిఁబోసికొనెను. 'మిత్రుఁడా, పోయి అగపడి ఆమెకంఠమునుండి యాపాశమును తొలఁగింపుము' అని యాచెలికాఁడు బోధింపఁగా నేను వెంటనే ప్రియకడకుం జని 'ప్రాణేశ్వరీ, సాహసము చేయకు, ఇదె చూడుము ప్రాణము వెల యొసంగి నీవు గడించినవాఁడను, ఆర్తికాలమందు ఎవని మీఁది సహజస్నేహమును నీవు తెల్పితివో వాఁడను, నీదాసుఁడను, నీప్రోలన యున్నాఁడను.' అని

హర్షంబుచే ఎలుంగు దొట్టిలం బలికి, క్షణంబులో ఆసుందరాంగి కంఠమునుండి పాశమును తొలంగించితిని. అంత నచ్చెలువ నన్నుం గని యానందభయంబులపాలయి క్షణము ఉన్నంతలో నామిత్రుండు వడిగా నిట్లనియె:—'చెలికాండా, ఈరేవాయి చీకటిలో నేను ఈమెవేసము దాల్చి యీమెపరిజనులతోఁగూడ నేఁగెదను. మన యిరువురయుత్తరీయములను కట్ట నిచ్చి, ఈమెను దోడ్కొని నీవు రెండవద్వారము దారిని నీయిచ్ఛవచ్చిన దేశాంతరమునకు రాత్రి పొమ్ము. నాకై చింతింపకు, నాకు దైవము మేలుసేయును.' ఇట్లు పలికి, యాతఁడు మదిరావతివేషము తాను గైకొని రాత్రి చీకటిలో తత్పరిజనులతో వెడలిపోయెను. నేను మదిరావతిం దోడ్కొని వెలలేనియొకరత్నహారముతో ఆరెండవద్వారమున వెలువడి ఆరాత్రి ఒక యామడదూర మరిగితిని. తెల్లవారినపిమ్మట ఆరగించి, దినములవెంట క్రమముగా నడచుచు ప్రేయసితోఁగూడ అచలపురమనునగరము చేరితిని. అందొకబ్రాహ్మణుండు నాకు మిత్రమై యిట్లీయఁగా అవిలంబితముగా మదిరావతిని పెండ్లియైతిని.

ఇట్లు కోరిక నెఱవేఱి యచట నివసించుచు నేను నామిత్రునికథ యేమాయెనో యని చింతాకులమానసుండనై యుత్తరాయణంబున నిటకు గంగాస్నానార్థము వచ్చినంత నీయకారణబాంధవుండు నాకుం గనులపండువు గావించినాఁడు. నన్నుం గాంచి యాశ్చర్యమగ్నుండయినయీతనిం బెద్దయుంబ్రొద్దు కవుంగిటం బొదివి కూర్చుండి వృత్తాంత మడుగునంతలో, దేవా, నీవిటకు విజయంచేసితివి వత్సేశ్వరాత్మజుండా, ఇట్టిచట నాచెంతనున్న యీబ్రాహ్మణకుమారుని నాకు ప్రాణభార్యాప్రదుండైన యీయాపద్బాంధవునిఁగా నెఱుంగుము.

ఇట్లు నిజవృత్తాంతమును ఆయిరువురు విప్రకుమారులలో నొకఁడు వర్ణించి ముగించిన తట నరవాహనదత్తుఁడా రెండవయాతనిని 'ఓవిప్రకుమారా, మిత్రులకై ప్రాణమును సరకుగొనని మిముబోంట్లు లోకములో అరుదుగదా, నీవు ఆచిక్కుఁబాటునుండి యెట్లు తప్పించుకొంటివో చెప్పుము, నేను సంతసిల్లెదను' అని యడిగెను. అంత నాతఁడు తనవృత్తాంతము నిట్లు చెప్పందొడంగెను.

మదిరావతివేసంబు దాల్చినవాని వృత్తాంతము.

నేను మదిరావతివేషంబున దేవళమునుండి వెలువడఁగానే పరిజనులు నన్ను మదిరావతినిగానే తలంచి, పల్లకిలోఁ గూర్చుండఁబెట్టి సోమదత్తునిలోఁగైకొని పోయిరి. అందు పెండ్లికొమరిత యనుభవించుచే నన్ను పానమత్తులు ఊడిగంపు జేడియలు మేల్ముసుంగు వైచి ఒకయింట ప్రవేశపెట్టిరి. నేను గూర్చున్నంత పెండ్లి పండువు నుబ్బులాటంబుల తబ్బిబ్బుచేఁతలబిబ్బోకవతులు నన్ను చుట్టవేసికొనిరి.

అంతలో వాకిటిచెంగట నందియలసందడియు మొలనూలిరవళియు వినవాయెను. చెలికత్తియలతోఁగూడ నొకకన్నియయు నాగదిలోని కరుదెంచెను. ఎవ్వతెరో యని పరికించితిని. వాఁడు శంఖహ్రదముకడ జలకమాడవచ్చి నాకు కనువిందై ఏనుఁగునుండి నేఁగాచిన యా నాయెదదొంగయే నాపజ్జం గూర్చున్నయాకన్నియ. ఇదేమి? కాకతాళీయమా, కలయా, నిక్కమా, యని పట్టరాని సంతసంబున నొడలెఱుంగక నేను దలపోయుచుంటిని. అంత నొక్కనిముసంబున మదిరావతిచెలులాకన్నియను 'ఆర్యదుహితా, ఏల యిక్కరణి బెంగవట్టుకొని యున్నావు?' అని హెచ్చరించిరి. తన మనోగతమును దాఁచి యాకన్నియ యిట్లనియె:—'ఏమి, మీరెఱుంగరా మదిరావతి నాకెట్టినెచ్చెలియో? ఈమె ఇపుడు పెండిలియై మగనింటి కేఁగును. ఈమె నెడఁబాసి నేనుండఁజాల నని నెవ్వలొందియున్నాను. కావున మీరు వెంటనే బయటికిం బొండు, నేను ఇంచుకసేపు మదిరావతితో విస్రంభంబున మాటలాడుచు సుఖముండెదను.' అంతట వారందఱు నమ్మగువ నేకాంతంబున విడిచి యరిగిరి. అంత నా చెలువ తలుపు బిగించి గడియ వైచి వచ్చి చెలికత్తె నను భ్రమచే నాచెంతం గూర్చుండి యిట్లనియె.

సఖీ, మదిరావతీ, నీదుఃఖముకన్న గొప్పదుఃఖము ఉండదు. ఏలన నీప్రాణప్రియుఁడను వేఱొకఁడుండఁ దండ్రి నిన్ను మఱివేఱొకని కిచ్చుచున్నాఁడు. అయినను పరిచయవశంబున మగల నెఱుకపడెడి యానీప్రియతమునితో నీకు దర్శనమేని ఒకవేళ ఘటిల్లఁగలదు. నాకన్ననో ప్రత్యాశలేనిదుఃఖము సంభవించియున్నది, చెప్పెద వినుము: నీకు నేనెట్లో నాకు నీవును అట్లే నమ్మకపుఁ దావలమవుగదా. రానున్న నీయెడఁబాపు దుఃఖమును మఱచుటకై నేను శంఖహ్రదమునకు స్నానయాత్ర పోయియుంటిని. అచటి యుద్యానవనంబున, పగలు నింగిని దొఱంగి వచ్చిన చంద్రుఁడో సౌందర్యసామజంపు బంగారంపుఁ గట్టుకంబమో నా నొప్పు మీఱు లేఁబ్రాయపు బ్రాహ్మణకుమారుఁ డొక్కరుండు నూనూఁగుమీసంపుఁ దేఁటికొదమలతో విరాజిల్లుచున్న మోముఁదామరవాఁడు నాకన్నులకు విందొనర్చెను. 'అడవులయందు తపంబులచే నిడుములు గుడిచిన మునికన్నియలు ఈకొమరుగానిని గానరేని వారితపంబునకు ఫలమేమి?' అని యాతనిం గని నేను దలపోసిన మాత్రాన కాముఁడు నాయెద నలుఁగులం జేసినతూంట్లదారిని నానానయు వెఱపును జాఱిపోయినవి. అంత నన్నుం గాంచుచున్న యాతనిం గ్రేఁగంట నేఁ గాంచుచున్నంతలో కంబమునుండి విడఁబడి మదపుటేనుం గొకటి విచ్చలవిడి నచ్చటికిం బఱతెంచెను. దానిం గని నాపరిజనమెల్ల భయపలాయితంబు గాఁగా వెఱచఱచి తత్తఱిల్లుచున్న నన్నక్కుమారుఁడు పరువున వచ్చి యెదనెత్తుకొని దవ్వునకు జనులనడి

మికిం గొని పోయెను. ఆతనికేలి స్పర్శామృతంబుచేత నే నానందనిమీలితలోచన నై, చెలీ, ఏమం గేమో, భయ మేమో, నే నెవతెనో, ఎట నుంటినో, ఎఱుంగ కుంటిని. అంతట పరిజనము నన్నుం గలసికొనఁగా నామదవారణంబు మూర్తీభవించిన విరహంబువోలె నాచక్కటికే యరుదెంచెను. దానిభయంబున నాపరిజనులు నన్నెత్తికొని బసకుం బోయిరి. అయ్యాలబలంబున నాప్రియుం డాభూదేవకుమారుం డెటు లరిగెనో నేఁ గాననైతిని. అది మొదలుగా పేరేనియుం దెలియక యాప్రాణదాతను చేతి కబ్బి తప్పిపోయినలిబ్బికై వడి స్మరించుచు, కలలో నేని యతనిం గాంచుకోరికమై ఎల్లవేళలం బాపునిదుర నాసించుచు, జక్కవయీలువుటాండ్రతో సరిగా రాత్రుల నేగచ్చుచుందును. ఇట్లు ఈ పాయముల కందని యీదుఃఖములో నీదర్శనమొక్కటి, ప్రియసఖీ, నాకు వినోదసాధనముగా నుండినది; అదియు నింక దవ్వగునుగదా. మదిరావతీ, యిత్తెఱఁగున నాకు మరణ మొక్కఁడే శరణ మైనది, కాన ఈయించుకతడవేనియు నెమ్మనముం గాంచుసుఖము ననుభవించెదను.

ఆలతాంగ యిట్లంగిని నాసీమల సన్నుతంపుసోనలు గురిసి, నామోమునుండి జిలుఁగుముసుఁగు నెగఁదివిచి, నన్నుం గని యానవాలుపట్టి, యొక్కట హర్షాశ్చర్యభయంబుల పాలాయెను. 'ఏల యోముద్దరాలా, ఇట్లు నివ్వెఱపడెదవు? అతఁడనే గదా నేను, ఆయంపున కందనియర్థంబుల నయితము అనుకూలదైవము ఘటియించును జుమా. ఎట్లు నే నెడలబిదుస్స్నా వేదనం బొందితినో, విధి నేయునిప్రపంచవిలాసం బెట్టిదియో, పిమ్మట నీకు విస్తరంబుగా వివరించెద. మాటల కిపుడు అదను గాదు. ప్రేయసీ యిపుడు మనము వెలువడు నుపాయమునుమాత్రము ఆలోచింపుము.' అని నేను వక్కాణించితిని. అంత నాకోమలి సమయోచితంబుగ నిట్లనియె. 'ఎవ్వరికిం దెలియనీక ఈవెనుకదారిని వెలువడుదము. దీనిబయట నాతండ్రి సుక్షత్రియునియింటి యుద్యానము. దానిదారిని వెలువడి యెటకేనియుం బోదము.'

అట్లు లాకాంత పలికినయంత తదీయాభరణంబుల కానరానీక మూటగట్టుకొని తద్దర్శితపథంబున నట నుండి వెలువడితిని. రాత్రియే తత్సహితంబుగా నడలున వడివడి గడుదవ్వు నడచి వేగుననప్పటికి నొక కాఱడవిం జేరితిమి. ఆనిర్జనారణ్యంబున మే మరుగుచుండ మిట్టమధ్యాహ్న మైనది. ఆసమయంబున నెట్టకేనియు నొక చెట్టునీడ దొరకఁగా, నడకచే నలసి నీరువట్టియున్న ప్రాణేశ్వరిని నేను మెలమెల్ల నానీడం జేర్చి యుత్తరీయంపువీవనతెమ్మెరల నేదదేర్చుచుండ, నాకస్మికంబుగ నచటికి దున్న యొకటి గాయపడి చాపరువు వాఱుచు వచ్చెను. దానిని వెనువెంటన ఆకృతిచేత నే మహాసత్త్వుఁ డని యెఱుంగనై యొకపురుషుండు చేత విలుపూని సుళ్ళి

ముపై తలుముకొని వచ్చెను. ఆవీరుఁడు ఆకొలుదున్నను ఒకబల్లెంపుఁబోటునం గూల్చి మమ్ముఁ గని మాచెంత కేతెంచి 'ఎవరయా సాధూ, మీరు? ఈమె నీ కేమి గావలయును? ఈదారి నెట కేఁగుచున్నారు?' అని యడిగెను. అంత నేను జందె మెత్తిచూపి 'అయ్యా నేను బ్రాహ్మణుఁడను, ఈచిన్నది నాపెండ్లాము. మేము కార్యవశంబున నొక బిడారుతోఁగూడ దేశాంతరమున కేఁగుచు, ఆబిడారును దొంగలు కొట్టఁగా చెదరి దారి తప్పి యిటకు వచ్చితిమి, నిన్నుఁ గంటిమి, మా కష్టములు తీఱె నవి.' అని కల్లనిక్కువము బలికితిని. నామాట విని బ్రాహ్మణుఁడ నని నాపై జాలి గొని యాతండు 'అయ్యా! నేను అడవిదొరను, వేఁటకై యిటు వచ్చితిని. మీరు దారి నడచి బడలినవారు నాకు అతిథులు లభించితిరి. ఈసమీపంబుననే నానెలవు. అచ టికి వచ్చి మీరు విశ్రమింపుఁడు.' అని చెప్పి నాప్రియను అలసియున్నదానిని తన గుఱ్ఱముపై నెక్కఁ జేసి తాను పాదచారియై మమ్ము తన యింటికిం గొనిపోయి అచ్చట చుట్టమువోలె మజ్జనభోజనాదికముల నుపచరించెను. చెడుదేశములయందును ఒక్కొక్కచోట నెవరేని దొడ్డవారు ఉదయింతురు. అనంతర మాతఁ డిచ్చినతోడు తో నాయడవిని దాఁటి యొకయగ్రహారము చేరి అట నక్కాంతను నేఁ బరిణయ మైతిని. అప్పటినుండియు భార్యతోఁగూడ దేశములు తిరుగుచు ఒకబిడారుం గలసి యిపుడు గంగాస్నానమునకై యిటు కేఁగుదెంచితిని. ఇటనే యీ నాస్వయంవర మిత్రునిం గంటిని.—

ఈరెంటను కథ ఇంచుమించుగా యొకటే, పేరులు వేఱు. మాలతిలో మాధవ రచిత వకుళమాలఁ గొనవచ్చినలవంగిక పలికినచతురోక్తి మదిరావతికథలో నాయికా రచితపుష్పదామముతో నాయకుని అలంకరించిన దాగికూఁతు వాక్యమే అనవచ్చును. ఇందలి మదయంతికా మకరంద నందనులకు బదులు స్త్రీపురుషులు అందునుం గలరు. ఇందలిపులికి అందు ఏనుఁగు. ఈరీతిగా ఆకథయే యీకథగా నున్నది.

(1) ఆకథలో నాయకుఁడు బ్రాహ్మణకుమారుఁడు నాయిక క్షత్రియకన్య, ఆమెయన్న నాయకునికి సతీర్థ్యుఁడు. మాలతిలో నాయికానాయకులజనకులు సతీ ర్థ్యులు. ఇందును అందునుం గూడ సతీర్థ్యులకు గురువునొద్దనే సమావేశము. ఆకథయే దీనికి మూల మనుకొంటిమేని యిందును నాయిక (మాలతి) క్షత్రియకన్యయే. అందువలన ఆమెతండ్రి భూరివసువును క్షత్రియుఁడే. కావున ఆకాలమున బ్రాహ్మణులే అమాత్యులుగా నుండి రనుట పొల్లు.

(2) మాధవుఁడు బ్రాహ్మణుఁ డని యఘోరఘంటుని యాక్రోశవాక్కు వలనం దెలిసినది. కావున ఆతనితండ్రి దేవరాతుఁడు బ్రాహ్మణుఁడే. భూరివసువు

క్షత్త్రియుండని నిరూపించితిమిగదా. కౌమందకి బౌద్ధపరివ్రాజిక. ఆమె బాపనదనం బ్రమాణము లేదు. కావున ఈమువ్వురును బ్రాహ్మణులే యనువ్రాఁత నిలువదు.

(3) కౌమందకి భూరివసుదేవరాతులకు ఉపాధ్యాయ గాని సహాధ్యాయ గాదు. ఈమంత్రుల సహాధ్యాయ కౌమందకీశిష్య సౌదామని. వీరి కిరువురకు అపత్యసంబంధవిధిప్రతిజ్ఞ సౌదామనిసమక్షమున జరిగినది. సౌదామనిని కామందకి తన పూర్వ శిష్య యని వ్యవహరించినది. గురువుకడ వియ్యంపుఁబ్రతిన సేయుటకు సంకోచ ముండును. సతీర్థ్యకడం జేయుటకు ఉండదు, పైగా ఉత్సాహమే కల్గును. ఆసతీర్థ్య గురువునకు ఈప్రతినవృత్తాంతము నంటించి యుండఁ దగును. ఇదిగాక, గ్రంథములో ఈ పరివ్రాజికను ప్రస్తావించునప్పుడు జరచ్ఛబ్దమొకటి వినఁబడుచున్నది. "సౌగతజరత్పరివ్రాజికాయాస్తు "ఇత్యాది మాలతీప్రస్తావన. ఆప్రకారము మంత్రులకు "జరన్మన్త్రి" ఇత్యాది వ్యవహారము మాలతిలో లేదు. "అనేన మత్పిత్రాభియోగేన స్మారయసి మమ పూర్వశిష్యాం సౌదామనీమ్" అనియు, "అస్మత్సౌదామనీసమక్షం...ప్రవృత్తేయం ప్రతిజ్ఞా" అనియు, కౌమందకీవాక్యములు. ఈ విస్తరముచే కౌమందకి ఆమంత్రులకు గురువే గాని సహాధ్యాయ గాదని స్పష్టము.

(4) మాలతీయౌవనోదయమునుబట్టి భవభూతి కాలమున బ్రాహ్మణయువతీ వివాహము లుండెనని యిదానీంతనులు ఒకరొకరు వ్రాసినారు. కాని, మాలతీమూలభూత మదిరావతీ కథానుసారమున మాలతి క్షత్త్రియకన్యయ యని తెలియుచున్నందున, ఆభ్రమను వదలుకొనుట మంచిది.

(5) ఆకథలో నాయికను మదిరావతిని క్షత్త్రియను పెండ్లియాడిన నాయకుఁడు బ్రాహ్మణకుమారుఁడే యైనను, ప్రకటముగా వరించినవాఁడు ప్రతినాయకుఁడు క్షత్త్రియుఁడు. తదనుసారమున ఇంగును మాలతిని రాజసుఖముగా వరించినవాఁడు ప్రతినాయకుఁడు నందనుండును క్షత్త్రియుండే అనఁదగును. కావున, మాధవమిత్త్రమయిన మకరందుఁడు పెండ్లియాడినమదయంతిక నందనునిచెల్లెలు యువతి క్షత్త్రియయే. మాలతిలోని యావేశ్యాపరిజనము కూడ క్షత్త్రియవిభవమునే సూచించుచున్నది. మఱియు మాలతీమాధవకథను జూచి దదనుసారమున సోమదేవుఁడే కథాసరిత్సాగరములో ఆమదిరావతీకథను రచించుకొనెనని యూహేనిప్రతిజ్ఞ నెఱుంగని ప్రజ్ఞావాదమేని, ఆపక్షమందును ఆకవి మాలతిని క్షత్త్రియకన్యగానే గ్రహించె నని యేర్పడి యీప్రజ్ఞావాదమును నమ్మ చేయును. కావున భవభూతికాలమున బ్రాహ్మణయువతీవివాహము లుండెనన్నకల్పన ఈవిస్తరముచే పరాహతము.

(6) మాలతిలో భృగ్వగ్నిపతనములు (సాధుసంకల్పితములు గానే) చెప్పఁబడియున్నవి. దానింబట్టి కొందఱిదానీంతనులు భవభూతికాలమున నవి ధర్మ్యములు

గానే యుండె నని భ్రమపడిరి. కలినిషిద్ధము లైన భృగ్వగ్నిపతనాదులలో సన్న్యాసమును శ్రీశంకరాచార్యులవారు ఉద్ధరించి రనియును, వారు కుమారిలభట్టును దర్శించి రనియు, ఆదర్శనమైన వెంటనే కుమారిలభట్టు తన్ను అగ్నిసాత్కరించికొనె ననియు, ప్రసిద్ధి గలదు గావున, వారు కుమారిలభట్టు శిష్యుఁడైన భవభూతికి సమకాలికులో సన్నిహితానంతర కాలికులో కావలయును. కావున, కడమ కలినిషిద్ధములలో చేరిన పైన భృగ్వగ్నిపతనములు లే వనియే యెన్నవలయును. ఇందువలన ఏకాలమున నవి ధర్మశాస్త్రసమ్మతములుగా నుండెనో ఆయాదికాలమునే, చాతుర్వర్ణ్యమందు అనులోమవివాహము లుండిన కాలమునే, మాలతీమాధవ కథాకాలముగా భవభూతి గ్రహించె నని తెలుపనగు. ఇంతియగాని కవి వ్రాయు వాస్తవావాస్తవాచారములను కవికాలమునకే ఆరోపించుట యసమంజస మని వివేకులకు చెప్పనక్కఱ లేదు.

(7) రామాయణమే సంస్కృతములో నాదికావ్య మనుభవభూతిసమ్మతమే మనకు అపనమ్మకమును గలిగించిన దని తలంచినవారును ఇదానీంతనులలో కలిగినారు. భవభూతికి పూర్వు లయిన కాళిదాసాదులనమ్మకము మనకు మార్గదర్శకము గాదా? అందఱును ఆగమాదిన్యాయమును రామాయణమువలననే గ్రహించినవారు గారా? రఘువంశములో:—

"తా మభ్యగచ్ఛ ద్రుదితానుసారీ । కవిః కుశేధ్మాహరణాయ యాతః
నిషాదవిద్ధాణ్డజదర్శనోత్థః । శ్లోకత్వ మాపద్యత యస్య శోకః." 14 (70)

"సాఙ్గం చ వేద మధ్యాప్య కిఞ్చి దుత్క్రాన్తశైశవౌ
స్వకృతిం గాపయామాస కవి ప్రథమపద్ధతిమ్." 15 (33)

"అథ ప్రాచేతసోపజ్ఞం రామాయణ మితస్తతః
మైథిలేయౌ కుశలవౌ జగతు ర్గురుచోదితౌ." (63)

(8) ఒకానొకరు మహామాంసవిక్రయము బ్రాహ్మణోచిత మైన యాత్మహత్యాసాధన మనియు, దానిని భవభూతికి ముందు ఎవ్వరును కల్పించియుండ లేదనియు వ్రాసియున్నారు. అది బ్రాహ్మణునికి కార్యసిద్ధికి క్షుద్రసాధనము గాని ఆత్మహత్యకు ఉత్తమసాధనము గాదు. మాలతీమాధవటీకలో త్రిపురారి ఇట్లు వివరించినాఁడు:—
"ఇదానీం జాత్యనుచితే నాపి క్షుద్రఫలప్రదేన బాహ్యాగమప్రసిద్ధేన సాహసికజనకృత్యేన మహామాంసవిక్రయేణాపి ప్రయోజనం సాధనీయ మితి విచిన్త్య నిర్ధారయతి."

విద్యాసిద్ధికై యీమహామాంసవిక్రయకల్పము నే శ్రీమదాచార్య హేమచంద్ర శిష్య రామచంద్రకవి విరచిత సత్యహరిశ్చంద్ర నాటకములో నొకవిద్యాధరి ప్రయోగించినది. అందు మహామాంసహోమమే తద్విక్రయము.

(9) భవభూతికి ముం దెవ్వరును దీనిని కల్పించి యుండలే దన్న మాటయు వట్టి పొల్లే.—భవభూతి దీనిని కల్పించినవాఁడు గాఁడు, అతఁడు తననాటక పురుషులలో నొకఁడు దీనిం బ్రయోగించినట్లు సంవిధాన మల్లినవాఁడు. మఱియు,—కార్య సిద్ధికై దానిం బ్రయోగించుట భవభూతికి పూర్వమే అనాదిసిద్ధము. క్రీస్తుశకమునకు ముందు నాలవశతాబ్దియం దుండిన నందునిమంత్రి యైనవరరుచిచే కాణభూతికిని, కాణ భూతిచే గుణాఢ్యపండితునికిని, వాక్రువ్వఁబడి, గుణాఢ్యపండితునిచే పైశాచిభాష యందు ప్రణీతమయి సోమదత్తునిచే సంస్కృతీకరింపఁబడిన కథాసరిత్సాగరములోని యీమహామాంస విక్రయ ప్రస్తావముం గనుఁడు. అచట లం. ౧౮. త. ౨. లో మదన మంజరికథను 1986 పు. మొ., డాకినేయుని కథను 1989 పు. మొ., చదువుఁడు. ఇందు తొలిదాన కాపాలికుఁ డొకఁడు మదనమంజరి యనుయక్షాంగనను, కృత్యా ప్రభావంబున శ్మశానమున ఆకర్షించి ధ్వంసము సేయ నుండఁగా, ఆమె శ్రీవిక్రమా ర్కునిం బేర్కొని యాక్రందింపఁగా, ఆయన ఖడ్గపాణి దేదీప్యమానవిగ్రహుఁడు ప్రత్యక్షమై, అగ్నిశిఖభేతాళునిచే నాకాపాలికుని సంహరింపించి తినిపించి వైచెను.

ఈకథలో మదనమంజరి విక్రమాదిత్యునిం బేర్కొనఁగా ఆయన వచ్చి కాచెను. మాలతిలో మాలతి మాధవునిం బేర్కొనఁగా మాధవుఁడు వచ్చి కాచెను, అని కొంత సామ్యము.

రెండవకథలో డాకినేయుఁ డనుజూదరి ఒకపాడునూత విక్రమాదిత్యుని యాజ్ఞచే బందీకృతు లై పడియున్న శ్మశానబ్రహ్మరాక్షసులకు తన ప్రాణముం గాచుకొనుటకై యాహార మిడవలసినవాఁ డై అందులకు ఉపాయాంతరము గానక శ్మశానమున మహామాంసము విక్రయించి కార్యమును సాధించుకొనెను.

"స కూపా దుద్గతోఽపశ్యత్ తదగ్రప్రాప్తి మన్యథా
పణాయితుం మహామాంసం శ్మశానం ప్రావిశ న్నిశి.
తత్కాలం తిష్ఠతా తత్ర స దృష్టః కితవో మయా,
గృహ్ణాతు కశ్చిద్విక్రీణే మహామాంస మితి బ్రువన్.
అహం గృహ్ణామి కిం మూల్యం మార్గ సీ త్యుదితే మయా,
రూపప్రభావా స్వా దేహి మహ్య మి త్యబ్రవీ చ్చ సః.
తత్త్వద్రూపప్రభావాభ్యాం తా నాకృష్య దదామ్యహమ్

4

కృతవాన్ బ్రహ్మరక్షోభ్యాం భక్ష్యం సఖ్యాయుతా నరీన్.
తచ్ఛ్రుత్వా ధైర్యయుక్తేన తస్మై ద్యూతకృతే మయా
దత్తా రూపప్రభావా స్వా వాఞ్ఛాప్య దినసప్తకమ్."

"మాలతిలో విప్రలంభశృంగారవర్ణనార్థము కవి కపాలకుండలా కృత మాలతీ హరణమును కల్పించినాఁడు, కాని, ఆకల్పన పూర్వకథతో చక్కఁగా అదుకలేదు." అని విజ్ఞులో కానొకరు వచించినారు. వారిమతమును కాదనఁజాలను; అయినను, ఇట వలసినయదుకును కవి పెట్టియే యున్నాఁడని నాతలంపు. అందులకే, బలివేయు నిమిత్తమై యఘోరఘంటుఁడు తనశిష్యురాలగు కపాలకుండలచేత మాలతిని అంతఃపురమునుండి తెప్పించుకొన్నట్లు కవి రచించినాఁడు. పిమ్మట కపాలకుండల తనగురుని మాధవుఁడు చంపె నన్నపగ తీర్చుకొనుటకై అతనిప్రియ యైనమాలతిని హరించుట అదికియే యున్నది. మాలతిని మరల తెచ్చుటకై సౌదామనిని కవి ప్రథమాంకమందే ప్రస్తావించినాఁడు. అఘోరఘంటుఁడు, కపాలకుండల, సౌదామని, వీరందఱును శ్రీశైలమువారగుటయు, ఈయదుకునే దృఢపఱుచుచున్నది.

మాలతి యల్లికంగూర్చి భవభూతిస్వాభిప్రాయము.—

"భూమ్నా రసానాం గహనాః ప్రయోగాః । సౌహార్దహృద్యాని విచేష్టితాని,
ఔద్ధత్య మాయోజిత కామసూత్రం । చిత్రా కథా, వాచి విదగ్ధతా చ."

మాలతింగూర్చి కాళే (Kale) పండితులు వ్రాసినయభిప్రాయము నిపుణముగాను ఇమిడికగాను ఉన్నది. అది యే మన:—"ఈరూపకములో పెక్కుగుణములు కనఁబడుచున్నను ఇది ఒకవిధమైన (Clumsiness) మొద్దుతనము (లేక మోటుతనము, లేక, మడ్డితనము) చేత చెడినది. ఇట వృత్తము నేరిమితోనే సంవిహితమైనను, గ్రంథముయొక్క అతిదైర్ఘ్యముచేత దానిరంజన కొంత నొందియున్నది. ఈలోపములంబట్టి చూడఁగా ఇది రూపకరచనయం దాతనిప్రథమప్రయత్నముగాను, ప్రథమప్రయత్నములకు ఆనుషంగికము లగుగుణదోషమిశ్రము కలదిగాను ఉన్నది."

వీరచరితముంగూర్చి యించుక.

ఇది పట్టాభిషేకాంతము పూర్వరామచరితము. ఇందు కవి రామాయణకథలో కొన్నిభాగములను కొంచెకొంచెము మార్చినాఁడు. ఆదిలోనే విశ్వామిత్రాశ్రమమందే విశ్వామిత్రరామలక్ష్మణులతో సీతోర్మిళానుగత కుశధ్వజసమ్మేళనంబును, అటనే కుశధ్వజసన్నిధాగతమును శివధనుస్సును శ్రీరాముఁడు భంజించుటయు, రామలక్ష్మణులకు కుశధ్వజుఁడు సీతోర్మిళలను వాగ్దానము సేయుటయు.—ఇది యొకమార్పు. ఇం

కొకటి మంథరావేషమున శూర్పణఖ వచ్చి రామ ప్రవాసమును కైకేయీ ప్రార్థితముగా దశరథునికిం దెలిపి సాధించుట. కైకేయి మహారాజభార్య, ఆమెయందు నిందనీయవృత్తము చెప్పుట సరిగా దని కవి యిట్లు మార్చినాఁడు. రామునికి ఒరునితో పోరుచున్న వాలిని చెట్టుచాటునుండి కూలవేసినాఁ డనునింద లేకుండునట్లుగా కవి వాలిరాములకు ద్వంద్వయుద్ధముం గల్పించినాఁడు. ఇది యొకమార్పు, అని దిక్కు. ఇప్పుడు ఉపలబ్ధమైనమహావీరచరిత పుస్తకములలో పంచమాంకములో 47-వ శ్లోకము మొదలుగాఁ గలగ్రంథము భవభూతికృతము కాదు. సుబ్రహ్మణ్యకవికృతము. భవభూతికృతము నష్టము. ఇందువలన ఈగ్రంథమును కూడ లోకులు అంతగా మెచ్చలే దని తలంపఁదగియున్నది. ఆకారణంబున ఇందులో లేని విచికిత్సను ఈకవి ఉత్తరరామచరితలో చూపినాఁ డనియు, తలంపఁదగియున్నది. ఈరూపకత్రయముం గూర్చి భండారకారపండితుల యాశయమును కనుఁడు:—

Dr. Bhandarkar's. Preface to Malatimadhava.—"The Vira-charitra seems to have been Bhavabhuti's first attempt, for it does not exhibit that power and felicity of expression and insight into the human heart that the other two display and is often heavy and uncouth. Malatimadhava must have been his second work and the Uttararama Charitra the last."—

"The genius of Bhavabhuti was however, more of a lyric than of a dramatic nature. Notwithstanding the originality of conception involved in the plot of Malatimadhava, the poet does not show such a skill in the arrangement of his incidents and in the denouncement as is displayed by the author of the Mrichchhakati or even of the Mudrarakshasa. The incidents subsequent to the scene in the cemetery look like clumsy appendages and not like parts of a whole Kapalakundala is represented to have taken away Malati, simply to give an oppurtunity to the poet to display his power of depicting the feelings of a man in Viraha, and the incident appears by no means to harmonize with or to arise naturally out of the previous story. Neither is the poet very skilful in the portraiture of varied character. In this also he is surpassed by Sudraka. Bhavabhuti had not the power of putting himself mentally into various situations, of forgetting one and becoming quite a new man in another. But as the poet of nature and of

human passion and feeling generally, he occupies a very high rank among Sanskrit authors. Kalidasa, as Prof. Wilson remarks, has more fancy. He is a greater artist than Bhavabhuti. The former suggests or indicates the sentiment which the latter expresses in forcible language. ... ... The excellences and shortcomings of Bhavabhuti's genius are fully seen in the Uttararama Charitra. The incidents of that play are but few. There is very little movement. But the description of the forest scenery of Janashtana in the second act, and the portraiture of the griefs of Sita and Rama in the third are unrivalled. Uttararamacharitra is more adapted for the hall, than for the stage; it is more a Sravya than a Drisya Ḳavya, while the beauties of Sakuntala are more perceptible when acted than when read.The merits of the poet are also observable in Malati-Madhava, but not in such a developed form as in the other play, while to his usual faults, must be added the use of long prose speeches containing bewildering compounds. Such a thing can never succeed on the stage. Perhaps in this as in several other respects, Bhavabhuti was carried away by the conventionalism which had begun to prevail and the rules laid down by the critics; and the free play of his genius was obstructed. Long compounds constitute the poetic excellence called Ojas and this Ojas is according to Dandin the very soul of prose."

ఉత్తరరామచరితంగూర్చి మెక్డొనెలుగారి యభిప్రాయముం గనుఁడు :—

The Uttararama Charitra, or "The Later Fortunes of Rama," is a romantic piece containing many fine passages. Owing to lack of action, however, it is rather a dramatic poem than a play. The description of the tender love of Rama and Sita, purified by sorrow, exhibits more genuine pathos than appears perhaps in any other Indian drama.

నాటకలక్షణప్రతి.

దృశ్యము శ్రవ్యము అని కావ్యము రెండు విధములు. అందు దృశ్యము అభినయింపఁబడును. దానికే నటునియందు రామాదిరూపము నారోపించుటచేత రూపక

మని సామాంతరము. అభినయమనఁగా అవస్థను అనుకరించుట. రూపకము ఉపరూపకము అని రూపకము రెండు విధములు. అందు నాటకము ప్రకరణము భాణము ప్రహసనము డిమము వ్యాయోగము సమవకారము వీథి అంకము ఈహామృగము అని రూపకము పది విధములు. పదిరూపకములలో ఉ. రా. చ. నాటక మను తెగలోనిది. [కడమరూపకములకును ఉపరూపకములకును దానిదానికి చెప్పఁబడువిశేషము దప్ప సామాన్యలక్షణ మెల్ల నాటకమునకు ఎట్లో అట్లే ఎఱుంగవలయును.]

నాటకమునకు లక్షణము ఎట్లన:—నాటకమున ఇతివృత్తము ప్రసిద్ధమైనది. అయిదుసంధులు ఉండును. విలాసము బుద్ధిలోనగు గుణములును నానావిభూతులును ఉండును. అది సుఖదుఃఖములచేత సముద్భవించునది, నానారసములచే నిండినట్టిది. అందు అంకములు అయిదు మొదలు పదివఱకు ఉండును. నాయకుఁడు ప్రఖ్యాత వంశుఁడు రాజర్షి ధీరోదాత్తుఁడు ప్రతాపవంతుఁడు గుణవంతుఁడు దివ్యుఁడేని దివ్యాదివ్యుఁడేనియుఁ గావలయును. శృంగారమేగాని వీరమేగాని ఒకటే అందు ప్రధాన రసముగా నుండును. కడమ రసము లన్నియు అంగములు (అప్రధానములు) గా నుండును. కార్యనిర్వహణమందు అద్భుతరసము. కార్యమందు పనివడుపురుషులు నలువురేని అయిదుగురేని ముఖ్యులుగా నందురు. దానిని గోపుచ్ఛాగ్ర సమాగ్రముగా నిర్మింపవలయును.

అంకలక్షణము.— అంకమున నాయకునిచరితము ప్రత్యక్షముగా చూపఁబడును, రసభావములు వెలుంగుచుండును, శబ్దార్థములు అగూఢముగాను గద్యవాక్యములు చిన్నవిగాను ఉండవలయును, ఏదేనొక యవాంతర ప్రయోజనము సమాప్తి చెందవలయును, బిందువు కొంచెము అంటియుండవలయును, కార్యములు పెక్కుగా నుండఁగూడదు. బీజమునకు సంహారము కూడదు, నానాసంవిధానములు వలయును. పద్యములు మిక్కుటముగా నుండఁగూడదు. ఆవశ్యక కార్యములకు భంగము కలుగఁకూడదు కథ అనేకదినములు పట్టునదిగా నుండఁగూడదు. నాయకుఁడు ఆసన్నుఁడుగా నుండవలయును. పాత్రములు మువ్వురు నలుగు రుండవలయును.

ఈవక్ష్యమాణములు అందుం గూడవు.—దూరమునుండి పిలుచుట, చంపుట, యుద్ధము, రాజ్యము దేశము లోనగువానికి ఉపద్రవము, పెండ్లి, భోజనము, శాపము, ఉత్సర్జనము, మరణము, రతము, దంతక్షతములు సేయుట, నఖక్షతములుసేయుట, ఇట్లు లజ్జాకరములగు నితరకృత్యములును, శయనించుట, మోవియానుట, ఇత్యాదులు, నగరాదులను ముట్టడించుట, స్నానమాడుట, మైపూఁతపూసికొనుట,—ఇవి అంకమందు చూపఁగూడదు. అంకము మిక్కిలి దీర్ఘముగా నుండఁగూడదు, దేవీపరిజనాదుల

యు మంత్రులయు వణిజులయు భావరసోద్భవములైన ప్రత్యేకచిత్రచరితములతోఁ గూడినదై యుండవలయు; దానియంతమున పాత్రము లందఱును నిష్క్రమింపవలయును.

రంగద్వార ప్రస్తావనాదులు కలదై బీజమును ఫలమునుగలదై ఒక యంకము గర్భములోపల ప్రవేశించినదైన మఱియొకయంకము గర్భాంక (Interlude) మనఁబడును. ఉదా. బాలరామాయణమందలి సీతాస్వయంవరమును, ఉ. రా. చరిత్రమందలి కుశలవ జననభాగమును, మఱియు ప్రతాపరుద్రీయమందు అష్టమాంకమున ఓడలో సుల్తాను మ్రోల వర్తకు లాడించిన భాగమును.

నాటకమందు ముందుగా పూర్వరంగము, అటుపిమ్మట సభాపూజ, తర్వాత కవిని పేర్కొనుట, నాటకమును గూడ పేర్కొనుట, తర్వాత ప్రస్తావన. అందు నాట్యవస్తువుకంటె ముందుగా రంగవిఘ్నోపశాంత్యర్థము నటులు గావించునట్టిది పూర్వరంగ మనఁబడును. దీని యంగములలో ముఖ్యమైనది నాంది యనునది. ఆశీర్వచనముతోఁ గూడినట్టిది దేవద్విజ నృపాదులస్తుతి నాంది యని చెప్పఁబడును. అది మంగళకరములైన శంఖ చంద్ర కమల చక్రవాక కైరవములను వచించునదియు,ఎనిమిదేని,పండ్రెండేని పదములు గలదియుఁ గావలయును. ప్రాయికముగా నాటకములలో నాంది యని తలంపఁబడుచున్నట్టిది పూర్వరంగముయొక్క రంగద్వారనామకమైన యంగముగాని నాంది గాదని కొందఱి మతము.

సూత్రధారుఁడు మధురములును కావ్యార్థసూచకములును అగు శ్లోకములచేత రంగమును ప్రసన్నముంగావించి రూపకనామమును కవినామ గోత్రాదులను కీర్తింపవలయును. భారతీవృత్తి నవలంబింపవలయును. ప్రాయికముగా నేదే నొక ఋతువును ప్రస్తావింపవలయును. భారతి యనఁగా సంస్కృతప్రాయమును నరాశ్రయము నగు వాగ్వ్యాపారము.

సూత్రధారుఁడు నటితోనేని విదూషకునితోనేని పారిపార్శ్వకునితోనేని, కూడుకొన్నవాఁడై తమకార్యములనుండి యుత్పన్నములై ప్రస్తుతమును ఆక్షేపించునవైన చిత్రవాక్యములచేత చేయు సల్లాపము ఆముఖ మనియు ప్రస్తావన యనియు చెప్పఁబడును.

ఏ వస్తువు నాయకునికి అనుచితమేని, రసమునకు విరుద్ధమేని, అగునో దానిని వదలవలయును, వేఱువిధముగా నేని కల్పింపవలయును.

అంకములయందు చూపరానిది అయినను అవశ్యము తెలుపవలసినదియగు కథను అర్థోపక్షేపకములచేత చెప్పవలయును. అర్థోపక్షేపకములు అయిదు—విష్కంభక ప్రవేశక చూళి కాంకావతా రాంకముఖములు.

విష్కంభకము భూతభవిష్యత్కథాంశములను తెలుపును, సంక్షిప్తార్థముగా నుండును, అంకమున కాదిలో చూపఁబడును. అది ఒకరో యిద్దఱో మధ్యపాత్రములచే జరుపఁబడిన యెడల శుద్ధమనఁబడును, నీచమధ్యపాత్రములచే జరుపఁబడినచో సంకీర్ణమగును.

ప్రవేశకము నీచపాత్రములచే నీచవాక్యములచే చేయఁబడును. రెండంకముల నడుమ వచ్చును. మిగత లక్షణము విష్కంభమున కెట్లో అట్లే.

చూళిక యనునది పరదాలోనివారు చేయునట్టి యర్థసూచన.

అంకాంతసూచిత పాత్రములు ఆయంకమునకు తెంపు లేనియట్లుగానే పై యంకమును తొడంగుట అంకావతార మనఁబడును.

ఒకయంకములో అన్ని యంకముల సూచనయు సేయఁబడునేని దానిని అంకముఖ మందురు.

బీజ బిందు పతాకా ప్రకరీ కార్యములు అయిదు అర్థప్రకృతులు.

ఇంచుకగా ఉద్దేశింపఁబడి బహుప్రకారముల వ్యాపించునది ఫలమునకు ప్రథమహేతువు బీజ మనఁబడును.

అవాంతరకథ విచ్ఛేద మొందినప్పుడు దానిని పైకథతో సంధానము చేయునట్టిది బిందువు.

వ్యాపి యగు ప్రాసంగికవృత్తము పతాక యనఁబడును.

ప్రాసంగికమై ఏకదేశస్థమగు చరితము ప్రకరి.

ఏది సాధింప నపేక్షితమో దేనికొఱకై యారంభమో, దేని సిద్ధిచే సమాప్తియో అది కార్య మనఁబడును.

ఫలార్థులు తొడంగిన కార్యమునకు అయిదు అవస్థలు:—ఆరంభ యత్న ప్రాప్త్యాశా నియతాప్తి ఫలాగమములు.

వరుసగా ఈయైదవస్థలును మున్నుచెప్పిన యర్థ ప్రకృతులతో యోగముం బొందుటచేత ఇతివృత్తము అయిదు భాగము లగును. అవి క్రమముగా ముఖ ప్రతిముఖ గర్భ విమర్శోపసంహారము లని అయిదు సంధు లగును.

ఉ. రా. చ. యందు 1 అంకమున ముఖసంధి, 2-3 అంకములందు ప్రతిముఖసంధి, 4-5 అంకములందు గర్భసంధి, 6 అంకమున విమర్శసంధి, 7 అంకమున నిర్వహణసంధి. ఇత్యాది నాటకలక్షణసమన్వయము ఈగ్రంథమున వ్యాఖ్యానవశమున తెలుంగవలయును.

ఉపోద్ఘాతము.

ఉ. రా. చ. కథ.

శ్రీరాములవారికి పట్టాభిషేక మయినది. ఋశ్యశృంగుఁడు తొడంగిన ద్వాదశ
వార్షికసత్త్రమునకు కౌసల్యాదిరాజమాతలు వసిష్ఠారుంధత్యధిష్ఠితలై చనిరి. అనంతరము
సుగ్రీవ విభీషణాదిమిత్రులు వీడుకోలు వడసిరి. అటుపిమ్మట జనకమహారాజుకూడ
వీడుకోలుగైకొని యేఁగెను. తండ్రిగారు తన్ను విడిచిపోయినందులకు దుర్మనాయ
మానయైన సీతాదేవిని రాముఁడు ఓదార్చుచుండెను. ఆసమయాన ఋశ్యశృంగా
శ్రమమునుండి అష్టావక్రముని సీతారాములకు గురుజనసందేశముం దెచ్చెను. అందు
సీతకు వసిష్ఠులవారు "అమ్మాయీ, నీకన్న భాగ్యవతి యెవ్వరు! వీరప్రసవవగుదువు
గాక" అని సందేశించిరి. "అది యట్లే యగును, ఋషులవాక్యము తప్పదు" అని
శ్రీరాములవారు వక్కాణించిరి. శ్రీరాములకు వసిష్ఠసందేశము 1 (4); అందులకు
వారియుత్తరము 1 (5). సీతకేమేని వేఁకటికోర్కి కలిగెనేని తప్పక దానిం దీర్పవలసి
న దనియు శ్రీరాములకు వసిష్ఠసందేశము. అష్టావక్రులు నిర్గమింతురు. అంతట
లక్ష్మణుఁడు వచ్చి సీతాచిత్తవినోదనార్థము తాను వ్రాయించినపూర్వ రామచరి
త్రము పటములందు సిద్ధమైనదని తెలుపును. దానిం గనుటకు అందఱును చిత్రశాలకుం
బోవుదురు. అచ్చట చిత్రగతవృత్తాంతములం బరికించుచుందురు. అందు జృంభకాస్త్ర
దర్శనంబున శ్రీరాములవారు అయ్యస్త్రములను సీతాప్రసూతికి ప్రసాదింతురు. చిత్తి
రువుం జూడఁగా సీతాదేవికి వెండియు ప్రసన్నగంభీరములైన వనవీథులయందు విహ
రింపను భాగీరథీనదియందు పవిత్రశీతలజలంబుల నాడనుం గోరికపొడమును. గర్భ
దోహదమును తప్పక నెఱవేర్పుమన్న వసిష్ఠసందేశమును శిరమున వహించి శ్రీరాముల
వారు వెంటనే సీత కోరిన యాకోర్కిని తీర్చువారలై కుదుపులేనితేరుం దెమ్మని
లక్ష్మణుం బంపిరి. సీత బడలికచే రామబాహువు తలయంపిగా నిద్రించును. ఆసమ
యాన దుర్ముఖుఁ డనుపరిచారకుఁడు వచ్చి లోకులు సీతాదేవికి పారిశుద్ధ్యమున సడి
వెట్టుచున్నా రని శ్రీరాములవారిచెవిలో చెప్పును. అంతట శ్రీరాములవారు దుఃఖాబ్ధి
మగ్నులై సీతతోఁగూడ నరణ్యమునకు పోవం దామ మున్నుచేసికొన్న సంకల్పము
నుజ్జగించి ఆమెనుమాత్రమే పంపువారలై ఎదుట నున్న కూడఁబోవలసివచ్చునని
ఆమెను నిద్రితను వీడి గంగాపృథ్వీదేవతలే రక్షింతు రని వారిని స్మరించి వేఁడుకొని
యేఁగుదురు. ఆమెను అడవిలో వదలి రమ్మని లక్ష్మణునికి ఆజ్ఞ పంపుదురు.
అతఁడు తేరుదెచ్చి ఆమె నందులో నుంచుకొని పోయి వాల్మీకాశ్రమముచెంత
గంగకడ వదలి మరలును.

సీత ఈవిధమున తన్ను ఒంటిగా నడవిం ద్రోచినందులకు కారణ మెఱుఁగక శోకించుచున్నదై ఘాతుకమృగములు తన్ను మెసవఁజూచుచు పైకొనుచుండ, ప్రసవవేదనలుం బొడమఁగా భరింపలేక ఎట్టులో పోయి మృతికై భాగీరథియందు పడినది.

అనంతరము కొన్నియేండ్లకు పాలు గుడుచుట మానినప్రాయమువారిని ఇరువురం గవలను భాగీరథి వాల్మీకికి తెచ్చి ఇచ్చి వారి నామధేయములు కుశలవు లనియు వారికి జృంభకాస్త్రములు జన్మసిద్ధము లనియు వచించి పోయినది. వారిని మహాముని అతిహర్షముతో కైకొని అతిప్రీతితోఁ బెంచి చూడాకర్మము గావించి వేదము దక్క కడమ సకల విద్యలను నేర్పి పిమ్మట గర్భైకాదశవర్షమున క్షాత్త్రకల్పంబున ఉపనీతులం గావించి వేదములు నేర్పినాఁడు.

ఒకనాఁడు వాల్మీకి మాధ్యందినసవనమునకై తమసానదికిం బోయి అట కలయుక లోనున్న కొంగలలో మగకొంగను వేటకాఁ డొకఁడు కోల నేయం గని శోకముచే వానిని చెట్టవేసితివిరా యని మందలించెను. ఆ మందలింపువాక్యము అనుష్టుప్ఛందస్సుగా నుండెను. దాని నరసి యాశ్చర్యపడుచున్న యా మునికడకు బ్రహ్మ వచ్చి ప్రత్యక్షమై "ఓ ఋషీ, వాగ్బ్రహ్మమును ఎఱింగితివి. కావున రామచరితమును రచింపుము. నీప్రతిభకు సర్వము ఎఱుకపడును. ఆదికవి వైతివి." అని హెచ్చరించి యంతర్హితుఁడాయెను. అట్లే వాల్మీకి రామాయణమును రచించెను.

ఇట శ్రీరాములవారు యజమానురాలింగా సీతకు బదులుగా బంగారు సీతాప్రతిమను పెట్టుకొని అశ్వమేధ యాగముం దొడంగి లక్ష్మణకుమార చంద్రకేతు రక్షితముగా గుఱ్ఱమును వదలిరి.

పిమ్మట బ్రాహ్మణుఁ డొకఁడు లేత మృతపుత్త్రుని బాలుని రాజద్వారమునం బెట్టి ఱొమ్మున బాఁదుకొన సాగెను. కరుణామయుఁడు శ్రీరాముఁడు రాజాపచారము లేక రాష్ట్రమున అపమృత్యువు లుండ వని తనమీఁదనే దోషము మోపుకొనెను. అంతట నశరీరవాక్కు 'ఓ శ్రీరాముఁడా, శూద్రుఁ డొకఁడు శంబూకుఁ డనువాఁడు తపస్సు చేయుచున్నాఁడు. వాని తలద్రుంచుట నీకు విహిత కృత్యము; వానిని కడపి బ్రాహ్మణబాలుని బ్రదికింపుము." అని వినఁబడెను. వెంటనే శ్రీరాముఁడు ఖడ్గపాణియై పుష్పకమెక్కి ఎల్లదిక్కుల నరసి జనస్థానమందు ఆశూద్రతాపసుని కనిపట్టి తల గొట్టెను. వెంటనే వాఁడు దివ్యపురుషుఁడై రామునిపాదముల కెరఁగి, ఎల్లవారును వెదకునట్టి యా రామపాదములు దుష్టశూద్రుని తన్ను వెదకుకొని యాదండకారణ్యమునకు వచ్చిన యనుగ్రహమును కీర్తించి సత్సంగజమైన మృతిసయితము దివ్యమహిమ

ప్రసన్నమయినదని వారిని స్తుతించెను. ప్రభువు వానికి దివ్యలోకములకుం బోయి దివ్య భోగము లనుభవించుట కనుజ్ఞ యొసంగెను.

“దండక యంటివే ఇదేమి దండకారణ్యమా?” యని శ్రీరాములు శంబూకు నడిగిరి. దండకయే యని యాతఁడు వచించెను. అంతట శ్రీరాములకు దాని నానా భాగములును ఆనవాలయినవి. శంబూకుఁడు వారికి వారిచేత ఖర దూషణ త్రిశిరసులు మడిసిన తావగు జనస్థానమును, అక్కడి కాఱడవులను, ఎఱుకపఱిచెను. రాములవారు “తేనియతావులు గుబుల్కొను మన్న యావనములయందు సీతతోఁ గాఁపురముండెదను” అని సీత పూర్వము చెప్పిన తత్ప్రియకాంతారములం జూచి పూర్వపరిచితము లైన యా ప్రశాంత గంభీర మన్యమారణ్యములను, ఏళ్లను, కుహరములను, ఆనవాలు పట్టుట వ్యగ్రచిత్తులై యుండిరి. “క్షణములో అగస్త్యమహర్షి దర్శనము చేసికొని వచ్చెదను” అనిచెప్పి శంబూకుఁడు పోయి, శ్రీరాములరాకను ఋషికిం దెలిపి “తన్ను దర్శించి పోయి యశ్వమేధముం గావింతువుగాక,” యని రాములకు అగస్త్యులవారు పంపిన సందేశమును అందించెను. రాములవారు జటాయుు శిఖరమును దానిక్రింద తమ పర్ణశాలయుండిన తావును, తమకు చిర నివాసమయిన పంచవటిని కని, కడు దుఃఖితులైరి. వారికి శంబూకుఁడు వారు మున్నేఁగిన క్రౌంచావతగిరిని ఆ గోదావరిని చూపి వీడుకోలు వడసి తన దివ్యగతికిఁ బోయెను. రాములవారు అగస్త్య దర్శనమునకుం బోయి వచ్చెద నని పంచవటితోఁ జెప్పుకొని నిర్గమించిరి.

శ్రీరాములవారు అగస్త్య దర్శనము గావించిరి. అంతట అగస్త్యపత్ని లోపాముద్రాదేవి విరహాకృశుని శ్రీరాముని గాంచి, ఆయన తమ కడనుండి తరలుచో సీతా విస్రంభసాక్షు లయిన యాపంచవటీ ప్రదేశములను చూచుటకు పోక మానఁడనియు, ఆదర్శనముచే ఆయనకు ప్రమాదము కలుగు ననియు వెఱచినదై గోదావరీదేవికి మురళయను నదీదేవతముఖంబున ఆవార్త దెలిపి, శ్రీరాముఁడు మూర్ఛిల్లినప్పుడెల్ల కమలకింజల్క పరిమళబంధురము లగు తన యలల చల్లని పిల్లతెమ్మెరలచే తేర్చుచుండు మని హెచ్చరిక పంపినది.

పూర్వము సీత భాగీరథిలోఁ బడియెఁగదా ; అట నామె నీటిలో నిరువురం గుమారులం గనలం గన్నది. వారే కుశలవులు, వారినే భాగీరథి వాల్మీకికి అప్పగించినది. వారి కిప్పుడు పంద్రెండవయేఁటి మంగళంపుముడిం గట్టెడుదినము రాఁగా, అందులకై ఆదేవి తానును లోపాముద్రగొన్న వెఱపునే వహించి సీతను తమరాజర్షి వంశజనకుఁడైన భగవంతుని సూర్యుని శ్రేయఃప్రదుని స్వహస్తాపచిత కుసుమములతో పూజింప వలసినదని యుపదేశించి, ఏదో గ్రహాచారపువ్యాజమున రామరక్షార్థము

ఇటకు గోదావరికిం బంపినది. గోదావరినుండి వెలువడు ననంతరము సీతకుం దోడుగా నుండ తమస యను నదీదేవతను నియమించినది. తన ప్రభావముచేత వనదేవతల కంటికి సైతము, మఱి మనుష్యులమాట చెప్పనలయునా, సీతను అగపడకుండంజేసి ఆ మాట ఆ యిరువురకుం దెలిపినది. సీత గోదావరినుండి లేచివచ్చి పూవులుగోయుచుండును.

శ్రీరాముఁడు అగస్త్యాశ్రమమునుండి వచ్చి పుష్పకము దిగి అచటి యా యా పరిచిత ప్రదేశములం గని శోకాభిభూతుఁడై మూర్ఛిల్లును. దానిం గని సీత వడవడ వడంకుచు తమసాప్రేరణచే సమీపించి శ్రీరాములను ఎదయందును నొసటనుం దాఁకును. రాముఁడు తెప్పిరిలి ఆస్పర్శ సీతచేతిది యని గ్రహించి సీతను నలుగడలను వెదకును. భాగీరథీ ప్రభావంబునంజేసి సీత ఆయనకుఁ గానిపింపదాయెను. అంతలో "సీత పెంచిన గున్నయేనుఁగును వహాద్వితీయము ఒక మదపుటేనుఁగు ఆ పిడిబెడఁగులకై పైకొన్నది. ఎవరేని ఆయేనుఁగుఁ గొదమను కావరా!" అని వనదేవత బిగ్గరగా పలికెను. శ్రీరాముఁడు ఆ దుష్టగజమును దండించుటకై లేచును. అంతలో ఆకూయి యిడినవనదేవత వాసంతి వచ్చి యాతనిని ఆనవాలుపట్టును. రాముఁడును ఆమెను కనుంగొని ఆమెమాటబడి ఏనుఁగుల పోరాటపు స్థలమునకుం జనును ఇంతలో నాతని పుత్త్రికుఁడైన యేనుఁగుఁగొదమ ఆమత్తేభమును మోఁది తఱిమివైచి తన ప్రియకు అనువర్తన సేయుచుండును. అందుఁకు సీతారాములు సంతసిల్లుదురు. ఆకొదమం గని సీత తన కుమారులు ఎట్లున్నారో అని తలఁచుకొనును. అంతనట ఆమె మున్ను పెంచిన నెమలియు, గున్నకడపయు, కనఁబడును. రాముఁడు సీత పెంచిన తరులను పక్షులను లేళ్లను కనుచు శోకాతివేగముచే నేడ్వం దొడంగును. "ఆయడవిలో సీత ఏమయినదయ్యా?" అని వాసంతి యడుగఁగా రాముఁడు ఘాతుకమృగభక్షిత యైనదని చెప్పి, మఱి మఱి యేడిచి మూర్ఛిల్లెను. సీత వెండియుం బోయి తాఁకును. రాముఁడు తేఱి ఆమె చేయిపట్టుకొని సీత దొరకిన దని వాసంతితో పలుకును. వాసంతి అతనికి ఉన్మాదావస్థ కలిగిన దని తలంచియుండ, రాముఁడు సీతా కరస్పర్శచేత మోహితేంద్రియుఁడై తన చేతిపట్టు నిలుపుకోలేక రవంత నీవుపట్టుకొని యుండుమని సీతాకరమును వాసంతికరమున నిడంబోవును. ఆసందులోఁ కరము లాగికొని సీత అపసరిల్లును. అప్పటికి రాముఁడు వాస్తవముగా తాను ఉన్మత్తుఁడే అని నమ్మెను. రాముఁడు తాను పోవలయు ననియు, బంగారు సీతాప్రతిమను సహధర్మచారిణిగా నుంచుకొని అశ్వమేధము చేయనున్నట్టును వాసంతితోఁ బలికి వీడుకోలు వడయును. తన ప్రతికృతియే యయినందులకు సీత కరము సంతసిల్లును. రాముఁడు అయోధ్యకు తరలును. సీత సతమస సూర్యుని పూజింపంబోవును.

శ్రీరాముఁడు వాల్మీకాశ్రమము మీఁదుగా పుష్పకమును సాగించును. అప్పటికి సత్త్రము ముగిసి ఋశ్యశృంగునిచే అంపకము బొంది అరుంధత్యాదులు కోడలు లేని యయోధ్యకు మేము పోమని నిశ్చయించుకొన్నవారై వసిష్ఠప్రతిబోధన బడి వాల్మీకాశ్రమమునకుఁ జనిరి. చంద్రకేతుండును జన్నపు గుఱ్ఱమువెంట నటకే వచ్చెను. జనకరాజు తనపురాణమిత్త్రుని వాల్మీకిని దర్శించుటకు తన తపః ప్రదేశమయిన చంద్రద్వీపమునుండి అటకే వచ్చెను. కౌసల్యాదులు జనకుఁ గలయుదురు. జనకరాజు రామునిపై క్రోధోద్రేకము నూపును. అరుంధతివచనములచే శాంతిం జెందును. వసిష్ఠాదులు వచ్చినకారణమున వటువులకు శిష్టానధ్యాయనము లభింపఁగా లవుఁడు విప్రవటువులతోఁగూడ ఆటమెయి ఈవృద్ధులున్న తావున కరుదెంచును. వారు క్షత్త్రియబ్రహ్మచారి లక్షణలక్షితు నితనిం గని ఇతనియందు సీతారాముల పోలికం గని వారిపుత్త్రుఁడోయని ఆసతో భావించియు మరల నిరాశఁజెందుచును ఉందురు. బాలు నడిగినను దెలియరాదాయెను. ఇంతలో గుఱ్ఱము వచ్చెను. దానిం గని లవుఁడు వటువులతో పరుగునంబోవును. అశ్వరక్షకులు "సప్తలోకైకవీరునిది యీ గుఱ్ఱము. పృథివిలో మఱి వీరుఁడున్న దీనిం బట్టుముగాక!" అని ఘోషింతురు. అభిభీషికకు కినిసి లవుఁడు గుఱ్ఱమును పట్టును. వదలుమని సైనికులు కత్తులు ఝళిపించుచు లవుని బెదరింతురు. తాపసవటువులు ఈగొడవ మనకేల, లేడిదాఁటులఁ బరారి యగుదము రమ్మని పిలిచిన, లవుఁడు పోఁడు. వారు పలాయితులైరి. లవుఁడు ఒంటరి, లెక్కకు మించిన సైనికులను జక్కాడించుచుండెను. వారు దిగులుపడి సాయమునకై కుయివెట్టుచుండఁగా చంద్రకేతుఁడు వచ్చి లవు నెదుర్కొనెను. ఇరువురును ఒండొరులపై అకారణప్రేమ వహింతురే గాని పోర నిచ్చగింపరు. అయినను చేయునది లేక పోరుదురు. లవుఁడు జృంభకాస్త్రముచేత సైనికులను స్తంభితులం జేయును. చంద్రకేతుఁడు ఆగ్నేయాస్త్రమును, లవుఁడు వారుణాస్త్రమును, చంద్రకేతుఁడు వాయవ్యాస్త్రమును, ప్రయోగించిరి. ఇంతలో శ్రీరాములు పుష్పకమున వచ్చి మంచి మాటలతో వారి పోరాటమును మాన్పించుచు వారినడుమనే దిగుదురు. ఆమహాపురుషుని వాక్కుచే బాలురు యుద్ధము మానిరి.

చంద్రకేతువు రాములవారికి నమస్కరించి, లవుని ఆయనకు తనచెలికానిఁగా ఎఱుకపఱిచి యుద్ధకారణమును విన్నవించును. లవుఁడు చంద్రకేతువువలన ఆయన శ్రీరామచంద్రుఁడని తెలిసికొని, ఆయనకు ప్రణామము చేయును. రాములవారు ఆబాలుని ఒడిలో కూర్చుండఁబెట్టుకొని సీతాసాదృశ్యము గని ఆతని వృత్తాంతమడుగుదురు. బాలునినసలుతత్త్వము తెలియరాదాయెను. బాలుఁడు వాల్మీకిశిష్యుఁడనియు

తల్లిదండ్రుల నెఱుంగఁ డనియు, ఆతనికి కుశుఁ డని యన్న కలఁ డనియు, ఆయన్న వాల్మీక్యాజ్ఞచేత త్వరితమయిన శ్రీమద్రామాయణములోని యంతిమభాగమును రూపకరూపమున నిబద్ధమును అప్సరలచే ఆడించుటకై భరతమునిచేతి కిచ్చుటకు భరతాశ్రమమునకుం బోయియున్నాఁ డనియు, ఆరామాయణమును సీతాపరిత్యాగము వఱకు తాము గఱచియున్నా మనియుం దెలియును. ఇట్లు వీరు భాషించుచుండఁగా కుశుఁడు భరతాశ్రమమునుండి ప్రతినివృత్తుఁడై వటువులవలన లవచంద్రకేతు యుద్ధవార్త విని యతిరోషముతో చంద్రకేతువుమీఁదికి వచ్చుచుండెను. శ్రీరాములం గనంగానే అతని హృదయమున గురుభక్తియు నదాకారత్వవాంఛయుం బొడమెనుగాని వైరమన్నమాట లేదాయెను. అతఁడును రామమూర్తిని లవునివలన నెఱింగి వినీతుఁడై దరిసి ప్రణమిల్లెను. రామమూర్తి సీతపోలిక అతనియందును గని ఆతనిని ఒడిలోఁ గూర్చుండఁబెట్టుకొని రామాయణశ్లోకములు చదివించి విని అవి తమ (సీతారాముల) యనురాగాతిశయముం దెల్పువాక్యములగుటచే ఆస్మరణమువలన శోకమున మునింగి బాష్పపూరితవదనుఁ డైనంత, నచటికి బుడుతలకయ్యంపువార్త విని దిగులున అరుంధతీ వసిష్ఠ జనకాదు లందఱును వచ్చిరి. రాముఁడు వారిం గలసి సంభాషించును.

అనంతరము వాల్మీకి [illegible] సకల స్థావరజంగమ భూతగ్రామము మ్రోల రామాదుల సన్నిధని ప్రాచేతసోక్తరూపకము నాడించును. అది కుశలవుల జననమును చూపును సీతను భాగీరథి [illegible] ఇత్యాదికమును తెలుపును. బయట రామాదులు చూచిన కుశలవులే [illegible]. [illegible] అరుంధతీవాక్యములచే సీతా ప్రభావము నెఱింగి [illegible] నమస్కరింతురు. అరుంధతి ఆమెను [illegible] శ్రీరాముని కప్పగించును. శ్రీరాముఁడు [illegible]. సీత శోకము [illegible] రామునిం గాంచును. వాల్మీకి కుశలవులను తెచ్చి తల్లిదండ్రుల కప్పగించును. వారును కౌసల్యాజనకాదులును ఆ [illegible] నుండి వచ్చిన లవణాంతకుఁడు శత్రుఘ్నుఁడును, శాంతాఋష్యశృంగులును ఆదులు కలసి కొందురు.

విపర్యాసములు.

ఈకథయందు భవభూతి కొన్ని విపర్యాసములు గావించినాఁడు. ఎట్లన.— మూలములో శత్రుఘ్నుఁడు సీతా [illegible] కొలఁది కాలమునకు లవణహననార్థము తరలినాఁడు. దారిలో నీయన వాల్మీకియాశ్రమవనంబున బసచేసిననాఁడే కుశలవులు జన్మించిరి. ఆయన లవణుని [illegible] పురిని విస్తీర్ణము గావించి పండ్రెండు ఏండ్లు ఏలి [illegible] శత్రుఘ్నుఁడు [illegible], తనతనయులను నిలిపి తాను అన్నను చూడ నయోధ్యకుం బోయి, అన్ననే సేవించుచుండెను. పిమ్మట కొన్ని

మాసములకు బ్రాహ్మణశిశుమృతి, తత్సంజీవనార్థము రామకృత శంబూకహననము, అనంతరము అగస్త్యదర్శనము, మరల అయోధ్యంజేరినతర్వాత అశ్వమేధమున కుత్సహించి లక్ష్మణరక్షితముగా గుఱ్ఱమును విడుచుట. సంవత్సరము ముగియునప్పటికి లక్ష్మణుఁడు గుఱ్ఱముతో పృథివియెల్లం దిరిగి, ఎల్లరాజులవలనను కట్నంబులు తెచ్చి యయోధ్యం జేరును. యాగము జరుగుచుండును. కుశలవులు వాల్మీకియానతిని రాముని కడ రామాయణముం బాడుదురు. ఆసందర్భమున రాముఁడు ఆ శిశువులను తన పుత్త్రులనగా శంకించి నిరూఢ్యర్థమై సీతను వాల్మీకాశ్రమమునుండి రప్పించును. సీత వచ్చును. సీత నిష్కల్మష యని వాల్మీకి సభాసదులతోను రామునితోను వాక్రుచ్చును. సీత,

శా. "రామస్వామిపదాంబుజంబు లెద నారాధింతు నేనిన్ సదా
రామాజ్ఞన్ జరియింతునేనిఁ దగు జాగ్రత్స్వప్నసుప్త్యాద్యగులం
రాముం దప్పనిదాన నాటయు యథార్థంబేని నాతల్లి యో
భూమీ యీయెడఁ ద్రోవఁ జూపి ననుఁ గొంపోవమ్మ నీలోనికిన్." ఉ. రా.

అని పలికి భూమిలోనికి అడంగును.

"ఏవ ముక్తే తయా సాధ్వ్యా రన్ధ్రాత్ సద్యోభవా ద్భువః
శాతహ్రాద మివ జ్యోతిః ప్రభామణ్డల ముద్యయౌ.
తత్ర నాగఫణోత్క్షిప్తసింహాసననిషేదుషీ
సముద్రరశనా సాక్షాత్ ప్రాదురాసీ ద్వసున్ధరా.
సా సీతా మఙ్కమారోప్య భర్తృప్రణిహితేక్షణామ్
మా మేతి వ్యాహరత్యేవ తస్మిన్ పాతాళ మభ్యగాత్." రఘు. 15.

శ్రీరాముఁడు నిజపుత్త్రులను కుశలవులను గ్రహించి అశ్వమేధంబును సమాప్తి నొందించును.

ఇది వాల్మీకివిరచితోత్తరకాండ కథాపట్టిక. ఇందు కుశలవులు గుఱ్ఱముం బట్టుటయు, వారితో పోరును, లేవు. జైమినిభారతకథ ఇంతకన్నను ఉ.రా.చ. కథం బోలి యున్నది. అందు అశ్వమేధయాగకథ యిట్లున్నది:—

యజ్ఞాశ్వముతో శత్రుఘ్నుం బంపుదురు. అది వాల్మీకాశ్రమమునకుఁ జనును. లవుఁడు దానిని కట్టివైచును. శత్రుఘ్నుఁడు లవు నోర్చి తురగమును విడిపించుకొని మూర్ఛితుని లవునిం దనయరదముపై నిడుకొని తనగము వెంబడిం జనును. ఈవృత్తాంతము విని కుశుఁడు తఱుముకొనివచ్చి, శత్రుఘ్నుం దాఁకును. శత్రుఘ్నుఁడు పడును.

లవుఁ డన్నం గలియును. పిమ్మట శ్రీరాములు లక్ష్మణుం బంపుదురు. అతఁడును కుశునిచేఁ గూలును. అంత రాముఁడు శోకించి భరతుం బంపును. అతఁడునుం గుశుచేత పడును. అనంతరము శ్రీరాములు స్వయముగా వచ్చి బాలురతోఁ బోరి మూర్ఛితులగుదురు. వాల్మీకి వరుణలోకమునకుం బోయియున్నప్పుడు ఈగందరగోళము జరిగినది. ఆయన వచ్చి వృత్తము విని శ్రీరాములకడకుం జని మూర్ఛితుల నాశ్వాసితుల నెల్లం దేర్చును. రాములవారికి కుశలవులను తత్పుత్త్రులని తెలిపి సీతతోఁగూడ అప్పగించును. వారిం దోడ్కొని రాముఁడు తానును సోదరులును అయోధ్యకుం బోవును. అచట రాముఁడు సుతభార్యాయుతుఁడై యజ్ఞము ముగించి సుఖముండును.

భవభూతి ఈ జైమినిభారతీయకథా సరణిని హెచ్చుగా నవలంబించినను ఔచిత్యపోషణకై పెద్దలను తమనిసుఁగులచే అపజయముం బెట్టక, వారి బాలునే ఇంకొకని చంద్రకేతువును తెచ్చి ఈయిరువురిలో చిన్నవానికే ఉద్దిగా పెట్టినాఁడు. అతనికేనియు అపజయము వలదు రానీయక భావి సంఘటనార్థము రాములవారినే యుద్ధము మాన్ప రప్పించినాఁడు. ఆరాక వారికార్యమార్గముననే సంభవించినదిగా నుండునట్లుగా ఉత్తరకాండలోని కథ ననుసరించినాఁడు. అది యెట్లన.—విప్రబాలక మృతి, తత్సంజీవనార్థము శంబూకవధ, యగస్త్యులవారిని దర్శించుట, వారికడ నుండి అయోధ్యకు మరలఁబోవుచు మార్గవశమున పూజ్యాతిక్రమ పరిహారార్థము వాల్మీకాశ్రమ సమీప గమనము, అని యివ్విధమున సంవిధానము విరచితము.

ఈసందర్భముననే కొన్ని లఘువిషయములను హెచ్చరించెద. ఈనాటకమందు సకల వృత్తములును ప్రయత్నపూర్వములుగాక, ఎవరును ముందుగా పన్నినవిగాక నాయకాది లోకయాత్రానుషంగికముగానే సముత్పన్నములుగా మహాకవిచేత గ్రుచ్చఁబడినవి. అంతటను ఆయా మహనీయుల యౌన్నత్యమునకు ఏలోపము రాకుండునట్లు ఔచిత్యము కాపాడఁబడినది. మహారాజ భార్యకుఁ గలిగిన నిందను కవి ఆమెచెవిని బడిన ఆదుఃఖము వివాసనసమయమున అనిర్వచనీయ మగునని ఆమెకుఁ దెలియనీయలేదు. కవి దాని ప్రస్తావము ఎక్కడ వలసినను చెవిలో చెప్పించినాఁడు. స్పష్టముగా చెప్పవలసిన సమయములలో అపవాద మని మాత్రము పలికించినాఁడేగాని కంఠోక్తముగా తత్స్వరూపమును ఉచ్చరింపలేదు. ఈతీరున ఆదివ్యాదివ్యుల మహిమం గాచిన నేర్పు కరము హృదయంగమమై ఈనాటకమునకెల్ల నుత్తమాలంకారమై యున్నది. అపవాదకథను జైమిని భారతములోఁ గనుఁడు;—

చ. "రజకి యొకర్తు నాథుఁడు తిరస్కృతి చేసినఁ బుట్టినింటి కేఁ
గ జనకుఁ డాత్మజం గని జగజ్జనగాత్రమలీమసాంశుక

వ్రజములు శుద్ధి సేయు నిజవంశము మైలపడంగఁ జేసి, యిం
టి జగడ మింటిలోన హావణింపక నీ విటు లొంటి వచ్చుటల్.

చ. అని తనకూఁతుఁ దోడ్కొనుచు నల్లునియింటికి నేఁగ మాఱుఁ బా
చనలములోన నే యొలికినట్లుగ మండుచు నిల్లువెళ్లి నా
ల్దినములు నేఁడు నాకడకుఁ దెచ్చితి నే నలరాఘవుండు నే
దనుజగృహీత సీతఁ దనదారఁగఁ గ్రమ్మఱఁ దెచ్చి యేలఁగన్."

అష్టావక్రుఁడు రామసన్నిధినుండి పోవునప్పుడు 'ఓహో! కుమారలక్ష్మణుఁడు ప్రాప్తుఁడాయెను' అని వచించుట—అతని యతర్కితోపనతదర్శనముచేత నయిన తనసంతోషమును తెలుపుచు కథామార్గమునను, పాత్రసూచనగా రూపకమార్గమునను అన్వయించుచున్నది. సీతం బంపుటకన్న ముందే లవణాసురుని మీఁదికి శత్రుఘ్నుని పంపుటకై శ్రీరాములవారు నిశ్చయించుట—సీతను అడవిం ద్రోయుటకు ఒంటిని కొనిపోవు దుఃఖమును మాఁదటి ఆత్రావ్వం దలంచుటకై యని కథామార్గము, ఆకాంత నిష్క్రమణనిమిత్తమని రూపకమార్గము. చిత్రదర్శన సంవిధానంబును పునస్సంఘటనంబును పట్టివై చిత్రికోఁటి అని కవితసమూలగొలపు గాని, చిత్రప్రదర్శనము ఏతన్నాటకబీజభూతమైన సీతావివాసనమును సమర్థించుటకై భాగీరథీదేవియందు పవిత్రశీతలజలంబుల నాడను ప్రసన్నగంభీరములైన వనవీథులయందు విహరింపను సీతకు గర్భదోహదము నుత్పాదింపఁ జేయుటకును, ఆకోరికను తీర్చుటకై యని యామె తలంచునట్లుగా ఆమెను కానకుం బంపుటకొఱకును; అట్లు వ్యాజమునం బంపుట—అపవాదమును మొగమునం జలికి బందిగా అపహసించెను పతిదేవతను జగన్మంగళమూర్తిని బలాత్కారమునఁ బంపించు ఘోరమును తప్పించుకొనుటకును, అని యెఱుంగఁదగును. కావున, చిత్రదర్శనకల్పన అప్రయోజకము గాక ఘటనఘటితయొక్క సమర్థసంవిధానరచనావైదగ్ధిని కవి నిరూపణను సేయుచున్నది.

వసిష్ఠులవారు "ఎప్పాటనైన లోకారాధనము సేయుము" యని రామునికి ఆనతిం బంపుట తప్పక సీతను అడవికిం బంపుమనుటయే. వీరప్రసవవు కమ్మని సీతను దీవించుటయు ఆదీవన తప్ప దని రాముఁడు భావించుటయు—ప్రవాసమందును సీత క్షేమియుంగీను గలుగ దని సూచించుటచే పునస్సంగమప్రత్యాశను ఉచ్ఛిన్నము గానీయక కాపాడుటకు. గర్భాంకము పునస్సంఘటనార్థమై సీతాప్రభావమును త్రైలోక్యమునకు ప్రత్యక్షీకరించుటకు; పునస్సంఘటనము మంగళాంతతకొఱకు. అది సామాజికాది చిత్తోద్వేగ శాంతికొఱకు; పునర్ఘటనములేనిచో లోకులకు సత్ప్రవర్తన

యందు శ్రద్ధ తఱుఁగును. నాటకము హృద్యము గాక పీడాకర మగును. గర్భాంకాంతమున "ఏమి వైదేహికి విలయమే సమకూడినది! హా దేవి!" అని రాముఁడు మూర్ఛిల్లుటయు, లక్ష్మణుఁడు "భగవంతుఁడా, వాల్మీకీ, కావుము కావుము! ఇదియా నీ వాక్యార్థము!" అని యాక్రోశించుటయుం గనుఁడు. లఘుహృదయులు ఇట్లు బెదరుదు రనియు భవభూతి తాదృశ జన పరితోషార్థము ఈ పునర్ఘటనమును కల్పించినాఁ డనియు ఉక్త విమర్శకుల వచనము. కాని అతనికి పూర్వమే జైమిని మునియే కథను మంగళాంతముగా మార్చినాఁడు. భవభూతి తదనుసారముగా రచించినవాఁడు గాని వట్టి చిత్రముకొఱకు మార్చినవాఁడు గాఁడు. ఈవిషయము వక్ష్యమాణమున ఇంకను ద్రఢీకృత మగును.

భాగీరథ్యాదులు శ్రీరామునికడకుఁ బంచవటికి సీతాదేవిం బంపుట రామరక్షార్థంబును, రాముని తీవ్రానురక్తిని ప్రత్యక్షము సేయుటచేత సీతను తత్పునస్సంగోత్సుకం గావించుటకును. శంబూకవధాదివృత్తములను ఒకటినుండి యొకటి యుత్పన్న మైనట్లు కల్పించుట - అయోధ్యనుండి పెక్కుప్రయాణములు తప్పించుటకు. పుట్టఁబోవు సీతాప్రసూతికి చిత్రదర్శనమున జృంభకాస్త్రముల నిచ్చుట - ఆతారాక్షణమున వారిని రాముఁడు తన తనయులనుగా అనుమానించుటకు. పునస్సంఘటన సమయమునకు శత్రుఘ్నుఁడును వచ్చినట్లు వర్ణితము. అతఁడు లవణునిఁ గూల్చుటకు ప్రథమాంకమునం దరలినవాఁడు. వానిం గొట్టి రా నింతకాలము (పండ్రెండు ఏండ్లు) పట్టెనా యని కొందఱాక్షేపించిరి. ఆతఁడు లవణుం గూల్చి, మధురను మరలం గట్టి, అందు పండ్రెండేండ్లు ఏలి, తన పుత్త్రుల నిరువుర నచట రెండు రాజధానులకు దొరలం గావించి, అనంతరము తాను శ్రీరామపాదసేవార్థము వచ్చినట్లు ఉత్తరకాండ కథ. ఈతీరున ఇందు కవికృతసంవిధానములకు నిమిత్తములం గనునది.

కవి ఈ నాటకమునందు సీతారామ పునస్సంగమము ఆదినుండియు పన్నుచునే గ్రంథము నల్లినాఁడు. ప్రస్తావనలోనే కవి "ఎల్లవిధములను ఋషులును దేవతలును మేలు సేయుదు" రనునటవాక్యముచే వాల్మీక్యాది ఋషులును గంగారుంధత్యాదిదేవతలును సీతాశుద్ధిని స్థాపించి సీతారాములను మరలం గూర్తు రని భావ్యర్థమును సూచించినాఁడు. వెండియు "అమ్మాయీ... పుత్త్రిపూర్ణ మైనయొడిలోడి నిన్ను ఆయుష్మతిని చూడఁగలము" అని సీతకు ఋశ్యశృంగులవారు పంపిన సందేశమందు అభిప్రాయములు వెల్లుగా నున్నవి. అప్పుడే ఆయన తొడంగినది ద్వాదశవార్షికము సత్త్రము. అనంతరమే గదా ఆయన ఆమెను చూడఁగలుగును. కావున, ఆపండ్రెండు ఏండ్లును ఆమె సురక్షితగా నుండు నని యేర్పడుచున్నది. అందువలన

శ్రీరాముని ప్రత్యాశ సురూఢమైయున్నది. సుఖితం గాంచెద మని మునిహృదయ మగుఁ గాని దుఃఖితం గాంచెద మని యుండదు. కావున ఆయన వాక్కుచే పునస్సంగమే సూచిత మైనది. అట్లే పునస్సంగ సమయంబున ఋష్యశృంగుఁడు తన మాటతప్పక పుత్త్రీపూర్ణోత్సంగనే ఆమెను దర్శించినాఁడు. ఈ పునర్ఘటనము వాక్యములందు విస్పష్టముగా సూచితమయినను దిక్ప్రదర్శనార్థము కతిపయములనే ఉదాహరించెద. తృతీయాంకము కడపట—

“అవని యమరగనదియు నస్మద్విధలు గూడఁ,
దొలుతఁ గవిత గన్నకులపతియును,
అలవసిష్ఠుఁ డనుగతారుంధతీయుండు,
నిత్యమంగళములు నిత్తురు నీకు.”

అని తమసా వాసంతులు సీతారాములకు నిత్యమంగళమును ఏ పృథ్వీ భాగీరథీ వాల్మీకి వసిష్ఠారుంధతులు నింపుదురు గాక యని యాశీర్వదించిరో ఆపృథివ్యాదులే సప్తమాంకమున సీతారామసంయోజనమందు సోద్యములై దానిని సాధించిరి. ఇందువలన ఆభావివృత్తమును ఇప్పటికే ఆదినుండియే భవభూతి పన్నుకొని తదనుగుణముగా అంకములను అల్లుకొనుచుండుట స్పష్టము గాదా? తృతీయాంకమునకు ముందు విష్కంభములో—

“ఇట్టివారు విపాకంబు నెనయ, నదియుఁ
బరమ విస్మయకారిగాఁ బరిణమించు;
అందు సాహాయ్యకము సేంత కట్టివారు
పూనుదురు తముఁదామ యపూర్వగతుల.”

అను వచనముచేతను కవి పూర్వోక్తార్థమునే సూచించినాఁడు. అట్టివా రనఁగా పృథ్వీభాగీరథు లని దీని ముందువెనుకవాక్యములందు స్పష్టము.

శ్రీరాములవారు దుర్ముఖునిచే లక్ష్మణునికిం బంపినయాజ్ఞ సీతను వాల్మీకాశ్రమము చెంత విడువుమని. చూ. “అప్పాను వాల్మీకితపోవనసమీపమున” ఇత్యాది, 29 పు. ఆమె వాల్మీకాశ్రమము చేరమియు భాగీరథిలో పడుటయు తృతీయాంకమునకొఱకును, సీతారామసంయోజనమందు ఆమె చక్కఁగా వ్యాపృత యగుటకొఱకును. సీత వాల్మీకాశ్రమము చేరినచో ఇందలితృతీయాంకవృత్తము - అనఁగా రాములవారు వాల్మీకాశ్రమమునకు రాకముందే వారిని ఆమె చూచుట - ఘటింపదు ఈపూర్వ భాగీరథీమూలముగా సీతాహృదయమునుండి పరిత్యాగశల్యోద్ధరణము సేయించుకొఱకు. అది పునస్సంయోజనాక్షేపచేత. అశ్వస్త గాదని పునస్సంయోజనము నొల్లదు. అట్లే

ఉత్తరకాండకథలో పునర్యోజనము నొల్లక యడంగినది. అట్లు గానీయక మంగళపర్యవసానమునకై భాగీరథీప్రయత్నము. భాగీరథిని చిత్రదర్శనమున రామునిచే "ఆ తల్లీ నీవు కోడలు సీతయందు అరుంధతియుంబోలె శివమును అనుధ్యానింతువు గాక" అని వేఁడించుటచేత ఆయమను కవి పునస్సంయోజనార్థము అప్పుడే ఆదిలోనే నిబంధించినాఁడు. పుత్త్రిపూర్ణోత్సంగను గాఁ దెచ్చి రామునితోఁ గూర్చుటకన్న శివ మే మున్నది? తన శ్రేయముం దలఁపు మని రాముఁడు ఆమెను వేఁడలేదు. తృతీయాంకమున మాటిమాటికిని రామునిం బ్రమాదములనుండి సీతామూలముగా తప్పించుటయు సీతాశ్రేయముకొఱకే. అట్లే గంగాపృథ్వులు ప్రథమాంకములో రాముఁడు వేఁడినమాటబడి సీతారాములకు మేలు గావించి వారిని సమకూర్చుచు సప్తమాంకము తుదిని ఆయనమాటను ఆయనకు అప్పగించి తమకృతార్థతం దెలుపుకొనిరి. అరుంధతీవసిష్ఠాదులు కోడలు లేనియయోధ్యకు తాము పోమని ప్రతిన సేసి వాల్మీకాశ్రమమున నిలుచుట - సీత జగదేకపావని యని లోకమునకు తెలుపుటకును, ఆమూలముగా పునస్సంయోజనము సాధించి సీతారాములకు దుఃఖాపనోదనము గావించుటకును, అగునేగాని, ముందు కానకు పంపితీఱవలసిన దని తామే వ్యాజముగా చోదనచేసి పంపినందులకై పిమ్మట తామే అసమ్మతిం దెలిపి దుఃఖార్ణవమగ్నునికి శ్రీరామునికి మెడం బాషాణము గట్టుటకుఁ గానేరదు. చతుర్థాంకమున లవునిఁగూర్చి ప్రశ్నించిన జనకునికి అరుంధతి ఉత్తర మెఱింగియు చెప్పకుండుటయు, "సమయమున నెఱింగెదరు లే" అని పలుకుటయు, లోలోపల జరగుచున్న పునస్సంయోజనప్రయత్నమునే సూచించుచున్నది. చతుర్థాంకములోని యీయుద్ధారముం గనుఁడు:-
54 పు. "కౌస.—నాకూనా, జానకీ!.... వీరినుతులు 16." నాటకము పునస్సంయోజనప్రవణ మనుటకు ఇంతకన్నను ప్రమాణము ఉండునా? పుత్త్రిపూర్ణోత్సంగసీతాసమాసత్తి రామునికి కాఁగల దను నిరహస్యమును వసిష్ఠులవారు ఋశ్యశృంగాశ్రమములోనే ఆదిలోనే కౌసల్యతో చెప్పినా రని యీగ్రంథార్థము.—ఇట్లీనాటకము సీతారామ పునస్సంగమంగళార్థమే వ్రాయఁబడిన దనుట స్పష్టము.

ఈలోకోత్తరనాటకము శ్రవ్యప్రబంధముగా రంజించును గాని దృశ్యముగా రంజింప దని పాశ్చాత్త్య సంస్కృత పండితులును నూతనమతప్రియు లగునస్మదీయులే కతిపయులును పలికిరి. కాని, ఇది దృశ్యముగా నత్యంతరంజక మగు నని ఆబాల్యము నాతలంపుగా నుండెను. మదరాసు క్రిస్టియన్ కాలేజిలో ప్రధానసంస్కృతోపాధ్యాయుఁడ నైనంతట, బి. ఏ. పరీక్షకు ఉ. రా. చ. పఠనీయము కాఁగా, నా శిష్యులకుం బైమతభేదమును, నామతమును తెలిపి, తదీయ స్థాపనార్థము వారిచేత ఈనాటకమును మదరాసు పౌరసౌధములో ఆడించి, ఇది రంగమందు అత్యంతరంజకం

బనియు, అతిశాకుంతల మనియు, క్రిక్కిఱిసిన వేగురు రసికవిద్వజ్జనులకు ప్రత్యక్షము గావించినాఁడను. ఆప్రయోగము జరిగి యిప్పటికి 34 సంవత్సరము లయినను, ఆ శంబూకదివ్యపురుషుని రామస్తుత్యాది పద్యంబులు ఇప్పటికిని నావీనులలో ననురణనముం గావించుచునే యున్నవి. సీతాదిసకలపాత్రములును వారివారిచర్యలును కన్నులయెదుర ఇప్పటికిని మెలఁగుచున్నవి. అనంతరము ఎన్ని నాటకములు చూచినను ఈ విధముగా డెందమును బందిగొన్నట్టిది మఱిలేదు.

ఈనాటకమున ప్రథమాంకమునందు శ్రీరాముఁడు తనకంఠమున సీతబాహువును ఉంచుకొనును. శ్రీరాముని యురమున సీత శయనించును. ఇట్టిది పరిషత్తునందు వ్రీడాకరము గాదా? అట్టి యాస్థితిలో నున్న శ్రీరామునితో దుర్ముఖుఁడు సంభాషించుట తగునా? ఇచట పాత్రముల వాక్యములను మాత్రము యథోక్తముగాఁ బలికి క్రియను ఇంచుక సంక్షేపించి ఇంచుక మార్చుకొనవచ్చును.

"చరణాగతాధ్వఖేదమున" 8(17), "ఒకర్కొక కేలి" 9(20) - ఇట్టి పూర్వరహోవృత్తములను రాముఁడు సీతతో లక్ష్మణుని వినికిలో నిర్లజ్జముగా నెట్లు వచించును? ఇట్టి సమయములందు లక్ష్మణపాత్రము ఈ పాత్రముల వాక్యములను వినక అవలికి జరిగి, వారికి మాపుటకై చిత్రపటములోని పైపైవినోదములను అరయుచుండుట నభినయింప వలయును.

అంకోత్పాటికాదర్శనమునందు హనుమత్సుగ్రీవ జాంబవద్విభీషణులను రావింప లేదా యేమి? లేదు. ఏలన, వారికి వచ్చినయందు సీతాశుద్ధి ప్రత్యక్షీకృత పూర్వమే.

సప్తమాంకమున శ్రీరాముఁడు లక్ష్మణునితో కుశలవులకు చంద్రకేతుసమముగా స్థానమర్యాదల నొసంగు మని యానతీయ 84, లక్ష్మణుఁడు అట్లే కావించితి నని ఉత్తరము చెప్పును. రామవాక్యమందు 'ఈబాలుర నిరువురను' అను పదముల లోని యేతచ్ఛబ్దముచేతను, లక్ష్మణోత్తరములోని భూతప్రయోగముచేతను ఆబాలు రచట వచ్చి కూర్చుండియున్నా రని తోఁచును. అట్లుండ, వారు పిమ్మట వాల్మీకితో ప్రవేశింతురు. వారు సమాజమునుండి ఎప్పుడు లేచిపోయిరి? పాత్రనిర్గమము అనూచితముగా జరుగఁగూడదుగదా. ఇది యెట్లు సంగతపడును? అని ప్రశ్న. వాస్తవముగా వారు సమాజములో వచ్చికూర్చుండియే యున్నయెడల వారిని రాముల వారు చూడనే చూతురు, కావున లక్ష్మణునితో ఆయానతిం బలుకవలసిన పనియే యుండదు. పలికిరి గావున అప్పటికి ఆబాలురు వచ్చి కూర్చుండలేదు. పిమ్మటను సమాజములోనికి రాలేదు. వాల్మీకి తేరఁగా తండ్రిం జేరవచ్చిరి. లక్ష్మణ వాక్యమునకు "వారికి చంద్రకేతువుతో తత్సమాన మయినస్థాన మేర్పఱచియున్నాను" అని యర్థము గాని

"వచ్చి కూర్చున్నారు" అని యర్థము గాదు. ఇందుచేత శ్రీరాములవారు ఆబాలురు తమపుత్త్రులనియెడు భ్రమను వదలుకొనుట సూచితము.

ఈనాటకమున హాస్యరసము లేదని పురాణపండితులవచనము. లేమి వాస్తవమే, ఇందులోనే గాదు, ఈయననాటకములు మూఁడింటను అది మృగ్యమే. ఇందు సౌధాతకి మాటలలో కొంచెమున్నది. మూఁటను వెదకినచో మందునకు నిండుక యగపడును. ఇందలి స్త్రీపురుషులు అత్యుదాత్త ప్రకృతు లగుటంబట్టి హాస్యప్రసక్తి లేదాయె నని చెప్పుదము గాక, మాలతింగూర్చి యేమి చెప్పఁగలము ?

ఈనాటకములో పంచమాంకమునందు లవుఁడు చంద్రకేతునికడ శ్రీరామప్రభావాధిక్షేపము సేయుచో 70(85) "ముందడుగుల్ ఖరాజి నవి మూఁడడుగుతో భయముల్ సెలంగవే" అని పడివెట్టుచున్నాఁడు. ఈమూఁడు వెనుకంజల వృత్తము వీరచరితలో వర్ణితము గాదు. పైగా "ఇంద్రజు నేయు నేరుపును" అని యధిక్షేపించినాఁడు. ఈమాట రాముఁడు వాలిని ఎదుర్కొని కొట్టనేరక చెట్టుచాటునుండి కొట్టుటను తెలుపుచున్నది. వీరచరితమందు వాలి రాముని పడియింప నుద్యుక్తుఁడై అతనిమీఁదికి పోర వచ్చి యతనిచే పడిసె నని యున్నది. ఇట రెండు నాటకములు పరస్పర విరుద్ధముగా నున్నవి. లవుఁడు రామాయణకథ ననుసరించి పల్కెనే గాని, భవభూతివీరచరితముం బట్టి పలుకలేదు. ఐనను మహాకవి తనతొలిపల్కు తాను అడంచి యిట నొండువగం బలుకుట చిత్రము.

మఱియొకటి— ఇందు "నడిమియమ్మవృత్తాంతమును అన్నయ్య అణఁచి వైచినాఁడు" అని చిత్రప్రదర్శనములో లక్ష్మణవాక్యము. వీరచరిత్రలో శూర్పణఖ మంథరావేషమున వచ్చి రామప్రవాసమును కైకేయీ ప్రార్థితముగా సాధించె నని యున్నది. ఇట లక్ష్మణవాక్యమున తద్విరుద్ధమైన రామాయణోక్త వృత్తాంతమే పరామృష్టమై యున్నది. ఇటనుం గవి తనపూర్వరచనను తాను పాటింపలేదు.

క్షేమేంద్రుఁడు చేసిన యుత్తరరామచరిత్రగత కతిపయవిషయౌచిత్యచర్చ.

(1) ప్రబంధౌచిత్యముక్రింద.—యథావా భవభూతేః—

(నేపథ్యే) యోఽయ మశ్వః పతాకేయ మథవా వీరఘోషణా
సప్తలోకైకవీరస్య దశకణ్ఠకులద్విషః.

లవః—(సగర్వ మివ) అహో సంతాపనాన్యక్షరాణి। భోః భోః కిమక్షత్రియా పృథివీ యదేవ ముద్ఘుష్యతే। (విహస్య) అః కిం నామ స్ఫురన్తి శస్త్రాణి! (ధనురారోపయన్)

జ్యాజిహ్వయా వలయితోత్కటకోటిదంష్ట్ర
ముద్గారి ఘోరఘనఘర్ఘరఘోష మేతత్
గ్రాసప్రసక్తహసదన్తక వక్త్ర యన్త్ర
జృమ్భావిడమ్బి వికటోదర మస్తు చాపమ్.

ఇందుల తెనుఁగు మదీయము—పు. 60-61 (నేపథ్యమున) అశ్వమిదె... (25)

లవు.— [వ్యథతోనుం బోలె] అహో రగిలించుచున్నవి యాయుధములు ! ఓహోయి, ఇట్లు ఘోషించెదరే !' పృథివిలో క్షత్త్రియులు లేరనుకొన్నారా యేమి ? [నవ్వి] ఏమి ! శస్త్రములను జళిపింతురా ! [విల్లెక్కువెట్టుచు] జ్యాగసన... (27)—ఇందుపై విమర్శ—

అత్రార్థే రామాయణ కథాతిక్రమేణ నూతనోత్ప్రేక్షితా రామతనయస్య సహజ విక్రమానుసారిణీ శౌర్యోత్కర్షభూమిః పరప్రతాపస్యాసహిష్ణుతా ప్రబన్ధస్య రసబన్ధురా మౌచిత్యచ్ఛాయాం ప్రయచ్ఛతి.

(2) వీరరసౌచిత్యము క్రింద.—న తు యథా భవభూతేః—

వృద్ధాస్తే న విచారణీయచరితా స్తిష్ఠన్తు హుం వర్తతాం
సున్దస్త్రీదమనేఽప్యఖణ్డయశసో లోకే మహాన్తో హి తే
యాని త్రీణ్యకుతోభయా న్యపి పదా న్యాసన్ ఖరాయోధనే
యద్వా కౌశల మిన్ద్రసూనుదమనే తత్రా ప్యభిజ్ఞో జనః.

ఇందులతెనుఁగు మదీయము.— 'ఉందుగు'...70 (35). ఇందు పై విమర్శ.

అత్ర ప్రధానస్య రామసూనోః కుమారలవస్య పరప్రతాపోత్కర్షాసహిష్ణో ర్వీరరసోద్దీపనాయ సకలప్రబన్ధ జీవితసర్వస్వ భూతస్య ప్రధాననాయక గతస్య వీరరసస్య తాటకాదమన ఖరరణాపసర ణాన్యరణసంసక్తవాలివ్యాపాద వాది జన విహితాపవాదప్రతిపాదనేన స్వవచసా కవినా వినాశః కృత ఇత్యనుచిత మేతత్.

(3) దేశౌచిత్యముక్రింద.—యథా భట్ట భవభూతేః ।

పురా యత్ర స్రోతః పులిన మధునా తత్ర సరితాం,
విపర్యాసం యాతో ఘనవిరళభావః క్షితిరుహామ్,
బహోర్దృష్టం కాలా దపర మివ మన్యే వన మిదం,
నివేశః శైలానాం త దిద మితి బుద్ధిం ద్రఢయతి.

ఇందులకు తెనుఁగు 26 (18). దీనిపై విమర్శము.—

అత్ర బహుభి ర్వర్ష సహస్రై రతిక్రాన్తైః శమ్బూకవధప్రసఙ్గేన దణ్డకారణ్యం రామః పూర్వపరిచితం పునః ప్రవిష్టః సమస్తా దవలోక్యైవం బ్రూతే—'పురా యత్ర నదీనాం ప్రవాహ స్తత్రేదానీం తటమ్, వృక్షాణాం ఘనవిరళత్వే విపర్యయ శ్చిరాద్దృష్టం వన మిద మపూర్వ మివ మన్యే, పర్వతసన్నివేశ స్తు త దై వైత ఇతి బుద్ధిం స్థిరీకరోతి.' ఇత్యుక్తే చిరకాల విపర్యయ పరివృత్త సంస్థాన కానన వర్ణనయా హృదయసంవాదీ దేశస్వభావః పరమ మౌచిత్య ముద్ద్యోతయతి.

సీతావివాసనము ధర్మ్యమా, అధర్మ్యమా ?

పూర్వోక్తమును చక్కఁగా నవగాహించిన, ఈ ప్రశ్నకు అవకాశమే యుండదు. అయినను ఇంచుక. ప్రజారంజనార్థము శ్రీరాముఁడు సీతను దూరీకరించెను. తద్రంజనమే తద్వ్రతము, "అర్శ్రులిని గాని" 4 (5). వివాసనోపదేష్టలును తత్ప్రేరకులును "తప్పక వేకటికోరికం దీర్చునది" యనియు, "ప్రజల రంజింపఁ దివురు మెప్పాట నైన" 4(4) అనియు, చెప్పి పంపిన యరుంధతీవసిష్ఠులు. సీతం గూర్చి పడినచ్చినంత తన్నివారణముకై సీతావివాసనముకన్న నుపాయాంతరము లేదు ["ఏసాధు" 14 (35)]. ఎల్లవారిం గూర్చి సీతాశుద్ధిం దెలుపరాదా యనిన, అది ఆపెద్దలు లేక నిరవమానముగా నెట్లు జరుగును? వారు జన్నమును అకాలమున వీడి యెట్లు వత్తురు? వారికి సమయమై వారు వచ్చి ఆయుపాయమునే ప్రయోగించువఱకు (7 అం.) వివాసనము తప్పదాయెను. ఈలోపల వియుక్తి శుభోదర్కమే యని ఆశీర్వాద వాక్యములచే సీతారాములకు తెలిపినవారు (అరుంధతియు) వసిష్ఠుఁడును ఋశ్యశృంగుఁడును: "వీర ప్రసవవు గమ్ము." "మఱి పుత్త్రిపూర్ణ మైనయొడిలోడి నిన్ను ఆయుష్మతిని చూడఁ గలము." రాముఁడు సీతాశుద్ధి నెఱుంగనివాఁడు గాఁడు 5 (6), (7), 14 (36). పౌరులు సీత నింట నుండనియనంగులకు రాదు నింద్యు లని తమస స్థూలదృష్టిచేఁ బలుకుఁగాక ; సూక్ష్మమతి శ్రీరాములవారు పౌరులను నిందించుట తగవుగా దని పలికినారు: "విశ్వసించు నెవండు దపిష్ఠవృత్తి" 15 (37). భాగీరథియు రాముని మతమే నహించినది: "క్షామ్యము దల్లెను..." 87 (6). తెలియక, "తర మెవ్వరి కౌను వారితత్త్వము తెలియఁగ" 21 (7), వాసంతి వివాసన మకార్య మన్నది - "ఏల యీ యకార్యమును దేవర గావించెను?" 40, "ఓయి కఠోర" 40 (20), "ఈవె మదీయజీవితమవు" 39 (19). పితృత్వకారణంబున జనకుఁడు రామునిపై అలిగియు, "తవిశసాశనిప్రహతి" 59 (23), అరుంధతి హెచ్చరించిన ప్రజాపాలన కారణమునకు 58 (22) సమాధాన మొందినాఁడు "ప్రాణక" 59 (23). అట్లే గర్భ ప్రీతికారణంబున పృథ్వీదేవి రామునిపై కడు నలిగియు, "బాల్యమునను" 88 (5),

భాగీరథీబోధనచే 87 (6), సమాధానపడినది. ఈమెయు భాగీరథియును సీతావిశుద్ధిని స్తుతించుటచేత పౌరజానపదులు సమాధానపడి సపుత్త్రసీతారామసమ్మేళనము నంగీకరించిరి. ఆశుద్ధిని స్థాపించి పౌరులను సమాధానపఱచుట సీతాశుద్ధికిని రాముని యశమునకును అత్యంతావశ్యక మని పెద్ద లెల్లయుం దలఁచి, అట్లే సంవిధానముం గూర్చిరి. ఇట్లు సీతావివాసనము సాధువే గాని అసాధువు గాదు.

ఈ విషయంబున కేలు (Kale) పండితుల యు. రా. చ. యుపోద్ఘాతము నందలి యీసంవాదముం గనుఁడు:—

"Shallow critics, with their gratuitous sympathy with Sita for her cruel abandonment in the forest, are inclined to find fault with Rama for his undue solicitude for the contentment and happiness of his overnice subjects. They miss the very beauty of Rama's life when they take such a narrow view of it. Judged by the ideal standard of duty, Rama deserves our approbation of his wonderful self sacrificing nature rather than condemnation for the seemingly cruel deed. No one was more conscious of the cruelty of the action than Rama himself as is evident from his utterances in the drama, but has he lived for his subjects he was bound to please them at any cost to himself. No one was more conscious than Rama himself of the sterling womanly qualities of Sita—almost an idealistic picture of every virtue that ennobles womanhood and gives it a peculiar majesty and grandeur; but when called upon by the stern voice of duty, Rama throws her off inwardly feeling the deepest anguish for the cruel step that he is forced to take."

రసచర్చ

ఈనాటకమందు రసము ధర్మవీర మనియు, నాయకుఁడు ధర్మవీరుఁడనియు, వక్కాణించువారుం గలరు. అందులకు వారియుపపాదనము:—

"ఉత్సాహాత్మా భవే ద్వీర స్త్రిధా ధర్మాజిదానతః
నాయకోఽత్ర భవే త్తస్మి న్వ్యాప్తః శ్లాఘ్యై రనుగతో గుణైః." వాగ్భటః.
"ఉత్సాహాత్మా వీర స్త్రేధా యుద్ధధర్మదానేషు
విషయేషు భవతి తస్మి న్నుత్కృష్టో నాయకః ఖ్యాతః." రుద్రటః.
"ధర్మదాన యుద్ధభేదా త్త్రిధా వీరః." హేమచన్ద్రః.
"వీర శ్చతుర్ధా । దానదయాయుద్ధధర్మై స్తదుపాధే రుత్సాహస్య చతు
ర్విధత్వాత్." రసగఙ్గాధరః.

ఈనాటకమున నాయకునందు ధర్మవీరతా సాధకము లయిన వాక్యములు:—

ఆముఖములో అపవాదప్రస్తావము. ప్రథమాంకమున:—అగ్నిలిని గాని 4 (5), కట్టా! లోకులు 5 (7), పుత్త్రిలకు నిజ 8 (15), అకటసీతకు 14 (33), ఏకార్యముచే నైనను (34), ఏసాధుశుద్ధ (35), నీవలన (36), లోకులకు 15 (37), పిన్నతటి (38), నేరనిముగుదా (39), గోడుగుడువ (40), ఎదను 16 (42).

ద్వితీయాంకమున:—స్వయువు 21 (7), కుడికరము 22 (1), వెలికి 28 (9).

తృతీయాంకమున:—డెందమున 32 (4), ఈవె మదీయ 39 (9), ఓయి కఠోర 40 (21), పూనికతోడ 41 (23), సరిపడ దాయె (25), ప్రీలునుగాని (24), చకిత 40 (21), వెల్లి (22), దేవి పాడిడి 4 (26), అడ్డముగ 42 (28), పాయక (29), హా ప్రాణేశ్వరి 43 (31), సరవి 46 (37), ఎచట (50).

షష్ఠాంకమున:—ముసలనే 81 (24), నిరతిశయంపు (26), ఆకృతి 82 (31), అనుభావ 83 (34).

సప్తమాంకమున:—మహర్షులు ధర్మములను సాక్షాత్కరించినవారు 84, బాల్యమున 86 (15), క్షాత్త్రయుద్ధల్లెను 87 (6), కుందు 89 (12).

ఇందు సీతావిరహశోకోద్ధురతాపరము లైన వాక్యములు తత్కారణ భూత ప్రజారంజన ధర్మైకాభినివేశ తాత్పర్యకములు. నాటకము ఆదిలోనే అపవాద మూలకము. అంతమున నిరపవాదకరణపరము. లోకరంజనము ఆదిలో త్యాగముచేత, అంతమున తత్సమాకలన పూర్వక తత్ప్రతిబోధనముచేత; ఏతదనుసారముగా భరత వాక్యమందు “త్రుంగంజేసి యఘంబు” అనువాక్యము అపవాదనిరసన పూర్వక ధర్మనిర్వాహపరముగాను, “శ్రేయముల సందోహంబుఁ బొందించుత న్” అనుట సీతా పునఃప్రాప్తిపరముగాను గ్రాహ్యములు; కడపద్యంబును అట్లే. ఈమతమున వీరరసమునకు అంగికి కరుణవిప్రలంభము అంగము, ధర్మాభినివేశదార్ఢ్యబోధకము.

సీతాపునస్సంప్రాప్తికై వ్యాఖ్యలయందు చేయఁబడునట్టి బీజాద్యారంభాది ముఖాదిసమన్వయముల నెల్ల నిరపవాదసాధనకై చేయవలయును.

కరుణ విప్రలంభ సిద్ధాంతము.

ఈనాటకంబున కరుణరసము అంగి యని యొకమతము కలదు.—సాహిత్య దర్పణమందు నాటకలక్షణమున “ఏక ఏవ భవే దఙ్గీ శృఙ్గారో వీర ఏవ వా” అని రెండు ఏవకారములతో నియమము నిబద్ధమై యుండఁగా, “శృఙ్గారో వీరో వేతి కథనం తు సముచిత రససూచనమ్। తే నోత్తరరామచరితే కరుణరసస్య, ప్రబోధ చన్ద్రోదయే శాన్తస్య చాఙ్గిత్వ మవ్యాహతమ్.” అని ముద్రకజ్ఞాపిక. ఈజ్ఞాపిక

గ్రాహ్యముగా నుండలేదు. ఎట్లన—ప్రబోధచంద్రోదయమందు వీరరసమే అంగి గాని శాంతరసముగా దని మతాంతరము గలదు; అదే సాధువుగాఁ దోఁచుచున్నది. మఱి యీజ్ఞాపికచే ఏరూపకమందుఁగాని తత్తల్లక్షణోక్త రసమే ఉండవలయు ననునియమము జలలిపి యగును, మఱియు నీజ్ఞాపిక కరుణవిప్రలంభలక్షణమునకు విరుద్ధముగా నున్నది. ఎట్లన——సా. ద.

'యూనో రేకతరస్మిన్ । గతవతి లోకాన్తరం పునర్లభ్యే
విమనాయతే యదైక । స్తదా భవేత్కరుణవిప్రలమ్భాఖ్యః.'

“యథా కాదమ్బర్యాం పుణ్డరీకమహాశ్వేతావృత్తాన్తే । పునరలభ్యే శరీరాన్తరేణ వా లభ్యే తు కరుణాఖ్య ఏవ రసః.” అని తద్వృత్తి. సీత పునర్లభ్య యైనది గావున కరుణరసము గాదు. దీనిని మరలం దడవెద.

కరుణశబ్దముగాని, (కరుణాశబ్దముగాని, దీనిం గూడ సాధకముగాఁ గొని యున్నారు.) అక్కడక్కడ నాటకమందు కనఁబడుట సాధకము గాదు. అగునేని, మాలతియందును అంగి కరుణరసమే గావలయును. ఎట్లన—అందు 9, 10 అంకము ములలో ఈప్రయోగము లున్నవి.—(సకరుణం నిశ్వస్య),—(సకరుణం పరివృత్యావలోక్య చ),—(సకరుణంవిముచ్య),—(సోచ్ఛ్వాసం సకరుణమ్),—(సకరుణం నిశ్వస్య),—(సకరుణం సాస్రమ్),—మఱియు “కరుణవనేచరవచనాత్” 10 (14), “కరాళాయతనాచ్చాయ ముచ్చరత్కరుణధ్వనిః.” 5 (21). ఇంతమాత్రకే మాలతి యందు కరుణము అంగి యగునా? కాదని చెప్పవలయునా? “ప్రకరణమందు శృంగారము అంగిగా నుండు”నని తల్లక్షణము గదా. మఱియు మాలతియందు—

“అకరుణ, వితర స్మితోజ్జ్వలాం । దృశ, మతిదారుణ, దేహి మే గిరమ్,
సహచర మనురక్తచేతసం । ప్రియమకరన్ద, కథం న మన్యసే!” 9 అం.

అనుశ్లోకమున కరుణరస మని వ్యాఖ్య. అందువలన మాలతిలో కరుణరసమే అంగి యగునా? మఱియు-

“జనస్థానే శూన్యే వికలకరణై రార్యచరితై
రపి గ్రావా రోదిత్యపి దళతి వజ్రస్య హృదయమ్.” 1 (28)

అను నుత్తరరామచరితశ్లోకమున పూర్వరామచరితాంశము వర్ణితమై యున్నది. దానిం గూర్చి ఆర్యాసప్తశతిలో—

“భవభూతే స్సంబన్ధా ద్భూధరభూరేవ భారతీ భాతి
ఏతత్కృతకారుణ్యే కిమన్యథా రోదితి గ్రావా?”

అని యున్నది. [“కారుణ్యం కరుణా ఘృణా” అమర. కరుణము గాదు.] ఇందు

వలన మహావీరచరిత్రలోఁగూడ కరుణరసమే అంగి యగునా? శాకుంతలమున పంచమాంకములో—

"వత్స శార్ఙ్గరవ, అనుగచ్ఛ తీయం నః కరుణపరిదేవినీ శకున్తలా।
ప్రత్యాదేశపరుషే భర్తరి కిం వా మే పుత్రికా కరోతు?"

ఇందలి కరుణశబ్దముం బట్టి శాకుంతలమందును అంగి కరుణమే యగునా?

కావున కరుణశబ్దప్రయోగము కరుణాంగికత్వసాధకము గాదు. అట్లే "రామస్య కరుణో గమ్యః" 89(12), "రామస్య కరుణో రసః" 28(1), ఇవియు కరుణాంగికత్వ సాధకములు గావు. ఇందు కారుణ్య కరుణరస శబ్దములు నిరుక్తకరుణరస పరములు గావు. ఏలన, రసము కథాపురుషులయందుఁ గాని నటులందుఁ గాని యుండదు. అది సామాజికుల హృదయమునందు ఉద్బుద్ధ మగును. మఱి "కరుణస్య మూర్తి రథవా శరీరిణీ విరహవ్యథేవ వన మేతి జానకీ" ["కరుణమూర్తియో" 30 (4)]-ఇదియు సాధకము గాదా? కానే కాదు. ఇట కరుణపదము నిరుక్త కరుణరసపరమే అని యంగీకరింతుమేనియు, ఉత్ప్రేక్షా ప్రభావముచేత విరహవ్యథాతిరేకమును తెలుపుచున్నదే గాని, ఈనాటకమందు కరుణరసము అంగి యని నెలకొల్పఁజాలదు; పైగా అంగి కా దనియే నిరూపించుచున్నది; దీని పర్యాయమే "శరీరిణీవిరహవ్యథేవ" యను వాక్యంబును ["మెయి గొన్న విరహాభరమొ." 30 (4)].

మఱి "రామస్య కరుణో రసః" ["రాముని కరుణరసము" 28(1)] అనుచో కరుణశబ్దము నిరుక్తరసపరముగా దేని కవి దానిని రస మని వ్యవహరించినాఁడే, అది యెట్లు సంగత మగును? అందు రేని, ఇట్టి స్థలములలో రసశబ్దము భావపరము గాని శృంగారాదిరస పరిగణనాంతర్గత కరుణరసపరము గాదు. మాళవికయందలి యీ క్రింది ప్రయోగముం గనుఁడు :—

"అఙ్గై రన్తర్నిహితవచనైః సూచితః సమ్యగర్థః,
పాదన్యాసో లయ మనుగత, స్తన్మయత్వం రసేషు."

ఇందులకు—"రసేషు సాత్త్వికవ్యభిచారిభావేషు" అని శ్రీనివాసాచార్యవ్యాఖ్య. "అత్ర రసశబ్దేన ఉపచారత్ పరిపోషాతిశయవన్తో భావాః కథ్యన్తే ప్రకృతత్వాత్। రసే వ్యతిప్రసఙ్గాత్." అని కాటయవేమువ్యాఖ్య.

'రసము రామాదులయందుండ' దని మీరు చెప్పుచున్నారు. రామాదులయందుండు నని యిదె నరసరాజీయ వచనము:—

మ. రమణీయోల్బణతాసమేత మగు నిరత్యాగిభావాబ్ధిలో
నమరం బుట్టుచు మున్గుచుం దగుఁ దరంగాకారధీ సంచారిసం

ఘము; శేతత్ప్రతిపన్నకారసము దత్కాలంబునం దైన స
త్యము రామాదులయం ద, నాట్యమున సభ్యాధ్యాసమై భాసిలుట.
ఇందుల కేమి చెప్పెదరు? అని యాక్షేపమేని—నిరుక్తకరుణరసము రామాదినిష్ఠము గా దని సిద్ధాంతము.—సా. ద. తృ. పరి. చూచునది.

"పారిమిత్యా ల్లౌకికత్వా త్సాన్తరాయతయా తథా
అనుకార్యస్య రత్యాదే రుద్బోధో న రసో భవేత్.
శిక్షాభ్యాసాదిమాత్రేణ రాఘవాదేః స్వరూపతామ్
దర్శయ న్నర్తకో నైవ రస స్యాస్వాదకో భవేత్.
కావ్యార్థభావనే నాయ మపి సభ్యపదాస్పదమ్."

మఱియు—"రామస్య కరుణో రసః "ఇత్యాదివాక్యములందు కరుణపదము నిరుక్త కరుణరసపరమ యేని కవికి నాయకునియందు రసమును స్వశబ్దముచేతనే చెప్పిన దోషము సంభవించును. ఎట్లన—సా. ద. సప్తమపరిచ్ఛేదము—

"అథ రసదోషా నాహ—రస స్యోక్తిః స్వశబ్దేన"..."రసస్య స్వశబ్దో రసశబ్దః శృఙ్గారాదిశబ్దశ్చ-క్రమేణ యథా—
'తా ముద్వీక్ష్య కురఙ్గాక్షీం రసో నః కోఽప్యజాయత,
చన్ద్రమణ్డల మాలోక్య శృఙ్గారే మగ్న మన్తరమ్.'"

అట్లయిన, "రామస్య కరుణో రసః" ఇత్యాది వ్యవహారములయందు ఆశబ్దమున కర్థమేమన, దుర్భరవిరహవ్యథయే యర్థము; అదియే కరుణ విప్రలంభోద్బోధకము. అట్లే "ఏకో రసః కరుణ ఏవ నిమిత్తభేదాత్" అను వాక్యమున దుర్భరవియోగవ్యథయే విప్రలంభశృంగారాది వివర్తములం జెందు నని భావము.

ఈనాటకమున కరుణవిప్రలంభ మంగిగాని కేవలకరుణము అంగి గా దని సులువుగా తెలియుటకై కరుణరస కరుణవిప్రలంభాది స్వరూపచర్చలను అభియుక్త కృతములం గొన్నిటి నుద్ధరించెద :--

రసతరఙ్గిణీ.

"యూనో రేకతరస్మిన్ మృతే ప్రలాపః కరుణరసః। జీవతో ర్విశ్లిష్టయోః ప్రలాపః శృఙ్గారః। అతఏవ రసరత్న దీపికాయాం కరుణరసోదాహరణమ్। 'అయి జీవితనాథ' ఇతి। నను విప్రలమ్భశృఙ్గారస్య పూర్వానురాగ మాన ప్రవాస కరుణాత్మకత్వాత్ జీవతో రపి విప్రలమ్భస్య కరుణరసత్వ మాయాత మితి చేత్సత్యమ్। తత్ర కరుణరస స్యాఙ్గత్వేన భాసమానత్వాత్ తత్ర కరుణాత్మకత్వవ్యపదేశః."

"శోకస్య పరిపోషః కరుణః - ఆశావిచ్ఛేదే సతి సర్వేన్ద్రియక్లమో వా । న చ విప్రలమ్భేఽతివ్యాప్తిః । తత్రేష్టాశాయాః సత్త్వాత్ । తద్విచ్ఛేదే తు స విప్రలమ్భః కరుణ ఏవ - శోకో దుఃఖమ్."

వాగ్భటాలఙ్కారః.

"స్యాదేకతరపఞ్చత్వే దమ్పత్యో రనురక్తయోః
శృఙ్గారః కరుణాఖ్యోఽయం వృత్తవర్ణన ఏవ సః."

"చతుర్థ మాహ । స్యాదితి । స్నిగ్ధయో ర్నాయకయో రేకస్య పఞ్చత్వే మరణే అపరస్య ప్రియాయాః విరహః కరుణాఖ్యోఽయం కరుణనామా స్యాత్ । పరం స వృత్తవర్ణనే ఆచారదార్ఢ్యఖ్యాపన యైవ ప్రయోజనవా నితి గమ్యమ్. యథా । ......ఇత్థం చతు ర్ష్వపి విప్రలమ్భేషు నాయికానాయకపరతయా ఉదాహరణ ద్వయం ప్రదర్శితమ్."

రుద్రటః.

"అథ విప్రలమ్భనామా । శృఙ్గారోఽయం చతుర్విధో భవతి
ప్రథమానురాగ మాన । ప్రవాస కరుణాత్మకత్వేన."

వ్యాఖ్యా.— కేచిద్ధి కరుణరస ఏవ విప్రలమ్భభేదం కరుణ మన్తర్భావయన్తి । త దసత్ వైలక్షణ్యాత్ । శుద్ధే హి కరుణే శృఙ్గారస్పర్శ ఏవ నవిద్యతే । కరుణ విప్రలమ్భస్తు శృఙ్గార ఏవ । యథా కాళిదాసస్య 'ప్రతిపద్య మనోహరం వపుః...'

"కరుణ స్స విప్రలమ్భో యత్రాన్యతరో మ్రియేత నాయకయోః
యది వా మృతకల్పః స్యాత్ తత్రాన్య స్తద్గతం ప్రలపేత్."

హేమచన్ద్రకావ్యానుశాసనమ్.

"కరుణ విప్రలమ్భ స్తు కరుణ ఏవ। యథా—'హృదయే వస సీతి' ఇత్యాది రతిప్రలాపేషు." "విప్రలమ్భేఽనవచ్ఛిన్న ఏవ సంభోగమనోరథః, నిరాశత్వే తు కరుణ ఏవ స్యాత్."

సరస్వతీకణ్ఠాభరణమ్.

"అభ్యఞ్జనార్థత్వే కరోతి చిత్తం దుఃఖేన యథా: 'దళతి హృదయమ్'— అత్ర రామాదేః దుఃఖేన చిత్త మభ్యజ్యతే."

"భావో యదా రతి ర్నామ ప్రకర్ష మధిగచ్ఛతి
నాధిగచ్ఛతి చాభీష్టం విప్రలమ్భ స్త దోచ్యతే.
పూర్వానురాగో మాన శ్చ ప్రవాసః కరుణ శ్చ సః
పురుషస్త్రీప్రకోష్ఠేషు చతుఃకాణ్డః ప్రకాశతే.

పూర్వానురాగపూర్వేషు విప్రలమ్భేషు తత్క్రమాత్
విశేషద్యోతకే నేహ వ్యుపసర్గేణ సూచ్యతే.
ప్రత్యాదానం పున స్తేషాం కరుణే కో న మన్యతే
స్వయం దత్తాని హి విధి స్తాని తత్రాపకర్షతి."

[టీ. కరుణే=కరుణాఖ్యే విప్రలమ్భే, తేషా మభీష్టాలిజనాదీనామ్, ప్రత్యాదానమ్=పునర్గ్రహణమ్, న మన్యతే=న జానాతి.]

"మూర్ఛావిలాపౌ కురుతే కురుతే సాహసే మనః
కరోతి దుఃఖం చిత్తేన యోఽసౌ కరుణ ఉచ్యతే॥"

[ఇది కరుణవిప్రలంభముంగూర్చి చెప్పిన వ్యుత్పత్తి.]

"'మృతేతి ప్రేత్య సఙ్గన్తుం యయా మే మరణం మతమ్ ।
సైవావన్తీ మయా లబ్ధా కథ మత్రైవ జన్మని !'

అత్ర స్థాయినో విభావానుభావవ్యభిచారి సంయోగాత్ రసనిష్పత్తి రితి రతి రేవ శృఙ్గారరూపేణ నిష్పద్యతే । అత్రావన్త్యా వాసవదత్తాయా ఆలమ్బనవిభావభూతాయాః సకాశాత్ ఉత్పన్నో వత్సేశ్వరస్య రతిస్థాయిభావ స్తస్యాః పునర్జీవనాదిభిః ఉద్దీపనవిభావైః ఉద్దీప్యమానో మృతేత్యాదినా వాగారమ్భానుభావేన అనుమీయమానై ర్హర్షధృతిప్రభృతిభిః సుఖాత్మభిః సంసృజ్యమానః కరుణానన్తరసమ్భోగశృఙ్గారాఖ్యాం లభతే."

"ఔపమానికీ యథా—'అపి జనకసుతాయాః ...' సేయం సీతావిషయిణీ రతిః తదుపమానదర్శనేన గ్రామం రమయతే॥"

"...విప్రలమ్భశృఙ్గారాఖ్యాం లభతే। స చతుర్ధా పూర్వానురాగో మానః ప్రవాసః కరుణశ్చ. ఈ ప్రకరణములో - పూర్వానురాగము, మానము, ప్రవాసము అయిన తర్వాత నాలవదైన కరుణవిప్రలంభస్వరూపము:—సంగతయో ర్వేవాన్యతరవ్యపాయే కరుణః - అథ సంభోగః,...స చతుర్ధా ప్రథమానురాగానన్తరః, మానానన్తరః, ప్రవాసానన్తరః, కరుణానన్తర ఇతి.... తేఽమీ చత్వారోఽపి సంభోగాః చతుర్భి రేవ విప్రలమ్భైః ప్రకర్ష మాపద్యన్తే."—[ఇచటను నాలిగింటికిని వరుసగా ఉదాహరణములు దత్తములు. అందు తుదిది]—"కరుణేన యథా—

'న మర్త్యలోక స్త్రిదివా త్ప్రహీయతే మ్రియేత నాగ్రే యది వల్లభో జనః
నివృత్త మేవ త్రిదివప్రయోజనం మృత స్స చే జ్జీవత ఏవ జీవతి॥'

[టీ.—మరణానన్తరజీవనం ప్రియాజనస్య స్వర్గా దపి సుఖకర మితి భావః.]"

"కరుణానన్తర మాలిఙ్గనం యథా—

'చన్ద్రాపీడం సా చ జగ్రాహ కణ్ఠే కణ్ఠస్థానం జీవితం చ ప్రపేదే

తే నాపూర్వాం సా సముల్లాసలక్ష్మీ మిన్దుం స్పృష్ట్వా సిన్ధువేలేవ భేజే.' "

"పుంస ఏవ ప్రవాసకరుణే యథా.—

'సీతావేశ్మ యతో నిరీక్ష్య హరతే దృష్టిం రఘుర్వ్యాకులామ్,

అన్యోన్యార్పితచఞ్చుచన్ద్రకబ్లైః పారావతై ర్ధ్యాయతే,

ఇన్దో ర్దూరత ఏవ నశ్యతి, విశ త్యన్తర్గృహం దుఃఖితః,

ప్రచ్ఛాద్యాననమఞ్చలేన రజనీ ష్వస్తత్రపం రోదితి.' "

"అవస్థాపనార్థత్వే కురుతే సాహసే మనో యథా—'ఇయం మేత్య...' అత్ర రతేః కామశోకేన మరణసాహసే మనోవస్థాప్యతే—"

"అభ్యఙ్గనార్థత్వే కరోతి చిత్తం దుఃఖేన యథా,—'దళతి హృదయమ్...' అత్ర రామాదేః దుఃఖేన చిత్త మభ్యజ్యతే."— ఈ యుద్ధారము మాలతిలో 9 (12) నం గలదు.

"కరుణానన్తరే అనుభవార్థో యథా—

'అనుమరణప్రస్థితయా ప్రత్యాగతజీవితే ప్రియతమే।

వైధవ్యమణ్డనం కులవధ్వాః శోభనకం జాతమ్॥'

అత్ర య ద్దేహం మత్ప్రాణభూతా ఏవ మస్యా అహ మపి జీవిత మే వేతి పత్యా విస్రమ్భజో రాగః। పత్యుశ్చ పునః ప్రేత్యాపి యత్సంగమో మయా అభిలషితః సోఽయం జీవ న్త్యైవ జీవితేశ్వరః సమాసాదిత ఇతి విస్రమ్భాత్ అతి సుఖ మేవ అనుభూయతే."

"కరుణానన్తరే సమృద్ధో యథా—'తీర్థే తోయ...'

అత్ర ఉత్తరార్థేన ఇన్దుమత్యజయయోః లోకాన్తరప్రత్యుజ్జీవనేన సమ్భోగ సమృద్ధిః ప్రతిపాద్యతే॥"—ఇదియు సమృద్ధి క్రింద పూర్వానురాగ మాన ప్రవాసముల వెంబడి చెప్పఁబడినది.

"సోఽయం కరుణధర్మ సమన్వయః తదనన్తరేఽపి సమాససామర్థ్యా ద్భవతి॥— విప్రలమ్భ శృఙ్గారాఖ్యాం లభతే। స చతుర్ధా పూర్వానురాగో మానః ప్రవాసః కరుణ శ్చ—అని యుపక్రమించి క్రమముగా ఆమూఁటిని విశదీకరించి చతుర్థమైన కరుణ విప్రలంభమును చెప్పుట.

"సంగతయో రే వాన్యతరవ్యపాయే కరుణః- స స్త్రీవ్యపాయే పురుషస్య యథా—'ధ్రువ మస్మి శఠః' అత్ర ఇన్దుమతీవ్యపాయాత్ అజస్య దుఃఖాతిశయః కరుణ' ఉచ్యతే॥ స ఏవ పురుషవ్యపాయే స్త్రియా యథా—'హృదయే వస

సీతి...'—ఇహ అనఙ్గవిషయే రతేః శోకప్రకర్షాత్ కరుణ ఇత్యాఖ్యాయతే।"—
[ఇది ప్రవాసానంతరము అవ్యవహితోక్తము కరుణ విప్రలంభ విస్తరము.]

ద శ రూ ప మ్.

"ఇష్టనాశా దనిష్టాప్తే శ్శోకాత్మా కరుణః.—
ఇష్టనాశాత్ కరుణో యథా।—'అయిజీవితనాథ...' ఇత్యాది రతిప్రలాపః। అనిష్టావాప్తేః సాగరికాయా బన్ధనాత్। యథా రత్నావళ్యామ్॥

మృతే త్వేకత్ర యత్రాన్యః ప్రలపే చ్ఛోక ఏవ సః,
వ్యాశ్రయత్వా న్న శృఙ్గారః, ప్రత్యాపన్నే తు నేతరః.

యథేన్దుమతీమరణా దజస్య కరుణ ఏవ రఘువంశే। కాదమ్బర్యాం తు ప్రథమం కరుణ, ఆకాశ సరస్వతీ వచనా దూర్ధ్వం ప్రవాస శృఙ్గార ఏవ.

'ఏకతో రోదితి ప్రియాఽన్యతః సమరతూర్యనిర్ఘోషః
ప్రేమ్ణా రణరసేన చ భటస్య దోలాయితం హృదయమ్॥'

ఇత్యాదౌ రత్యుత్సాహయోః (సమావేశః అని వాక్యశేషము) .. అత్రోచ్యతే- అత్రా ప్యేక ఏవ స్థాయీ। తథాహి— ఎక్కత్తో రుఅఇ పిఅ (ఏకతో రోదితి ప్రియా) ఇత్యాదౌ స్థాయిభూ తోత్సాహ వ్యభిచారి లక్షణ వితర్కభావ హేతు సందేహ కారణతయా కరుణసంగ్రామతూర్యయో రుపాదానం వీర మేవ పుష్ణా తీతి భట స్యే త్యనేన పదేన ప్రతిపాదితమ్।—అతో భర్తు స్సంగ్రామరసికతయా శౌర్య మేవ ప్రకాశయన్ ప్రియతమాకరుణో వీర మేవ పుష్ణాతి.

ర స గ ఙ్గా ధ రః.

"పుత్త్రాది వియోగమరణాదిజన్మా వైక్లబ్యాఖ్య శ్చిత్తవృత్తివిశేషః శోకః। స్త్రీపుంసయో స్తు వియోగే జీవిత్వజ్ఞానదశాయాం వైక్లబ్య పోషితాయా రతేరేవ ప్రాధాన్యాత్ శృఙ్గారో విప్రలమ్భాఖ్యో రసః। వైక్లబ్యం తు సంచారిమాత్రమ్॥ మృతత్వజ్ఞానదశాయా న్తు రతిపోషితస్య వైక్లబ్య స్యేతి కరుణ ఏవ। యదా తు సత్యపి మృతత్వజ్ఞానే దేవతాప్రసాదాదినా పునరుజ్జీవన జ్ఞానం కథఞ్చి త్స్యా త్తదాఽఽలమ్బన స్యాత్యన్తిక నిరాసాభావా చ్చిరప్రవాస ఇవ విప్రలమ్భ ఏవ, న స కరుణః। యథా చన్ద్రాపీడం ప్రతి మహాశ్వేతావాక్యేషు। కేచి త్తు రసాన్తర మేవాత్ర కరుణవిప్రలమ్భాఖ్య మిచ్ఛన్తి।"

ర సా ర్ణ వ సు ధా క రః.

"స విప్రలమ్భో విజ్ఞేయ స్స చతుర్ధా నిగద్యతే
పూర్వానురాగమానా చ ప్రవాసకరుణా వితి.

ద్వయో రేకస్య మరణే పున స్సంజీవనావధౌ
విరహః కరుణో న స్యా త్సంగమాశానువర్తనాత్.
కరుణే భ్రమకారిత్వాత్ సోఽయం కరుణ ఉచ్యతే
సంచారిణోఽనుభావా శ్చ కరుణేఽపి ప్రవాసవత్.

యథా — 'అథ మదనవధూ రుపప్లవాన్తమ్'। అత్రాకాశసరస్వతీప్రత్యయేన రతే ర్విప్రలమ్భః ... అత్ర కేచి దాహుః - కరుణో నామ విప్రలమ్భశృఙ్గారో నాస్తి-ఉభయాలమ్బనస్య తస్యైకత్రైవాసమ్భవాత్। యత్ర త్వేకవ్యపాయే సతి తదితరగతాః ప్రలాపాదయో భవన్తి స శోకా న్న భిద్యత ఇతి। తదయుక్తమ్ యతో పునరుజ్జీవనేన సంభోగో న విభాతి తత్ర సత్యం శోక ఏవ। యత్ర సోఽస్తి తత్ర విప్రలమ్భ ఏవ।..."

సాహిత్యదర్పణః.

"యూనో రేకతరస్మి న్గతవతి లోకాన్తరం పునర్లభ్యే
విమనాయతే యదైక స్తదా భవే త్కరుణవిప్రలమ్భాఖ్యః.

యథా—కాదమ్బర్యాం పుణ్డరీకమహాశ్వేతావృత్తాన్తే। పున రలభ్యే శరీరాన్తరేణ వా లభ్యే కరుణాఖ్య ఏవ రసః। [టీక — పున రలభ్య ఇతి — రతే ర్నాశాత్ ఉత్కటశోక సంభవాచ్చ కరుణాఖ్యో రసః, న పున ర్విప్రలమ్భ ఇతి భావః] కించా త్రాకాశసరస్వతీభాషానన్తర మేవ శృఙ్గారః; సంగమప్రత్యాశయా రతే రుద్భవాత్। ప్రథమం తు కరుణ ఏవ' ఇత్యభియుక్తా మన్యన్తే। య చ్చాత్ర సంగమప్రత్యాశానన్తర మపి భవతో విప్రలమ్భశృఙ్గారస్య ప్రవాసాఖ్యో భేద ఏవ' ఇతి కేచి దాహుః, త దన్యే 'మరణరూప విశేషసంభవా త్తద్భిన్న మేవ' ఇతి మన్యన్తే॥

యత్ర తు రతిః ప్రకృష్టా నాభీష్ట ముపైతి విప్రలమ్భోఽసౌ

అభీష్టం నాయకం నాయికాం వా। స చ పూర్వరాగ మాన ప్రవాస కరుణాత్మక శ్చతుర్ధా స్యాత్. [టీ.—ప్రకరణాదినా ప్రధానత్వం ప్రాప్తా - కరుణాదౌ శోకోద్దీపనతయా రతిసత్త్వేన తత్రాతివ్యాప్తి వారణాయ ప్రకృష్టేతి.]"

శృఙ్గారతిలకః.

"విప్రలమ్భాభిధానోఽయం శృఙ్గార స్స్యా చ్చతుర్విధః,
పూర్వానురాగ మానాఖ్య ప్రవాస కరుణాత్మనా.
యూ న్యేకస్మి న్విపన్నేఽన్యో మృతకల్పేఽపి తద్గతమ్
నాయకః ప్రలపే త్ప్రేమ్ణా కరుణోఽసౌ స్మృతో యథా.
కేషాఞ్చి త్కరుణభ్రాన్తిః కారుణ్యా దత్ర జాయతే,

ఏతస్య మిథునావస్థాం విస్మృత్య రతిమూలతామ్.
స్త్రీపుంసయో ర్భవే దేష సాపేక్షః స్వర్గమే పునః
శృఙ్గారవచనప్రాయః కరుణ స్స్యా త్స నాన్యథా.
తస్మా చ్ఛృఙ్గార ఏ వాయం కరుణో నానుమోదితః
సౌన్దర్యం సుతరాం ధత్తే నిబద్ధో విరళం బుధైః."

రుద్రటః.

"కరుణః శోకప్రకృతిః । శోక శ్చ భవే ద్విపత్తితః ప్రాప్తేః
ఇష్ట స్యానిష్టస్య చ । విధివిహతో నాయక స్తత్ర"

సాహిత్యదర్పణః.

"అత్ర హి రామవనవాస జనితశోకా ర్తస్య దశరథస్య దైవనిన్దా । ఏవం బన్ధువియోగ విభవనాశా దావ ప్యుదాహార్యమ్ । అస్య కరుణవిప్రలమ్భా ద్భేద మాహ ।
శోకస్థాయితయా భిన్నో విప్రలమ్భా దయం రసః
విప్రలమ్భే రతిః స్థాయీ పునః సంభోగహేతుకః."

కావ్యదీపికా.

"కరుణరసోదాహరణమ్.—

యస్య భృత్యా శ్చ దాసా శ్చ స్వాదూ న్యన్నాని భుఞ్జతే
కథం స భోక్ష్యతే రామో వనే మూలఫలా న్యయమ్." రామా.

కరుణరసమున శోకస్థాయితయు, కరుణవిప్రలంభమున రతిస్థాయితయు భేదకారణములు. ఉత్తరరామచరితమందు ఎక్కడఁ జూచినను రతి స్థాయిగానే యున్నది.

యజ్ఞము తొడంగుటయు, యజ్ఞ సహధర్మచారిణినిగా ఏదో ఒక స్త్రీమాత్రప్రతిమ నేయించు కొనక సీతాప్రతిమనే చేయించుటయు. 21.

"కరుణ నీ కేడ దుర్భరగర్భఖిన్న । సీతఁ దఱిమినరాముని గాత్రమునకు !" 22.
"హా! సెయ్యం బట్టి దొర యబలకు నాపై !" 24 (9,10).
"కంటి కొండియు నిప్పు డాకాననంబు..." 25 (13)
"దానికిఁ గ్రింద నయ్యుటజధామములన్ రహి నుంటి మేమునున్." 26 (16)
"చిరమునకు కేఁగి నొంచుఁ బెఙ్జిలుమువోలె" 26 (17)
"ఎచటఁ జిర ముంటి సఖితోడ నింపుమెఱసి." 32 (8).
"హా! దేవి! దండకారణ్య వాసప్రియసఖి." 32

"మూర్తిగొన్న ప్రసాదముంబోలె...
నందినీ గానఁబడవు నీవెందునకట." 35(7)

"కలువదళంపుసొ రొలసి...38 (15). సీత.—చూచుచున్నాను...

"చండీ, జానకి, ఇట నటం గనఁబడుచునే యున్నావు! జాలిగొనవేమి!" 48

"ఎట నున్నావు? అనుగ్రహింపుము. ఈదశలో నున్నవానిని నన్ను విడనాడుట నీకుం దగదు" 45.

"ఎచటఁ గపీంద్రుఁజెల్మి వృథ..." 46 (38)—ఇందులమూలశ్లోకమును భోజహేమచంద్రులు విషాదమున కుదాహరించినారు:—

"విషాద శ్చేతసో గ్లాని రుపాయాభావనాశయోః— తద్రూపేణ రసస్య ప్రకర్షో యథా—'వ్యర్థం యత్ర..." అత్ర సీతా సమాగమవిషయే రామస్య దృష్టాపదాన సుగ్రీవసఖ్యాదేః ఉపాయస్య అభావాత్ విషాదః ప్రకృష్యతే."

"కార్యభఙ్గా ద్విషాదః సహాయాన్వేషణ ముఖశోషాది కృత్ । ఉపాయాభావ నాశాభ్యాం ప్రారబ్ధస్య కార్యస్య భఙ్గా న్మనఃపీడా విషాదః। యథా—'వ్యర్థం యత్ర కపీన్ద్ర...'"

"వెల్లి దరుల..." 40 (22), "పూనికతోడ" 41 (23), "ప్రీలును" (24), "సరిపడ దాయె" (25), "దేవి పాడిడి" (26), "స్నేహాశరంబులు" (27), "హా! ప్రాణేశ్వరి." 43 (31), "నిరతిశయంపు" 81(26), "నాకుఁ బ్రియాగుణ" 82 (27, 28, 30, 31), "దైవవశత" 87 (7). "కనఁబడుచున్న వీశకుయుగంబున" 80(19)—దీనిమూలమును 'అపి జనక' ఇత్యాది శ్లోకమునుగూర్చి సీతావిషయక మయిన రతి శ్రీరాములవారిని తదుపమాన దర్శనముచే రమింపఁజేసిన' దని భోజ జ్ఞాపిక. "అబల క్రవ్యాతుకులవిలుప్త యయ్యె నిజము" 40(21) అని వాసంతికి రాముఁడు ఉత్తరము చెప్పుట వైక్లబ్యముచేతఁ గాని విలుప్తినిశ్చయముచేతఁ గాదు. "వైక్లబ్యానుభావమాత్ర మితి స్థితమ్" అని టీక. అట్లే "నిరవధి నివృత్తి క్రియము నివృత్తి" 46 (37) అనుట ఉత్కటరతిహేతుక మయిన దుఃఖముచేత- "అజ్ఞాతావధి, అజ్ఞాత ప్రతిక్రియము" అనియే భావము.

'వస్తుస్థితి యిట్లున్నను, ప్రత్యాశ లేదే విప్రలంభ మెట్లగును?' అనఁగూడదు. ఏలన ఋశ్యశృంగాదుల వాక్కులయందు రామునికి విశ్వాసము ఎప్పుడును అవ్యాహతము. ఈక్రిందివి రామవాక్యములు.—

"వాక్కువెంబడి నర్థంబు పఱచివచ్చు
నాద్యులయినట్టి పరమ మహర్షులకును." 4 (3)

"మహర్షులు ధర్మములను సాక్షాత్కరించినవారు. అమృతసారములును పరోరజసములును అయిన తత్ప్రజ్ఞానములు ఎటను భంగ మొందవు. కావున వానియందు శంక వహింపఁగూడదు." 84.

ఋశ్యశృంగుఁడు "పుత్త్రిపూర్ణోత్సంగను నిన్ను చూచెదము" అని సీతకు సందేశము పంపినవాఁడు. శాకుంతలమందు శాపక్షణము మొదలు అంగుళీయకదర్శనక్షణపర్యంతమును దుష్యంతునికి శకుంతలయందు ఎట్టి రతి గాని ఎట్టియాశ గాని లేదు. మఱి ప్రత్యాశలేదని చెప్పవలయునా? అంగుళీయకదర్శనానంతరము ఆశ గలదే గాని ప్రత్యాశ ఏమో? అందును,

"నూనం ప్రసూతివికలేన మయా ప్రదత్తం
ధౌతాశ్రుశేష ముదకం పితరః పిబన్తి."

అని దుష్యంతుఁడు దుఃఖపడుచున్నాఁడు. ఇట్లున్నను శాకుంతలమున అంగి శృంగారమే గాని కరుణము గాదు. ఇటను అట్లే. "అత్ర సమయాన్తరేషు సత్స్వ గ్రీష్మర్త్వాపాదానం ప్రకృతనాటకస్య శృఙ్గారాఙ్గికత్వాత్" అని వైఖానస శ్రీనివాసాచార్య టీక. మఱియు ఈటీకలోని యీక్రిందివాక్యముం బరికింపుఁడు:— "బీభత్సభయానకయోః ప్రతినాయకాశ్రితత్వేన వర్ణనీయత్వాత్, హాస్య రౌద్ర కరుణాద్భుతానాం మహాప్రబన్ధరసత్వే చమత్కారాభావాత్."— కరుణము అంగిగా నాటకమునకు పనికిరాదన్నమాట.

మాలతియందు ప్రత్యాశాసందేహము కలదు.—

"న యత్ర ప్రత్యాశా మనుపతతి నో వా రహయతి,
ప్రవిక్షిప్తం చేతః ప్రవిశతి చ మోహాన్ధతమసమ్,
అకిఞ్చిత్కుర్వాణాః పశవ ఇవ తస్యాం వయ మహో
విధాతు ర్వామత్వా ద్విపది పరివర్తామహ ఇమే." 9 (8).

పూర్వోదాహృత లక్షణ వాక్యములవలన ప్రాయికముగా అనురక్త స్త్రీ పురుషులలో ఒకరు మృతిఁజెందిన అద్వితీయులు ప్రలపించుట పునస్సంగము లేకున్న కరుణ మగును, పునస్సంగ మున్న కరుణవిప్రలంభ మగును, అని యేర్పడుచున్నది.

కరుణరసమునకు వధబంధైశ్వర్య భ్రంశాదులు సయితము నిమిత్తములుగాఁ జెప్పఁబడి యున్నవి.

ఈనాటకమందు దర్పణోక్త్యనుసారమున అంగివ్యవస్థ యిట్లు సేయవచ్చును:—[సీత లోకాంతరమునకుం బోయినది.] "పృథ్వి.— రావే పట్టీ పాతాళమును పవిత్రము గావింపుము. రాము.— హా! ప్రియా! లోకాంతరమున కేఁగితివే!"—

పిమ్మట సీత మరల లభించినది. లభించువఱకు రాముని విలాపము కరుణవిప్రలంభము. [ఇట దర్పణవాక్యముం గూర్చిన టీకావాక్యమున కర్థము—మరల లభింపనియెడల రతి నశించుటచేతను, ఉత్కటశోకము కలిమిచేతను, కరుణరసము గాని విప్రలంభము గాదు.] ఈనాటకమున రతి నాశమొందక ఉత్కటముగా నున్నందునను ప్రత్యాశయుం కలిగినందునను అంగి విప్రలంభ మయినది, అని సిద్ధాంతము.

ఉ. రా. చ. ప్రాశస్త్యము.

"ఉత్తరే రామచరితే భవభూతి ర్విశిష్యతే."

ఈ వాక్యమునకు శాకుంతలముకన్న ఉ. రా. చ. ఉత్కృష్ట మని కాళిదాసు పలికినట్లుగా ఆభాణకము. [పై ఆభాణకమునకు భవభూతి కృతనాటక త్రయములో ఉ. రా. చ. శ్రేష్ఠ మని యర్థముగా కొందఱు గ్రహింతురు.]

ఈ నాటకమందు ప్రధానుల స్త్రీపురుషులు ఉత్తమోత్తములును లోకాతీతులును. నాయికా నాయకులు నరత్వాభిమానమం దున్నను సాక్షాల్లక్ష్మీనారాయణులు; అంతకన్న నుత్తము లెట్లుందురు? శ్రీరాముని మించిన ధీరోదాత్త నాయకుని, సీతకన్న పతిపరాయణను ధర్మప్రవణను ఊహింపలేము. అరుంధతి పృథ్వి భాగీరథి వాసంతి ఆత్రేయి తమస వాల్మీకి జనకుండు - వీరిచరిత్రమును, వీరు మెచ్చిన సీతారాముల చరిత్రమును, బోధించు నీరూపకము ఆర్యావర్తమునకు ఉత్తమోత్తముల సూక్ష్మ ధర్మాచరణమునకు లక్ష్యభూతముగా నున్నది.

కవి యందు గృహిలోక వృత్తమును నిపుణముగా నిబంధించినాఁడు. పుత్త్రుఁడని యెఱుంగకయే పుత్త్రివాత్సల్యము, నాయన యని యెఱుంగకయే పితృభక్తి, అన్న యనియు తమ్ముఁ డనియు నెఱుంగకయే భ్రాతృప్రేమ - వీనిని అత్యద్భుతముగా అత్యంతహృదయంగమముగా నిరూపించినాఁడు. మఱియు నిట్టియహేతుక పక్షపాతములు ఏదో అంతర హేతువువలనం గలుగును గాని బహిరుపాధికృతములు కావని వ్రాక్రుచ్చినాఁడు. మహాకవి గావున ఈవిధముగా చిత్తప్రవృత్తిని చర్చించినాఁడు. ఇట్లే కాళిదాసు గూడ శాకుంతలమున ఒకచో చేతఃప్రీతివిశేషమునకు జన్మాంతర సౌహృదమును కారణముగా నుపన్యసించినాఁడు: ఎట్లన—

"రమ్యాణి వీక్ష్య మధురాంశ్చ నిశమ్య శబ్దాన్
పర్యుత్సుకో భవతి య త్సుఖితోఽపి జన్తుః
త చ్చేతసా స్మరతి నూన మబోధపూర్వం
భావస్థిరాణి జననాన్తర సౌహృదాని." శాకుంతలము.

కాళిదాసువలె భవభూతియు తండ్రిని పుత్త్రినికడకుం దెచ్చియు ఆసంబంధమును ఒక్కుమ్మడిం గాక క్రమక్రమముగానే వెలువరించినాఁడు.

పెద్దలు ఎప్పుడును లోకక్షేమ దీక్షితు లనుటకు ఈరూపకము ప్రబల నిదర్శనముగా నున్నది. ఉ. రా. చ. యందు కవనసౌభాగ్య మటుండ, సంవిధాన వైదగ్ధియు నటుండ, శీర్షికలో నుక్తమైనయాభాణోక్తికి కారణభూత మైనట్టి దేమనఁగా, ఇదియీయ నాయికా నాయక సర్వలోకాతిశాయి సముత్కర్షోచితముగా గ్రంథనిర్వాహము. "నాటకేషు శకున్తలా" అని పేర్వడ్డ శాకుంతల నాటకమందు దుష్యంతుఁడు అధర్మభీరువ యయ్యును (5 అం.) స్వార్థముగా పనివడినవాఁడు. తద్భ్రంశముచే దుఃఖితుఁడు (6 అం). శ్రీరాముఁడు లోకారాధనవ్రతి. ఇరువురును ధీరోదాత్తులే. అయినను, తారతమ్య మపారము. దుష్యంతుఁడు విదూషకునితో శకుంతలాసంకథ యంతయుం జెప్పి కడపట "పరిహాసోక్తులు మిశ్రమ పరమార్థం బనుచు మదిని బాటింపకుమా." అని బొంకినాఁడు. శ్రీరాము లట్లు సేయుదు రని ఎవరేని భావింపఁగలరా?

శకుంతల మహాపతివ్రత యయ్యును,—

"వసనే పరిధూసరే వసానా । నియమక్షామముఖీ ధృతైకవేణీ
అపి నిష్కరుణస్య దుఃఖశీలా । మమ దీర్ఘం విరహవ్రతం బిభర్తి."

దుష్యంతుని "అనార్య" అని తిట్టినది. సీత రామునిఁగూర్చి ఆయన తనకుం గావించిన యాయిక్కట్టున కుపితోక్తి వచించినట్టిది గాదు. అప్రకృతి తారతమ్యమరసిన సమత్వమే యేర్పడు నని తోఁచెడిని. సీత జగద్వంద్య యనియు తనకు ఆమె యందు భక్తి యనియు అరుంధతి వక్కాణించినది 52(9). కావున శాకుంతలము గంగ యగునేని, ఉ. రా. చ. మందాకిని యగును. కాళిదాసు ఆగంగను సారాయి సాక్షిగా సఖ్యముసేయుట లోనగు నోడికవాఁగులతోఁ జేర్చి మర్త్యమునం బాఱుదల సేయించినాఁడు. భవభూతి ఆమందాకినిని ఆయాన్యత్వమున కర్హముగా కల్మషములు చేరనీయక స్వర్గమందే పర్వించినాఁడు. కవనమును తత్తదనుగుణ మయినందున ఉ. రా. చ. నాటకరాజమై వెలుంగుచున్నది.

నాటకస్త్రీపురుషుల విమర్శ.

అరుంధతి.

ఈమె జగద్వంద్య యనియు, ఈమెవలననే వసిష్ఠులవారు గురువులకెల్ల గరువైనారనియు, ఈమె త్రిలోకమంగల్య యనియు, జనకవాక్యము 52 (8). కోడలుం లేనియురూన్యలో నే నడు గిడ నని యీమె వచింపఁగానే, ఆవచనమునే కౌసల్యా

వసిష్ఠులు నెఱవేర్చినారు. జనకుఁడు లవుం జూపి, ఈబాలు రెవ్వనిం గాఁ దలంతువు? అని యామె నడిగినప్పుడు, ఈమె ఆబాలుఁ డెవ్వఁడో తా నెఱింగియు సత్యమయిన యుత్తరమును అప్పుడు చెప్పఁగూడక యుడుటంబట్టి, మేము ఇప్పుడే వచ్చుచున్నా మని పలికి ఆప్రశ్నను తొలఁగించుకొన్నది. అట్లు టక్కుగా బల్కుట సంభవింపని యట్లుగా కవి ఈమెవిషయమై సంవిధానమును వేఱువిధముగా కల్పించియుండిన ఈమెయొక్క మహిమకు అనుగుణముగా నుండును. ఈమెయానతిచే ఎల్లలోకులును సీతామహిమను అంగీకరించిరి. ఈమెయానతిచే శ్రీరాముఁడు సీతను వెండియు స్వీకరించెను. ఈమె సీతాదోహదమును తప్పక తీర్పవలసిన దని రామునికి చెప్పిపంపుట తత్పరిత్యాగమును జరుపుటకే. కావున, ఈమె పనివడి పునస్సంఘటనమును సాధించినది. పరిత్యాగము సేయించుట లోకారాధనకు అంతకన్న నుపాయము లేనందున.

వాసంతి.

ఈమె జనస్థానవనదేవత, సీతాదేవికి నెచ్చెలి. ఏవ్రతమునకు హిందువులు జగత్ప్రఖ్యాతులో ఆయతిథి పూజావ్రతమును 17(1), ఆర్యమాత్రుల సౌజన్యమును18(2), ఈమెచరిత్రము విశదీకరించుచున్నది. దేవత యయ్యును ఈమె శ్రీరాములకన్న న్యూనప్రభావ. వారి యంతస్తత్త్వమును తాను గనలేకపోయినది, ఎవ్వరునుం గనలే రనియుం దలంచినది; రాముఁడు లోకోత్తరుఁ డని యెఱింగినది 21 (7). రాముఁడు సీతను త్యజించినందులకు ఈమె కరము దుఃఖితురాలై ఆయనను గ్రుచ్చి గ్రుచ్చి కారణ మడిగినది. లోక మొప్పలే దని ఆయన వచించినకారణమును పరిత్యాగమునకు చాలినట్టి దని ఈమె తలంపదాయెను 40(21). రామునియందును ఈమెకు పరమానురాగమును చనవును గలవు. ఈమెయుం దమసవోలె సీతారాముల పునస్సంఘటనమును పృథ్వీభాగీరథీ వసిష్ఠారుంధతీ వాల్మీకులు సమకూర్తు రని తలంచినదే 47(41).

[వసిష్ఠులవారు.]

[వీరు నాటకములో ప్రత్యక్షముగా వ్యవహరింపక పోయినను శ్రీరామునికి లోకారాధన వ్రతమును అతిక్రమింపవల దని సందేశము పంపుటచే వీరును సీతాపరిత్యాగమును నెఱవేర్చినవారే; లేక, వీరే సీతాపరిత్యాగమును చేయించినవారు. లోకారాధనకు ఒండు ఉపాయము లే దని అందలి ధర్మరహస్యమును వీరును అరుంధతియు శ్రీరాములవారును ఎఱుఁగుదురు. అట్లు వీరు సమాధానము సేయించి సీతాశుద్ధతను లోకహృదయంబుల నాటి సీతారాముల మీఁది ప్రేమాతిశయముచే వారిని మరలం గూర్చినవారు. సీతావిరహము నిరవధి యని రాముఁడు పలికినను సావధియ యని వీరు నరుంధతియు నెఱుంగుదురు. ఆయవధిని త్వరపఱుచుటకే వీరు సారుంధతీకులు అయోధ్యకుం బోక వాల్మీకాశ్రమమున నిలిచినారు.]

భాగీరథి.

చిత్రదర్శనములో 'సీతకు మేలు తలంపుము' అని ఈమెకు శ్రీరాములవారు సీతను అప్పగించినది మొదలు, ఈమె సీతను రక్షించుచునే యుండెను. తల్లిని "నీ కడుపులో నన్ను అణఁచి వైపుము, అమ్మా!" అని సీత వేఁడినప్పుడు, ఆమె "శిశువులు పాలు వదలువఱకు వేచుము, తర్వాత నీయిచ్ఛ" అని చెప్పెను. అట్లు శిశువులను భాగీరథి వాల్మీకికడం జేర్చినపిమ్మట సీత యేల విలయమొందలేదు, అని యడుగం దగును. భాగీరథి పునస్సంఘటనము సాధించునదై సీతను అంతరింప నీయక తానును పృథ్వియు తమకడన యుంచుకొని కాపాడుచుండెను. సీతను తదీయదుఃఖశాంతికై గృహాచారవిశేషమిషచే గోదావరికడకుం బంపి రామదర్శనము ఘటింపం జేసినది. ఈదర్శనముచేత సీతకు తనపైని రామానురక్తి అపరిక్షీణ మని విశదపఱచి ఆమెను పునస్సంఘటనమునకు ఆతురం గావించినది. ఇట్లు తుదవఱకు హెచ్చరిక వహించి యీమె సీతం గాపాడి ఆమెను అరుంధతీ మూలకముగా రాముని కడం జేర్చి రాముని ప్రథమాంక వాక్యమును రామునికప్పగించినది.

జనకుఁడు.

ఈయన గొప్ప బ్రహ్మవాది, తపోధనుఁడును. అట్టి యీయనకు అపవాదపూర్వకమయిన సీతాపరిత్యాగదుఃఖము దుస్సహతమ మని చెప్పవలయునా? ఈయన త్యాగమునకై రామునిమీఁదం గోపము వహించి క్షాత్త్రధర్మంబున సంహరింపను, తపోధనప్రభావంబున శపింపనుం గడంగియు, అరుంధతీబోధచేతను, సూక్ష్మధర్మజ్ఞతచేతను, ఆకోపము నడంచుకొన్నాఁడు. ఈయన సీతాదుఃఖము తీర్చుకొనుటకై ఆత్మహత్య గావించుకొని యుండును గాని, ధర్మజ్ఞుఁ డగుటంబట్టి ఆత్మహంతలకు అంధతమసావృతము లైన యసుర్యలోకములు సంభవించు నని మానినాఁడు. పృథ్వీదేవియొక్కయు ఈయనయొక్కయు ఖేదాతిశయవర్ణనలచే మహాకవి సంభావితులగు కుటుంబులకు కూఁతునెడం గల్గినయపవాద మెంత యవమానకరమో నిపుణముగా తెలిపినాఁడు. కవి జనకునియందు ఈతఁ డెందులకు కడుం బ్రసిద్ధి కెక్కినాఁడో ఆ బ్రహ్మవిద్యానిష్ఠవలని ప్రపంచమిథ్యాత్వచింతనకు ఫలమైన సీతాదుఃఖవిషయకప్రశాంతిని చూపఁడాయెను. అట్లు చూపుట ప్రకృతనాటకరసమునకు భంజక మని మానినాఁడు 49 (3). అట్లే శాకుంతలమున కాళిదాసుండును కణ్వునివైక్లబ్యమును మాత్రము "యాస్యత్యద్యశకుంతలేతి" [మదీయాంధ్రము- "కుందు జనించె నేఁగెడు"] అని వర్ణించినాడు. కవి ఈయనమీఁది సీతాప్రేమను నాటకారంభమందును 2(7), 3 (1 మొంబడిని), తెలిపినాఁడు. ఆమెమీఁది యీతనిప్రేమను అటను, చతుర్థాంక

మందు కడు నుత్కటముగాను, స్పష్టపఱిచినాఁడు; ఈయనను శ్రీరామ పట్టాభిషేకానంతరమునం బంపివైచి వ్యాజమున పునస్సంఘటన సమయమునకుం దెచ్చినాఁడు.

లవుఁడు, కుశుఁడు.

లవునియందు సీతారాములపోలికయు 80 (19,20)-55 (17), యుద్ధ మన్న నుత్సాహంబును, పగతురపై బీరంబును, వైరిపరాక్రమమును మెచ్చుటయు 64 (10 వెంబడి), పెద్దలకడ వినీతియు, ఏలంబుట్టినవారియం దుండు సహజలక్ష్మీవిలాసంబులును, సదాచారపరాయణత్వమును, ధర్మజ్ఞతయు 69 (30,31), అకార్యమునకు లజ్జించుటయు, బాల్యోచిత మయినయార్జవంబును, విదగ్ధగ్రాహ్య మయిన యతిశయంబును 56(19), ఒకరికరుణకుం బాత్రము గా నొల్లమియు 64 (కడపట), పరగుణగ్రహణప్రవణతయును, కరము కౌశలముతో వర్ణితములు. ఇతని వీరవాదము మనోహరము 61 (27).—ఇతనియన్న కుశుఁడు అన్నిటను ఇతని మించినవాఁడు.

చంద్రకేతుఁడు.

ఈతఁడు పరకీయగుణగ్రాహి, పాదచారి యైనలవునితో రథమునుండి పోర నిచ్చగింపక తానుం బాదచారి యైనధర్మజ్ఞుఁడు. ఈతఁడును దొడ్డగుణములందు కుశలవులవంటివాఁడే.

సుమంత్రుఁడు.

దశరథుని నాఁటినుండి రాఘవులసారథి, ప్రాజ్ఞుఁడు, ధర్మజ్ఞుఁడును. లవుఁడు జృంభకాస్త్రసంపన్నుఁ డైయున్నను, అతనితోడి పాడికయ్యమున చంద్రకేతునికి జయము గల్గునుగాక యని వేల్పులను వేఁడువాఁ డయ్యెను, తనదొరకు పాదచారితో రథము దిగి పోరుటకు సమ్మతి యొసంగినవాఁడు.

శంబూకుఁడు.

శూద్రమునిగా ఈశంబూకుఁడు రంగప్రవిష్టుఁడు గాఁడు. ఈతఁడు శూద్రత్వకారణమున తపోధికారము లేనివాఁ డయ్యును తపస్సు చేయుచుండెను. ఆదోషముచేత బ్రాహ్మణశిశువు చచ్చెను. ఆయపరాధమునకై శ్రీరాములవారు ఇతనిం దలఁగొట్ట నుద్యమించినప్పుడు, తపఃకృశుఁ డై యున్నందున తిరుగఁబాటు సేయలే దందుమేని, 'తపస్సు మానెదను, కావు మ'ని యేల వేఁడ లేదు? పిచ్చుకత్తిం జూడఁగానే రామాగమనము దండించుటకని ఇతనికి తెలియదా? మృతిచేత తన తపఃశ్రమ యెల్ల వ్యర్థప్రాయ మగునుగదా. కవి ఆకాశభాషితములచేత నైనను ఇతనినోట దీన వాక్కులను పలికింపలేదు. కావున, ఈతఁడు దండనం బొందుటచేత తనదోషము తీఱు నని దాని నంగీకరించె నని చెప్పవలయును. కావున ఈతఁడు సాధువే గాని

దుర్జనుఁడు గాఁడు. రాములవారితో నితఁడు తాను వృషలుఁడు అని ఆత్మాపకర్ష గా చెప్పుకొనుటచేత నితని వినీతిసౌజన్యములు విశదపడుచున్నవి. ఇతనియందు తపస్సు దోష మాయెఁ గదా మఱి యితనికి దివ్యత్వ మెట్లు వచ్చినది? అని యడుగుదురు. అది తపస్సుచే వచ్చినదిగాదు, రామకృత నిధనప్రభావముచేత వచ్చినది. అట్లని యితనివచనము 23 (2). రామాగమనముచే నీతఁడు పరమానందభరితుఁడై ఖడ్గహతిని తపోవరముంబోలె స్వీకరించె నని తోఁచుచున్నది.

సీత.

సీతాదేవి ఉత్తరకాండయందు అత్యంతమనస్విని. తనశుద్ధిని శ్రీరాముల ప్రోల వాల్మీకి శపథపూర్వకముగా ప్రకటించునంతకు వేచియుండినది; పిమ్మట నడివడ్డతనకు రెండియుం బట్టమహిషీపద మేల యని నేలలో నడంగినది. ఈనాటకమందు అట్లుగాక కేవలరామపరాయణ యై రాములవా రంగీకరింపఁగానే మాఱు పలుకక సంతసముతో వారిం జేరినది. ఎప్పుడును రాముని ఆశ్వాసించుటకు సన్నద్ధురాలే; కావున, ఆమెను నాటకమందు నిబద్ధమయినంత సత్త్వగుణోత్కర్ష ఉత్తరకాండకథలో లేదు. పరిత్యాగముచే దుఃఖిత యయ్యు అందులకై ఆమె రామునిపై కినుకఁ దాల్పదాయెను, ఒకమాఱైని ఒక కటూక్తి పలుకదాయెను.

ధర్మపత్నిగా నేమి, పట్టమహిషిగా నేమి, పతిదేవతగా నేమి, ఆమె లోకమునకు ఒరవడిగా నున్నది. వియోగమందు రాముని సీత చూచినట్లే రాముఁడును సీతను జూచుటగా సంవిధానమును కవి కల్పించి యుండినయెడల, అదియు నద్భుతముగాను రామప్రబోధకముగాను ఉండెడిని గదా యనిన, అందులకే సమ్మేళనాంకమున వివాసనక్షణాదిగా సీతాచరిత్రము రామునికిం బ్రత్యక్ష మగుసంవిధానమునే కవి కావించినాఁడు. ఆమెనుగూర్చి కవి రచించిన సంవిధానములందలివైన యీక్రింది తదీయగుణ సింధు తరంగపృషతంబులం బరికించిన తచ్చిత్తౌన్నత్యము స్పష్టపడును.—తండ్రిమీఁది ప్రేమ 3, "మమ్ముం దలంచుకొందురా?" 4, రాముఁడు "ప్రజారంజనార్థమై జానకినైనఁగాని విడనాడెద" 5 నని పలికినందులకు ఆమె అతనిని అందువలననే రఘుకుల ధురంధరుఁడని మెచ్చుకొనుట [ఆమె తదీయ పట్టమహిషి గావున ప్రజాపాల నాభినివేశము ఆమెయు వహించియేయున్నది.] తన ప్రసూతిని జృంభకాస్త్రము లాశ్రయించు నని రాముఁడు పలుకఁగా ఆమె "మహాప్రసాద మ"ని కృతజ్ఞతం దెలుపుట, "వత్స, ఈ యింకొకతె యెవరు?" 7 అని లక్ష్మణు నడిగిన కోమల పరిహాసపూర్వకప్రశ్న, పరశురామనిబర్హణ ప్రస్తావము నడంచిన వినయమ[illegible]నకై రామునియందు ఆమె దాల్చిన గౌరవము, తనకు విసనకఱ్ఱను గొడుగుగాఁ [illegible]

రాముఁడు ఎండను దొలంగించుచుండిన తన దక్షిణారణ్య ప్రవేశమును 8 జూడఁ గోరుట 9, శూర్పణఖయొక్క ప్రతిమను గూడ వెఱచుట 9, తనకై రాముఁడు పూర్వము పడినతల్లడమును ఇప్పుడు విని తాను తల్లడపడుట 10, జటాయు హనుమంతులయెడం గృతజ్ఞత, భాగీరథీపుణ్య జలావగాహనమునకు రామునిం గూడ రమ్మనుట, నిద్రితను తన్ను ఒంటిగా వదలి పోయినందులకు రామునిపై అలుగం గోరి 17 ఆయనం గన్నప్పుడు తాను తన వసము గామిని తలంచుకొనుట 30, ఆమె గోదావరి నుండి లేచి వచ్చినతీరు 30 (4-5), 31, సఖీస్నేహము, రామమయ జీవితత్వము, తమసకు అవ్యక్తమయిన రామవాక్కు తనకు సువ్యక్తముగా తెలియుట 31, పాండుర కృశదుర్బలాకారుని రామునిఁ గని మూర్ఛిల్లుట 32, మూర్ఛితుని ఆర్యపుత్త్రునిం గావుమని తమసపాదంబుల వ్రాలుట, ఏమయినను గాని మ్మని తాఁ బోయి ఆర్యపుత్త్రుని మూర్ఛ తేర్చుట 33, ఆపాటియే తనకు మహోత్తర మని సంతుష్టిం జెందుట, "నేను ఈయనహృదయము నెఱుంగుదును, ఈయన నాహృదయము నెఱుంగును"24, నిష్కారణపరిత్యాగి యైనను అవిధమున నున్న రామునిం గని తాఁ జెందిన యనిర్వచనీయ భావసంభేదము, పరిత్యాగశల్యము హృదయమున మెరమెర లాడుచున్నను రాముని యుల్లాపములచేత తనజన్మలాభమునకై సంతోషించుట 35, 36, ఆర్యపుత్త్రుఁడు తన పుత్త్రకుల మోముఁదమ్ములను ముద్దుగొనఁడాయెనే యని వందురుట 36, నిడుఁగుల సంస్మరణముచేత స్తనములు చేపి వారి తండ్రి సన్నిధానంబున క్షణమాత్రము తాను సంసారిణి యగుట 37, తాను మున్ను పెంచిన యేనుఁగుగున్నపైని నెమలిబోదపైని వాత్సల్యము 37, ఆర్యపుత్త్రుని ఖేద మొందించినందులకు వాసంతిపై దెప్పర మాడుట 38, ఆర్యపుత్త్రుఁడు ఎల్లవారికిం బ్రియుఁ డని భావించుట 39, ఆర్యపుత్త్రుని దుఃఖముచే తనహృదయము వడవడ వడంకుట 42, తనకరస్పర్శచేత నతనిం దేర్చి తదీయాంగస్పర్శచే తాను మోహముపాలగుట 44, "అతఁడవే యిపుడు నీవు," "ఈపరిత్యాగ మేమి? ఈహృదయాసంగ మేమి?" 45, "నేనే క్రూరురాలను", "నిరవధి యని చెడితిని మందభాగ్యను" 46, తనబంగారపుఁ బ్రతిమచేత తన పరిత్యాగశల్యము తివిచివైఁబడిన దని సంతసించుట 46, "అపూర్వపుణ్యముచే దర్శన మిచ్చిన యార్యపుత్త్రుని చరణకమలములకు నమస్కారము", ఇరువురు దారకులం గని "హా ఆర్యపుత్త్రా!" యని మూర్ఛిల్లుట 85, సీతం గైకొమ్మని రాముని అరుంధతి ఆదేశించినప్పుడు ఈమె తన్నుం దప్పక కైకొను ననుట—"ఎఱుంగు నార్యపుత్త్రుఁడు సీతాదుఃఖమును కడిగివైచుటకు" 92, అని తదీయ హృదయజ్ఞతం దెలుపుట—ఇవి ఈకవిలోకమార్తాండుఁడు సీతాదేవతం బూజించిన పూవురాశి నుండి భక్తులకుం బిడికెడు ప్రసాదము.

మహాపతివ్రతలకు మహిమ లుండునే, ఈమెయెడ నేమియుం గనఁబడలేదే యందురా? అందులకు మురళ యుత్తరము చెప్పియున్నది. "ఇట్టివారు" 29 (3). పృథ్వీభాగీరథులు స్వయము మంత్రసానులు తల్లియత్తలు నై రక్షించుటకన్న మహిమ యేమి గావలయును! అరుంధతిచేత 52 (9) అని పొగడ్త నొందుటకన్న మహిమ యెం దుండునా!

రా మ దే వుఁ డు.

ఈదేవునియందు భవభూతి ఈక్రిందివృత్తములను వర్ణించినాఁడు :—

అనుష్ఠానగౌరవము 3 (1), శ్రౌతకర్మశ్రద్ధ 3, గురుభక్తి, ఋషివాక్యమున విశ్వాసము 4 (3), సీతమీఁది యనురక్తికన్న ప్రజారంజనాభినివేశము ఎక్కుడు 4 (5), ప్రజలవిషయమై క్షమ, మధ్యమాంబానింద్యవృత్తాంతోద్ఘాటనము నారంభింపనీయమి 7, తనయుత్కర్షను వాకొననీయమి 7, పూర్వసుఖస్మరణచే నిప్పుడు ప్రీతిం జెందుట 9 (19,20), పూర్వదుఃఖస్మరణచే నిప్పుడు మితి లేని దుఃఖముం బడయుట 10 (22), 11 (26), జటాయు హనుమంతులయెడ కృతజ్ఞత 10, 11 (25), సీతావివాసనము, అదిమూలముగా ఉన్మత్తునివలె ప్రలపించుట 17, దండ్యునిమీఁద సయితము దయఁ గూరుట 22 (1), అగస్త్యఋషియందు గౌరవము 27, సీత పెంచిన గున్న యేనుంగుం గానను దానిం బయికొన్న యేనుఁగును దండింపను బోవుట 35, తమగున్న జయించినందులకు అలరుట (8), సీతం దలంచుకొని మాటిమాటికిని మూర్ఛిల్లుట, తత్కరస్పర్శచే తేరుట, వియోగదుఃఖాతిభారము, రోదనము, ఆయాపరిచిత ప్రదేశములం గని యలందురుట, మహార్ఘవిభూతి 74 (3, 4,) అవిదితబాంధవ్యులైన పుత్త్రులయందు వాత్సల్యము, వారియందు సీతాసాదృశ్యముం గని యుత్కంఠం జెందుట, లవుని రామాయణశ్లోక పఠనమునకు తన్ను మఱచి బాష్పాయితాక్షుఁ డగుట 80 (22), శిశువులయెడ నట్లు తాను దుర్మనాయితుఁ డైనందులకు లజ్జించుట 81, అనలంకారమనోరమమును సీతావక్త్రమును అనుధ్యానించుట 82 (30), సీతా కృచ్ఛ్రము తనవలనం గలిగినందులకు దుఃఖించుట 85, గంగాపృథ్వులయెడ కృతజ్ఞత, సీతా విలయమునకు మూర్ఛిల్లుట 90, గుర్వాజ్ఞచేత సపుత్త్రను సీతను బొంది హర్షించుట. ఈనాయకుని విశేషము తనసుఖమును దుఃఖమును చూడక లోకారాధనవ్రతమును నిర్వహించుట.

ఉ. రా. చ. లో కొన్ని సూక్తులు.

1. వనితలం దెట్లో యట్టులే వాక్కులందు
   సాధుతా విషయమున దుర్జనులు జనులు. 2 (5)
2. వాక్కువెంబడి నర్థంబు పఱచివచ్చు
   నాద్యులయినట్టి పరమ మహర్షులకును. 4 (3)
3. హుతవహుండును బుణ్య తీర్థోదకంబు
   నన్యములచేత శుద్ధి కర్హంబు లగునె! 5 (6)
4. పెట్టంబోలును గాక మూర్ధమున సంప్రీతిన్ నిసర్గార్హతన్
   మెట్టం జెల్లునె పాద ఘాతములచే మేల్తావు లీన్పుష్పముల్. (7)
5. "వెలుఁగుఁ బ్రియంకరంబె"—ఆర్యవృత్తము. 18 (2)
6. "ఒసఁగును విద్య"—విద్యార్థి ప్రజ్ఞాభేదములు. 19 (4)
7. తర మెవ్వరికైన వారి తత్త్వము దెలియన్? 21 (7)
8. చావులుగూడ సాధుజన సంగభవంబులు తారకంబులే. 23 (2)
9. "ఎది యెవనికిఁ బ్రియమగు" - మైత్రీప్రభావము. 24 (10)
10. "వెల్లి దరులఁ బొరలి" - శోకశాంత్యుపాయము. 40 (22)
11. గానములె పూజనం బద నగున్ గొఱగావు వయస్సు లింగముల్. 58 (9)
12. నారులమానసంబు సుమనస్సుకుమారము గాదె యారయన్. (10)
13. "హేతుశూన్యం బయిన" - తారామైత్రకము. 66 (7)
14. "ఋషులు వెట్టి" - రాక్షసవాక్కు. 69 (30)
15. "శౌర్యులను బెండు" - సూనృతోక్తి. (31)
16. ఆరయఁ దీర్ఘము ల్బలె మహార్ఘ విభూతియుతుల్ మహాజనుల్. 74 (4)
17. "గూఢహేతు వొకటి" - పూర్వకర్మ వాసన. 75 (5)
18. "తేజుగలాఁడు" - తేజస్వివృత్తము. 76 (7)
19. దైవము పచేలిమం బయి దఱియు దాని
    ద్వారములు మూయఁ దరమె యేప్రాణికైన? 86 (4)

ఈతని రూపకములందు సాధారణములైన శ్లోకములు.

సంఖ్య	శ్లోకము	మాలతి	వీరచరిత	ఉ. రా. చరిత
1	అనియత	10 (2)		4 (4)
2	కింత్వనుష్ఠాన		4 (33)	1 (3)
3	అమృతాధ్మాత		2 (45)	6 (21)
4	ఇహాసమద		5 (40)	2 (20)
5	ఏతస్మిన్మద	9 (14)		1 (31)
6	చతుర్దశసహ		5 (13)	2 (15)
7	చూడాచుమ్బిత		1 (18)	4 (20)
8	జీవయన్నివ	8 (3)		1 (34)
9	జ్యాజిహ్వయా		3 (29)	4 (29)
10	త్రాతుం లోకా		2 (40)	6 (9)
11	దధతికుహర	9 (6)		2 (21)
12	దళతి హృదయమ్	9 (12)		3 (31)
13	మాతర్మాతర్	9 (20)		3 (30)
14	పరిపాణ్డు	2 (4)		3 (4)
15	పుత్రసంక్రాన్త		4 (51)	1 (22)
16	బ్రహ్మాదయో		1 (42)	1 (15)
17	లీలోత్ఖాత	9 (34)		8 (16)
18	వ్యతిషజతి	1 (27)		6 (12)
19	సుహృదివ	4 (7)		4 (15)

ఉ. రా. చ. శోధనము.

పు.	పం.	తప్పు.	ఒప్పు.
3	5	అయిన	ఐన
	12	రోఁత	నొల్లమి
8	9	కష్టంబు	కష్టము
9	14	తలంతె	స్మరింతె
10	7	క్లప్త	క్లృప్త
12	27	శైశవంబున	బాల్యమునయందు
32	3	తపంచు	తపించు
35	2	పకట	వకట
39	6	ప్డిటకున్	వ్వనికిన్
46	10	దారిఁ,దా	దారిఁదా,
47	9	ట్లైన	క్లైన
50	24	విద్య	విద్యను
		ద్రయియుం	ద్రయిం
52	5	యాజ్ఞ	ఈయనకుయాజ్ఞ
		డీయనకొసంగె	డొసఁగె
53	9	మూర్ఛలో	మూర్ఛలో;
70	22	ముండనీ	యుండనీ
79	20	రమంబులౌ	రమంబగు
		వర్షత్రములను	వర్షత్రకమును
80	2	నైపుణ	నైపుణి
87	2	నైతిని	ఁజేసితివి
88	10	యిది !	యిది ! గొల్లిడుచు
89	22	వీరలు	వీరును
92	9	ఉపనీతులం	తల్లిదండ్రులతోఁ
		జేయుము.	గూర్పుము.

పు 22 (9, 10) లకు ఇట్లు మార్పుకలదు.

సీ. పట్టుచేఁ దొడిమలపట్టు విడుపుఁజెంద । ద్విరదముల్ చెఱకు లదురదవోవ
నొరయుదు రాలువూభరములఁ దటతరుల్ । గోదను బూజించు కొమరుగనుము;
వానిపైఁగూండ్లకు వచ్చిపావురములు । నడవికోళ్లును నెండ బడలికలకు
శాంతిమైఁగుదిరి విశ్రాంతిసేవించుచుఁ । గూపెడి హుంకార గుంభనముగ.

ఈనాటకమునందలి పురుషులు.

సూత్రధారుఁడును, నటుఁడును; గర్భాంకసూత్రధారుఁడును.
రాముఁడు—కథానాయకుఁడు.
కంచుకి.
అష్టావక్రుఁడు—ఒకముని.
లక్ష్మణుఁడు—నాయకునియనుజుఁడు.
దుర్ముఖుఁడు—అంతఃపురచారియైనపరిచారకుఁడు.
శంబూకుఁడు—శూద్రముని.
సౌధాతకి, భాండాయనుఁడు వాల్మీకిశిష్యులు.
జనకుఁడు—విదేహ రాజు, సీతతండ్రి.
గృష్టి—ఒకకంచుకి.
కుశలవులు—రామపుత్రులు.
బ్రాహ్మణవటువులు.
పురుషుఁడు—చంద్రకేతునిసైనికుఁడు.
చంద్రకేతుఁడు—లక్ష్మణపుత్రుఁడు.
సుమంత్రుఁడు—చంద్రకేతుసారథి.
విద్యాధరుఁడు.
వాల్మీకి—రామాయణకర్త.

ఈనాటకమునందలి స్త్రీలు.

సీత—కథానాయిక.
ప్రతీహారి.
ఆత్రేయి—తాపసి.
వాసంతి—వనదేవత, సీతచెలి.
తమసా మురళలు—నదీదేవతలు.
అరుంధతి—వసిష్ఠపత్ని.
కౌసల్య—రామమాత.
విద్యాధరి.
పృథ్వీదేవి—సీతతల్లి.
భాగీరథి—(గంగాదేవి.)

ఉత్తరరామచరిత నాటకము.

ప్రస్తావన.

ఆ. శ్రీ లెసంగ నిడెదఁ జేమోడ్పు నమ యంచుఁ
గాంక్షతోడ నాద్యకవివరులకుఁ;
దత్కృపాభరమునఁ దక్కక పడసెద
నమృత యాత్మకళయు నైనవాణి. ౧

(నాంద్యంతమున)

సూత్రధారుఁడు.—అతి విస్తరము వలదు. ఇదే యిప్పుడు కాలప్రియానాథ భగవంతుని యుత్సవములో మహానుభావులకు మీకు విన్నపము చేసికొనుచున్నాను. ఇట్లు మీచిత్తమున నవధరింపవలయును—కలఁడుగదా మహాకవియుఁడు కాశ్యపుఁడు శ్రీకంఠ పదలాంఛనుఁడు పదవాక్యప్రమాణతత్త్వజ్ఞుఁడు జాతూకర్ణీపుత్త్రుఁడు భవభూతి.

తే. నలువకుంబోలె నెవనికిఁ బలుకుదేవి
తలఁపులోన మెలంగు సంతోసముతోడఁ;
దద్రచితనాటకంబు నుత్తరము రామ
చరితమును నేఁ బ్రయోగింప జతనపడితి. ౨

ఇదె నేను కార్యవశంబున అయోధ్యావాసిని అప్పటినుంచియు నైతిని. [కలయం జూచి] ఓహో! పౌలస్త్యకులధూమకేతు వగు మహారాజాములవారి పట్టాభిషేకసమయము నందుండి యెడతెంపులేని యానందనాందీనాదములచే ఘూర్ణిల్లుచుండునట్టిది యిది! మఱియేమి యిపుడు చత్వరస్థానములు మేలసందడి లేక యున్నవి!

నటుఁడు—[ప్రవేశించి] బావా, పంపినారుగదా మహారాజుగారు ఇంటనుండి వారివారి యిండ్లకు లంకాయుద్ధసహాయులైన మహాత్ములను వానరరాక్షసులను, తన్ను నానందంబొందింప నానాదిగంతములనుండియు వచ్చినవారిని బ్రహ్మర్షులను రాజర్షులను. వా రున్నంతకాలము వారి నారాధించుటకుఁగాను ఇన్నిదినములు అనంతోత్సవము జరుగుచుండినది. మఱి యిప్పు డేమో?—

తే. అల వసిష్ఠుం డధిష్ఠాత యై చనంగ
భూపుత్త్రుల్లు లరుంధతి మున్నిడుకొని
పోయినా రల్లునాశ్రమంబునకు సతని
జన్నమును గన్నులారఁ దర్శనము సేయ. 3

సూత్ర.—పరదేశమువాఁడనుగావున నడిగెదను. ఎవ రాయన, కిరియల్లుఁడు?

నటుఁడు.—

తే. తనయ గల్గె దశరథునికి శాంత యనంగ,
రోమపాదుఁ డామె నోమె సుతగ,
ఆమెఁ బెండ్లియయ్యె నల విభాండకుపట్టి
ఋశ్యశృంగుఁ డనెడుఋషివరుండు. ౪

ఆ యల్లుఁ డిప్పుడు పండ్రెండేండ్లయజ్ఞముం దొడంగినాఁడు. ఆయనమీఁది దాక్షిణ్యముచేత గురుజనులు పూర్ణగర్భిణియైనను కోడలిని జానకిని వదలి యటకుఁ బోయినారు.

సూత్ర.—మనకేల యీ జోలి? రా, రాజద్వారమునకే పోయి మన కులధర్మముచేత సేవింతము.

నటుఁడు.—అట్లయిన, బావా, ఏలినవారికై కడుం బరిశుద్ధమైన స్తోత్రపద్ధతిని నిరూపింపుము.

సూత్ర.—మారిషుఁడా,

తే. సర్వవిధములఁ గులస్త్రీ సల్పవలె సరి,
యెట్టులును దూఱు తప్ప; దదెట్లటన్న?
వనితలం దెట్లొ యట్టులే వాక్కులందు
సాధుతావిషయమున దుర్జనులు జనులు. ౫

నటుఁడు.—అతిదుర్జను లని చెప్పవలసినది.

తే. ఏల యన, దేవి వైదేహినే గుఱించి
యాఁడికలు పల్కఁ జొచ్చి రయ్యారె జనులు!
రక్కసునియింట నున్కి కారణము సేసి,
వహ్నిశుద్ధిని విశ్వసింపంగ లేక! ౬

సూత్ర.—ఈ మాటలు మహారాజునకు అందెనా అంతట మిగులఁ గష్టము కలుగును.

నటుఁడు.—ఎల్లవిధముల ఋషులును దేవతలును మేలుసేయుదురు. (అని పరిక్రమించి) ఓహోయి! ఏలినవారు ఇప్పుడు ఎక్కడ నున్నారు? (ఆకర్ణించి) జనులు ఇట్లు పలుకుచున్నారు:—

శా. ఆనందం బిడుకొంక నగ్గలి విదేహాధీశుఁ డేతెంచి తా
నీనాళ్లుత్సవసంతతిం గడపి యిప్డే వీడుకోల్ గైకొనెన్;
దానం జేసి మదిం గుమారిలెడు సీతాదేవి నూరార్ప నా
స్థానిన్ వీడ్కొని వాసవేశ్మమునకున్ ధాత్రీవిభుం డేఁగెడిన్.

[అని నిష్క్రమింతురు.

ప్రస్తావన ముగిసినది.

ప్ర థ మాం క ము.

[అంతట కూర్చున్నవారుగా రాముఁడును సీతయుఁ బ్రవేశింతురు.]

రాముఁడు.—దేవి, ఊఱడిల్లుము; ఆపెద్దలు తమయిచ్ఛచేత మనలను విడిచిపోవ శక్తులుగారు.

తే. అయినను౯, నిత్యమా ననుష్ఠాన మన్న,
వఱలనీయదు స్వాతంత్ర్యవర్తనమును.
అడుగడుగునను బ్రత్యవాయములచేత
సాహితాగ్నుల గార్హస్థ్య మరిది గాదె! ౧

సీత.—ఎఱుఁగుదును ఆర్యపుత్త్రా. అయినను బంధుజనులతోడి యెడఁబాపు సంతాపమును గలిగించును.

రాము.—అది యట్లే. హృదయమర్మభేదకములు గావా యీ సంసారభోగములు? వీనిపై రోఁతగొని ఎల్లకోర్కులను వదలి జ్ఞానులు అరణ్యములలో విశ్రమింతురు.

కంచుకి.—[ప్రవేశించి] రామభద్రా, [అని యర్ధోక్తిలో నంకి] మహారాజా,

రాము.—[చిఱునవ్వుతో] ఆర్యా, నిక్కముగా నాయనగారి పరిజనమునకు నన్నుఁ గూర్చి రామభద్ర అను నుపచారమే శోభించును. కావున అలవాటుప్రకారము పలుకుము.

కంచుకి.—దేవా, ఋశ్యశృంగాశ్రమమునుండి అష్టావక్రులవారు వచ్చియున్నారు.

సీత.—విలంబ మేల?

రాము.—త్వరగా వారిని ప్రవేశపెట్టుము.

[కంచుకి నిష్క్రమించును.

అష్టావక్రుఁడు.—[ప్రవేశించి] మీకు శుభము.

రాము.—అభివాదనము చేయుచున్నాను. ఇటుఁ గూర్చుండుఁడు.

సీత.—మ్రొక్కెదను మీకు. గురుజనుల కెల్లరకును శాంతమ్మకును కుశలమా?

రాము.—మా బావగారు ఋశ్యశృంగభగవానులవారును మా యక్క శాంతమ్మయును నిర్విఘ్నముగా సోమపానము గావించినారా?

సీత.—మమ్ము తలంచుకొందురా?

అష్టా.—[కూర్చుండి] అట్లే దేవి, వసిష్ఠభగవానులవారు నీ కిట్లు చెప్పి పంపినారు:—

తే. నిన్ను విశ్వంభరాదేవి కన్నతల్లి,
ధాత కెనయగు జనకరాజు తండ్రి నీకు,
ఏనృపులకుల గురువుల మినుఁడు నేను,
వారికోడల వైతి మాపట్టి, నీవు. ౨

నీకు ఇంతకు మించి యేమి యాశీర్వదింతుము! కేవలము వీరప్రసవవు అగుదువు గాక!

రాము.—దేవి, మనము అనుగ్రహింపఁబడితిమి.

తే. అర్థములు నెందునుఁ వాక్కు లనుగమించు
లౌక్యులగు సాధువులకు వాలాయముగను,
వాక్కు వెంబడి నర్థంబు పఱచి వచ్చు
నాద్యు లయినట్టి పరమమహాత్ములకును. 3

అష్టా.—అరుంధతీభగవతియు శాంతాదేవియు ఈ మాట నీకు మాటిమాటికి చెప్పి పంపినారు.—సీతాదేవికి వేవిళ్లు ఏమైనఁ గలిగినేని దానిని నీవు అవశ్యముగా వెంటనే సంపాదింపవలయు నని.

రాము.—ప్రేయసి చెప్పినేని, జరుపఁగలవాఁడను.

అష్టా.—దేవీ, నకు నియాఁడుబిడ్డభర్త ఋశ్యశృంగులవారును ఇట్లు సందేశించినారు:—"అమ్మాయీ, నిండువేకటిలో నున్నావని నిన్ను రప్పింప మైతిమి, అబ్బాయిని రామభద్రునికూడ నీకు వినోదముకై నీయొద్దనే నిలిపితిమి; మఱి పుత్త్రపూర్ణమైన యొడి తోడ నిన్ను ఆయుష్మతిని చూడఁగలము." అని.

రాము.—[ఔత్సుక్యముతోను చిఱునగవుతోను] అట్లే అగుఁగాక. వసిష్ఠభగవానులవారు నాకేమియు నాజ్ఞప్తి నొసఁగలేదా?

అష్టా.—ఒసంగినారు; వినుము.

తే. అల్లునిమఖంబు సంకెల యయ్యె మాకు,
శిశువు రకరంపఁగ, వేలెడుదారి క్రొత్త;
ప్రజలరంజింపఁ దివురు మెప్పాట నైన;
దాన నగుకీర్తియే మేలిధనము మీకు. ౪

రాము.—భగవానులు మైత్రావరుణివారు ఆదేశించినట్లు చేసెదను!

తే. అక్కలినిగాని, దయఁగాని, హాయిఁగాని,
అది యి దన నేల, జానకి నైనఁ గాసి,
ప్రజల యనురంజనమునకై వదలునాకు
హృదయమునఁ గల్గ దిసుమంత యేని వంత. ౫

సీత.—అందువలననే ఆర్యపుత్రుఁడు రఘువంశధురంధరుఁడు.

రాము.—ఎవరోయి అక్కడ? అష్టావక్రులను విశ్రమింపఁజేయవలసినది.

అష్టా.—[లేచి పరిక్రమించి] అహో! కుమార లక్ష్మణుఁడు వచ్చినాఁడు!

[అని నిష్క్రమించును.

లక్ష్మణుఁడు.—[ప్రవేశించి] జయము ఆర్యునికి. ఆర్యా, ఆ ముచ్చి అర్జునుఁడు మనము నియమించినప్రకారము అన్నయ్యచరిత్రమును ఈ వీథిలో చిత్రించినాఁడు. దానిని అన్నయ్య వచ్చి చూడవలయును.

రాము.—వత్సా, ఎఱుఁగుదువోయి వగఁగూరుచున్న దేవిని వినోదపెట్టుటకు; చరిత్రము ఎంతవఱకు చిత్రింపఁబడినది?

లక్ష్మ.—వదినెగారి వహ్నివిశుద్ధివఱకు.

రాము.—[ఓదార్చుటగా]

తే. జన్మపరిపూతకీ మఖక్ష్మాతనయకుఁ
బావనాంతరములచేతఁ బనియు నేమి?
హుతవహంబును బుణ్యతీర్థోదకంబు
నన్యములచేత శుద్ధికర్హంబు లగునె! ౬

దేవీ, దేవయజనసంభూతురాలా, ప్రసన్నవగుము. ఇది నీకు యావజ్జీవిత మైనజనవాదము!

శా. కష్టా! లోకులు రంజనీయులు కులోత్కృష్టాన్వయులౌ వారికిన్!
జెట్టం బల్కితి దాన నీదెస హతౌచిత్యంబె నేఁ గూళనై;
పెట్టంబోలునుగాక మూర్ధమున సంప్రీతిన్ నిసర్గాహతన్,
మెట్టంజెల్లునె పాదఘాతపటిమన్ మేల్తావియౌ పుష్పమున్! ౭

సీత.—ఆర్యపుత్రా, పదఁడి నీ చరిత్రమును చూతము.

[లేచి పరిక్రమింతురు.

లక్ష్మ.—ఇదె యాచిత్తరువు.

సీత.—[నిర్వర్ణించి] ఎవరు వీరు? మింట ఎడతెంపులేక నిలిచియున్నారు! ఆర్యపుత్రుని స్తుతించుచున్నట్లగపడుచున్నారు?

లక్ష్మ.—ఇవి అల్లజృంభకాస్త్రములు సరహస్యములు, భృశాశ్వభగవంతునివలననుండి కౌశికఋషిని—అనఁగా—విశ్వమునకు మిత్రమైన విశ్వామిత్రులవారిని జేరినవి. వారిచేత అన్నయ్యకు ప్రసాదింపఁబడినవి.

రాము.—నమస్కరింపుము దేవి, దివ్యాస్త్రములను.

ఆ. బ్రహ్మహితముకొఱకు బ్రహ్మాదులాద్యులు
వేలు వర్షములు తపించి గురులు
ఆత్మతేజములనె యస్త్రములుగ వీనిఁ
బడుతపోమయములఁ బడసినారు. ౮

సీత.—వీనికి నమస్కారము.

రామ.—తప్పకుండ నివి నీప్రసూతిని సేవించును.

సీత.—మహాప్రసాదము.

లక్ష్మ.—ఇది మిథిలావృత్తాంతము.

సీత.—అహో! విచ్చుచున్న నల్లగలువలవలె చామనైనచాయతోడి నున్నని చిక్కని బల్లిదంపుదేహసౌభాగ్యముతో అవలీలగా విఱచిన ముక్కంటివింటితో ముద్దుతొడవైన కూఁకటితో ఆర్యపుత్త్రుఁడు ఇదె అగపడుచున్నాఁడు. ఇదె ఆర్యపుత్త్రుని యాసౌమ్యసౌందర్యలక్ష్మిని మానాయన ఆశ్చర్యపడుచు రెప్పవాల్పక తేఱఁబాఱి చూచుచున్నాఁడు!

లక్ష్మ.—ఇదిగో చూడుమమ్మ ఇచ్చట.

తే. రమణ మీయింద్రుఁగమి దాంగిరసునిపుత్త్రు
నీశతానందుఁ గులపురోహితునిఁ గూడి,
పూజ సల్పుచున్నారు ముదము దొలఁక,
నను గువియ్యంకులకు వసిష్ఠాదులకును. ౯

రామ.—ఇది చక్కఁగాఁ బొందినున్నది.

కం. జనకులకును రఘువులకును
నొనరిన వియ్యం బెవరికి నెన్నఁడు మునుమున్,
మునుకొని యిచ్చుపతెండుక
గొనునతఁడును నెందుఁ గౌశికుండె స్వయముగాన్! ౧౦

సీత.—వీరుగో మీరు అప్పుడే గోదానమంగళ మయిన నలువురు భ్రాతలు వివాహదీక్షను వహించినవారు. అహో ఆతావునను ఆసమయమునందే ఇపుడు ఉన్నానని తలంచుచున్నాను!

రామ.—అట్లే.

ఉ. వాసిగ గౌతమార్పితము బద్ధమనోరమకంకణాంక మై
భాసురమూర్తిఁగొన్న పెనుఁబండువు నాఁగను నీదుకేలు దా
నేసమయాన నన్నిది రహిం బ్రమదాంబుధి నోలలార్చెనో
యాసమయం బిదే యనుచు నాత్మను మోహము గూరెడిన్ సఖీ.

లక్ష్మ.—ఈమె పెదవదినెగారు నీవే. ఈమె చిన్నవదినె మాండవి. ఇదె వధువు శ్రుతకీర్తి.

సీత.—వత్సా, ఈ యింకొక తె ఎవరు?

లక్ష్మ.—[సలజ్జస్మితముతో, స్వగతము] ఆర్య ఊర్మిళనుగూర్చి యడుగుచున్నది. కానీ, ఈమెను వేఱువిషయమునకు మరల్చెదను [ప్రకాశము] వదినెగారు చూడవలయు. ఇది చూడఁదగినది. మఱి వీఁడుగో ఈయన పరశురామభగవానుఁడు.

సీత.—భయమగుచున్నది!

రామ.—ఋషీ, నమస్కారము నీకు.

లక్ష్మ.—అన్నయ్యా, చూడుచూడు ఈయన నీచేత [అని అర్ధోక్తములో]

రామ.—[ఆక్షేపముతో] వత్సా, చూడవలసినది పెల్లుగా నున్నది. మఱియొకటి చూపుము.

సీత.—[గౌరవముతో నిర్వర్ణించి] లెస్సగా శోభిల్లుచున్నాఁడు ఆర్యపుత్త్రుఁడు ఈ వినయమాహాత్మ్యముచేత.

లక్ష్మ.—ఇదె మనము అయోధ్యం జేరితిమి.

రామ.—[కన్నీళ్లతో] స్మరించుచున్నాను! అకటా స్మరించుచున్నాను!

కం. నాయనగా రుండఁగ, జా
యాయుక్తుల మైన క్రొత్త, నమ్మలు మనలన్
బాయక యోమచునుండిన
యాయహములు మనకుఁ దమ్ముఁడా పోయెఁ గదా! ౧౩

అప్పుడు ఈజానకియు—

మ. అలఁతుల్ వేఱులునైన పల్కుకుళముల్ ప్రాంతోన్మిషన్మంజుకుం
తలముల్ ముగ్ధవిలోకముల్ వెలయు వక్త్రం బొప్ప బాల్యంబునన్
విలసజ్జ్యోత్స్నములై విలాసగతులై పెన్లాలితీమాధురుల్
గల యల్పాంగములన్ మనంబునకుఁ దాఁ గావించెఁ గన్వేఁదురున్.

లక్ష్మ.—ఇది మంథర.

రామ.—[ఉత్తరము చెప్పక అగలం జూపుచు]

తే. దేవి, యాగారంతరువుపై దృష్టి యిడుము;
శృంగిబేరమ్మునను దీని క్రిందఁ గాదె
మనకుఁ జేకూరె భవ్యసమాగమంబు
నెయ్యుఁడై నట్టి బోయమన్నీనితోడ. ౧౪

లక్ష్మ.—[నవ్వి, స్వగతము] ఆహా! నడిమియమ్మ వృత్తాంతమును అన్నయ్య అణంచి వైచినాఁడు!

సీత.—ఇది జడలుముడిచిన వృత్తాంతము.

లక్ష్మ.—

తే. పుత్త్రులకు నిజలక్ష్మిని బూన్చి దేని
వృద్ధు లిక్ష్వాకువులు ధరియించినారొ,
అన్న ధరియించె లేఁబ్రాయమందె దానిఁ
గరము కష్టంబు నారణ్యకవ్రతంబు. ౧౫

సీత.—ఇది ప్రసన్నపుణ్యోదక భాగీరథీభగవతి.

రాము.—రఘువంశదేవతా, నీకు నమస్కారము.

చం. సగరమఖాశ్వముఁ వెదుక జల్లెడగా భువిఁ ద్రవ్వి కాపిల
ప్రగుణమహస్సుచేఁ గినుక భస్మితులైన దనతాతతండ్రులన్
అగణిత దేహపాకుఁ దనయంబు తపించి భగీరథుండు మున్
భగవతి నీజలంపుఁజలువన్ దివిఁ జేరిచె నట్టకేలకున్. ౧౬

ఆతల్లీ, నీవు కోడలుసీతయందు అరుంధతియందుంబోలె శివమును అను ధ్యానింతువుగాక.

లక్ష్మ.—ఇది భరద్వాజులవారు తెలిపినది చిత్రకూటమార్గమందు యమునా తీరంబున శ్యామ నాను వేరి వటవృక్షము.

[రాముఁడు మక్కువతోఁ గాంచును.

సీత.—ఆర్యపుత్త్రా, ఈప్రదేశమును స్మరింతువా?

రాము.—ప్రేయసి, ఎట్లు మఱతును?

చం. చరణగతాధ్వఖేదమున జంపయి నల్గియు సుందరంబులై
పరిమృదితాబ్జనాళకనిభంబుగ వాడినయంగకంబులన్,
విరియనిదట్టకౌఁగిళుల వేఁదురె సంవహనంబు గాఁగ, నా
యురమునఁ గూర్చి సుప్తిసుఖ మొందవె యిందుఁ బయోరుహాననా.

లక్ష్మ.—ఇది వింధ్యారణ్యంపు మొగాళమున విరాధునితోడి యొరయిక.

సీత.—ఇదెందులకులే! ఆర్యపుత్త్రుఁడు తనచేత విసనకఱ్ఱను నాకు గొడుగుగాఁ బట్టి యెండను తొలఁగించిన నా దక్షిణారణ్య ప్రవేశారంభమును చూచెదనుగాక,

రాము.—

మ. తిలకింపన్ రుచిరంబు లీగిరినదీ తీరాశ్రమారణ్య భూ
ములు వైఖానసవాస వృక్షతలముల్; ము న్గంటి మిందుం గుటీ
నిలయుల్ శాంతులు నాతిథేయపరముల్ నీవారముష్ట్యోదనుల్
పొలుపొందన్ గృహమేధు; లా నెమలివన్ ముగ్ధాక్షి యీతావులన్?

లక్ష్మ.—ఇదె జనస్థాన మధ్యంబున దట్టంపుఁ జెట్టుల పరంపరచే నిరులుకొను చున్న నల్లని చెంగటియడవుల యొత్తడితోడి గోదావరి గుహా ముఖంబుల మ్రోగించు చుండ అనారతము వృష్టిం గ్రక్కు గాఢమేఘములచే కడుంగారుక్రమ్ముచున్నది ప్రస్రవణనామపర్వతము.

రాము.—

ఉ. ఆదినముల్ స్మరింతువె శుభాంగిరో, యాగిరియందు లక్ష్మణుం
డాదట సేవ సేయఁగను హాయిగ నుండితి మేదినంబులన్?
గోదను కొండచెంత రసగుంభితనీరను సంస్మరింతువే?
పైదలిరో, తలంతె తదుపాంతములన్ మనవర్తనంబులన్? ౧౮

మఱియు,

ఉ. ఒక్కొకకేలఁ దస్మయత కోయనఁ గౌఁగిలి చిక్కఁ దిద్దుచున్
జెక్కును జెక్క నేర్పఁ దని చేరిక పెంపున మెల్ల మెల్లఁగా
నొక్కక్రమంబుఁ గల్గక యెదోయెదొ యాడ...
గ్రక్కున యామముల్ మన...

లక్ష్మ.—ఇది పంచవటియంగ

సీత.—హా! ఆర్యపుత్రా

రాము.—ప్రియా

సీత. ఏదైనను

రాము.—అగ

తోఁచుచున్నది!

లక్ష్మ.—

శా. అన్న
గా
నా

సీత.—[అశ్రువులతో, ఆత్మగతము] అహో! దినకరకులానందనుఁడు నాకారణంబున నింత పెల్లిదముగా తల్లడిల్లినాఁడు!

లక్ష్మ.—[రాముని గాంచి, సాస్రము] అన్నయ్యా, ఏమియిది?

మ. ధర నీబాష్పఝరంబు హా! తెగిన ముక్తాహారపుంజం బనన్
దొరలున్ ధారలుగాఁగ నుట్టిపడి బిందుల్గాఁగడున్ వ్రయ్యుచుం;
బరు లూహింత్రు భరప్రక్లృప్త హృదయాధ్మానంబు నాసాపుటా
ధరకంపంబున నీ వడంచినను నుద్దామంబు నావేగమున్. ౨౨

రామ.—వత్సా,

తే. అపుడు ప్రియఁ బాయ నైన యాయార్తివహ్ని
యురువెపగతీర్చుకొనునాస నోర్వ నయ్యె,
మరల నిపుడు విపక్వమై మనసు నేర్చు
వెండి సెలవాఱు నెదగుట్టుఁ బుండువోలె. ౨౩

సీత.—అయ్యయో అయ్యయో! మితిమీరిన వియోగ దుఃఖముచేత ఇపుడు ఆర్యపుత్త్రశూన్య నై ఒంటిగా నున్నా నని తోఁచుచున్నది

లక్ష్మ.—[స్వగతము] కేలువిషయమం జూపెదను. [చిత్తరువుం గాంచి, ప్రకాశము] ఇదిగో ఇట మన్వంతర పురాణగృధ్రరాజు మహానుభావుఁడు నాయనజటాయుని

...హారణము.

...గావించితివి నీయపత్యస్నేహమును.

..., విహంగరాజా, నీవంటి మహాతీర్థము

...నవు పడములు కుంజవంతమును
మతంగముని యాశ్రమ
మూపద్మాకరము.
మాని వావిచ్చి బిగ్గర

వెట్టుటన్
డరీకముల్
౨డితా
లన్. ౨౪

లక్ష్మ.—ఈయన ఆ మహాత్ముఁడు హనుమంతుఁడు!

సీత.—ఈయన చిరనిర్విణ్ణమైన జీవలోకమును సముద్ధరించిన మహోపకారి మహాభాగుఁడు మారుతి.

రాము.—

తే. అహహా! యీమాన్యుఁ డల్లమహాభుజుండు
అంజనాదేవినోముల యరిదిపంట!
ఎవనిబీరంబు మనకును భువనములకు
గోడు మున్నీరు దాఁటించు నోడ యయ్యె! ౨౫

సీత.—వత్సా, పూచినకదంబములమీఁద నెమళ్లు తాండవించుచున్న యీ కొండ పేరేమి? ఇచట చెట్టుక్రింద అనుభావ సౌభాగ్య మాత్రావశిష్టమై ధూసరమైన శ్రీతోడి యార్యపుత్త్రుని మూర్ఛితుని నీవు పట్టుకొని వావిచ్చి యేడ్చుచున్నట్లు చిత్తరువు గానిపించుచున్నది.

లక్ష్మ.—

ఉ. ఓ నిది మాల్యవత్కుధర మర్ధునసౌరభవాహి యెంతయుఁ
దేనిశిరంబునుం బొదివె నీలము నిద్దము నైన క్రొమ్మొగుల్;
[దీనను నన్న—

రాము.—

ఏడు విడు, దిట్టఁడఁ] గాను వినంగ నే నికఁ;
జానకితో వియోగ మది సంభవ మైనది వోలె వెండియుఁ! ౨౬

లక్ష్మ.—ఇటుపైని అన్నయ్యవియు మహావీరులైన యా వానరరాక్షసులవియు ఉత్తరోత్తరములు కర్మాద్భుతములు. మఱి వదినె అలసిపోయినది. కావున విశ్రమించుఁ గాక యని విన్నవించెదను.

సీత.—ఆర్యపుత్త్రా, ఈ చిత్తరువుం జూడఁగా నాకొక కోరిక పొడముచున్నది. విన్నవించుకొనియెద.

రాము.—ఆజ్ఞాపింపుము ప్రేయసీ.

సీత.—వెండియు, ప్రసన్నగంభీరములైన వనవీథులయందు విహరింపను, భాగీరథీదేవియందు పవిత్రశీతల జలంబుల నాడను, గోరుచున్నాను.

రాము.—వత్సా, గర్భదోహదమును వెంటనే నెఱవేర్పవలసిన దని యిప్పుడే గురువులు సందేశము పంపినారు. కావున, కుదుపు గలిగింపని తేరిని తెప్పింపుము.

---

* పాఠాంతరము.—[రాము.—మానుము మాను తమ్ముఁడ సుధుఁడఁ]

సీత.—ఆర్యపుత్త్రా, మీరుగూడ రావలయును.

రాము.—ఓ కఠిన హృదయురాలా, ఇదియుం జెప్పవలయునా?

సీత.—అట్లయిన నాకు సంతోషము.

లక్ష్మ.—అన్నగారి యాజ్ఞ నెఱవేర్చెదను. [అని నిష్క్రమించును.

రాము.—ప్రేయసీ, ఈ కిటికీచెంత కూర్చుండుము.

సీత.—అట్లే చేసెద. బడలికవలన నిద్ర నన్ను అపహరించుచున్నది.

రాము.—అట్లయిన నన్ను ఎడయక పట్టుకొని వెంట రమ్ము.

తే. శ్రమభయస్వేద కణబంధురము భుజమ్ముఁ
జేర్పు నాకంధరమున సంజీవనముగ
ఐందవ మయూఖ చుంబిత స్యందమాన
చంద్రమణి హార విభ్రమశాలి నబల. ౨౭

[అట్లే చేయించి, ఆనందముతో] ప్రియా, ఇదేమి?

తే. సుఖమొ దుఃఖమొ మొలఁకువో సుప్తియొక్కొ
విసము పర్వెటొ మదమొ భావింపరాక
నీవు తాఁకినమాత్ర నింద్రియవిమోహి
యొకవికృతి నాదు చేతన నూఁపు నుడుపు. ౨౮

సీత.—తమ ప్రసాదము స్థిరము. అంతకన్న మఱేమున్నది?

రాము.—

ఆ. మ్లాన జీవిత ప్రసూన సంజీవులు
తృప్తిదములు మోహితేంద్రియములు
నీ సుభాషణములు నీరజాతేక్షణా,
శ్రవణసుధలు హృద్రసాయనములు. ౨౯

సీత.—ప్రియంవదుఁడా, పరుండెదను. [అని శయనింప కలయుం బరికించును.]

రాము.—ప్రియా, ఏమి వెదకెదవు?

తే. పెండ్లి సమయమునుండియు పీటఁ గాట
శైశవంబునఁ బిదప జవ్వనమునందు
స్వాపకర మన్యచే ననుపాశ్రితంబు
లలన యిదె రామభుజము తలాపి నీకు. 30

సీత.—[నిద్రను నటించుచు] ఆర్యపుత్త్రుఁడా, ఉన్నది యిది, ఉన్నది యిది.

రాము.—ఏమి! ప్రియవచన నాయురమందు క్షణములో నిద్ర చెందినది! [కాంచి, స్నేహముతో]

ఉ. ఈసకి లక్ష్మి గేహమున, నీసకి కన్గవకుం సుధాంజనం,
బీసకిమేనితాఁకుడు మెయిం బహుళం బగు చందనద్రవం,
బీసకిబాహువల్లి యిన మీఁనెడుము త్తెసరంబు కంఠమం,
దీసకి దేది గాదు ప్రియ? మేర్చును గాని యిదంవియోగమే. ౩౧

ప్రతీహారి.—[ప్రవేశించి] దేవా, వచ్చెను.

రాము.—ఆ! ఏమి వచ్చెను? ఎవరు?

ప్రతీ.—ఏలినవారి యాసన్న పరిచారకుఁడు దుర్ముఖుఁడు

రాము.—[స్వగతము] అంతఃపురచారి దుర్ముఖుఁడు! వానిని నేను పౌరజానపదులపై వే గుండి రమ్మని పంపితిని. [ప్రకాశము] రానిమ్మను.

[ప్రతీహారి నిష్క్రమించును.

దుర్ముఖుఁడు.—[ప్రవేశించి] [స్వగతము] హా! సీతాదేవిమీద యిటువంటి తలచరాని జనాపవాదాన్ని ఏలాగు దేవరవారికి విన్నపంచేతును? మ కేమిగతి? ఈ నిర్భాగ్యుడికి ఇది కొలువుగదా.

సీత.—[పలవరించును] హా! ఆర్యపుత్త్రుఁడా, ఎట నున్నావు? ఎట నున్నావు?

రాము.—ఇదే అది దేవికి కంపరమెత్తించినట్టిది, చిత్రదర్శనముచేఁ గలిగిన విరహభావన, ఇప్పుడు కలలో భయముగొల్పుచున్నది. [స్నేహముతో పరామర్శించుచు]

శా. ఏ వద్వైతము సౌఖ్యదుఃఖములయం, దెం దూఁబడిల్లుం మనం,
బె దా సర్వదశానుగామి, జర నెం దేరక్తియుం డిందదో,
ఏ దాఁ గాలము సాగ సాగఁ ద్రపహో నింపైన నెయ్యంపుఁబం,
డా దాంపత్యపు భద్రసార మదియే యాశింతు రె ట్లేనియుం.

దుర్ము.—[సమీపించి] జయించు దేవా.

రాము.—తెలిసినదానిని చెప్పుము.

దుర్ము.—దేవరవారిని పౌరజానపదులు పొగుడుచున్నారు. ఏలాగంటే—"రాము దేవుడు మమ్మల్ని దశరథమహారాజుని మరిపించినాడు" అని.

రాము.—ఇది స్తుతి. దోష మేదేని చెప్పుము, దానికి ప్రతివిధానము చేసెదను.

దుర్ము.—[కన్నీళ్లతో] దేవర వినవలెను; [చెవిలో] ఇట్లు ఇట్లు.

రాము.—అహహా! అతి ఘోరముగా పడినది వచనదంభోళి!

దుర్ము.—దేవరా, ఊఱడిల్లండి;

రాము.—[ఊఱడిల్లి]

తే. అకట! సీతకు నొరునింటియంటునింద
యపుడెది శమించె నద్భుతోపాయములను,
వెండి యది యిప్డు హతవిధి విలసనమున
విస్తరిల్లిన దౌర్జన్య విషమువోలె. 33

రాము.—మందభాగ్యుఁడ నిందుల కేమి చేయుదును! [విమర్శించుకొని సకరుణముగా] కాక మ ఱేమి?

కం. ఏ కార్యముచే నైనను
లోకారాధనమె సాధులోకవ్రత మౌ.
ఆకరణి నను నసుల విడ
నీకొని మాయయ్య దానినే కద నెఱపెఁ. 34

ఇప్పుడే గదా వసిష్ఠభగవంతులు సందేశించినారు. మఱియు;—

కం. ఏ సాధుశుద్ధచరితకు
నా సావిత్రనృపు లగ్ర్యులాస్పదమొ, యట్టి
నా సంబంధంబున నడి
దాసిన న న్నిస్సిరో! యధన్యునిఁ గాల్పఁ! 35

హా! దేవీ, యజ్ఞభూమి సంజాతా! హా! స్వజన్మానుగ్రహ పవిత్రిత విశ్వంభరా! హా! నిమిజనకవంశనందినీ! హా! పావకవసిష్ఠారుంధతీస్తుతశీలశాలిని! రామమయజీవితా! హా! మహారణ్యావాసప్రియసఖి! హా! ప్రియమితభాషిణి! ఏమి యిది! ఇట్టిదానికి నీకు ఇట్టి యీపరిణామము!

తే. నీవలన నెల్లలోకముల్ పావనములు,
నీవలన జనతోక్తి యపావనంబు,
నీవలన దిక్కు గలయది నిఖిలజగము,
నీవు దిక్కొందు లేక డిందెదవె యకట! 36

దుర్ముఖుఁడా, లక్ష్మణునితో చెప్పుము:—ఇదె నీ క్రొత్తరాజు రాముఁ డాజ్ఞాపించుచున్నాఁడు [చెవిలో] ఇట్లు ఇట్లు.

దుర్ము.—ఏమి! అగ్ని పరిశుద్ధురాలిని గర్భంలో పవిత్రరఘుకుల సంతానంగల దాన్ని దేవిని దుర్జనుల దూరుచేత ఏలినవారు ఇప్పుడు ఇలాగ చేయదలచినారు?

రాము.—అట్లనకు. పాపము శమించునుగాక; పౌరజానపదులు దుర్జనులెట్లగుదురు? చూడు.

తే. లోకులకు మాననీయ మిక్ష్వాకుకులము,
నిందకుఁ గతంబు విధిచేఁత నందుఁ గల్గె;
శుద్ధికాలంపు టద్భుతస్ఫూర్జనమును
విశ్వసించు నెవం డు దవిష్ఠవర్తి! ౩౮

కావున, నీవు పొమ్ము.

దుర్ము.—హా! దేవీ! [అని నిష్క్రమించును.

రాము.—హా! కష్టా! అతి బీభత్సకర్ముఁడను క్రూరుఁడ నైతిని. ఎట్లనః—

తే. పిన్నతఱినుండి పెంచిన ప్రియను దీనిఁ
గూర్మిచే వేఱు తలఁపును గొనని దాని
మృత్యువున కిచ్చుచున్నాఁడ మిమను నెరపి
గృహశకుంతిక నల స్సూనరియుమ బోలె. ౩౯

గావున, అస్పృశ్యుఁడను పాతకిని ఏల దేవిని మైల చేయుదును? [సీతశిరమును స్వయముగా ఎత్తి బాహువును లాగికొనుచు,]

కం. నేరనిముగుదా! విడు మవి
చారముగ, నపూర్వకర్మచండాలు నన్నుఁ;
జేరితివి చందనం బని
ఘోరవిపాకమును గాలకూటద్రుమమున్! ౩౯

అయ్యో! తలక్రిందైనది యిప్పుడు నాకు జీవలోకము! ముగిసిపోయినది రామునికి జీవిత ప్రయోజనము! నట్టి వల్లకాడు ఇప్పుడు జగత్తు! నిస్సారము సంసారము! కష్టప్రాయము శరీరము! కా కేమి?

ఆ. గోడు గుడుపుకొఱకె కూర్చెఁ జైతన్యంబు
రాముమేనఁ దామరసభవుండు;
నిలువరించి మర్మముల వ్రక్కలించుచుఁ
గూళయుసురు వజ్రకీల మయ్యె. ౪౦

హా! అమ్మా అరుంధతీ! హా! భగవంతులారా వసిష్ఠవిశ్వామిత్రులారా! హా! దేవీ భూతధాత్రీ! హా మామా జనకుఁడా! హా నాయనా! హా తల్లులారా! హా పరమోపకారీ లంకాపతీ విభీషణుఁడా, హా ప్రియసఖుఁడా సుగ్రీవుఁడా! హా సౌమ్యుఁడా ఆంజనేయుఁడా! హా సఖీ త్రిజటా! కొల్లఁబోయితిరి. అవమానితులైతిరి రామహతకునిచేత! అట్లు గాదేని, వారిం బేర్కొన నే నెవఁడ నిప్పుడు!

ఆ. అట్లనంగ నేల యన, దురాత్ముండను
జేసినట్టిమేలు చెఱచువాఁడ
నేను బేరుకొనుటయే యామహాత్ముల
నఘము సోఁకు టంచు నాత్మఁ దలఁతు. ౮౧

ఎట్టివాఁడను నేను!

తే. ఎదను విశ్వాసమున వ్రాలి నిదురఁ గూరి
వెఱ నడఁచు నెఱగర్భంపు వ్రేఁగుదానిఁ
బ్రియగృహిణి గృహలక్ష్మిని గృప దొఱంగి
బలిగఁ బిశితాశులకుఁ బాఱవైచినాఁడ. ౮౨

(సీతపాదములను శిరమున నుంచుకొని) దేవి, ఇది రామునిశిరముతో నీ పాదపంకజములకు కడసారి తాఁకుడు. [ఏడ్చును.

[నేపథ్యమున]

అబ్రహ్మణ్య మబ్రహ్మణ్యము!

రాము — ఎవ రక్కడ? ఇదేమో తెలిసికొనెదము.

[వెండియు నేపథ్యమున]

కం. యమునాతీరమహర్షులు
తమి నుగ్రవ్రతులు నిన్నుఁ దఱిసి శరణ్యున్
గుమియై కూయిడెదరు లవ
ణమహాసురుఁ డిడెడు యాతనలఁ బడ లేమిన్. ౮౩

రాము. — ఇప్పుడును రాక్షసబాధయా! ఇదె ఈ దురాత్ముని కుంభీనసీపుత్త్రుని తెగటార్చ మని శత్రుఘ్నునిఁ బంపెదను. [కొన్ని యడుగులు నడిచి, మరల వెనుకకు వచ్చి] హా దేవి! ఏ మగుదువో! భగవతి వసుంధరా,

తే. జనకరఘుగోత్ర కృత్స్నశోభనము నెవ తెఁ
బుణ్యశీలను జన్నంపుఁబుణ్యసీత

సీవ కంటివొ యాసాధ్వి నీదుపట్టి
సీత రక్షింపు మప్పగించితిని నీకు. ౪౪

[అని నిష్క్రమించును.

సీత — హా సౌమ్యుఁడా ఆర్యపుత్త్రుఁడా, ఎక్కడ నున్నావు? [తటాలున లేచి] అయ్యయ్యో! దుస్స్వప్నముచేత వంచితనై నేను ఆర్యపుత్త్రుఁడు లేనిదానినిగా నన్నుఁ దలఁచుకొంటిని. [చూచి] అయ్యయో! అయ్యయో! నన్ను నిద్రితను ఒంటిగా విడిచి ఆర్యపుత్త్రుఁడు పోయినాఁడు! కానీ, ఆయనం గన్నప్పుడు నేను నావశమనయేని ఆయనపై కోపించెదను. ఎవ రక్కడ పరిజనుఁడు?

దుర్ము.— [ప్రవేశించి] దేవీ, లక్ష్మణకుమారుడు విన్నపం చేస్తున్నాడు. "తేరు సిద్ధముగా నున్నది. దేవిగారు ఎక్కుదురుగాక" అని.

సీత — ఇదె ఎక్కుచున్నాను. [అని లేచి పరిక్రమించి] అదరుచున్నదే నా గర్భభారము! కావున మెల్లఁగా నడవుము.

దుర్ము.— ఇటు ఇటు దేవి.

సీత.— నమస్కారము రఘుకుల దేవతలకు.

[అని అందఱు నిష్క్రమింతురు.

చిత్రదర్శన మనెడి ప్రథమాంకము
ముగిసినది.

విష్కంభము.

[నేపథ్యము]

తపోధనురాలికి స్వాగతము.

[అధ్వగవేష] తాపసి.— [ప్రవేశించి] అహో వనదేవత యీమె ఫలపుష్ప పల్లవార్ఘ్యములతో నన్ను సేవించుచున్నది!

వనదేవత.— [ప్రవేశించి, అర్ఘ్యము చల్లి]

ఉ. ఈవని మీకు భోగ్యము యథేచ్ఛముగా, సుదినంబు నాకు నేఁ,
డీవన్హి సాధుసంగతికి నెంతటిపుణ్యము చేసికొంటి మున్;
మీవశ మిందు వృక్షములనీడలు నీళ్లుఁ దపోర్హభోజనం
బేవొ, ఫలంబొ, వేరొ, యవి యెల్లను; బెల్లు వచింపనేటికిన్? ౧

తాపసి.— ఇందు చెప్పవలసిన దేమున్నది!

చం. చెలఁగుఁ బ్రియంకరంబై యయి చేఁత, వచస్సు వినీతిమంజువై,
తలఁచున దెల్ల భవ్యము, యదస్తవిగర్హము సంస్తవంబునుం,
కలఁగక క్రొత్తలోఁ బిసపఁ గ్రాలు రసం బొకటే విధంబుగా,
వెలయు నిసర్గశుద్ధ మతివిశ్వము సాధురహస్య మెప్పుడుం. ౨

[ఇరువురుం గూర్చుండురు.

వన.—మహాశయను నిన్ను ఎవరినింగా తెలిసికొందును?

తాప.—నేను ఆత్రేయిని.

వన.—అమ్మా ఆత్రేయీ, ఎటనుండి యిటకు రాక? మఱి ఈ దండకారణ్య ప్రచారము ఎందు నిమిత్తము?

ఆత్రే.—

తే. ఈ ప్రదేశంబునం దగస్త్యప్రముఖులు
పలువు రుద్గీథవేదులు ప్రతివసింత్రు.
వీరివలనను నిగమాంతవిద్య నేర్వ
వచ్చితి నిటకు వాల్మీకివసతినుండి. 3

వన.—ఇతరమునులుకూడ ఆయాసపడు ప్రాచేతసుని పురాణబ్రహ్మవాదిని ఋషిని బ్రహ్మపారాయణమునకై శుశ్రూషించుచుండగా, అమ్మగారేల యీ చిరప్రవాస క్లేశమున పాలుపడుచున్నారు?

ఆత్రేయి.—అచ్చట అధ్యయనమునకు గొప్పవిఘ్నము కలిగినందున ఈ దీర్ఘప్రవాసము నంగీకరించితిని.

వన.—ఎట్టి దావిఘ్నము?

ఆత్రేయి.—ఆ భగవంతునికి ఎవరో దేవత ఎల్లవిధములను అద్భుతమైన బాలకద్వయమును స్తన్యము విడచినమాత్రమున నయస్సుదానిని తెచ్చి యిచ్చినది. అద్ది ఋషుల కూర్మిగాని సకల చరాచర భూతములయు అంతస్తత్త్వములందు స్నేహము కొల్పుచున్నది.

వన.—వారి నామధేయములు ఎట్టివియో?

ఆత్రేయి.—ఆ దేవతయే వారికి కుశలవులని పేరు చెప్పి వారి ప్రభావమును కూడ చెప్పినది.

వన.—ఎట్టి దా ప్రభావము?

ఆత్రేయి.—వారికి సరహస్యములు జృంభకాస్త్రములు జన్మసిద్ధములు.

వన.—ఆహా! ఏమి చిత్రము!

ఆత్రేయి.—వారిని వాల్మీకిభగవంతుఁడు దాదివలె మొదలుకొని తానే పూనుకొని పెంచినాఁడు, రక్షించినాఁడు; చూడాకర్మమును గావించి వేదము తక్క కడమ విద్యలను సావధానముగా చదివించినాఁడు; తర్వాత గర్భైకాదశ వర్షంబున క్షాత్త్రకల్పంబున వేదములను నేర్పినాఁడు; అతి ప్రదీప్తప్రజ్ఞామేధాశాలు లగు నాబాలురతో మా బోంట్లకు సహాధ్యయన యోగ్యత లేదు. ఏలన.—

చ. ఒసఁగును విద్యఁ బ్రాజ్ఞునకు నోగునకున్ గురుఁ డొక్కరీతినే;
ఒసఁగఁడె తాను మానవుల యొక్కనికేనియు నేర్పు నేరుపుల్,
పొసఁగును దెల్వి నిర్వురకు భూరివిభేద; మదెట్లటన్నచోఁ,
బొసఁగును నీడ యచ్ఛమణిఁ, బొందదు మృణ్మయ సంచయంబునన్

వన.—ఇదా అధ్యయనాంతరాయము?

ఆత్రేయి.—ఇంక నొకటి కలదు.

వన.—అ దేది?

ఆత్రేయి.—ఆ బ్రహ్మర్షి యొకప్పుడు మాధ్యాహ్నిక సవనమునకు తమసానదికిం బోయెను. అచట కలయికలో నున్న క్రౌంచదంపతులలో నొకదానిని వేయుచుండిన వేఁటరిని గాంచినవాఁడై ఆకస్మికముగా స్ఫురించిన వాగ్దేవిని అసంకీర్ణమగు అనుష్టుప్ఛందస్సులో కుదుర్కొన్నదానిని ఇట్లు ఉచ్చరించెను:—

"ఓనిషాద, ప్రతిష్ఠ న్నీ! వొందుదో శాశ్వతాబ్దముల్
కామ మోహిత మేకంబున్! క్రౌంచయుగ్మానఁ జంపుటన్?"

వన.—చిత్రము! వేదముకంటె వేఱుగా క్రొత్తది ఛందస్సుల యవతారము!

ఆత్రేయి.—మఱి యాసమయముననే అట్లు శబ్దబ్రహ్మవివర్తనమును బొందిన యా భగవంతుని ఋషిని భూతభావనుఁడైన బ్రహ్మదేవుఁడు ఎదుటఁ దోఁచి ఇట్లు హెచ్చరించెను: "ఋషీ, వాగ్బ్రహ్మమునందు ఎఱుకగలవాఁడవైతివి. కావున రామచరితమును వర్ణింపుము. నీ ప్రతిభాచక్షుస్సు ఆర్షమును అవ్యాహతజ్యోతియును. మొదలికవివైతివి." ఇట్లు పలికి అంతర్ధానము పొందెను. అనంతరము భగవంతుఁడు ప్రాచేతస మహర్షి మనుష్యులయందు మొదటిదైన యట్టి శబ్దబ్రహ్మపరిణామమును రామాయణమును రచించెను.

వన.—ఆహా! సంసారము పాండిత్యమండితమయినది!

ఆత్రేయి.—అందువలనం జెలికత్తె! అధ్యయనమునకు గొప్ప విఘ్నము వచ్చినదని.

వన.—సరిగానే యున్నది.

ఆత్రేయి.—కల్యాణీ, ఆయాసము తీఱినది. ఇప్పుడు అగస్త్యాశ్రమమునకు దారి చెప్పుము.

వన.—ఇటనుండి పంచవటివెంబడి యీ గోదావరీతటమునం బొమ్ము.

ఆత్రేయి.—[బాష్పములతో] ఇది యాతపోవనమా? పంచవటియా యిది. ఇది ఆ ప్రస్రవణ పర్వతమా? జనస్థానదేవత యైనవాసంతివా నీవు?

వాసంతి.—సర్వమును అట్లే.

ఆత్రేయి.—వత్సే జానకీ!

తే. సకియ, యిదె నీదు ప్రియబంధుసమితి; దీని
ముచ్చటలె మా కుబుసు పుచ్చు మొదలికథలు;
నామశేషను నిను నిది నాకుఁ దోఁచి
యిపు డొనర్చెను బ్రత్యక్షదృశ్యఁ బోలె. ౬

వాసంతి.—[భయముతో స్వగతము] ఏమి! నామశేష యన్నదే! [ప్రకాశము] ఆర్యా, ఏమి మహాపద సీతాదేవికి?

ఆత్రేయి.—మహాపదయే గాదు, అపవాదము కూడ. (చెవిలో) ఇట్లు ఇట్లు.

వాసంతి.—అహహా! దారుణమయిన దైవనిర్ఘాతము [మూర్ఛిల్లును.]

ఆత్రేయి.—కల్యాణీ, ఊఱడిల్లు మూఱడిల్లుము.

వాసంతి.—హా! ప్రియసఖీ, మహాభాగురాలా! నీ జన్మభాగ్యము ఇట్టిది! రామభద్రా రామభద్రా! ఇఁక నీతో నేమి? అమ్మా, ఆత్రేయీ ఆకాటిలో విడిచి లక్ష్మణుఁడు పోయినతర్వాత సీతాదేవి వృత్తాంతము ఏమో తెలియునా?

ఆత్రేయి.—తెలియదు, తెలియదు.

వాసంతి.—కట్టా! అరుంధతీవసిష్ఠులు విచారించుకొనుచున్న రఘుకుటుంబమందు వృద్ధలు రాణులు జీవించియుండఁగా, ఇట్టిది యెట్లు సంభవించినది?

ఆత్రేయి.—అప్పుడు గురుజనులు ఋశ్యశృంగాశ్రమములో ఉండిరి. ఇప్పుడు ఆ పండ్రెండేండ్ల యజ్ఞము ముగిసినది. ఋశ్యశృంగుఁడు గురుజనమును పూజించి అంపకము గావించినాఁడు, అంతట అరుంధతీభగవతి 'కోడలు లేని యయోధ్యకు నేను పోను' అని వచించినది. రామునితల్లులును అట్లే నిశ్చయించుకొనిరి. అందులకు అనుగుణముగానే వసిష్ఠభగవానులు ఇట్లు అతిపరిశుద్ధముగా పలికిరి:—ఎట్లన—"వాల్మీకితపోవనమునకుం బోయి అట వసింతము," అని

వాసంతి.—మఱి యిప్పుడు ఆరాజు ఏ మాచరించుచున్నాఁడు.

ఆత్రేయి.—ఆయన అశ్వమేధయాగమును తొడంగినాఁడు.

వాసంతి.—అయ్యో, పెండ్లి కూడ చేసికొన్నాఁడా?

ఆత్రేయి.—శాంతము! శాంతము! లేదు లేదు.

వాసంతి.—అటయిన యజ్ఞములో ఆయనకు సహధర్మచారిణి యెవరు?

ఆత్రేయి.—బంగారపు సీతాప్రతిమ.

వాసంతి.—ఆహాహా!

కం. స్వరువునకన్నఁ గఠినములు,
విరికన్నను గోమలములు, విశ్వాతిగు లా
పురుషవరేణ్యుల మనములు;
తర మెవ్వరి కౌను వారితత్త్వము దెలియన్! ౭

ఆత్రేయి.—వామదేవాభిమంత్రితమును మేధ్యాశ్వమును విడిచినారు. యథావిధిగా దానికి రక్షకులను నియమించినారు. వారికి నాయకునిఁగా లక్ష్మణపుత్త్రుని దివ్యాస్త్రసంప్రదాయముం బొందినవానిని చంద్రకేతుని గుఱ్ఱపుదండిచ్చి పంపినారు.

వాసంతి.—[స్నేహకౌతుకాస్రములతో] ఆహా! కుమారలక్ష్మణునికిం గూడ కుమారుఁడా! అమ్మా! బ్రదికితిని!

ఆత్రేయి.—ఇంతలో బ్రాహ్మణుఁ డొకఁడు పుత్త్రుని మృతుని రాజద్వారమందు తెచ్చిపెట్టి బ్రహ్మణ్యం బాదుకొనుచు ఉద్ఘోషించినాఁడు. అంతట "రాజాపచారము లేక ప్రజలయం దకాలమరణము సంభవింప" దని కరుణామయుఁడు రామభద్రుఁడు తనమీఁదనే దోషము మోపుకొనఁగా, తటాలున అశరీరవాక్కు ఇట్లు విననబడినది.—

"తపము సేయుచునున్నాఁడు ధరణియందు
వీఁక శంబూకుఁ డనుపేరి వృషలుఁ డొకఁడు.
వానిఁ దల ద్రెంపఁగా నీకు వలయు రామ;
మన్నిగొని వాని మనుపు బ్రాహ్మణుని వేగ." ౮

ఈ వాక్కును విని జగత్పతి ఖడ్గపాణియై పుష్పకవిమానము నెక్కి ఎల్లదిక్కులను ఎల్లవిదిక్కులను శూద్రతాపసుని కనిపట్టుటకై చరింపం దొడంగినాఁడు.

వాసంతి.—శంబూకుఁ డనువాఁడు ధూమపాయి, ఇందే యీస్థానముననే తపస్సు చేయుచున్నాఁడు. కావున శ్రీరాముఁడు వెండియు నీవనము నలంకరించునా?

ఆత్రేయి.—కల్యాణీ, పోయెద నిపుడు.

వాసంతి.—అట్లే చేయుము. పగలు ముదిరినది. కావునసే,

తే. వెట్టచేఁ దోడిమలపట్టు విడువుఁ జెంద
ద్విరదములు గండపిండముల్ దురద వోవ
నోరయునదురుచే రాలు సుమోత్కరములఁ
దటతరువు లర్చ సేయు గోదావరిఁ గను. ౯

తే. వానిపైఁ గూండ్లు కేతెంచి పావురములు
నడవికోళ్లును మిడియెండ బడలికలకు
శాంతిమైఁ గుదుర్కొనుచు విశ్రాంతి గాఁగ
కూయుచున్నవి హుంకారగుంభనముగ. ౧౦

తే. క్రింద నీడను ధరఁ గెక్కరించుచున్న
పులుఁగు లాచెట్ల పొదల బిలములందుఁ
బాఁక కిట్టటులౌ కీటకములఁ దమదు
కూచిముక్కులతో నీడ్చుకొనుటఁ గనవె. ౧౧

[ఇరువురు నిష్క్రమింతురు.

శుద్ధవిష్కంభము ముగిసినది.

ద్వితీయాంకము.

[అంతట రామభద్రుఁడు సముద్యతఖడ్గుఁడు ప్రవేశించును.]

రాముఁడు.—

తే. కుడికరమ, శూద్రమునిమీఁద విడు కృపాణి,
విప్రబాలుఁడు మృతుఁడు జీవించుకొఱకు.
కరుణ నీ కేడ దుర్భరగర్భఖిన్న
సీతఁ దఱిమిన రాముని గాత్రమునకు? ౧

[ఎట్టకేలకుఁ గొట్టి] రామసదృశమైన కర్మ గావించితిని. ఆ బ్రాహ్మణ పుత్త్రుఁడు బ్రదుకును గాక.

దివ్యపురుషుఁడు.—[ప్రవేశించి] జయము జయము దేవరకు.

ఉ. నీవు కృతాంతునుండియును నిర్భయ మిచ్చి ధరింప దండముల్
జీవన మొందె నీ శిశువు, చెందితి నిట్టి శుభంబు నేనునున్.

దేవర, శంబుకుండను ద్వదీయపదంబుల మౌళిఁ జేర్చెదన్;
జావులు గూడ సాధుజన సంగ భవంబులు తారకంబు లౌ. ౨

రామ.—రెండును మాకు ప్రియములు. మఱి యనుభవింపుము ఉగ్రమయిన తపంపు ఫలమును.

తే. ఎందు మోదంబు లెసఁగు, నానందము లగు,
నెందుఁ బుణ్యంపు సంపద లింపుమీఱు,
తైజసములు వైరాజాభిధానకములు
నయిన లోకంబులు ధ్రువంబు లగుత నీకు. ౩

శంబూకుఁడు.—ఈ మహిమ మీ ప్రసాదమునకు ఫలముగాని తపస్సునకుఁ గాదు. అయిన నట్లుఁ గూడదు, తపస్సే నాకు మహోపకారముం గావించినది.

చ. వెదకుదు రెల్లవారలు భువిన్ నిను భూతపతిన్ శరణ్యునిన్;
వెదకుచు నన్ను దుర్వృషలు నీ వరుదెంచితి నూఱు లామడల్!
ఇదియె తపఃప్రసాదము మహిష్ఠము; కాక యయోధ్యనుండియున్,
బద మిడు దేల వెండియును భానుకులాగ్రణి, దండకాటవిన్? ౪

రామ.—ఏమి దండకారణ్యమా యిది? [కలయం దిలకించి]

శా. శ్యామస్నిగ్ధము లొక్కచోఁ, నొకట భీష్మాభోగి తారూక్షముల్,
వ్యామూర్ఛద్ఝరపాతఘోషిత కకుప్ప్రాంక తత్స్థలుల్
భూమీధ్రాశ్రమ తీర్థ శైవలవతీ భూయిష్ఠ కాంతారముల్
నా మ్రోలం బొడతెంచె జ్ఞాగోచర నానాదండకాభాగముల్. ౫

శంబూ.—దండకయే యిది. ఇచటఁ గదా పూర్వము నివసించుచున్న దేవరచేత.

కం. దురమున నొక్కుమ్మడి మ్రం
దిరి కరకరిరక్కసులు పదియు నాలుగువేల్,
ఖర దూషణ త్రిశిరసులు
స్వర్గనిభశరహతులఁ బడిరి శమనునివాతన్. ౬

అందువలనఁగదా, సిద్ధిక్షేత్ర మయిన జనస్థానమున మమ్ముఁబోఁటి భీరుజనులకుం గూడ నిర్భయ సంచారము కలిగినది.

సీ. నిష్కూజితంబులై నిభృతమై యున్నవి
యీసీమ లోకకొన్ని యెడలయందు,
సత్త్వంబు లుఱియు నుచ్చండార్భటులతోడ
ఘూర్ణిల్లుచున్నవి కొన్నిచోట్ల,
స్వైరనిద్రిత మహాస్ఫుట భుజంగశ్వాస
దీప్తాగ్ను లోకకొన్ని దిక్కులందు,
లోఁతుఁబగుళులందు బ్రాఁతు తానల్పాంబు
వుల మిన్కుచున్న పీకలఁకులందు,
తే. తొండ లిచ్చోట దప్పిచే బెండువాఱి
త్రాగుచున్నవి యాజగరంపుఁ జెమట;
క్షణవినోదంబు గాఁ గటాక్షంబు సేయ
నవధరింపుము చిత్తంబునందు దేవ. ౭

రామ.—

తే. కాన నగుచున్నయది జనస్థాన మిదిగొ
మున్ను ఖరరాక్షసుండు కాఁపున్నచెంకి.
అనుభవం బగుచున్నవి యల్లనాఁటి
యఖిల వృత్తాంతములును బ్రత్యక్ష భంగి. ౮

వైదేహి ఎంతయు ఆరామప్రియ గదా. ఇవి యాకాంతారములే. ఇంతకన్న నాకు భయానక మేమున్నది! [సబాష్పము]

కం. తేనియతావి గుబుల్కొను
కానల నీతోడ నుండుఁ గాఁపుర మనుచుఁ
దాను విహరించె జానకి.
హా! నెయ్యం బట్టి దారి యబలకు నాపై! ౯

కం. ఎది యెవనికిఁ బ్రియజన మగు
నది యేమో వింతద్రవ్య మగు నాతనికిఁ;
అది తా నేమియుఁ జేయక
విదుల్చు దుఃఖముల సౌఖ్యవితతులచేతఁ. ౧౦

శంబూ.—చోరరానివి యివి చిత్తగింపఁ దగినవి కావు. ఇటుపైవి ఇవి మధ్యమారణ్యములు, మదోత్కట నీలకంఠ కంఠ కోమల కాంతి కాంతంబులగు పర్వతములచే వ్యాప్తములు, బహుళ నీలదీప్తులతో దట్టముగా నట్టుకొన్న లేఁత చెట్ల గుబురులచే నలంకృతములు, బెదరొందని పెక్కు తెగల జింకకదుపులచే శోభితములు, ప్రశాంత గంభీరములు.

(మాలిని)

కలిత మదవిహంగాక్రాంత వానీర పుష్ప
స్ఖలన సురభి శాచ్ఛామేయ తోయంబు లిందుఁ,
ఫలభర పరిణామ ధ్వాంతభాగ్జంబుకుంజ
స్ఖలన ముఖర భూరి స్రోతఘుంబు లేఱుల్ నహించుఁ. ౧౧

మఱియు,—

ఉ. ఈ కుహరంబులందు వసియించెడి యెల్గు యువల్ రచించు నం
బూకృతముల్ విస్పృద్ధిఁ బ్రతిమోతలచేఁ గనుచున్న విందులఁ;
దీకొనుచున్న దేన్గులు మథించిన యందుగు గ్రంథు లోద్భు ను
త్సేకపు సౌరభంబు కటుశీతకపాయ మనోహరం బిటఁ. ౧౨

రాము.—[బాష్పముల నడంచుకొని] భద్రుఁడా, నీ దారులు శుభము లగుఁగాక. దేవయానమున పుణ్యలోకములకుం బొమ్ము.

శంబూ.—ముందుగా పురాతన బ్రహ్మవాదిని అగస్త్యర్షిని అభివాదించి శాశ్వత పదమునకుం బోయెద. [నిష్క్రమించును.

రాము.—

తే. కంటి వెండియు నిప్పు డాకాననంబు,
నందుఁ జిరము వసించితి మేము మున్ను,
గృహుల మారణ్యకులము నై విహితధర్మ
రతిని సాంసారిక సుఖైక రస మెఱుఁగుచు. ౧౩

తే. ఆశిఖరు లివె శిఖి విరావాకులములు,
ఆవనము లివె యున్మద హరిణకములు,
మంజు వంజులకుంజ ధామములు సాంద్ర
నీవ నిచుళంబు లివె యా ధునీతటములు. ౧౪

కం. ఈ దవ్వున సైతము దాఁ
గాదంబినివోలె నేది కనఁబడు నదియే
కాదోటు ప్రస్రవణగిరి,
గోదావరి దేనిపజ్జ ఘూర్ణిలుచుండున్? ౧౫

ఉ. దీని మహాశిరంబె సమధిష్ఠిత మాల్యవజటాయు గూఁటిచే,
దానికిఁ గ్రింద నయ్యుటజధామముల న్రహి నుంటి మేమునున్,
ఆ నికటాన గోదయుఁ దదర్పితబింబము శ్యామభూరుహ
శ్రీ నినద త్పతత్త్రి ముఖరీకృత మావనముల్ విరాజిలున్. ౧౬

ఇచటనే ఆ పంచవటి; చిర నివాసముచేత మా వివిధ విస్రంభాతి ప్రసంగములకు ఈ ప్రదేశములు సాక్షులుగా నుండెను. ప్రేయసీ ప్రియసఖి వాసంతియు నిటనే వసించుచున్నది. హా! ఏమి సంభవించు నిపుడు రామహతకునికి? ఏ మన నిపుడు —

తే. చిరమునకు రేఁగి నొంచు పెన్జిలుము వోలె
ఘాతచేఁ గదలిన ముల్కి కనికవోలె,
గ్రంథియై సెలనడిన హృద్రణము వోలెఁ
దట్టి వెత నన్ను ననము నా దరికొలిపెడు. ౧౭

అయినను పూర్వమిత్రములైన యా భూప్రదేశములను కాంచెదను. [కాంచి] అహో! భూమి సన్నివేశము నిలుకడ లేనిది:—

తే. పాఱుదల లంక మార్పడె నేఱులందు,
విరళతయు సాంద్రతయు మాఱె విటపులందు,
తడవునకుఁ గన్న కాన నూత్నముగఁ దోఁచె,
అచలముల గుర్తు నమ్మించె నదె యిదంచు. ౧౮

అయ్యో! నేను విడనాడి యేఁగుచున్నను నన్నిటకు పంచవటీ స్నేహము బలిమి మెయి లాగుచున్నది! (సకరుణము)

ఉ. ఎక్కడ నింటఁబోలెఁ బ్రియ యేను దినంబులు పుచ్చినారమో,
యెక్కడి తత్కథాకథన మే సతతంబును సాగుచుండునో,
ఒక్కరుఁ డిప్డు ప్రాణసఖి నుజ్జనచేసిన రామపాపి యా
యిక్కను దేనిఁ బంచవటి నెట్లు కనున్ గన కెట్లు లేఁగెడున్!

శంబూ.—[ప్రవేశించి] జయము దేవరకు. దేవా, అగస్త్యభగవంతులు మీ రిట నుండుటను నావలన నెఱింగి మీ కిట్లు సందేశించినారు:—"విమానమునుండి దిగునప్పటి మంగళ సంవిధానమును సిద్ధము చేసికొని వత్సల లోపాముద్ర ఎల్ల మహర్షులతోను నిన్నెదురు సూచుచున్నది. కావున వచ్చి మమ్ము సంభావింపుము. తర్వాత పుష్పకంబున త్వరగా స్వదేశము చేరి అశ్వమేధమునకు సన్నద్ధుఁడవు కాఁగలవు." అని.

రాము.—భగవంతు లాజ్ఞాపించినట్లు.

శంబూ.—అటయిన దేవర పుష్పకమును ఇటు తరలింపవలయు.

రాము.—భగవతీ పంచవటీ, గురుజనానుసారము తప్పనిది గావున రాముని యీ యతిక్రమమును క్షణముసేపు క్షమింపుము.

శంబూ.—దేవా! చూడుచూడు.

సీ. గుంజన్నికుంజంపు గుడిసెలకాఁపు లౌ
గూబ పిండుల ఘనఘూత్కృతముల
బెరసిన బొంగు వెదురుల నాదములకుఁ
గాక సంఘములు మూఁకత వహింపఁ,
బ్రచరించుచున్నట్టి బర్హిణంబులు నెట్టు
కేకారవంబుల డాక కులికి
ముదుక రోహిణ భూజముల బోదియలయందు
నెదిగెడి యురగంబు లుపరిపడఁగ,
ఆ. గనఁగఁ గనఁగఁ గనని కన్దోయి లాగెడు
సమణమీఁటి సీధరాధరంబు;
కనుము దేవ, దీనిఁ గ్రౌంచావతంబు సి
దివ్యదృష్టి నెనసి తీర్థమగుత. ౨౦

మఱియు.—

సీ. గోదావరీవారి గుహాంతరోత్సేకి దూఱి
గద్గదరవముతోఁ గలఁగుచుండఁ,
మాళుల యంబుద మండనంబులచేత
శిఖరముల్ నీలిమఁ జెంది మెఱయ;

మ్రోలఁ దోఁచెడు నివి మున్ను దేవర గన్న
దక్షిణ ధారుణీధ్రములు సూవె;
ఒక యేటితరఁగ లొండొక యేటితరఁగలఁ
బ్రతిఘాత మొనరించి ప్రతిభయముగఁ
తే. బ్రబలి కోలాహలంబులఁ బొలుపు తెంచు
నివియు దేవర మున్ను గన్నవియ; వీని
సమవలోకింపుమీ నదీసంగమములఁ
బావనంబుల గంభీర జీవనముల. ౨౧

[అని నిష్క్రమింతురు.

ద్వితీయాంకము ముగిసినది.

శ్రీ విష్కంభకము.

[అంతట తమసా మురళ లనెడి నదీద్వయము ప్రవేశించును.]

తమస —సఖీ, మురళా, ఏమి సంభ్రాంతురాలవుగా నగపడుచున్నావు?

మురళ.—భగవతీ, తమసా, నన్ను అగస్త్యభగవానులవారి యిల్లాలు లోపాముద్ర నదీమతల్లికను గోదావరిని ఇట్లు హెచ్చరింపు మని పంపినది.—"ఎఱుఁగుదువు గదా వధువును విడనాడినది మొదలుగా—

తే. వెలికిఁ బ్రిదులదు గాంభీర్యవృత్తికతన,
గాఢముగ లోన వెతనెట్టు గాఢగరిమఁ,
బుటమునం బాకముం బొందుదిటము దోఁప
నెరియుచున్నది రాముని కరుణ రసము! ౧

దానం జేసి అట్టి యా ప్రేయసీ కష్ట వినిపాతోద్భవమై పెంపుమీఱి యున్న దీర్ఘ శోక పరంపరచేత శ్రీరాముఁడు కడుం గృశించి యున్నాఁడు. అతనిం జూడ నా గుండె గ్రక్కదలినట్లున్నది. మఱి యిప్పుడు మరలి యేఁగువాఁడు రామభద్రుఁడు పంచవటీవనమందు ప్రియతోడి సహవాస విస్రంభములకు సాక్షులైన ప్రదేశములను దర్శింపక పోనఁడు. వానియందు స్వభావముచేత శాంతుఁడు ఎంత ధీరుఁడైనను ఇట్టి యీ యవస్థయందు శోకము క్షోభ పొందింది కరము లోఁతై విరివిం జెందుటం జేసి అడుగడుగునకు మహా ప్రమాద కారణములు అతనికిం గలుగు నని నెఱపవలసి యున్నది. కావున, ఓ గోదావరీ భగవతీ, నీవు సావధానవై,

తే. శీకర క్షోద సంభార శీతలములఁ
బద్ధ కింజల్క పరిమళ బంధురముల
నీ మృదూర్మి పవనముల రామభద్రు
జీవనము సొమ్మ సొమ్మను గావవమ్మ. ౨

అని.

తమస.—స్నేహమునకు దాక్షిణ్యము తగియున్నది. సంజీవనోపాయమో ప్రధానతమమే యిట సిద్ధముగా నున్నది.

మురళ.—అది యెట్లు?

తమస.—వినుము. అప్పుడు వాల్మీకితపోవన సమీపమున విడిచిపెట్టి లక్ష్మణుఁడు పోఁగానే, సీతాదేవి నొప్పులు గలిగి మహాదుఃఖాతిరేకమునం బోయి గంగలోఁ బడినది. వెంటనే అట ఇరువుర మగ శిశువులను గన్నది. ఆమెను భూదేవియు గంగాదేవియు కరమనుగ్రహించిరి, పాతాళమునకుం గొనిపోయిరి; ఆ బుడుతలను పాలు విడిచిన తర్వాత గంగాదేవి వాల్మీకి మహర్షికి అర్పించినది.

మురళ.—[ఆశ్చర్యముతో]

తే. ఇట్టివారు విపాకంబు నెనయ నదియుఁ
బరమ విస్మయకారిగాఁ బరిణమించు;
అందు సాహాయ్యకము సేఁత కట్టివారు
పూనుదురు తముఁదామ యపూర్వగతుల. ౩

తమస.—మఱి యిప్పుడు ఈ శంబూక వృత్తాంతముచేత రామభద్రుఁడు జనస్థానమునకు వచ్చెడి నని సరయువులన విని భాగీరథీ భగవతి ఏ భయమును స్నేహముచేత లోపాముద్ర కొన్నదో ఆభయమునే కొన్నదై సీతాదేవిం దోడ్కొని ఏదో యొక గృహాచారంపు మిషచే గోదావరిం గాంచుటకు వచ్చియున్నది.

మురళ.—భగవతి చక్కఁగా నూహించినది—ఏమని యనఁగా—"రాజధానియందున్నప్పుడు లోకముల యభ్యుదయమునకై ఆయా వ్యాపారములలో జొచ్చియున్న రామభద్రునికి చిత్తవ్యాసంగములు తప్పవు. మఱి యట్టి వ్యాసంగములు లేక శోకమాత్రసహాయుఁ డైన యాతనికి పంచవటీ ప్రవేశము మహానర్థకారి యగును." అని. సరియే గాని ఇపుడు సీతాదేవిచేత రామభద్రుఁడు ఎట్లు ఊఱటం జెందును?

తమస.—భగవతి భాగీరథీదేవి సీతతో నిట్లు వచించినది "పట్టీ, దేవయజన సంభూతురాలా సీతా, నేఁడు చిరంజీవులకు కుశలవులకు పండ్రెండవయేఁటి సంఖ్యామంగ

శంపు ముడి కట్టఁబడును. కావున నీవు నీదు పురాణశ్వశురుని మనుసంభూతమైన యీ సకల రాజర్షి వంశమునకును జనకుని పాపముడఁచువానిని సూర్యదేవుని స్వయముగా నీ చేతితో కోసిన పూవులతో పూజింపుము. మఱి భూమిపై సంచరించుచున్న నీవు మా ప్రభావంబున వనదేవతలకు నయితము కనఁబడవు. ఇఁక మనుష్యుల కగపడ వని చెప్ప వలయునా?" అని. నన్నును ఇట్లా జ్ఞాపించినది. "తమసా, నీయందు మా కోడలి జానకికి ప్రేమ మిక్కుటముగదా. కావున నీవే జానకికి తోడుగానుండుము." అని. కావున నే నిపుడా యానతిని నెఱవేర్చెదను.

మురళ.— నేనును ఈ వృత్తాంతమును లోపాముద్రకు నివేదించెదను. రామభద్రుఁడు వచ్చియున్నాఁ డనియే తలంచెదను.

తమసా.— ఇదే యీమె గోదావరీహ్రదమునుండి వెలువడి:—

తే. పాలి క్రుస్సిన చెక్కులుం గ్రాలుకురులును
నెమ్మొగమ్మున సౌరు పెన్నిధిని బెంపఁ,
గరుణమూర్తియో, మెయి గొన్న విరహాభరమొ,
యనఁగ నరుదెంచుచున్నది వనికి సీత. ౪

ఈమెయే గదా యామె!

తే. తొడిమ కెడపిన తలిరాకు తెఱఁగు దానిఁ
గృశను బాండువు నీమెమూర్తి నిటు వాడ్చు
నెడవిరి నివుర్చు నుప్రచిత్రధాత్రి
మొగలిలోనేకును శరత్తు సెగయుఁ బోలె. ౫

(పరిక్రమించి నిష్క్రమింతురు.

విష్కంభకము సమాప్తము

తృతీయాంకము.

[నేపథ్యంబున]

అయ్యో! ప్రమాదము! ప్రమాదము!

[అంతట పూవులు గోయుటయందు నాసక్తురాలై సకరుణౌత్సుక్యముగా వినుచు సీత ప్రవేశించును.]

సీత.—అహో! నా ప్రియసఖి వాసంతి పలుకుచున్నదని తలంచెదను.

[మరల నేపథ్యమున]

ఉ. ముంగలఁ గోలమై ముగియ భానుత యొకరి లేఁగ మున్ను దా
నందుగు లేఁ జివుళ్లకొన లాత్మకరంబున మేపి పెంచెనో,

సీత.—ఏమి దానికి?

[మరల నేపథ్యమున]

సుందరితోడ నీట నది చొక్కుచునుండుడు, దాని నద్దిరా!
క్రందుగఁ బోరఁ దైకొనియె గంధగజం బొకఁ డాగ్రహోగ్రమై.

సీత.—[గోత్రప్రమాదముగఁ గొన్ని యడుగులు నడిచి] ఆర్యపుత్త్రా, కావుకావు దానిని నా పుత్త్రకుని. [జ్ఞప్తి నభినయించి వైక్లబ్యముతో] అయ్యో అయ్యయో! చిరకాలవాసనపడిన యీ యక్షరములే పంచవటీదర్శనముచేత నెండియున్న మందభాగ్యనయిన నా నోట వచ్చుచున్నవి. హా! ఆర్యపుత్త్రుఁడా! [అని మూర్ఛిల్లును.]

తమస.—[ప్రవేశించి] పట్టీ, ఊఱడిల్లుము, ఊఱడిల్లుము.

[నేపథ్యమున]

విమానరాజ, ఇటనే యుండుము.

సీత.—[ఊఱడిల్లి సాధ్వసోల్లాసములతో] అమ్మో! నీరు నిండిన మేఘంపుగర్జనవలె గంభీర మాంసలము ఎక్కడిది యీ భర్తృనిర్ఘోషము; వీనుల వివరముల నిండుచు నాకుం గూడ మందభాగినికి వెంటనే ఆశ్వాసము నొసంగుచున్నది!

తమస.—[స్నేహబాష్పములతో] ఓసి నా పట్టీ,

తే. తెలియ దెందులయదియొ, వ్యక్తిం గోరయద,
యట్టి నినదంబునకు దేమె యిట్టులైతి?
వారిధరగర్జ విన్న మయూరి వోలె
భయపడితి, వర్తిలికిని బాల్పడితి, కూన. ౨

సీత.—భగవతీ, అవ్యక్త మని యందువా? నేనో మఱి స్వరసంయోగముచేత ఆర్యపుత్త్రుఁడే పలుకుచున్నాఁ డని ఆనవాలు పట్టితిని.

తమస.—వింటిమి గదా తపంచుచున్న శూద్రునికి దండన మొసంగుటకై ఐక్ష్వాకుఁడు రాజు జనస్థానమునకు వచ్చినాఁ డని.

సీత.—అహా! ఆ రాజు రాజధర్మమునందు కొఱవడనివాఁడు గదా!

[నేపథ్యమున]

తే. చెట్టులును లేళ్లును నాకుఁ జుట్ట లెచట,
నెచటఁ జిర ముంటి సఖితోడ నింపు మెఱయఁ,
గ్రాలు నవె యివి బహు ధునీ కందరములు
గోద చెంగటి గొనబుల కొండదరులు. 3

సీత.—[చూచి] హా! ఏమి! ఈతఁడు ప్రాతస్తన చంద్రమండ లాపాండుర పరికృశ దుర్బలాకారుఁడై గంభీరానుభావమాత్రముచేత ఎఱుకవడుచున్నాఁడు! ఆర్యపుత్త్రుఁడే! హా! నన్ను పట్టుకొమ్ము. [అని తమసను కౌఁగిలించుకొని మూర్ఛిల్లును.

తమస.—నా బిడ్డా సమాశ్వసిల్లుము, సమాశ్వసిల్లుము.

[నేపథ్యమున]

ఈ పంచవటీ దర్శనముచేత,

తే. డెందమున లీన మై యున్నకుందువహ్ని
యాఁక నెగఁద్రోచి యిదె మండ నగ్గలింప,
మున్ను లేచెడి బలుపొగ మొత్త మనఁగ
మూర్ఛ యిదె నన్ను ముంచెడి మ్ముమ్మరముగ! ౪

హా! ప్రియా! జానకీ!

తమస.—[స్వగతము] ఇదే అది గురుజనులుకూడ ఆశంకించినట్టిది.

సీత.—[సమాశ్వసిల్లి] హా! ఏమి ఇది!

[మరల నేపథ్యమున]

హా! దేవీ, దండకారణ్యవాస ప్రియసఖీ! హా! విదేహరాజ పుత్త్రీ! [అని మూర్ఛిల్లును.

సీత.—అయ్యో, అయ్యో! నన్ను మందభాగ్యను పేర్కొని నల్లగలువలచేలిన కన్నులు మూఁతపడి ఆర్యపుత్త్రుఁడు మూర్ఛిల్లినాఁడు! హా! ఎట్లు నట్టినేల నిశ్వాసము నిరుద్ధమై తాళలేక చాపకట్టుగాఁ బడినాఁడు! భగవతి తమసా, కావుము కావుము, ఆర్యపుత్త్రుని బ్రదికింపుము. [అని తమసాపాదములం బడును.

తమస.—

తే. పొమ్ము కల్యాణి, వైళమ్మ పొమ్ము సీవ,
జగదధీశుని జీవనౌషధివి గమ్ము;
ఆతనికిఁ బ్రియ మగుట నీచేతి తాఁకు,
దానసే నియతంబు తద్రక్షణంబు. ౫

సీత.—ఏమైన నగుఁగాక. భగవతి యానతిం జేసెదను.

[అని సంభ్రమంబున నిష్క్రమించును.

[అంతట నేలఁబడినవాఁడై సబాష్పుఁ డగు సీతచేతి తాకుఁడుచే
ఆహ్లాదముతో ఉచ్ఛ్వసిల్లుచు రామభద్రుఁడు ప్రవేశించును.]

సీత.—[హర్షముతో స్వగతము] త్రైలోక్యనాథునికి మరల జీవితము వచ్చిన దని తలంచెద.

రాముడు.—ఓహో! ఎవ రిక్కడ! ఏ మిది!

సీ. హరిచందన ప్రవాళాంకురాగ్ర నిచయంపుఁ
బసరున లేపంబు నొసఁగు టొక్కొ!
అమృత కిరణ కిరణాగ్రంబులను నుల్చి
తద్రసంబునఁ జక్కఁ దడుపు టొక్కొ!
అనయం బెరియుచున్న యట్టి నా జీవిత
తరువునకుం బరితర్పణముగ
సంజీవ నౌషధీ మంజుల స్రావంబు
డెందాన నెరయ నలందు టొక్కొ!

తే. స్పర్శ మిది నిక్కముగ నాకుఁ బరిచితంబ,
మోహనాశక మిది మనోమోహకంబు,
దుఃఖజం ... మూర్ఛను ద్రోయు చిపుడె
యుత్సవానందమున నొండి జడత నహహా! ౬

సీత.—[ససాధ్వస కరుణముగా ఇంచుక ఓసరిలి] ఈపాటియే నాకు ఇపుడు మహత్తరము.

రాము.—[కూర్చుండి] నిశ్చయముగా నన్ను వాత్సల్యముచే సీతాదేవి అనుగ్రహించినది గావలయును.

సీత.—అయ్యో అయ్యో! ఆర్యపుత్త్రుఁడు నన్ను వెదకునా యేమి?

రామ.—కానీ పరికించెద.

సీత.—భగవతీ తమసా, అవలి కేఁగుదము. నన్నుఁ గనుక చూఁచెనా, అంతట అంగీకృతముగాని నా సన్నిధానముకై ఎక్కుడుగా మహారాజు కోపించును.

తమస.—ఓసి పట్టీ, భాగీరథీ ప్రభావంబునం జేసి వనదేవతలకు సైతము అదృశ్యవుగా నున్నావు.

సీత.—అవును. అది కలదు.

రామ.—ప్రాణేశ్వరీ! జానకీ!

సీత.—[శోకగద్గదముగా] ఆర్యపుత్త్రా! ఈ పలుకు ఈ వృత్తాంతము నకు సరిపడదు గదా! [సబాష్పము] అట్లు గాదు; ఎట్లు నేను వజ్రమయిని జన్మాంతరమందేని కలుగు నని తలంపరాని దుర్లభ దర్శనము నొసంగినవానిని నన్నే మందభాగ్యను గుఱించి వత్సలుఁడై యిట్లు పలుకుచున్నవానిని ఆర్యపుత్త్రునిఁగూర్చి కనికరము లేనిదాన నగుదును? నేను ఈయనహృదయమును ఎఱుంగుదును, ఈయన నా హృదయమును ఎఱుంగును, అనుట:

రామ.—[కలయం బరికించి నిర్వేదముతో] హా! ఇట నెవ్వరును లేరే!

సీత.—భగవతీ తమసా! అట్లు నిష్కారణముగా పరిత్యజించియు ఈయన ఈ రీతిగా కనంబడఁగా నా హృదయము ఏదశం బొందియున్నదో ఎఱుఁగలేకున్నాను!

తమస.—ఎఱుంగుదును బిడ్డా ఎఱుంగుదును.

సీ. ఆస డిందుటచే నుదాసీనముం బలె,
విప్రియంబునఁ జేసి విమము బలె,
చిరతరంబైన యీ విరహాన డబ్బాటు
ఘటనచేతను బ్రాపు గన్నది బలె,
సౌజన్యమున సుప్రసన్నంబు బలెఁ, బ్రియు
కరుణంబులకు గాఢకరుణము బలె,
రాగంబుచేతఁ గరంగినయది బలె,
నీమనం బైన దీ నిముసమందు,

రామ.—దేవీ,

తే. మూర్తిగొన్న ప్రసాదముం బోలె నీదు
చేతి తాఁకుడు స్నేహార్ద్ర శీతలంబు

నాకు నిడుచున్న దిపుడు నానందభరము,
నందినీ, గానఁబడవు నీ వెందు వకట! ౭

సీత.—ఇవి గదా అగాధ దర్శిత స్నేహ సంభారములు ఆనంద నిష్యందులు సుధామయములు ఆర్యపుత్త్రుని యుల్లాపములు. వీనియందలి నమ్మికచేతఁగదా నాకు ఈ జన్మలాభము నిష్కారణపరిత్యాగ శల్యముచే మెరమెరలాడుచున్నను ప్రియమైనది.

రాము.—కాదు కాదు. ప్రియతమ యెక్కడి దిచ్చట? నిశ్చయముగా ఇది రామభద్రుని భ్రమ, సంకల్పాభ్యాసబలముచేత జనించినట్టిది.

[నేపథ్యమున]

ప్రమాదము! ప్రమాదము!

['ముందఱ లోలమై' ఇత్యాద్యర్ధము పఠింపఁబడును.]

రాము.—[సకరుణౌత్సుక్యము] ఏమి దానికి?

[మరల నేపథ్యమున]

['సుందరితోడ' నిత్యాద్యుత్తరార్ధము పఠింపఁబడును.]

సీత.—ఎవరిప్పుడు ఆ దుష్టగజమును దండించెదరు?

రాము.—ఆ! ఎక్కడ నా దుష్టగజము నా ప్రేయసి పెంపుడు పుత్త్రుని వధూద్వితీయుని పైకొను చున్నట్టిది? [అని లేచును.

వాసంతి.—[సంభ్రాంతురాలు ప్రవేశించి] ఏమి! మహానీయుఁడు రఘునాథుఁడా!

సీత.—అహో! నా ప్రియసఖి వాసంతియా!

వాసంతి.—దేవా, నీకు జయము.

రాము.—[నిరూపించి] అహో! దేవికి ప్రియసఖి వాసంతియా?

వాసంతి.—దేవరా, త్వరపడు త్వరపడు; ఇటనుండి జటాయుశిఖరమునకు దక్షిణమున సీతాతీర్థముమీఁదుగా గోదావరిలోనికి దిగి దేవేరిపుత్త్రకునికి ప్రాపు గమ్ము.

సీత.—హా! నాయనా జటాయూ. ఇప్పుడు నీవు లేక జనస్థానము శూన్యము!

రాము.—అహాహా! ఈ కథోద్ఘాతములు గుండియలను వ్రీల్చునవిగదా.

వాసంతి.—దేవా, ఇటు ఇటు.

సీత.—భగవతీ, సత్యమే వనదేవతలుకూడ నన్ను కనలేకున్నారు.

తమస.—ఓసి పట్టీ! ఎల్లదేవతలకన్న ఎక్కు డైశ్వర్యము మందాకినీదేవికి. అట్లుండ నీవేల సందేహించెదవు?

సీత.—కనుక, అనుసరింతము. [అని పరిక్రమింతురు.

రాము.—[పరిక్రమించి] భగవతి, గోదావరి, నీకు నమస్కారము.

వాసంతి.—[చూచి] దేవా, సంతోషింపుము, దేవి పుత్త్రకుఁడు విఘ్నాద్వితీయుఁడు విజయి యయినాఁడు.

రాము.—ఆయుష్మంతుఁడు వర్ధిలుఁగాక.

సీత.—అహో, ఇది యిప్పటి కిట్టిదిగా అయినది.

రాము.—దేవి, నీ పుణ్యము దొడ్డది.

శా. స్వైరోద్భేది మృణాళికా కిసలయ స్నిగ్ధ ద్విజాంకూర మై
సైవ్రం బెయ్యది నీ వతంసలవలీపర్ణంబుఁ దా మేసె, నీ
గారాపుం గొమరుండు వాఁడె మదముగ్గంధద్విదజ్జేత యై
తారుణ్యార్హము నొందె సుందరవశా దాంపత్య కల్యాణముల్.

సీత.—ఎప్పుడును ఈ దీర్ఘాయువు ఈ సౌమ్యదర్శనతోడి వియోగ మెఱుఁగకుండునుగాక.

రాము.—సఖి వాసంతి, చూడు చూడు, కాంతానువర్తన చాతుర్యమును గూడ పుత్త్రకుఁడు నేర్చినాఁడు!

చ. హారువగు లేబిసంపుఁ గడు లల్లన నోరను బెట్టి యందులన్
విరిసెడి తమ్మితావులు కవించెడి పుక్కిటి తోయ మూన్చెడిన్,
కరమునఁ దుంపరన్ దనియఁగాఁ జిలికించి ముగించి, కూర్మిఁ దాం
దరఁ గొని పట్టెడిన్ బిజమృణాళముఁ దామరపాకు నెల్లిగాన్.

సీత.—భగవతి, తమసా, ఇది యిట్టిదైనది, మఱి వారు ఆ కుశలవులును ఇంత కాలమునకు ఏపాటిగా నవుదురో ఎఱుంగను.

తమస.—ఏపాటిదో యిది వారును ఆపాటియే.

సీత.—నేను ఇట్టి మందభాగ్యురాలను, నాకు ఆర్యపుత్త్రవిరహంబ కాక పుత్త్రవిరహము కూడ.

తమస.—భవితవ్యత అట్లున్నది.

సీత.—నేను కని యేమి? అట్టి యా నాపుత్త్రకుల నిర్మల ముఖపుండరీకయుగళిమును ఇంచుక రేఖలుగల కోమల దంతములచే భాసిల్లుచున్న చెక్కిళ్లతోను ముద్దులొలుకు మధుర మూర్తాస్ఫుట మందహసితానుబంధముతోను కాకశిఖండక నిబంధనముతోను వెలుఁగుచున్నట్టి దానిని ఆర్యపుత్త్రుఁడు ముద్దుగొనఁడాయె నే!

తమస.—కలుగునుగాక వేల్పుల యనుగ్రహంబుచేత.

సీత.—భగవతి తమసా, ఈ నిరుగుల స్మరణచేత స్తనములు చేఁపి వారి తండ్రి సన్నిధానంబున క్షణమాత్రము నేను సంసారిణి నైతిని.

తమస.—ఇందుల కేమందుము. కానుపు గదా స్నేహ ప్రకర్షమునకు పరమావధి. ఇది తల్లిదండ్రులకు ఉత్కృష్టమయిన యొండొరుల కూర్పు.

కం. ఇరుదంపతులయు సంతతిః
కరణంబుల స్నేహరసము కరు డగు నెందుఁ,
హారుసవు ముడి యది యొక్కటిఁ
బరిణద్ధ మపత్య మనెడి వరనామమునఁ. ౧౦

వాసంతి.—ఇటును దేవర చూడవలయు;

కం. అనుదిన మేనెమలిని సఖి
పెనిచె నవోత్థ చలముగ్ధ పింఛము, నదె కూ
యును సవనిత ముచ్ఛిఖము ర
తనపు బొమిడికముబలెం గదంబాగ్రమునఁ. ౧౧

సీత.—[సకౌతుకబాష్పము] అదా యిది?

రాము.—ఆనందింపుము వత్సా ఆనందింపుము.

సీత.—అట్లే అగుఁగాక.

రాము.—

ఉ. గొండిలులఁ బుటాంతర విఘూర్ణనసంజ్ఞ నొసంగు కంటికిఁ
దాండవితభ్రువుల్ చతురతం బ్రచలించుట భూషణంబు గా,
మండిత హస్తతాళముల మత్ప్రియ గొల్పిన నిన్ను మత్సుతా
ఖండలుఁ గాఁగ డెందమున గారవ మొప్పఁగ సంస్మరించెదఁ.

ఆహా! తిర్యగ్జంతువులు సయితము పరిచయము ననుసరించును.

తే. పూచి పూవని గున్నమై పోఁడికపవ
దయిత పెంచిన యప్పుడు తనరె నేది.

సీత.—ఆర్యపుత్త్రుఁడు చక్కఁగా ఆనవాలు పట్టినాఁడు.

రాము.—

స్వజనమునఁ బోలె దాన హార్ధంబు గనుట
నిజముగా దేవి నీ గిరిసొమ్మి దలఁచు. ౧౩

వాసంతి.—దేవర, యిటఁ గూర్చుండుదువుగాక.

ఆ. కాంతతోడి నీకుఁ గమనీయ శయన మౌ
రావితర్ది యిది యరంటివనిని,
పూరి యొసఁగె సీత సారె వీనికి నిటఁ,
గాన, హారిణకములు దీని విడవు. ౧౪

రాము.—దీనిని నేనుం జూడ నోపకున్నాఁడ.

[అని ఒండెడ నేడ్చుచుం గూర్చుండును.

సీత.—సఖి వాసంతి! ఏమి చేసితివే నీవు, ఆర్యపుత్త్రునికిని నాకును ఈ ప్రదేశమును చూపుటచేత! అకటకటా! అతఁడే ఆర్యపుత్త్రుఁడు, అదే పంచవటీ వనము, నీవే ఆ ప్రియసఖివి వాసంతివి, అవే నానా విస్రంభసాక్షులైన గోదావరీ కాననోద్దేశములు, నా బిడ్డలకన్న వేఱు గానట్టివి అవే యీ మృగ పక్షి వృక్షములు, మందభాగ్యను నాకు మఱి అగపడుచునే యున్నను ఇది యెల్లను లేనిదే! ఇట్టిదిగా నున్నది జీవలోకమునకు దశాపరిణామము!

వాసంతి.—సఖి సీతా, రాముని యవస్థను చూడవా యేమి?

చం. కలునదళంపుసొరోలసి కన్నుల పండువు సేయ నంగముల్,
తలఁచినయప్పుడెల్లఁ గన దక్కియు నీ కెపుడు నవుండె వై యె
వెలసియు, నిప్డు శోకమున విహ్వలితాంగుఁడు పాండురుండు దు
ర్బలుఁ డయి యెట్టకేలకు విభావితుఁ డయ్యెను నేత్రపర్వ మౌ.

సీత.—చూచుచున్నాను సఖీ, చూచుచున్నాను.

తమస.—ప్రియునిఁ జూచుచుందువుగాక.

సీత.—హా దైవమా! నేను లేక యీతఁడు, ఈతఁడు లేక నేనును, అని ఎవరు తలంచిరి. కాని, ముహూర్తము నే పయినను జన్మాంతరమందుం బోలె కానంబడినవానిని బాష్పజలముల నడుమ నడుమ చూచెదనుగాక నాయందు వత్సలుని ఆర్యపుత్త్రుని.

[ఆసతోఁ జూచును.

తమస.—[నెయ్యముతో కవుంగిలించి]

తే. మోదశోకాశ్రువుల వెల్లి పొడుచు నీదు
దృష్టి తృష్ణచే నుత్తానదీర్ఘ యగుచు,
పయితు ధవళబహుళముగ్ధ తానమార్చు
హోర్ద నిష్యంది క్షీరకుల్యయును బోలె. ౧౫

వాసంతి.—

చం. తరులు ఫలప్రసూన సహితం బగు తేనియ నర్ఘ్య మిచ్చుతఱ్‌,
విరిసిన తమ్మిసౌరభము వెల్లిగ వీచుతఁ గాన తెమ్మెరల్,
ఉరక కలక్వణంబుల రతోత్సుకముల్ పులుఁగుల్ రచించుతఱ్‌,
మరలను రామదేవుఁడు సమాగతుఁ డిప్డిటకుఱ్ స్వయంబుగాఱ్.

రాము.—సఖీ, వాసంతీ, ఇటఁ గూర్చుండుము.

వాసంతి.—[కూర్చుండి సబాష్పము] మహారాజ, కుమారలక్ష్మణునికి కుశలమా?

రాము.—[వినమి నభినయించి]

తే. జలము నివ్వరి పూరిఁ గైనలమున నిడి
యే తరు విహంగ మృగముల సీత పెనిచె,
వానిఁ గన్నంత వికృతి నా కౌ నొకండు
ప్రస్తరోద్భేద పటువు హృద్దినము వోలె. ౧౮

వాసంతి.—మహారాజా, అడుగుచున్నాను గదా కుమార లక్ష్మణునికి కుశలమా అని.

రాము.—ఓహో! మహారాజా యని ప్రేమలేని పిలుపుపదము. సౌమిత్రిని గూర్చి మాత్రము బాష్పగద్గదాక్షరము కుశలప్రశ్న. కావున తలంచెదను ఈమెకు సీతా వృత్తాంతము ఎఱుకపడి యున్నదని. [ప్రకాశము] అవును. కుశలము కుమారునికి.

[అని యేడ్చును.

వాసంతి.—ఓయి దేవరా, క్రూరుఁడవు గదా అయితివి.

సీత.—సఖి వాసంతి, నీ విట్లు పలికెద వేమి? ఆర్యపుత్త్రుఁడు ఎల్లవారికిని ప్రియార్హుఁడు గదా, నా ప్రియసఖికి విశేషముగా నట్టిఁ డని చెప్పనలయునా?

వాసంతి.—

ఉ. ఈవె మదీయ జీవితము, వీవె ద్వితీయ మనంబ, వత్సలం
దీవె విశుద్ధకౌముదివి, యీవె సుధాపగ వంగమందునుఱ్,
ఈనహి బేలకుఱ్ శతము లిచ్చుగము ల్పచరించి దానినే
[నిశ్వసించి]
హా విధి! శాంత మాత! మఱు గాకిఁక నుత్తర మేల యూఁగొనఱ్!

[అని మూర్ఛిల్లును.

రాము.—యుక్తము గదా మాట మానుటయు మూర్ఛిల్లుటయు. సఖీ, సమాశ్వసిల్లుము సమాశ్వసిల్లుము.

వాసంతి.—[సమాశ్వసిల్లి] ఏల యీ యకార్యమును దేవర కావించెను?

సీత.—సఖీ వాసంతీ, మానుము మానుము.

రాము.—లోకము ఒప్పలేదని.

వాసంతి.—అందులకు ఏమి కారణము?

రాము.—అది లోకమునకే యెఱుక.

తమస.—లోకులను నిందింపఁదగును.

వాసంతి.—

ఉ. ఓయి కఠోర! నీకు యశ మొక్కటియే గద యెంతయుం బ్రియం,
బే యయశంబు ఘోరతర మింతటికన్న వచింప నేర్తువే?
ఆ యటవిన్ మృగీనయన కైనగతిన్ వినరింప నయ్యె యో
హో యధినాథ; యే మనుచు నూహ యొనర్తువొ దానినయ్యయో!

సీత.—నీవే సుమా వాసంతీ దారుణురాలవు కఠోరవును. ఏలన నిట్లు ఆర్య పుత్త్రుని క్షుభితుని క్షోభపెట్టుచున్నావు.

తమస.—ప్రేమయు శోకమును ఇట్లు పలుకుచున్నవి.

రాము.—సఖి ఏమనుకొనవలసినది?

తే. చకిత సారంగతర్ణక చపల నయన
స్ఫురిత పరిణత గర్భ ప్రభూత ఖేద
కౌముదీమయి బిసముగ్ధ గాత్రలతిక
యబల క్రవ్యాత్కులు విలుప్త యయ్యె నిజము. ౨౧

సీత.—ఆర్యపుత్త్రా, బ్రదికియున్నాను.

రాము.—హా ప్రేయసీ, జానకీ, ఎచట నున్నావు?

సీత.—అక్కటా అక్కటా, ఆర్యపుత్త్రుఁడు నయితము వావిచ్చి యేడ్చుచున్నాఁడు!

తమస.—పట్టీ, ఇది యుక్తమే గదా. దుఃఖితులు దుఃఖనిర్వాపణము చేసికొనవలసినదే గదా. ఏలన,—

తే. వెల్లి దరులఁ బొరలి హల్లకల్లోల మహా
కొలనిఁ ద్రెవ్వనీక కలుఁజు గాచు;
శోకవేగమునకు క్షోభించు డెందముల్
విలపనంబు గాచు ప్రేలనీక. ౨౨

విశేషముగా రామభద్రునికి పెక్కు తెఱంగుల జీవలోకము కష్టమైయున్నది.

ఉ. పూనికతోడ విశ్వమును బ్రోచుట కార్యము శాస్త్రసమ్మతిన్,
మానినివంత యాత్మను సుమంబును ఘర్మము వోలె వాడ్చెడిన్,
తానె తొలంచుటన్ విలపితంపు వినోదము నబ్బదాయెనే!
కాన నిటిప్పుడేని శమకారణ మా రుదితంబు మేల్గదా. ౨౩

రాము.—కట్టా! కట్టా!

ఉ. ప్రేలును గాని గుండె భయవేగముచే, మఱి గాదు రెండుగా!
సోలును గాని విహ్వలత సొమ్ములమై, విడ దార చేతనన్!
కాలుచుఁ గాని లోనిసెగ కాయముఁ జేయదు బుగ్గిగా! హతిన్
గూలుచుఁ గాని మర్మములఁ గోసెడి దైవము కోయ దాయువున్!

సీత.—ఇట్టిద యిది.

రాము.—ఓ అయ్యలారా! పౌరజానపదులారా!

చ. సరిపడదాయె మీమదికి జానకి యింటను మన్కి, దానఁ బు
ల్లోపిరకనుబోలె శూన్యవనిలో విడనాడితి; వెండి నందురన్;
పరిచయబంధు లైన యలభావము లిప్డు కరంచె నామదిన్,
శరణము లేమి రోదనము సల్పెద, నిందుల కేని యోర్వుఁడీ!

తమస.—శోక సముద్రంపునింపు అతిగంభీరముగా నున్నది!

వాసంతి.—కడచిపోయినదానింగూర్చి వేసర తాల్మి సహింపవలయును.

రాము.—సఖీ, ఎట్లు చెప్పెదవు తాలిమి యని?

Imp

తే. దేవి వాసిడిచన్నట్టి యానసుధకుఁ
బదియు రెండవ దగు నేఁడు ప్రాప్తమయ్యె;
నష్టమైనది సీత యన్నామ మదియు,
లేఁడు రాముఁ డనెడు మాట లేని దాయె. ౨౬

సీత.—ఆర్యపుత్త్రుని యీ వచనములచేత మూర్ఛనగుచున్నాను.

తమస.—అట్లె బిడ్డా —

తే. స్నేహ శిశిరంబులును శోక నిష్ఠురములు
నిష్టతమములు గావు నీ కీ పలుకులు;
తల్లి, యామకరందంపు ధార లివ్వి
కురియుచున్నవి నీమీఁద నురువిషములు. ౨౭

రాము — వాసంతీ, విను:—

తే. అడ్డముగ లోన నాటిన దారు నలాత
కల్య మెట్టులో సవిమదంశంబు నెట్లో
అట్లె హృన్మర్మములను గోరాడుచున్న
కుందుమేకును నే నోర్చుకొనఁగ లేదె? ౨౮

సీత. — ఎంత మందభాగ్యురాలను నేను! మెండియు నార్యపుత్త్రునికి ఆయాసకారిణి నైతిని!

రాము — ఇట్లు అంతఃకరణమును ఇంచుకేని చలింపనీయక స్తంభించుకొన్నవాఁడనై యైనను నాకిప్పుడు పూర్వానుభూతము లయిన యాయా ప్రియవస్తువులం గానఁగా ఈ యుప్పెన కలిగినది. అది యెట్లన:—

ఉ. పాయక క్షోభితేంద్రియవికార విజృంభణ మాఁపువాఁడనై
యే యతనంబు క్లేశపడి యే రచియింతునో, దాని నెల్లనుౘ,
నాయెదలో వికారము ఘనం బయి యొక్కటి త్రోచివైచెడుౘ
దోయరుఘరీ మహోగ్రరయధోరణి సైకతసేతువుం బలెౘ. ౨౯

సీత. — దుర్వార దారుణారంభమైన యార్యపుత్త్రుని యీ దుఃఖసంక్షోభము చేత నా హృదయము పరిస్ఫురిత నిజదుఃఖముం బోలె పడవడ వణఁకుచున్నది.

వాసంతి. — [స్వగతము] దేవర కష్టముపాలైనాఁడు. కావున వేఱు విషయము నకు మరల్చెదను. [ప్రకాశము] చిరపరిచితములైన యీ జనస్థాన భాగములను దేవర చిత్తగించునుగాక.

రాము. — అట్లే కానిమ్ము. [లేచి పరిక్రమించును

సీత. — దుఃఖ సందీపనములనే ప్రియసఖి వినోదనోపాయ మని తలంచు చున్నది.

వాసంతి. — [సకరుణము] దేవా, దేవా,

శా. ఈ వల్లీ గృహమందె యుండితివి కావే కన్నుఁ దన్మార్గముౘ
దా వేడ్కం గొని తామసించె సఖ గోదం దిన్నె హంసాళితోౘ;
వేవే వచ్చుచు దుర్మనాయితునిఁగా వీక్షించి నిౘ భీతవై
కావింౘెౘ జితపద్మకోరకము ముగ్ధంబుౘ ప్రణామాంజలిౘ. ౩౦

సీత. — దారుణవు నీవు వాసంతీ, దారుణవు. ఏల యిట్లు ఈ హృదయమర్మ గూఢ శల్యోద్ఘట్టనములచేత మందభాగ్యను నన్నును ఆర్యపుత్త్రునిని సంతాప పెట్టెదవు?

రాము.—చండీ జానకీ! ఇటనటం గనఁబడుచునే యున్నావు. జాలిగొనవేమి?

శా. హా! ప్రాణేశ్వరి! వ్రీలు నాయెడఁద, దేహం బస్తబంధం బగున్!
చూపట్టున్ భువి పాడుగా, నవిరతార్చుల్ లోన నన్ గాల్చెడున్,
మో పౌచీకటి నంతరాత్మ మునుఁగం బోలున్ వశాపేత మై,
ప్రాపించున్ బెను మోహ, మేమియుఁక మందాదృష్టుఁడం జేయుదున్!

[అని మూర్ఛిల్లును.

సీత.—అయ్యో అయ్యో! ఆర్యపుత్త్రుఁడు మరల మూర్ఛపోయినాఁడు.

వాసంతి.—దేవరా, సమాశ్వసిల్లుము సమాశ్వసిల్లుము.

సీత.—హా ఆర్యపుత్త్రుఁడా, మందభాగ్య నైన నన్నుఁగూర్చి నీకు సకల జీవలోకమంగళాధారభూతునికి మాటిమాటికి ప్రాణసందేహదారుణ మైన యీ దశాపరిణామము! హా చెడితిని! [అని మూర్ఛిల్లును.

తమస.—పట్టీ సమాశ్వసిల్లుము సమాశ్వసిల్లుము. మరల నీ పాణిస్పర్శయే రామభద్రునికి జీవనోపాయము. [సీత సమాశ్వసిల్లును.

వాసంతి.—ఏమి ఇంకను మూర్ఛ తేరఁడు! హా! ప్రియసఖి సీతా! ఎక్కడ నున్నావు? నీ జీవితేశ్వరుని సంభావింపుము.

[సీత వడివడిగాఁ దఱిసి ఎదయందును నొసటనుం దాఁకును.

వాసంతి.—ఆహా! రామభద్రుఁడు మరల చేతనం బొందినాఁడు!

రాము.—

తే. అమృతమయ లేపములఁ జిక్కనలఁదె నాఁగ
దైహికములను లో నెలిధాతువులను,
స్పర్శ మాకస్మికము నన్ను బ్రదుకఁ జేసి
హర్షమున నొందునగ మోహమందు ముంచె. ౩౨

[ఆనంద నిమీలితాక్షుఁడుగానే] సఖి, వాసంతి. సంతోషము, నీవు వర్ధిల్లుచున్నావు.

వాసంతి.—ఎట్లు?

రాము.—సఖి, వేఱే మున్నది? జానకి మరల దొరకినది.

వాసంతి.—ఓయి దేవరా రామభద్రుఁడా, ఎక్కడ నయ్యా యామె?

రాము.—[స్పర్శసుఖ మభినయించుచు] ఇదె ఎదురనే.

వాసంతి.—హా దేవా, ప్రియసఖీదుఃఖదగ్ధను మందభాగ్యను నన్ను ఏల యిట్లు మర్మచ్ఛేదదారుణములైన ప్రలాపములచేత మరల దహించెదవు.

సీత.—నేను అవలి కిరుగఁ గోరుచున్నాను. దీర్ఘదారుణంబునే యైనను నా సంతాపమును క్షణములో పోఁడఁచుచున్న చిరసద్భావ సౌభాగ్యశీతలంబైన యీ యార్యపుత్రస్పర్శచేత నా హస్తము వజ్రలేపోపనిబద్ధముంబోలె చెమర్పుచు కీలెడలినట్లు తడంబడుచు వశము దప్పి వణఁకుచున్నది

రాము.—సఖి, ప్రలాపము లనెను వేమి?

మ. మును పుద్వాహమునందుఁ గంకణధరంబుగ దేనిఁ గైకొంటినో,
అనుభూతంబొ సుధాహిమంబు చిరమే యత్స్పర్శ మిచ్చోటఁగ,

సీత.—ఆర్యపుత్రా, ఆతఁడవే యిప్పుడు నీవు

రాము.—

పునరాత్తంబుగ దే యదే లవలిక్రొమ్మొగ్గుల్ బిసాళింపు నా
వనితారత్నము కేలుఁ గన్ని శిరకాప్రాలేయ సౌభాగ్య స్మా. ౩౩

[అని గ్రహించును.

సీత.—అహో! కట్టా! ఆర్యపుత్రుని స్పర్శచేత మోహితనయి నాకు ప్రమాదము సంభవించినది!

రాము.—సఖి వాసంతి, ఆనంద నిమీలితేంద్రియుఁడను నిస్సారచేత విసుకుఁడను. కావున నీవు ప్రియసఖిని బంధుకు నీవు పట్టుకొమ్ము.

వాసంతి.—కట్టా ఉన్మాదము అయినదే.

[సీత వడిగా చేయి లాగికొని అపసరిల్లును.

రాము.—హా, ఇసీ, ప్రమాదము!

ఆ. పల్లవోపమంబు పరిగళితం బయ్యె
జడమునుండి జడము సరగ నిపుడు.
వేపినుండి వేపి స్వేదినుండియు స్వేది
నాకరంబునుండి నాతికరము. ౩౪

సీత.—ఆర్యపుత్రుని యవయవములు అత్యాసక్తముగా స్తిమితములును మూఢములును సుడియున్ వియుంగా నున్నవి. ఆర్యపుత్రుఁడు ఇంకను తన్ను కుదుటికిం దచ్చుకోలేదు.

తమసః—[స్నేహ హాస కౌతుకములతో, నిర్వర్ణించి]

తే. స్వేద రోమాంచ వేపథు స్ఫీతగాత్రి
యయ్యె బాల ప్రియస్పర్శ హర్షమునను,
కరుపలికిఁ దూలిజడికిఁ గ్రక్కదలి తడిసి
క్రొత్త కనుచు కదంబంపు గొమ్మవోలె. ౩౫

సీత.—[స్వగతము] అహో! అవశతచే నిట్లయి తమసాభగవతిచేత లజ్జిత నైతిని! ఈమె యేమి తలంచునోగదా, 'ఈ పరిత్యాగ మేమి ఈ హృదయాసంగ మేమి?' అని.

రాము.—[కలయంగని] హా! ఏమీ? లేనే లేదే! ఓ కరుణాహీనురాలా వైదేహీ!

సీత.—సత్యము కరుణాహీననే నేను. ఏలన, ఇట్టి దశలో నున్న నిన్ను చూచుచు ప్రాణమును ధరించియే యున్నానుగదా.

రాము.—ఎచట నున్నావు? అనుగ్రహింపుము, ఈ దశలో నున్నవానిని నన్ను విడనాడుట నీకుం దగదు.

సీత.—ఆర్యపుత్త్రా, ఇది విపరీతముగా నున్నది!

వాసంతి.—దేవా, అనుగ్రహింపుము అనుగ్రహింపుము; మితిమీరిన విప్రలంభము పాలయి నిన్ను నీ లోకోత్తర ధైర్యముచేతనే నిలుపరించుకొనుము. నా ప్రియసఖి ఇట లేదే?

రాము.—నిజముగానే లేదు. అట్లు కానిచో, వాసంతికి ఏల యగపడదు. ఇదేమి కలయా, నిద్ర పొందనైతినిగదా. కాకే, రామునికి నిద్ర యెక్కడిది? నిశ్చయముగా నిరంతర సంకల్ప పరంపరా పరికల్పితమయి చిత్తభ్రాంతియే అపరిమేయ మహిమగలది. ఇట్టివాటికి నన్ను వెంటనంటుచున్నది.

సీత.—నేనే క్రూరురాలను ఆర్యపుత్త్రుని వంచించితిని.

వాసంతి.—దేవా, చూడు చూడు

మ. అసురాధీశుని యుక్కుఁ దేరిదె జటాయువ్యాఘాత భగ్నంబు, ము
న్నెసఁ దద్యుగ్య పిశాచతుండ ఖరసంసక్త స్ఫుటకంకాళముల్,
అసికృత్తోదర జటాయుపక్షుఁ డయి దీర్ఘచ్ఛంద మబ్దంబు నా
నెసఁ గోపోజ్జ్వల సీత నెత్తుకొని విస్ఫూర్తిన్ జనెన్ సోఁకిటన్. ౩౬

సీత.—[సభయము] ఆర్యపుత్త్రా! నాయనను చంపుచున్నాఁడు! నన్నపహరించుచున్నాఁడు! రక్షింపు రక్షింపు!

రాము.—[వేగముగ లేచి] ఆ! పాపాత్ముఁడా! తాత ప్రాణ సీతాపహారీ! ఎటకేఁగెదవు?

వాసంతి.—దేవరా, రాక్షసవంశ ప్రళయ ధూమకేతూ, ఇప్పుడును నీ కోపమునకు విషయము కలదా?

సీత.—అహో ఉన్మత్తనయితిని గదా.

రాము.—ఇప్పుడు వాస్తవముగా ప్రలాపమే చేసితిని. అట్టిది గాదు ఇప్పుడీ విన్యాసము ముందుగ సంభవించినది.

చ. సరవి నుపాయవంతము నజస్రవినోదము నై ప్రవీర సం
హారణముచే జగంబున మహాద్భుత మై మదిరాక్షితోడ ము
న్విరహము సహ్య మయ్యె నరినిర్మథనావధి. యిప్పు డన్ననో
నిరవధి నిష్ప్రతిక్రియము నిష్ఫరిదేవిత మెట్లు సహ్య మౌ. 3౭

సీత —నిరవధి యని హా చెడితిని మందభాగ్యను! [అని ఏడ్చును.

రాము.—హా! కష్టము!

చ. ఎచటఁ గపీంద్రుచెల్మి వృథ, యెచ్చటఁ గ్రోఁతులశక్తి వమ్ము, వ
మ్మెచటను జాంబవన్మతి, యనీశుఁ డెటం జన వాయుసూనుఁడున్,
ఎచటికిఁ ద్వష్టృసూతి నలుఁ డేనియుఁ జేయఁగ లేఁడు దారిఁ, దా
నెచటికి లక్ష్మణేషువులు నేఁగవ, యం దెట నుందువే సఖీ! 3౮

సీత.—పూర్వ విరహమును బహుమానించుచున్నాను.

రాము.—సఖి వాసంతి, ఇప్పుడు రామునింజూచుట సఖులకు దుఃఖమునకే. కావున, ఎంతసేపు నిన్ను ఏడిపింతును? స్త్రీ నాకు పోవ ననుజ్ఞ యిమ్ము.

సీత.—[ఉద్వేగముతో తమసను పట్టుకొని] భగవతి తమసా ఏమి ఆర్యపుత్త్రుఁడు పోనేపోవునే!

తమసా.—బిడ్డా, ఊఱడిల్లు మూఱడిల్లుము ఇకమును చిరంజీవు లగుకుశలవుల వర్షవర్ధన మంగళములను నెఱవేర్చుటకు భాగీరథీ పాదమూలముం జేరుదము.

సీత.—భగవతి, అనుగ్రహంబున సెలవిమ్ము, దుర్లభజనుని క్షణమాత్ర మయినను కాంచెదను.

రాము —ఇప్పుడు నాకు అశ్వమేధమునకై సహధర్మచారిణి కలదు.

సీత.—[ఉత్కంపముతో] ఆర్యపుత్త్రా, ఎవ గామె?

రాము.—బంగారపు సీతా ప్రతిమ.

సీత —[ఉచ్ఛ్వాసముతో, సబాష్పము] ఆర్యపుత్త్రుఁడవే యిప్పుడు నీవు. ఆహా! నా కిపుడు ఆర్యపుత్త్రునిచేత పరిత్యాగ శల్యము తివిచివైనఁబడినది!

రాము —దానిం జూచుచు నైన బాష్పావరుద్ధమును నేత్రమును వినోదముందించెద.

సీత.—ఆర్యపుత్త్రునిచేత బహుమానింపఁబడునది యది ధన్యగదా, ఏలన, అది ఆర్యపుత్త్రుని వినోదపెట్టున దై జీవలోకమునకు ఆశానిబంధన మైనది.

తమస —[స్మితస్నేహాస్రములతో కవుంగిలించి] ఓసి బాలా, ఇది నిన్నే పొగడుకొనుట.

సీత.—[సలజ్జము, అధోముఖియై, స్వగతము] భగవతి నన్ను పరిహసించుచున్నది.

వాసంతి.—ఈ యాగమనసంవిధానమే మాయందు నీ మహాప్రసాదము. పోవలసి యున్న కార్యహాని లేకయుండునట్లు పోఁదగును.

సీత.—ఇప్పుడు నాకు వాసంతి ప్రతికూల యైనది.

తమస.—రా రమ్ము పోవుదము.

సీత.—[కష్టముతో] అట్లే చేయుదము

తమస.—ఎట్లు పోయెదవు? ఏలన,

తే. తృష్ణచే నీదు నేత్రంబు తీఁగసాఁగి
నాటిన ట్లనయది ప్రాణనాథు మేన;
మర్మభేదపరము లుద్యమములు గూడఁ
దిగువ లేకున్నయవి దాని ముగుద, యిపుడు. ౩౯

సీత.—అపూర్వ పుణ్యముచేత దర్శన మిచ్చిన యార్యపుత్త్రు చరణకమలములకు నమస్కారము. [అని మూర్ఛిల్లును.

తమస.—పట్టీ, ఊఱడిల్లు మూఱడిల్లుము.

సీత.—ఎంతసేపు మేఘాంతరమున పూర్ణిమాచంద్రదర్శనము?

తమస.—అహో సంవిధానకము!

తే. రస మొకఁడె కరుణంబె కారణవశమునఁ
బడయు భిన్నత వేర్వేర్వివర్తములను.
అలలు బుడగలు సుడులును నను వికృతులు
నీ రెనసినట్లు, లవి యెల్ల నీరె గాదె. ౪౦

రాము.—విమానరాజ, ఇటు ఇటు

[అందఱు లేతురు.

తమసా వాసంతులు.—[సీతారాములంగూర్చి]

ఆ. అవని యమరనదియు సమస్తదేవతలు గూడఁ
దొలుతఁ గవితఁ గన్న కులపతియును
అల వసిష్ఠుఁ డనుగ తారుంధతీకుండు
నిత్య మంగళములు నింత్రు నీకు. ౪౧

[అని అందఱు నిష్క్రమింతురు.

తృతీయాంకము సమాప్తము.

మిశ్ర విష్కంభకము.

[అంతట ఇరువురు తాపసులు ప్రవేశింతురు.]

ఒకఁడు.—సౌధాతకీ, నేఁడు మెండుగా సమకూర్చిన యతిథి జనులతోను, వారి సంతర్పణకొఱకు దండిగా జరుగుచున్న యారంభములతోను, వాల్మీకి భగవానులవారి యాశ్రమపదము ఎంత రమణీయముగా నున్నదో చూడు.—అల్లే గదా.—

తే. ఉష్ణమధురంబు నివ్వరి యోదనంపు
కంజి నీపూఁటబాలెంత కాంత మున్ను
త్రాఁగఁగా వేచి మిగిలినదానఁ ద్రాగు
నాశ్రమ మృగంబు తాను బర్యాప్తి గాఁగ. ౧

మఱియు.—

తే. నేతి వంటకముననుండి నిగుడుచున్న
వలపు సనసన్నముగఁ దోడు కలసికొనఁగ,
రేఁగుఁబండులతోడి మిశ్రీకృతంపు
శాకపుం బాకపుం దావి సాగు దవ్వు. ౨

సౌధాతకి.—నేడు నరపమీసగడ్డాలగాళ్లకి సవిశేషమైన యనధ్యాయకారణం వచ్చింది.

ప్రథముఁడు.—[విహసించి] ఓరి సౌధాతకీ, నీ కేమో పెద్దలయందు గౌరవము అపూర్వముగా నున్నదిరా!

సౌధా.—ఒయ్యోవు భాండాయనా, ఈ పెద్ద ముసల్ల బిడారుకు నాయకుడుగా ఇప్పుడు వచ్చాడే నారమడిధారి, అతనిపే రేమోయి?

భాండాయనుఁడు.—ఛీ! చాలింపు ఎగతాళి. ఋశ్యశృంగాశ్రమము నుండి అరుంధతీ పురస్కృతలను దశరథ మహారాజ భార్యలను తోడ్కొని భగవానులు వసిష్ఠులవారు వచ్చియున్నా రని? అట్లుండ ఏమి యిట్లు ప్రేలెదవు?

సౌధా.—ఊఁ! వసిష్ఠుఁడా?

భాండా.—అవును.

సౌధా.—నే ననుకొన్నాను పులో తోడేలో అని.

భాండా.—ఆ! ఆ! ఏ మంటివి?

సౌధా.—ఆయనగారు వచ్చి రాకముందే పాపం! ఆ కల్యాణిని కపిలని మడ మడ నమిలి గుటకాయస్వాహా చేశాడే!

భాండా.—“ ‘మధుపర్కము మాంసముతోడిది’ అను వేదమును ప్రమాణీకరించి శ్రోత్రియునికి అభ్యాగతునికి కోడెదూడనైనను ఆవునైనను మేకపోతునైనను గృహస్థులు పెట్టుదురు.” అని ధర్మసూత్రకారులు పఠింతురు.

సౌధా.—ఓహో, ఓడినావు.

భాండా.—ఎట్లు?

సౌధా.—ఎట్లా? వసిష్ఠమిశ్రులు రాగానే కోడెదూడను కోసినారుగదా, మఱి నేడే వచ్చిన ఆ రాజర్షికి జనకుడికి భగవంతుడు వాల్మీకి పెరుగు తేనెలతోమాత్రమే మధుపర్కం పెట్టినాడు, కోడెదూడను చంపలేదు.

భాండా.—మాంసము వదలివేసినవారికి ఈ కల్పమును ఋషులు అవలంబింతురు. ఆ మహనీయుఁడు జనకుఁడు మాంసమును వదలినవాఁడు

సౌధా.—ఎందుకు వదలినాడు?

భాండా.—ఆయన సీతాదేవికి కలిగినదైన దుర్విపాకమును విన్నప్పుడే వైఖానస వ్రతమును గైకొన్నాఁడు. అది మొదలు, చంద్రద్వీప తపోవనములో ఇన్ని సంవత్సరములు తపస్సు గావించినాఁడు.

సౌధా.—అక్కడినుంచి యెందుకు వచ్చాడు?

భాండా.—చిరకాల ప్రియమిత్రుని వాల్మీకిని చూచుటకు.

సౌధా.—విధ్యాపురాళ్లని ఈయన దర్శించినాడా లేదా?

భాండా.—ఇప్పుడే వసిష్ఠ భగవంతులు కౌసల్యాదేవికి అరుంధతీ భగవతిచే చెప్పి పంపినారు:—“స్వయముగా పోయి వైదేహుని దర్శింపవలసినది.” అని.

సౌధా.—మఱి యీ ముదుకలు ఒకరితో ఒకరు కలుసుకొన్నట్లే మనమున్ను వటువులతో గూడుకొని అనధ్యాయ మహోత్సవాన్ని ఆటలచే నెఱవేర్చుదాము.

[అని పరిక్రమింతురు.

భాండా.—ఇతఁడే ఆ బ్రహ్మవాది పురాణరాజర్షి జనకుఁడు వాల్మీకిని వసిష్ఠుని ఉపాసించి యిపుడు ఆశ్రమమునకు వెలుపల చెట్టుమొదట కూర్చున్నాఁడు; ఈయన.—

తే. మానసములోన నిత్యత నూనినట్టి
భూసుతాశోకమునఁ జేసి పొగలుచుండు,
లోనఁ గార్చిచ్చు పర్వ ననూనగరిమఁ
గాలుచుండెడు జీర్ణ వృక్షంబు వోలె. 3

[నిష్క్రమింతురు.

మిశ్ర విష్కంభకము సమాప్తము.

చతుర్థాంకము.

[అంతట జనకుఁడు ప్రవేశించును.]

జనకుఁడు.—

శా. ఘోర ప్రక్రియ వైశసం బది సుతం గ్రుంకించి నాగుండియల్
స్ఫారంబై కడు వ్రచ్చి క్రొచ్చి యటఁ బెల్చన్ నాటె నేశోకముల్,
ధారావాహి పటిష్ఠమై యది చిరత్నం బయ్యు నూత్నంబు నా
హోరాహోరిగ నంపకోఁతవలెఁ గోయున్ నాదు మర్మంబులన్.

అయ్యో! ఇసీ! ఇట్లు ముదిమిచేతను ఓర్వరాని దుఃఖముచేతను పైగా పరాకసాంతపన ప్రభృతి తపస్సులచేతను ధాతువులు శోషించి యెందులకుం గొఱగాని యీ పాడు దేహము ఇప్పటికిని కూలి పోక యున్నది! ఆత్మఘాతులు అసూర్యము లను పేరి యంధతామిస్రలోకములందుఁ గూలుదు రని ఋషులు తలంతురు. ఎన్ని వత్సరములు గడచినను నిరంతర పరిభావనచేత స్పష్టప్రకాశమై నా దుఃఖాతిరేకము క్రొత్తదియుం బోలె శమింపకున్నది! హా తల్లీ దేవయజనసంభూతురాలా, సీతా! నీ నిర్మాణ భాగ్యము కట్టా! లజ్జచే స్వచ్ఛందముగా ఏడ్చుటకేని శక్యము కాని యిట్టిదిగా పరిణమించినది, హా హా పుత్త్రీ!

తే. అనియత స్మిత రుదిత మై హసనుమీఱు
కొలఁది పలుగ్రొన్ననల కొనల్ వెలయుదాని
స్ఖలదసంగత మంజుల జల్పితమును
నీ నిసుఁగుమోము లేఁదమ్మి నే స్మరింతు. ౨

భగవతీ, వసుంధరా! నీవు నిజముగా అతిదృఢవు సుమా!

ఉ. ఈ వనలుం డరుంధతి మునీంద్రులు గంగ యెవర్తె పేర్మికిన్
భానకులో, య దేల, రఘువంశగురుం డగుప్రొద్దె సాక్షియో,
యీవ యెవర్తె విద్యఁ ద్రయియుంబలెఁ గంటివో, ఖ్యాతశుద్ధికే
యీవిలయంబు నట్టిసుతకే యెటు దారుణురాల యోర్చితో! 3

[నేపథ్యమున]

ఇటు ఇటు భగవతీ మహాదేవులు.

జన.—[చూచి] అహో! సృష్టి అరుంధతీభగవతికి దారి చూపుచున్నాఁడు. [లేచి] మఱి యెవరిని మహాదేవి యని పిలిచినాఁడు? [నిరూపించి] హా! ఏమి! మహా

రాజ దశరథుని ధర్మపత్ని, నా ప్రియసఖి కౌసల్య! ఆమెయే యీమె యని ఎవఁడు ఆనవాలు పట్టఁగలఁడు!

తే. సిరికరణి దశరథునింటఁ జెలఁగె నీమె
కరణి యన నేల? లెస్సయా సిరియ యనుటె;
అట్టి యీమె విధివశాన నైన దేవొ
శోకమయ భూత; మేమి విపాక మహహా! ౪

ఇది పాపమయిన మతియొక్క దశావ్యత్యాసము.

కం. ఆయెను ము న్నేజనము స
కాయ మగు మహోత్సవంబుగా నా, కదియే
యీయెను దుస్సహ మగపడి
గాయమునం బ్రుక్కినట్టి ఘోరముఁబోలెన్. ౫

[అంతట అరుంధతి, కౌసల్య, కంచుకియు ప్రవేశింతురు.]

అరుంధతి.—దేవి విను. స్వయముగా పోయి వైదేహిని చూడవలసినదని యిది మీ కులగురువు నాదేశము. అందులకే నన్ను పంపినారు. నాతి యేల మాటిమాటికిని ఇట్లు మిక్కిలి వెనుదివియుట?

కంచుకి.—దేవీ, నా విన్నపము చిత్తగించి మనస్సు నిబ్బరము చేసికొని వసిష్ఠ భగవానులవారి యాదేశమును జరుపుము.

కౌసల్య.—ఇట్టి కాలములో మిథిలాధిపుని చూడవలసి వచ్చెనని ఒక్కుమ్మడిగా సకల దుఃఖములును సంఘటించుచున్నవి. మూలబంధనము పెల్లగిల్లుచున్న నా హృదయమును నిలుపరించుకొన సమర్థను గాక యున్నాను.

అరుంధతి.—ఇందు సందేహ మేమి?

తే. మానుషుల కన్నబంధులం బాయఁ గదురు
వసట లెంతయు సంతాన వాహులయ్యు
నిష్ట జనమును గన్నంత నిముడ లేక
వేల నట్టులచేఁ బోలె వెల్లివోడుచు. ౬

కౌసల్య.—కోడలికి నా పట్టికి ఇట్లు సంఘటించి యుండఁగా ఎట్లు ఆ రాజర్షి ముఖమును చూతును?

అరుంధతి.—

తే. ఇతఁడె మీమేటి సంబంధి యీడ్యయశుఁడు
జనకవంశప్రభావ సంస్థాపకుండు,
యాజ్ఞవల్క్య మునీంద్రుఁ డీయన కొసంగె
బ్రాంతి మైనట్టి బ్రహ్మ పారాయణంబు. ౭

కౌసల్య.—ఈయన మహారాజునకు హృదయానందుఁడు, పట్టికి కోడలికి తండ్రి, రాజర్షి. హా కట్టా, మహోత్సవ పరంపరతోడి యా దినములందు ఈయనచే సంభావిత నైతిని. హా దైవమా! అది యెల్లను లేదాయె.

జన.—[సమీపించి] భగవతీ, అరుంధతీ, వైదేహుండు సీరధ్వజుఁడు అభివాదన మొనర్చుచున్నాఁడు.

ఉ. నీవలనం బవిత్రునిఁగ నీపతి తన్నరయుక్ మహామహః
పావను లైన పూర్వ గురువర్యుల కెల్ల గురుండు దాన య్యె,
దేవి నమం బలెక్ భగవతిక్ భువనత్రయ మంగళావహ
భూవిహితాత్మవాళి సయి మ్రొక్కెద దేవి యరుంధతీ నినుక్.

అరుం.—అక్షరమైన జ్యోతి నీకు ప్రకాశించును గాక, ఈ తపించుచున్న దేవుఁడు పరోరజసుఁడు నిన్ను పవిత్రుం జేయుఁగాక.

జన.—అయ్యా, గృష్టీ, ప్రజాపాలుని తల్లికి ఈ మెపు అనామయము గదా?

కంచు.—[స్వగతము] నిరవశేషముగాను అతినిష్ఠురముగాను సార్థము గాడ దూఱఁబడితిమి. [ప్రకాశము] రాజర్షీ, ఈ కోపముచేతనే చిరపరిత్యక్త రామచంద్ర ముఖదర్శనయై అతిదుఃఖితయై యున్న దేవిని దుఃఖపెట్టుట తగదు. రామభద్రుఁడును పౌరజానపదులు 'ఎల్లెడలను బీభత్సపుఁ గింవదంతిని ప్రవాంచుచు అల్పబుద్ధులు అగ్నిశుద్ధిని నమ్మరైరి గదా' యను హేతువుచే దారుణకృత్యము గావించినాఁడు.

జన.—[రోషముతో] ఆ! అగ్ని యనఁగా నెవఁడు నా ప్రసూతిని పరిశోధించుటకు? కట్టా! రామపరిభూతుల మయ్యును ఇట్లు పలుపజనులచే మఱల పరిభూతుల మగుచున్నాము.

అరుం.—[నిశ్వసించి] ఇట్లే ఇది. నా పట్టియెడ అగ్నియని లఘువు లక్షరములు, సీత యనుటయే చాలును. హా! పట్టీ.

చ. తనయవొ శిష్యవో తనకు, దాని న టుండఁగనిమ్ము; నీదు పా
వనతరశుద్ధిపెంపు దృఢభక్తని నీయెడఁ నాకుఁ గొల్పెఁ బో.

చినవయ సంట! యింతి యఁట! సీతరో, వంద్యవ యాత్రిలోకికిన్;
గుణములె పూజకుం బద మగున్, గొఱగావు వయస్సు, లింగమున్.

కౌస.—అహో! వేదనలు రేఁగుచున్నవి! |అని మూర్ఛిల్లును.

జన.—హా! ఇ దేమి?

అరుం.—రాజర్షీ, వే ఱేమి?

ఉ. భూరమణుం డతం, డలప్రమోదము, లాశిశు, లాదినంబులన్,
స్మారిత మయ్యెఁ గూర్మిసఖు సర్వము నిన్గన; దానఁ జేసి యీ
ఘోరవిపాకమందు ధృతిఁ గోల్పడి నీసఖి ముగ్ధ మూర్ఛలో
నారుఁ మానసంబు సుమనస్సుకుమారము గాదె యారయన్.

జన.—అయ్యో అయ్యో, ఎల్లసగలను నేను క్రూరుఁడ నైతిని; ఏలన నేను చిరకాలమునకుం గనఁబడిన ప్రియమిత్రుని ప్రియభార్యను మైత్రితో చూడనైతిని.

ఉ. ఆయన దొడ్డవియ్యు, మతఁడౌఁ బ్రియమిత్రుఁ, డతండె స్వాంతమా,
నాయన రూపి హర్షము, సమస్తమునుం బురుషార్థ మాతఁడే, |
మై యగు, జీవ మౌఁ, బ్రియతమం బది యంతటికన్న నద్ది యౌ,
నేయది నాకు శ్రీలుఁడు మహీంద్రుఁడు పంక్తిరథుండు గాఁడహో!

ఆకటా! ఈమెయే యా కౌసల్య!

చ. అరిదిగ నీమె కైనఁ బతి కైన నుపాంశున దోస మయ్యె నే,
నిరువు రొకళ్లొకళ్లపయి నెగ్గులు సెప్పఁగఁ బాత్ర మేనె కా.
సరసత సంతఁ గిన్కకుఁ బ్రసన్నతకు స్థితి కర్త నేఁ. హా!
స్మరణ మ దేల వచ్చినది! మాన్పఁ దొడంగిన దర్మి డెందమున్.

అరుం.—హా కష్టము! ఈమె హృదయము చాలసేపు శ్వాసము నిల్చిపోయినందున కఠిన మైయున్నది.

జన.—హా ప్రియ సఖీ! |అని కమండలూదకముతో తడుపును.

ఆ. తొలుత నెయ్యికగణి బలుసుఖ మిచ్చుచు
నేకతానముగను హితము సేయు.
పిదప హేతుహీన విద్వేష ఘోర మై
విధి మనోగదంబు వెట్టు బిట్టు.

కౌస.—[చేతనం బొంది] హా పట్టీ జానకీ! ఎచట నున్నావు? పెండ్లికళ గొప్ప తోడవై శుద్ధమైన మందహాసాంకురములచే మనోహరమైయున నీ ముఖపుండరీకము కన్నుల యెదుటఁ దోఁచుచున్నది. బిడ్డా, వెన్నెలనిగ్గులు వెదచల్లెడు సుందరాంగక ములతో మరల నాయొడి నలంకరింపవే. ఎప్పుడును మహారాజు చెప్పుచుండును 'ఈమె రఘువంశ మహత్తరులకు కోడలేగాని మనకన్ననో జనకరాజసంబంధముచేత కూఁతురే' అని.

కంచు.—దేవి యన్నట్లే.

తే. ఏవురైనను బిడ్డలు భూవరునకు
వల్లభుఁడు మీఁసరముగ సుబాహురిపుఁడు.
అట్లె నల్వురు వధువులయందు సీత
యన్నుసుత శాంతవలె ప్రియ యయ్యెఁ గరము. ౧౪

జన.—హా! ప్రియసఖుఁడా, దశరథ మహారాజా! ఇట్లు నీవు సర్వప్రకార హృదయంగముఁడ వై యుంటివే, ని న్నెట్లు మఱువ నేర్తును?

మ. వరు నాత్తప్రజముగ్ వధూపితలు సంభావింతు; రాదొడ్డయా
దర మీవియ్యమునందు నయ్యె విపరీతం, బీవె స న్గోల్పుటగ్;
హరియించె న్నినుఁ గాల మట్టెని, హృతం బావియ్యపున్బీజ;మీ
నరకాభీలజగానఁ బాపతతినో నాజీవితం బిస్సిరో! ౧౫

కౌస.—నాకూనా, జానకి! ఏమి చేయుదును! గట్టి వజ్రలేపముచే నంటుకొని బందుగొన్నదియుంబోలె నా పాడు జీవితము మందభాగ్యురాలను నన్ను వీడకున్నది!

అరుం.—ఊఁఅడిల్లుము రాజపుత్త్రీ! బాష్పములను గూడ నదుము నదుము అఁపు కొనవలసినదే. అదిగాక మఱచితివా ఋశ్యశృంగాశ్రమములో మీ కులగురువు చెప్పిన దానిని? అది రానేవచ్చినది. మఱి మేలొసంగఁ గలదు.

కౌస —భగవతీ, ఆశ యుడిగిపోయినది.

అరుం.—అట్లైన నది అసత్యమని తలంతువా రాజపుత్త్రీ. సుక్షత్త్రియా దాని నొండుగా భావింపఁ దగదు. అది తప్పక జరుగునదే.

తే. జ్యోతి యావిర్భవించిన యుగ్రసూరుల
వాక్కులందు వికల్పంబు వలదు సేయు;
వీరివాక్కున శుభ లక్ష్మి వెలయుచుండు;
విప్లవము చెంద వెందును వీరినుడులు. ౧౬

[నేపథ్యమున కలకలధ్వని] [అందఱును విందురు.

జన.—నేఁడు శిష్టానధ్యయన మని అడ్డులేక ఆడుకొనుచున్న వటువుల కోలాహల మిది.

కౌస.—పసితనమున సౌఖ్యము సులభము. [నిరూపించి] ఆహా వీరి నడుమ ఎవరు వీఁడు రామభద్ర లక్ష్మీ పరిశోభితములై ఉదార ముగ్ధ లలితము లైన యవయవము లచే మా కన్నులను చల్లఁజేయుచున్నాఁడు?

అరుం.—[ఆనంద బాష్పములతో, స్వగతము] ఇది గదా భాగీరథి నివేదించిన యాకర్ణామృతము. ఇది మాత్రము తెలియకున్నది, ఆయుష్మంతులు కుశలవులలో ఇతఁ డెవరో, అని.

జన.—

మ. సరసేందీవర నూత్నపత్త్ర మసృణ శ్యామాంగుఁడుఁ, గాక ప
క్షురమా శోభిముఖుండుఁ, బుణ్య రుచిరజ్య స్నాణ వానీకుఁడుఁ;
మరలఁ శైశవ మొందినాఁడు రఘువంశస్వామి నాపట్టి నా,
నెరపుఁ దోఁచినమాత్ర వీఁ డెవఁడొ నానేత్రంబులందుఁ సుధఁ.

కంచు.—ఈ బాలుఁడు క్షత్త్రియ బ్రహ్మచారి యని తలంచెదను.

జన.—అది సరియే. ఏలన:—

మ. ఇరుమ్రోఁ గంకపతత్త్ర చుంబిత శిఖై కేషుధిఁ వీఁ పుఁ,
ఉరముఁ రుర్వజినోత్తరీయముఁ బవిత్రోద్భాసి భస్మాంకముఁ,
పరిసందానిత మూర్వ మేఖల మధోవస్త్రంబు మాంజిష్ఠముఁ,
కరమందు న్వెలు రావికోల వలయాకల్పాక్షసూత్రంబునుఁ. ౧౮

భగవతి అరుంధతీ, ఈ బాలుఁ డెవ్వరి సుతుఁ డని తలంచెదవు?

అరుం.—మేము ఇప్పుడే వచ్చినారము.

జన.—ఆర్య గృష్టీ, నాకు కడుం గుతూహలముగా నున్నది. కావున పోయి వాల్మీకి భగవానునే అడిగి రమ్ము ఈ బాలునితోనుం జెప్పుము.—'వీ రెవరో వృద్ధులు నిన్నుఁ జూడఁగోరుచున్నారు' అని.

కంచు.—నీ యాజ్ఞ. [అని నిష్క్రమించును.

కౌస.—అట్లు చెప్పిన వచ్చు ననియెదరా?

అరుం.—ఇట్టి నిర్మాణమునకు మంచి నడవడి తప్పునా?

కౌస.—ఆహా! ఏమి! గృష్టి వచనమును వినయముతో విని ఆ బాలుఁడు ఋషి కుమారులను వదలి ఇటు మొగంబై వచ్చుచున్నాఁడు.

జన.—[చాల సేపు నిర్వర్ణించి] ఆహా ఇ దేమో గాని!

చ. వినయ శిశుత్వ మార్దవ శ్రీ పరిపేశల మా మహీమాలి రేకముల్
గనుదురు వీనియందు సరిగాఁగ విదగ్ధులు, గానలే రొరుల్.
కనఁబడి వీఁ డమోహము నకంప్రమునే హరియించె నామదిన్,
ఘనబల మొప్పు నిన్ను నలికం బగు చుంబక ఖండముల్ బలెన్.

లవుఁడు.—[ప్రవేశించి, స్వగతము] అజ్ఞాత నామక్రమగోత్రులకు పూజ్యులకే అయినను ఎట్లు అభివాదనము సేయుదును? [ఆలోచించి] ఇది మతి యవిరుద్ధమైన పద్ధతి యని పెద్దలవలన వినియున్నాఁడ. [వినయముతో సమీపించి] ఇదె మీకు లవుని యారాదలతో ప్రణామ పర్యాయము.

అరుంధతీ జనకులు.—కల్యాణుఁడా! ఆయుష్మంతుఁడవు కమ్ము.

కౌస.—బిడ్డా, చిరకాలము జీవి పుము

అరుం.—రా రమ్ము పట్టీ [అని లవుని ఒడిలో కూర్చుండఁబెట్టుకొని, అపవారించి] ఆహా! ఒడిమాత్రమే గాక చిరకాలమునకు నా మనోరథముకూడ సంపూర్ణమయినది.

కౌస.—బాలక, ఇటకును కొంచెము రమ్ము [అని తొమ్ముున నిడుకొని] ఆహో అలంతిగ విరియుచున్న నల్లగలువవలె శ్యామలోజ్జ్వల మైన దేహబంధంబుచేతనే గాక తామర యకరువులను గ్రసించి మధురకంఠ మైన రాజమరాళంపు నినాదమువోలె దీర్ఘ దీర్ఘంబైన స్వరము చేత సయితము ఈ నిసుఁగు రామభద్రునిం బోలుచున్నాఁడు. వీని శరీర స్పర్శయు రామభద్రుని శరీర స్పర్శవలెనే నిండార విరిసిన పుండరీకపు లో పైపువలె మృదువుగా నున్నది. బిడ్డా, నీ ముఖచంద్రుని చూచెదను [గడ్డ మెత్తి సబాష్పాకూతముగా] రాజర్షి, కంటివా? నిపుణముగాఁ బరికించిన ఈ శిశువుముఖము నిశ్చయముగా కోడలి ముఖచంద్రునిం బోలియున్నది.

జన.—కంటిని సఖీ, కంటిని.

కౌస.—అహో నా హృదయము నట్టు యెత్తినదానివలె ఏమేమో తలంచుచు మిక్కిలి తేలిపోవుచున్నది.

జన.—

ఉ. బాలయు నల్లుఁడుఁన్ సకలభావములం బ్రతిబింబ మై రనన్
బాలుని రూపకాంతులు విభాసిలుఁ, బుట్టువినీతి యల్ల దే,
క్రాలును బల్కు నల్లె, యనఘం బనుభావము వారిదే యహో!
యేలొకొ హా! విధీ! పరువు లెత్తెడి నాచలబుద్ధి పైఁ బయిన్.

కౌస.—బాలకా, నీకు తల్లి యున్నదా? మీ నాయనను స్మరింతువా?

లవు.—లేదు.

కౌస.—ఆటయిన నీ వెవ్వరివాఁడవు?

లవు.—నేను వాల్మీకి భగవంతునివాఁడను.

కౌస.—ఓయి బాలకా, చెప్పవలసిన దానిని చక్కఁగా చెప్పుము.

లవు.—నాకు ఇంతియే యెఱుక.

[నేపథ్యమున]

ఓహో సైనికులారా, కుమారుఁడు చంద్రకేతువు ఆజ్ఞాపించుచున్నాఁడు—'ఎవ్వరును తపోవన సమీప ప్రదేశములను ఆక్రమింపఁగూడదు,' అని.

అరుంధతీ జనకులు.—మేధ్యాశ్వ రక్షా ప్రసక్తిచే బాలుఁడు చంద్రకేతువు ఇపుడు వచ్చి చూడ నయినాఁడు. ఆహో పుణ్యదినము!

కౌస.—వత్స లక్ష్మణుని పుత్త్రకుఁడు ఆజ్ఞాపించుచున్నాఁ డని అమృతబిందు సుందరములు అక్షరములు వినఁబడుచున్నవి.

లవు.—అయ్యా, ఎవ రితఁడు, చంద్రకేతుఁడు?

జన.—దశరథ పుత్త్రులను రామ లక్ష్మణులను ఎఱుఁగుదువా?

లవు.—ఎఱుఁగ కేమి? వారే రామాయణ కథా పురుషులు.

జన.—ఆటయిన నిది యెఱుఁగమి యెట్లు? ఆ లక్ష్మణుని కుమారుఁడు ఇతఁడు చంద్రకేతుఁడు.

లవు.—ఆటయిన నితఁడు ఊర్మిళ కొడుకు మిథిలాపతికి రాజర్షికి దౌహిత్త్రుఁడు

అరుం.—[నవ్వి] కుమారుఁడు కథా ప్రావీణ్యమును వెలిఁబుచ్చినాఁడు.

జన.—నీ విట్లు కథయందు ప్రవీణుఁడ వని, మఱి యడిగెదము చెప్పుము; ఆ దశరథ పుత్త్రులకు ఏయే పేరుల యపత్యములు ఏయే భార్యలయందు జనించినారు?

లవు.—ఈ కథాంశము మేము గాని ఒరులుగాని విన్నది గాదు.

జన.—ఏమి? కవి రచింపలేదా?

లవు.—రచించినాఁడుగాని ప్రకటింపలేదు. అందులోనే వేఱు సందర్భమున ఏదో యొక భాగమును రసోత్కటమును అభినయార్హముగా రచించినాఁడు. దానిని భగవంతుఁడు వాల్మీకి తనచేతితో స్వయముగా లిఖించి నృత్త గీత వాద్య ప్రయోగ సూత్రధారునికి భరతమునికి పంపినాఁడు.

జన.—ఎందులకు?

లవు.—ఆ భగవంతుఁడు దానిని అచ్చరలచేత ఆడించునుగాక యని.

జన.—ఇదంతయు మాకు ఆశ్చర్యముగా నున్నది.

లవు.—సుగృహీత నామధేయునికి వాల్మీకి భగవంతునికి దానియందు అస్థ కడు దొడ్డది. కావుననే ఏ శిష్యులచేత నిచ్చి ఆ పుస్తకమును భరతాశ్రమమునకుం బంపినాఁడో, వారికి తోడుగా ప్రమాదోచ్ఛేదనమునకై ధనుష్పాణిని నా భ్రాతను పంపినాఁడు.

కౌస.—నీకు భ్రాతకూడఁ ఉన్నాఁడా?

లవు—ఉన్నాఁడు, ఆర్యుఁడు కుశుఁ డని పేరు.

కౌస.—నీకు జ్యేష్ఠుఁ డని చెప్పిన ట్లయినది

లవు.—అవును, పుట్టుక క్రమములో ఆయన పెద్దనాఁడు

జన.—ఏమి ఆయుష్మంతులు కవలా?

లవు.—అవును.

జన.—వత్సా, చెప్పుము, ప్రకటించిన కథాభాగము ఎంతదనుక వచ్చినది?

లవు—దుష్ట పౌరాపవాదమునకు జడిసి రాజు వెడలఁగొట్టిన దానిని దేవయజన సంభూతను సీతాదేవిని ఆసన్న ప్రసనవేదననే ఒంటిదానిగా అడవిలో వదలి లక్ష్మణుఁడు మరలిపోయెను.—అన్నంతదనుక.

కౌస.—హా! వట్టీ ముగ్ధా చంద్రముఖీ! ఇప్పుడు ఏకాకినివైన నీదు మైపువ్వమునకు ఎట్టి దైవదుర్విలాస విపాకము సంభవించినదో!

జన—హా బిడ్డా!

మ. నవ ఘోరాభిభవంబునుం బొరసి, వెంటన్ గానుపుంబ్రొద్దు సం
భవమ్మె, నొవ్వులు తల్లడం బిడఁగఁ, గ్రవ్యాసి సంఘంబులన్
బవిరుల్ సుట్టఁగ, భీత వై నిజము నాపట్టీ 'ననుం గావు కా
వవె నా నాయన! యంచు న న్దలఁచుచున్ బల్మాఱు వాపోయితే!

లవు.—[అరుంధతిం గూర్చి] అమ్మా, వీ రెవరు?

అరుం.—ఈమె కౌసల్య, ఈయన జనకుఁడు.

[లవుఁడు బహుమాన ఖేదకౌతుకములతో కాంచును.

జన.—అహో గురాత్ములైన పౌరుల కరుణలేమి! అహో! రాజు రాముఁడు తొందరపడుట!

శా. ఈ విశసాశని ప్రహాతి నెంతయు నారయ, నాక్రుద్ధాగ్నికిన్
సావి యిదే భగాలు మని శాపమొ చాపమొ పూని మండఁగాన్;

కౌస.—భగవతీ, రక్షింపు రక్షింపు. సముదాయింపుము కుపితుని రాజర్షిని.

అరుం.—

తే. మానఘనుల కదే యవమానితులకుఁ
బ్రాజ్ఞ సమ్మత మగునట్టి పాచితంబు;
రాజ, నీ పట్టి కాఁడె శ్రీరాముఁ డనఁగ?
పాలనీయులు గారె కృపణులు ప్రజలు? ౨౨

జన.—

కా నవి రాముపై, నతఁడు గాఁడె మదాత్మజభాండ? మాదటన్
బ్రోవక తప్పునే ద్విజని పోత జర ద్వీక లాంబలా తతిన్? ౨౩

వటువులు.—[సంభ్రమంబునం బ్రవేశించి] కుమార కుమార! గుఱ్ఱము గుఱ్ఱ మని ఒక భూత విశేషము జనపదములలో నుండు నని విందుముగదా, అది యిప్పుడు మనకడకు ప్రత్యక్షముగా వచ్చియున్నది!

లవు.—గుఱ్ఱ మని పశుశాస్త్రమందే గాక సంగ్రామశాస్త్రమందుఁ గూడఁ బఠితము. మఱి చెప్పుఁడు దాని స్వరూపమును.

వటు.—వినుము.

మ. వెనుకన్ద్రోఁకను దాల్చు విప్పుగ, సదా వే దాని నాడించెడిన్,
మొనయున్ దీర్ఘముగాఁగఁ గంఠము, ఖురంబుల్దానికి న్నాల్గె సూ,
తిను లేఁబచ్చిక, నామ్రమాత్రములుగా దించున్ శకృత్పిండముల్
చను దూర మ్మది, యేల వర్ణన? కనన్ జన్దెమ్ము, రా, రా, వెసన్.

[అని దఱిసి అజినమునుం జేతులనుం బట్టుకొని లాగుదురు.

లవు.—[సకౌతుకోపరోధ వినయముగా] పెద్దలారా, చూడుఁడు చూడుఁడు వీరు నన్ను లాగికొని పోవుచున్నారు. [త్వరగా పరిక్రమించును.

అరుంధతీ జనకులు.—ముద్దులాఁడు కుతూహలమును నెఱవేర్చుకొనును గాక.

కౌస.—భగవతీ, వీనిం గనుచుండనేని బ్రదుకఁ గని తోఁచుచున్నది. కావున ఒండెడకేఁగి చూచెదముఁ గాక అరుగుచున్న దీర్ఘాయువును.

అరుం.—వాఁడు కుతూహలంబున అప్పుడే దూర మేఁగినాఁడు, నీ కెట్లు కనఁబడును?

కంచుకి.—[ప్రవేశించి] భగవంతులు వాల్మీకివారు సెలవిచ్చినారు:—“దీనిని మీరు సమయములో ఎఱింగెదరు;” అని.

జన.—ఇదేమో అతి గంభీరము కాఁగలదు. భగవతీ అరుంధతీ; సఖీ కౌసల్యా; ఆర్యుఁడా గృష్టీ, స్వయముగానే పోయి భగవంతుని ప్రాచేతసుని దర్శింతము.

[వృద్ధవర్గము నిష్క్రమించును.

వటు.—కుమారా, ఆ వింతను జూడుఁ.

లవు.—చూచితిని, గ్రహించితిని. నిశ్చయముగా నిది అశ్వమేధపు గుఱ్ఱము.

వటు.—అ దెట్లు తెలియును?

లవు.—ఓరి మూర్ఖులారా, చదివితిరే మఱి ఆ కాండములో, ఏమి చూడరా? ప్రత్యేకము నూఱుగురు కవచధరులు దండాయుధులు తూణవంతులును రక్షకులు; అట్టివారితో మెండుకొనుచు ఈ దండు కనఁబడలేదా? నా మాట నమ్మకేని పోయి అడుగుఁడు.

వటు.—ఓహోయి, ఎందులకయ్యా ఈ గుఱ్ఱము పరివారము గలదై సంచరించుచున్నది?

లవు.—[ఆసతో, ఆత్మగతము] అహో! అశ్వమేధ మనునది విశ్వవిజయులైన క్షత్రియులకు స్వమహిమ ప్రఖ్యాపకము ఇతర క్షత్రియుల నెల్ల నవమానించునది ఉత్కర్షము పరీక్షించు గొప్ప యొరగల్లు

[నేపథ్యమున]

తే. అశ్వ మిదె, కేతనం బిదె, యంతె గాక,
సప్త లోకైక వీరుఁ డై ఖ్యాతలంబు
సదశముఖకులముగఁ జేసినట్టి తేని
వీర వాదంపుఁ జాటింపు విశ్వమునకు. ౨౫

లవు.—[వ్యథతోనుం బోలె] అహో! రగిలించుచున్నవి యక్షరములు!

వటు.—ఏమన్నాఁడు? ప్రాజ్ఞుఁడు గదా కుమారుఁడు.

లవు.—ఓహోయి, ఇట్లు పలికెదరే! పృథివిలో క్షత్రియులు లేరనకొన్నారా యేమి?

[నేపథ్యమున]

ఓరి! మహారాజునెదుర క్షత్రియు లెవరురా?

లవు.—ఛీ జాల్ములారా?

తే. ఉందురే నట్టివారు తా ముంద్రు గాక;
వింతగా నొం డి దేటి కీవెఱపుబొమ్మ?
ఏల పలుమాట? లిదె చూడుఁ, డీక్షణాన
మీ పతాకను నేను బల్మిని హరింతు. ౨౬

ఓరోరి వటువులారా, బెడ్డలతోఁ గొట్టి మరలింపుఁడు ఈ గుఱ్ఱమును, ఇది రోహిత మృగముల నడుమ దేబిరించుచు చరించునుగాక.

పురుషుఁడు.—[సక్రోధదర్పుఁడు ప్రవేశించి] ఛీ ఏమిరా యీ తుంటరితనము? ఏమి పలికితివి? ఉగ్రులు నిష్కరుణులు లెక్కకు మించినవారు ఆయుధీయులు, శిశువు పల్కినను గర్వితవాక్కును సహింపరు. శత్రువిమర్దనుఁడు రాజపుత్త్రుఁడు చంద్రకేతువు ప్రశాంతమయిన తూర్పు కాననమును కనం గుతూహలిత హృదయుఁడై పోయియున్న వాఁడు మరలి రాకముందే, ఈ చెట్లగుబురుదారిని త్వరితముగా పాఱిపొండి.

వటు.—కుమారుఁడా, ఈ గుఱ్ఱము జోలి మన కేల? నిన్ను ఆయుధీయ శ్రేణులు శస్త్రములు జళిపించుచు బెదరించుచున్నారు. ఇచటికి ఆశ్రమపదము దూరముగా నున్నది; కావున రమ్ము లేడి గంతులతో పాఱిపోవుదము.

లవు.—[నవ్వి] ఏమి శస్త్రములను జళిపింతురా! [వింటెక్కు వెట్టుచు]

తే. జ్యారసన యుత్కటార్తి దంష్ట్రిలను జుట్టఁ
బ్రోద్గిర ద్ఘన ఘర్ఘర స్ఫూర్జనంబు
అశన సక్త కళ త్కృతాం తాస్య యంత్ర
జృంభ వికటోదరము గాత మీ ధనుస్సు. ౨౭

[యథోచితము పరిక్రమించి అందఱు నిష్క్రమింతురు.

కౌసల్యాజనకియోగ మను
చతుర్థాంకము సమాప్తము.

పంచమాంకము.

[నేపథ్యమున]

ఓహో సైనికులారా, దొరకినది దొరకినది ప్రాపు మనకు! ఇదిగో!

తే. దురము విని సత్వర సుమంత్ర తున్న వల్గ
దశ్వమునఁ దేర నుద్ఘాత హననములకుఁ
గోవిదార ధ్వజంబు వ్యాఘూర్ణితముగ,
బాసటగఁ జంద్ర కేతువు వచ్చె మనకు. ౧

[అంతట సుమంత్రుఁడు తోలుచున్న రథమున చాపహస్తుఁడు సాశ్చర్యహర్ష సంభ్రముఁడు చంద్రకేతుఁడు ప్రవేశించును.]

చంద్రకేతువు.—ఆర్యుఁడా, సుమంత్రుఁడా, చూడుచూడు.

తే. అలఁతి కిన్కకుఁ గెంపార నాస్యలక్ష్మి,
వితత గుణ గుంజ దార్ఢ్య యా వింటిచేతఁ
గోల్తలఁ గురియుఁ బంచశిఖుండు వీఁడు
వీర పోతుండు చములపై విశిఖహిమము. ౨

తే. ఒంటి మునిజనశిశువు సైన్యోదరమున
ననధిగత రఘువంశ నవాంకుర మనఁ,
గృత్త కరికటగ్రంథి తాంకృతి సమిద్ధ
విశిఖ నియుతుండు, నాకు బల్వేడ్క సేయు. ౩

సుమంత్రుఁడు.—ఆయుష్మంతుఁడా,

తే. అతిశయిత సుర దనుజ మహాప్రభావు
నీకె యెనగూపువాని నీ నిసుఁగుఁ గాంచి,
కుశికనందన మఖ రిపు విశసనమున,
ధనువు నెత్తిన రఘునందనుని స్మరింతు. ౪

చంద్ర.—ఒంటిగాని నితనిం గూర్చి పెక్కండ్రు పనిఁబడుటం గన నాయెదిలో లజ్జ పొడముచున్నది.

తే. వీని శిశు నొంటి రణధురా విస్ఫురాంశు
కందళ కరాళ శస్త్రభృద్బృందములును
స్వర్ణ ఘంటికా ఝణఝణ త్స్యందనములు
దాన దుర్దిన గజవారిదములుఁ బొదివె. ౫

సుమం.—వత్సా, వీరందఱు మొత్తముగాఁ బయికొన్నను ఇతని నేమి సేయఁగలరు? ఒక రొకరుగా నైనచోఁ జెప్పవలయునా?

చంద్ర.—ఆర్యా, త్వరగా తోలుము, త్వరగా తోలుము; ఏలన, ఇతఁడు మన యాశ్రిత జనమును మెండుగా పరిమార్పం దొడంగినాఁడు! అదె చూడు:—

మ. గిరికుంజేభము లాత్తకర్ణరుజతన్ గీపెట్టి ఘూర్ణిల్లఁగా,
గురుభేరీధ్వని పుష్టమున్ గుణ మహాఘోషంబుఁ బర్వించుచున్,
స్ఫుర దుగ్రోత్ప్లుత రుండముండములచే శూరుండు చేసెన్ గదే
పరితృప్య ల్లయకాల పక్త్రవిఘస వ్యాకీర్ణలన్ భూములన్. ౬

సుమం.—[స్వగతము] ఇట్టి వీనితో నెట్లు బాలుని చంద్రకేతుని ద్వంద్వయుద్ధమున కంగీకరింతును? [ఆలోచించి] అట్లన్న నెట్లు? ఇక్ష్వాకు గృహ వృద్ధులము గదా మేము. దురము సంభవించినప్పుడు ఒండుగతి యేమి?

చంద్ర.—[విస్మయ లజ్జా సంభ్రమములతో] ఇసీ ఇసీ, నా సైన్యములు అన్ని కడలను విఱిగి పాఱుచున్నవి.

సుమం.—[రథవేగము నభినయించి] ఆయుష్మంతుఁడా, ఆ వీరుఁడు మాట విని కిపాటి చేరువకు వచ్చినాఁడు.

చంద్ర.—[విస్మృతి నభినయించి] ఆర్యా, ఆ చెప్పినవారు ఇతనిపే రేమని చెప్పినారు?

సుమం.—లవుఁ డని.

చంద్ర.—

తే. ఓలవా, యోమహాభుజ, యేల యిట్లు
సైనికులమీఁద నీకు నీసంభ్రమంబు?
నేన వచ్చితి నిదిగో నన్నె దఱియుము;
తేజము లయించుఁ గావుతఁ దేజమందు. ౭

సుమం.—కుమారా, చూడు:—

తే. నీవు చీరినమాత్రఁ గ్రేణించి తిరిగెఁ
బరిని వ్రచ్చుటమాని యీ బిరుదు నిసుఁగు,
ఘనరవమున కిభాళిమర్దనము మాని
వడిఁ దిరుగు దృప్త సింహశాబంబు వోలె. ౮

[అంతట వడిగా నుద్ధతముగా నడచుచు లవుఁడు ప్రవేశించును.]

లవుఁడు.—బళీ రాజకుమారా, బళి, సత్యముగా ఐక్ష్వాకుఁడవే సుమా నీవు. ఇదే నేనును వచ్చినవాఁడనే.

[నేపథ్యమున బలుఁ కోలాహలము]

లవు.—[ఆవేగముతో మరలి] ఇసీ! విఱిగి పాఱియు మరలి వచ్చి కలనిం జొచ్చి చుట్టును ముట్టడించి సేనాపతులు నన్ను ఏయుచున్నారు! ఛీ జాల్ములారా!

ఉ. అంతటఁ బేర్చు నీరణరసాకుల సంకుల సైన్యఘోష మ
త్యంతకరాళ మత్ప్రతిఘయం దవుతన్ గబళంబు తద్ధ; క

ల్పాంత మరుద్వ్యేరిత మహార్ణవ వార్లహరీ ప్రపూర ము
ద్రాభ్రంత కుభృద్ధతిక్షుభిత బాడబవహ్ని శిఖాతతిక్ బలెక్.

[అని పరిక్రమించును.

చంద్ర.—ఓహోయి కుమారుఁడా,

తే. ప్రియుఁడ వత్యద్భుత గుణాతిశయత, నాకు
దానఁ జెలి వౌదు, నాది యంతయును నీద,
అని యొన ర్తేమి నిజ పరిజనము మీఁద?
దోర్బలకమంబు చంద్రకేతుండు రమ్ము. ౧౦

లవు.—[హర్ష సంభ్రమములతో మరలి] మహానుభావుఁ డీ సవితృవంశ కుమారుఁడు! అహో ప్రసన్న కర్కశ మీతని వీరవచన ప్రయోగము! కావున, వీరలతో నేమి? ఇతనినే గౌరవించెద.

[మరల నేపథ్యమున కలకలము.]

లవు.—[క్రోధనిర్వేదములతో] ఇసీ! ఈ పాపులు వీర సంవాదమునకు విఘ్నమాచరించుచు నన్ను ఖిలీకరించుచున్నారు! [అని వారింగూర్చి నడుచును.

చంద్ర.—ఆర్యా, చూడఁదగినదానిని దీనిని చూడుము:—

తే. మ్రోల నను సకుతుక దర్పమున గుఱి యిడి,
పిఱుఁద బలము లఱుమ, వీఁడు వింటి నెత్తి,
తాల్చె ద్వేధా సముత్థ వాత్యా ప్రణున్న
మాఘనత చాపధర మేఘ మంజిమమును. ౧౧

సుమం. కుమారుఁడే యీతనిం జూడనైనను నేర్చును, నేను కేవలము విస్మయముచేత పరవశుఁడనై యున్నాను.

చంద్ర.—ఓహో రాజులారా,—

తే. వేనవేలొంటి, రథ గజ వీతిగతులు
పత్తిఁ, గవచులు మేధ్యచర్మోత్తరీయు,
ముదురువారలు లేమేని ముద్దునిసుఁగుఁ,
బైకొనెద రిది నన్నయే మీకు మాకు? ౧౨

లవు.—[మనోవ్యథతో] ఏమి యిసీ ఇతఁడు నన్ను కనికరించెడిని! [ఆలోచించి] కానీ, కాలహరణము తప్పించుటకై జృంభకాస్త్రముచే నిపుడు సైన్యములను మ్రానుపాటొందించెద. [అని ధ్యానము నభినయించును

సుమం.—ఏమి యిది! ఉన్నట్టే ఉండి సేనాకలకలము అణఁగిపోయినది!
వత్సా, కుమారకుఁడు జృంభకాస్త్రము నభిమంత్రించినాఁ డని తలంచెదను.

చంద్ర.—అందులకు సందేహ మేమి?

తే. తమములయు మించులయు బెడిదంపుఁ బెనపు
కనెడు కంటిని గ్రస్తము క్తముగ నొంచు,
చిత్తరువువోలె మఱి దండు చేష్టఁ దక్కె;
జృంభకాస్త్రం బజితవీర్య మేచు నిజము. ౧౩

సుమం.—ఆశ్చర్య మాశ్చర్యము!

శా. పాతాళోదర సాంద్ర సంతమస గుంభ శ్యామముల్ వ్యుత్తప
ద్రీతి జ్వాల కరాళ కద్రువులు పర్వెన్ జృంభకంబుల్ దివిన్
భూతాంతంబున నుద్ధతానిలము లున్మూలించి పైరువ్వ సం
ఖ్యాతీతాభ్రతటి త్కడారగుహ వింధ్యాగ్రంబులం బోలుచున్.
వీనికి జృంభకాస్త్రములు ఎట్లు వచ్చియుండును?

చంద్ర.—వాల్మీకి మహామునివలననుండి యని తలంచెదను.

సుమం.—వత్సా, ఈయనకు అస్త్రములయందు వ్యవహారము లేదు, జృంభకముల యందు బొత్తిగా లేదు. ఎట్లన:—

తే. ఇవి యపత్యంబులు భృశాశ్వ ఋషికిఁ జూవె;
అతని నుండియె గాధేయు నధిగమించె.
నంత నాతని సంప్రదాయంబువలన
రామ భద్రునియందుఁ దిరంబు లయ్యె. ౧౪

చంద్ర.—ఇతరులు గూడ మేటిమొత్తములుగా పెరుఁగుచుండు సత్త్వప్రకాశములచే విరాజిల్లువారు, మంత్రద్రష్టలు స్వయముగా కందురు.

సుమం.—వత్సా, హెచ్చరికగా నుండుము ప్రవీరుఁడు వచ్చినాఁడు!

కుమా.—[ఒం డొరులం గూర్చి] అహో ప్రియదర్శనుఁడు కుమారుఁడు!
[స్నేహానురాగములతో కాంచి]

ఉ. ఆతత సద్గుణోచ్ఛ్రియమొ హారి మిథోవచన ప్రభావమో,
భూతజని ప్రసిద్ధ దృఢమూాత మనఃస్థ చిరత్న మైత్రియో,
ఖ్యాతము గాక యుండ విధి యోఁపిన చేరువ బంధుభావమో
యీతనిఁ గాంచినంత రచియించెఁ దదేకమయంబు నామదిన్.

సుమం.—ప్రాయికముగా ఇది వివిధ ధర్మము, ఏదన—ఒక్కొక్కనియందు రసమయం బగు ప్రీతి జనించుట. దీనినే లౌకికులు తారామైత్ర మనియు చక్షూరాగ మనియు వ్యవహరింతురు. దానిని త్రోసి వైపరాని ప్రమాణముగా పెద్దలు పరిగణింతురు.

తే. హేతుశూన్యం బయిన పక్షపాతమునకుఁ
గలుగ దెట్టిదే భంగకారణంబు
స్నేహమయతంతు వయ్యది చెదరనీక
లోని మర్మాళిఁ గుట్టు నసూనపటిమ. ౧౮

కుమారులు.—[ఒండొరులం గూర్చి]

తే. మెఱుఁగిడిన రాజపట్టంపుమించు మించు
నీ వపువు సంపగములలో నెట్లు నొంతు?
ఇది దొరకినంతఁ బరిరంభ కేచ్ఛచేతఁ
బులక నిబిరీస మయ్యె నామూర్తి యెల్ల. ౧౯

ఉ. కైదువు నెత్త కేకరణిఁ గ్రాంత పరాక్రము ముట్టఁగా నగున్?
గైదువె యార్త గోచరముకాని ప్రవీరునిమీఁద నేటి కో?
కైదువు గొన్నవీని కనిఁ గాక తొలంగిన వీఁడె యే మనున్?
హా! దవు సేయు వీరసమయం బురసోద్ధతి స్నేహమార్గమున్.

సుమం.—[లవునిఁ గాంచి, సబాష్పము ఆత్మగతము] హృదయమా! ఏమి వేలు తెలుఁగున వికల్పించెదవు!

తే. ఎది మనోరథముల కెల్లఁ దా బీజంబో,
దైవ మాదిలోనె దానిఁ గొనియె,
తీవఁ గమిచి మున్ను తెమలించి వైచినఁ
బూవుమొగ్గ యెట్లు పొడముఁ బిదప. ౨౦

చంద్ర.—ఆర్య సుమంత్రుఁడా, తేరు దిగియెదను.

సుమం.—ఎందుల కట్లు చేసెదవు?

చంద్ర.—ఏల యన నీ వీరపురుషుఁడు దానం బూజితుఁ డగును, అదియుంగాక ఆర్యా, క్షత్త్రధర్మంబును పరిపాలితం బగును.—"రథస్థులు పాదచారునితో పోరరు" అని గదా శాస్త్రజ్ఞులు పల్కుదురు.

సుమం.—[ఆత్మగతము] అయ్యో నాకు కష్టము సంభవించినది.

తే. న్యాయ్య మైనయట్టి యాచారమున కెట్లు
హాదన నన్నుఁబోటి యడ్డువెట్టు?
అట్లు సేయ కొండెడ ననుమతించెదు నెట్లు
సాహసైకరసవశంపుఁ గ్రియకుం? ౨౧

చంద్ర.—మా నాయనగారు కూడ వారి నాయనగారి సఖుని ధర్మసంశయముల యందు ఆర్యునే అడుగుదురే, అట్లుండ ఏల ఆర్యా ఆలోచించెదవు?

సుమం.—ఆయుష్మంతుఁడా, ధర్మ సమ్మతముగానే నీవు సమకట్టితివి.

క. ఇది సంగ్రామ న్యాయం,
బిది సూవె సనాతనంపు టీడిత ధర్మం,
బిది పౌరుష చారిత్రపుఁ
బదవి సుమా యనయము రఘుపంచాస్యులకుఁ. ౨౨

చంద్ర.—ఆర్యుని వచనము సాటి లేనిది.

క. ఇతిహాసంబు పురాణము
శ్రుతిస్మృతి ప్రోక్త ధర్మసూక్ష్మ క్రమముల్
మతిలో నసయము మీకే
స్థితిఁ గొనును రఘుప్రవరుల స్థితితోఁ గూడన్. ౨౩

సుమం.—[స్నేహముతోఁ గవుంగిలించి]

తే. నిన్న మొన్నటి నిసుఁగ తా మన్నిగొనియె,
నీజనకుఁ డింద్రజిత్తునే; నేఁటి కతని
పట్టివి ప్రవీర వృత్తంబు పట్టి తీవు;
బాపు దశరథకుల మొందెఁ బో ప్రతిష్ఠ! ౨౪

చంద్ర.—[కష్టముతో]

తే. ఇనకుల జ్యేష్ఠుఁడు ప్రతిష్ఠ నెనయ కుండ
మాకులమునఁ బ్రతిష్ఠ యన్మాట యేడ?
నని యలందురుచుందురే యాత్మలందు
మాన కితరులు ముప్పురు మాజనకులు. ౨౫

సుమం.—చంద్రకేతుని యీ వచనములు హృదయ మర్మములను విదారించు చున్నవి!

లవు.—అహో! రసము మిశ్రీభూతముగా నున్నది!

మ. నెలను విభావితాన మహనీయుఁ గుముద్వతి యెట్లొ యట్లె యీ
చెలువుని నాదుదృష్టి దరిసించి ముదంబుధి నోలలాడెడిన్;
కలిత ఝణత్క్రియా క్వణిత కార్ముక మీభుజ మన్ననో సము
జ్జ్వలిత కరాళి తోల్బణరసం బనయం బనికే ప్రియంపడున్. ౨౬

చంద్ర.—[దిగుచు] ఆర్య! సావిత్రుఁడను చంద్రకేతుఁడను అభివాదనము చేయుచున్నాను.

సుమం.—

తే. అజిత మూర్జస్వి పుణ్యంబు నైన తేజు
నీకునుం దొల్లిటి కకుత్థ్సునికిని బోలె
గొఱవడని శ్రేయములకుఁగాఁ గూర్చుఁగాత
శాశ్వతుఁడు కిటివేల్పు ప్రసన్నుఁ డగుచు. ౨౭

సుతీయు:—

సీ. త్రయ్యాత్మ దేవుండు త్వద్గోత్రకందంబు
సవిత గాచుత నిన్ను బవరమందు,
గురుఁడు నీకును నీదు గురులకు నైత మా
శీర్వదించుత నిన్ వసిష్ఠమౌని,
వార్ధక్శ్రవసములు వైనతేయంబులు
సామీరణములు వైశ్వానరములు
ప్రాచేతసములు నౌ బలపరాక్రమములు
నీయందుఁ దిరములై నెగడుఁగాక,
తే. అన్నిటికి హెచ్చుగా నీకు నచ్చుఁగాత
జయము శ్రీరామ లక్ష్మణ శయవిహారి
చాపశింజినిఁ బుట్టి రక్షఃపరిబృఢు
మానస మగల్చు ఠంకార మంత్రఘోష. ౨౮

లవు.—కుమారా, నీవు రథమం దుండినసే మిక్కిలి శోభించెదవు. వలదు, అత్యాదరము వలదు.

చంద్ర.—అటయిన మహాభాగుఁడు వేఱొండు రథము నలంకరించుఁగావుత.

లవు.—ఆర్యా, తే రక్షింపుము రాజపుత్త్రిని.

సుమం.—నీవును చంద్రకేతుని వచనము నంగీకరింపుము.

లవు.—నిజోపకరణముల నుపయోగించుటకు విచారమేల? కాని మేము అడవిలో పెరిఁగినవారము, రథచర్య నెఱుంగము.

సుమం.—వత్సా, దర్ప సౌజన్యములకు తగినట్లు ఆచరించుటకు ఎఱుఁగుదు వోయి. ఇట్టి నిన్ను ఐక్ష్వాకుఁడు రాజు రామభద్రుఁడు చూచినచో స్నేహముచేత అతని హృదయము కరంగి ప్రవహించును.

లవు.—ఆర్యా, ఆ రాజర్షి దొడ్డవాఁ డని వినికి. [సలజ్జముగానంబోలె]

ఉ. ఏమును నీక్రియన్ క్రతుల కెగ్గొనరించెడుపాటి గాము సూ;
భూమిపు నెవ్వఁ డాయన నపూర్వ గుణోజ్జ్వలు మెచ్చఁడైనన్,
ఆమెయి సర్వబాహుజ భుజౌజము ధిక్కృతిసేయు నశ్వ ర
క్షామను జాతివాదము వికారము గొల్పును మానసంబునన్.

చంద్ర.—[సస్మితము] ఏమి నీకు నాయనప్రతాపోత్కర్షమందును అసహనమా!

లవు.—అసహన ముండుఁగాక లేకుండుఁగాక. ఒకటి యడిగెదను. ఆ రాజును రాఘవుని దాంతుఁడని విందుము. ఆయన తాను గర్వితుఁడు గాఁడు, తత్ప్రజలయందును గర్వము కలుగదు. అట్లుండ అతని మనుష్యులు రాక్షసవాక్కులను పలుకుచున్నారేమి?

ఆ. ఋషులు వెఱ్ఱినుడువు దృష్టుని నుడువును
జాటినారు రాక్షసం బటంచు;
ఎల్ల వైరములకు నల్లదే తల్లి సు,
ఎల్ల లోకముల కదే యలక్ష్మి. ౩౦

ఇట్లని గదా దానిని నిందింతురు. ఇతరము నిట్లు స్తుతింతురు:—

తే. కోర్కులను బిందు, దురితముల్ గూలఁజిమ్ము,
నీనుఁ గీర్తి, నలక్ష్మిని బో నదల్చు;
దాని మంగళములమాత సూనృతోక్తి
ధీరులు వచింపుదురు కామధేను వంచు. ౩౧

సుమం.—పావన స్వభావుఁ డీకుమారుఁడు వాల్మీకి శిష్యుఁడు. ఋషి యొసంగిన సంస్కారముచేత కరము సమ్మత మగుదానిం బలుకుచున్నాఁడు.

లవు.—చంద్రకేతుఁడా, నీ వంటివే "నాయన ప్రతాపోత్కర్షమందు సయితము నీకు అసహనమా" అని, దానింగూర్చి యడిగెదను:—నియత విషయములా ఏమి క్షత్త్ర ధర్మములు?

సుమం.—ఇక్ష్వాకుని దేవుని ఎఱుంగవు. కావున, అతిప్రసంగము మానుము.

క. ఎక్కటివై సైనికులను
జక్కాడితి విరుదు మెఱసి, సత్యము; కానీ.
యక్కజుని జామదగ్న్యుని
నుక్కు మడఁచినతని నీకు నొప్పునె యాడఁగ. 3౨

లవు.—[సహాసము] ఆర్యా, ఆ రాజు జామదగ్న్యుని దమించినాఁ డని ఏమి పెద్ద వాదముగా నున్నదే!

తే. నిజము వాక్కున వీర్యంబు ద్విజులకుండు,
బాహు వీర్యంబొ యది యుండు బాహుజులకు,
జామదగ్న్యుండు పొఱుండు శస్త్ర మంటె,
నతని నణఁచిన యారాజు నుతికిఁ దగునె? 33

చంద్ర.—[వ్యథతో నుంబోలె] అన్య ఆర్యా, ఏల యీ మాట పై మాట!

ఉ. ఈతఁ డెవండొ యిప్పుడె మహిం వెలసెం బురుషుండు క్రొత్తగా!
నీతఁడు వీరుఁగాఁ గొనఁ డటే భగవానుని జామదగ్న్యునిన్!
ఆతత సప్తలోక సతతాభయదాన ధురంధరంబు వి
శ్వాతిగ తాతపుణ్య చరితాద్భుత మేని యెఱుంగఁ డయ్యరే! 3౪

లవు.—రఘునాథుని చరితమును మహిమను ఎవఁ డెఱుంగఁడు. చెప్పినం గొంచెము చెప్పవలసినదియుం గలదు. అది యేని ఎందులకులే!

ఉ. ఉందురు జ్యాయసుల్ తడవ నొప్పదు వారిచరిత్ర ముండ నీ;
సుందుని నాతిఁ గూల్చిన విశుద్ధయశోనిధుల మ్మహామహుల్;
ముందడుగుల్ ఖరాజి నవి మూఁ డకుంఠోభయముల్ సెలంగవే?
యింద్రజు నేయు నేరుపును నెల్ల జనంబులు మెచ్చుకొన్నదే! 3౫

చంద్ర.—తాతదూష భిన్నమర్యాదుఁడా! అతిగా ప్రేలుచున్నావు!

లవు.—ఆహో, నా మీఁదనే బొమలు ముడించినాఁడే!

సుమం.—వీని కోపము రేఁగినది, కావుననే.

మ. తలకట్టుఁ గుదియించుఁ గ్రోధజని తోత్కంపంబు, స్ఫారాంబకం
బులు రక్తోత్పలకల్పముల్ స్వయముగాఁ బొందెఁ బయిఁ రక్తిమన్,
పొలుచుఁ వక్త్ర మకాండతాండవ కన ద్భ్రూయుగ్మ భంగంబుచే
నెల నుత్ఫుల్లకళంకముఁ నలము నున్నిద్రాళినిం బోలుచున్. ౩౬

కుమారులు.—మఱి యిటనుండి పోరాటమునకుం దగిన తావునకు నడుతము.

[అని యందఱు నిష్క్రమింతురు.

కుమార విక్రమ మనెడి
పంచమాంకము సమాప్తము.

విష్కంభము.

[అంతట ఉజ్జ్వలం బగు విమానమున విద్యాధర మిథునము ప్రవేశించును.]

విద్యాధరుఁడు.—ఏమి యీయాశ్చర్యము! ఈ సూర్యవంశ కుమారుల డబ్బాటు పోరితములో క్షాత్త్రలక్ష్మి ప్రజ్వలిత మగుడు తదీయ విక్రాంత చర్యలు దేవాసురులనుం గూడ అబ్బురంబొందించి తబ్బిబ్బు గొల్పుచున్నవి. అది యెట్లన్న—ప్రేయసీ, చూడు చూడు.

తే. క్వణిత కింకిణీ ఝణఝణ త్కంకణమున
గుడుగుణాటనీ కృత కరాళ రణితమున
వింట గొరకలు గురియు నీవీరుల యని
భువన భీషణ మేచు నద్భుతము మీఱఱ. ౧

క. ఇరువుర కల్యాణముకై
శరధుం గంభీర గర్జచాడ్పున నులియన్
సుర దుందుభు లివె కడుఁకొని
దురదుర నభమందు దుందు దుందు మ్మనుచున్. ౨

కావున నిపుడు ఎడతెంపు లేక వీరిపై నిండార విరిసిన యందంపుఁ బసిండి నెత్త మ్ముల దట్టంపుఁ దంపరలతోడను, కల్ప వృక్షముల మణిక్రొమ్మొగ్గ ముత్తెముల తేనె బొట్టులతోడను నింపారునట్టి పూలవాన గురియుంగాక.

విద్యాధరి.—అటయితే ఏమి యిది అకస్మికంగా పేలిన మెఱుపు తీగలపిండు మూలంగా క్షణంలో ఆకాశమంతా పసుపు పాతినట్లయినది!

విద్యాధరుఁడు.—ఇదేమి యిప్పుడు!—.

క. సురశిల్పి నిజదుహితకై
తరువడినిడ నుడియు చెరియు తరణిమహస్సో?
స్మరహరుని ఫాలదేశముఁ
బొరసిన చిచ్చులుకుకంటి పుటభేదంబో? 3

[ఆలోచించి] ఆ తెలిసినది. బాలుఁడు చంద్రకేతువు ఆగ్నేయాస్త్రమును ప్రయోగించినాఁడు. ఇది దాని నిప్పుకుప్పలు పర్వ్వెల్లినము. అట్లే ఇపుడు:—

తే. కమరి డాల్జల్లులును గప్పురములు గాఁగ
నోహటిల్లి పఱచె వెస ద్యోరధాళి.
కేతన పటాంచలములందుఁ గీలలొందె
మసృణ ఘుసృణచ్ఛురణ విభ్రమమును క్షణము. ౪

అహో! లేపనే లేచినాఁడే గండుమీలు పిడుగుఁ దునియలవలె బెట్టిదంబులగు మిడుంగుఱుల విరివితో, నిడుద మొత్తములుగా నెగఁ బ్రాఁకి నాకుచున్న జ్వాలల సంభారములతో భయంకరుఁడై యగ్ని భగవంతుఁడు! ఇతని వేఁడి ఇక్కడికిని దుస్సహముగానే యున్నది. కావున ప్రియను నా యుత్తరీయముతోఁ గప్పి దవ్వుగాఁ బోయెదను.

[అట్లు చేయును.

విద్యాధరి.—బాపురే! విమలంపు ముత్తైసరంపు నున్నని నిండుతాకుడువంటి నాథుని నెమ్మేని తాకుడుచేత సంతోషాన కళ్లు మూతపడి నా వేడి ఆఱిపోయినట్లుంది.

విద్యాధరుఁడు —ప్రాణేశ్వరీ, ఇటు నేనేమి చేసితిని? అయినను,

క. ఎది ప్రియజన మగు నెవరికి,
నది యేమో వింతద్రవ్య మగు వారలకున్;
అది తా నేమియుఁ జేయక,
విదుల్చు దుఃఖములు సౌఖ్య వితతుల చేతన్. ౫

విద్యాధరి.—ఏమి యిది! ఎడంలేక దువాళిస్తూ సుడులుపడుతూవున్న మెఱుపు తీగలనేటి సొంపుల యలంకారంతో, పొగర్కొన్న నెమళ్ల మెడలలాగ శ్యామలమైన నీటి మబ్బులు ఆకాశమంతా ఆవరించినవి?

విద్యాధరుఁడు.—సఖి, లవకుమారుఁడు ప్రయోగించిన వారుణాస్త్రంపుఁ బ్రభావముసుమా యిది! ఏమీ! తెఱపి లేక కురిసిన జలధారా సహస్రములు ఒక్కుమ్మడిగా పడుటచేత ఆగ్నేయాస్త్రము ఆఱిపోయినది!

విద్యాధరి.—ఇది నాకు ప్రియము.

విద్యాధరుఁడు.—హా! ఏదైనను మిక్కుటమగు నేని చెఱుపే. ఎట్లన—ప్రాణిలోకమెల్ల పెనుగాలి పెట్టిడి క్షోభచేత లోఁతుగా నులుముచున్న మేఘములచేత దట్టమయిన యంధకారములో బద్ధమై,—ఒక్కుమ్మడిగా విశ్వము నెల్ల మ్రింగ నుంకించుచు వెడలుపుగా భయంకరమైన నోటిని తెఱచిన నీలకంఠుని కంఠ కుహరములో నూరలుచున్నదియుం బోలెను, యుగాంత కాలపు యోగనిద్రా నిరుద్ధ నవద్వారుం డయిన నారాయణుని యుదరంబులోం జొచ్చినదియుం బోలెను, కంపిల్లుచున్నది. బళీ! వత్సా చంద్రకేతూ, బళీ! సమయమునకు వాయవ్యాస్త్రమును బ్రయోగించితివి. దానివలన,—

ఆ. పలు విస్త్రములును బరమాత్మ లోపలఁ
డలిపిచే లయించు తెఱఁగు దోఁప,
ఎక్కడనో లయించె లెక్కకు నెక్కని
కార్మొగుళ్లు విసరుగాడ్పుచేత. ౬

విద్యాధరి.—నాథా, ఎవరీయన, తడిగా నెత్తిం జేస్తే పస్త్రాయించలమును ఆడిస్తూ దూరాన్నుంచే సర్యుని నాలుకలోటి యుద్ధ వ్యాపారాన్ని మానిపిస్తూ ఈ కుమాళ్ల కడను విమానం నుంచి దిగుతున్నాడు?

విద్యాధరుఁడు.—చూచి, ఈయన శ్రీరామభద్రుఁడు శంబూకవధము గావించి మరలినాఁడు.

తే. ఆ మహాపురుషుని శబ్ద మాలకించి
దాని మన్నించి లవుఁడు యుద్ధంబు మానెఁ,
జంద్రకేతుండు ప్రణమిల్లె సంభ్రమమున;
శుభము రామేందుఁ గావుత సుతులఁ గూడి. ౭

కాన మనము నిటనుండి వెడలి పోవుదము. [నిష్క్రమింతురు.

విష్కంభకము సమాప్తము.

షష్ఠాంకము.

[అంతట రాముఁడు, లవుఁడు, ప్రణతుఁడు చంద్రకేతువును ప్రవేశింతురు.]

రాముఁడు.—[పుష్పకమునుండి దిగుచు]

తే. చంద్రకేతుండ, రవికుల చంద్రమసుఁడ,
కదునడిగ రమ్ము నను బిగ్గఁ గౌఁగిలింపు;
హిమశకలశీత భవదంగకములచేత
నాఱుఁగాత నా చిత్త దాహంబు గూడ. ౧

[లేచి, ప్రేమతో కవుంగిలించి] దివ్యాస్త్రధారి దేహమువానికి నీకు కుశలమా!

చంద్ర.—అత్యద్భుతశ్రీ సాఁడును ప్రియసఖ్యమందు తగు లవుని స్నేహభాగ్యము దొరకినందున కుశలము. కావున విన్నవించుకొనెను—నాయనగారు ఈ వీర ప్రకాండుని చిన్నఁగానేగాని, అంతక ప్రేమతోడ కంటితోఁగాని చూడవలయును—అని.

రాము.—[లవుని నిరూపించి], సందేహము. ఎవ్వఁడు ఈ బాలుఁడు అతి గంభీరాకారుఁడుగా నున్నాఁడు.

ఉ. ప్రోవఁగ లోక సంఘమును మూర్తి ధరించిన యస్త్రవేదమో?
కావఁగ బ్రహ్మకోశమును గాయము దాల్చిన క్షాత్ర ధర్మమో?
ప్రోవౌ సమస్త శక్తులకు నెలవౌ సద్గుణ రత్నపాళికిన్?
శ్రీ విలసిల్ల దృశ్యతఁ జరించు జగత్సుకృతైకరాశియో? ౨

లవు.—అహో! పుణ్యప్రభావ సంపన్నుఁడైన యీ మహాపురుషుఁడు—

తే. నిర్వృతి స్నేహ భక్తు లన్వితయమునకు
వింగడంబైనయట్టిది వేశ్మమొకటి.
ప్రాగ్రహార్యమైన యట్టి ధర్మంబు బోసంగు
సంప్రసాదంబు [illegible] చరంబు! 3

ఆశ్చర్యము.—

ఉ. వైరము శాంతమయ్యె, శమనర్థక మారని మబ్బెఁ, బ్రబ్బి పోం
గారెడు గర్వమస్తమిత మయ్యె, వినమ్రత నన్నుఁ గుంచెడిన్,
దారున నీయనంగన నదఃప్రవణుండన నైతి నద్దిరా!
యారయఁ దీర్ఘము ల్బలె మహార్ఘ విభూతియుతుల్ మహాజనుల్.

రాము.—ఏమి యిది! ఒక్కమ్మడినే దుఃఖశాంతి కలిగించుచున్నాఁడు! ఏ నిమిత్తముననో అంతరాత్మను స్నేహము నొందించుచున్నాఁడు! కాక; స్నేహమంట నిమిత్త సవ్యపేక్షమంట! ఇది పరస్పర పరాహతముగదా? అట్లే.—

ఆ. గూఢహేతు వేదొ కూర్చును వస్తుల,
బహిరుపాధిఁ బ్రీతి బలసికొనదు,
ప్రొద్దు పొడిచినంత పుండరీకము పూచు,
నెలమణియుఁ గరంగు నెలయుఁ దోఁప. ౫

లవు.—చంద్రకేతూ, వీ రెవరు?

చంద్ర.—ప్రియవయస్యా, మా నాయనగారు గదా.

లవు.—అటయిన నాకును ధర్మమునకట్టి అట్లే; ఏల, ప్రియవయస్యా అంటివి గావున. కాని, నిను ఈ పేరం బలుకువారు రామాయణకథాపురుషులు పూజ్యులు నల్వురు గదా. అందు విశేషముం జెప్పుము.

చంద్ర.—ఓయి, పెదనాయనగారని యెఱుంగుము.

లవు.—[ఉల్లాసముతో] ఏమీ! రఘునాథుఁడా? సంతోషము! నేఁడు సుప్రభాతము; ఏల యన, ఈ దేవుని కంటిని. [సవినయ కౌతుకముగా చూచి] నాయనా, ప్రాచేతస శిష్యుఁడు లవుఁడు అభివాదము చేయుచున్నాఁడు.

రాము.—ఆయుష్మంతుఁడా, రా రమ్ము. [అని సస్నేహముగా కవుంగిలించి] ఓయి బాలకా, పలుకు ఆశీర్వాదము పలుకు. పలువారలు చిక్కఁగా నన్ను కౌఁగిలింపుము.

తే. సిరియు నె త్తమ్మి లో చేకూరిభవ మెుప్పఁ
బీన పృదు మసృణంగా నీమేని తాఁకు
నాకు మీఁట మీఁద లేని కూరసంబు మొసఁగుఁ
జంద్రచందన నిష్యంద జడము నత్సు. ౬

లవు.—[స్వగతము] నా పై వీరికి ఇట్టి నిష్కారణ స్నేహము. నేనన్ననో తెలి యక వీరికి ద్రోహ మాచరించితిని, ఆ మూఢ మెత్తుకొనుటను దురుద్యోగమును వహించితిని. [ప్రకాశము] లవుని బాలిశత్వమును నాయనగారు మన్నింపవలయును.

రాము.—వత్సా, నీవు ఏమి యపరాధము చేసితివి?

చంద్ర.—గుఱ్ఱము వెంట వచ్చినవారు నాయనగారి ప్రతాపమును వెల్లడింపఁగా వీరుఁడు వీరము చూపినాఁడు.

రాము.—ఇది క్షత్త్రియునకు అలంకారము గదా.

ఉ. తేజుగలాఁడు పర్వునారు తేజము నోర్వఁడు; వాని కద్దియే
భ్రాజిలుఁ దెచ్చికోని నిజభావముగాఁ బ్రకృతి ప్రరూఢతన్;
జేజె యినుం డజస్రము రుచిప్రకరంబులతో జ్వలించునన్,
దేజముఁ జిత్రభానుశిల ధిక్కృతముంబలెఁ గ్రక్కుఁ జూడవే. ౭

చంద్ర.—ఈ వీరుని యసహనముకూడ శోభించునదే. నాయనగారు చూడవలయును, ప్రియవయస్యుఁడు ప్రయోగించిన జృంభకాస్త్రములచే సైన్యములు అంతటను కదలక మ్రాన్పడి యున్నవి!

రామ.—వత్సా, లవా, అస్త్రము నుపసంహరింపుము. నీవును చంద్రకేతూ, చేరవచ్చి దిగులొంది యున్న బలములను ఓదార్పుము.

లవు.—నాయనగారు ఆజ్ఞాపించినట్లు. [అని ధ్యానమును అభినయించును.

చంద్ర.—నాయన యాజ్ఞ. [అని నిష్క్రమించును.

లవు.—శాంతించినది అస్త్రము.

రామ.—వత్సా, సరహస్య ప్రయోగ సంహారము లస్త్రములు సంప్రదాయము కలవి.

ఆ. బ్రహ్మహితముకొఱకు బ్రహ్మాదు లాద్యులు
వేలు వర్షములు తపించి గురులు
ఆత్మ తేజములనె యస్త్రములుగ నిని
ఘనత పోమయముల గాంచినారు. ౮

అట్టి యీ మంత్రపారాయణోపనిషత్తును భగవానుఁడు కృశాశ్వుఁడు సహస్రాధిక సంవత్సరముల శిష్యుఁ డయిన కౌశికునికి విశ్వామిత్రునికి ఇచ్చినాఁడు. ఆ భగవంతుఁడు నాకు నిచ్చినాఁడు. ఇది వీని క్రమము కుమారునికి వాని ఏ సంప్రదాయమున వచ్చినదో అడిగెదను.

లవు.—మా యిరువురకు అస్త్రములు స్వతః ప్రకాశములు.

రామ.—[ఆలోచించి] ఏల యట్లు సంభవింపరాదు? ఇది ఏదో దొడ్డ పుణ్యపుం బరిపాకముచేఁ గలిగిన మహిమ గానోపు. ఇరువురకు అంటివే అది యేమి?

లవు.—మేము ఇరువురము కవలవాండ్రము భ్రాతలము.

రామ.—అటయిన రెండవవాఁ డెవరు?

[నేపథ్యమున]

భాండాయనా, భాండాయనా,

తే. నృపచములతోడ దీర్ఘాయునికి లవునికిఁ
జివ్వ యంటివా? యూ నని చెప్పెదె సఖ?

జగతి నణఁగుత నధిరాజశబ్ద మిపుడు,
క్షత్రశస్త్రాగ్ను లిప్పుడు శమము గనుత. ౯

రాము.—

తే. ఎవఁ డితం డింద్రమణి శితిచ్ఛవి లలితుఁడు?
శబ్ద మాత్రానఁ బులకదంశనుని నన్ను
నభినవశ్యామ జలదగర్జైక నిమిష
బద్ధకలిక కదంబడంబరునిఁ జేసె. ౧౦

లవు.—ఈయన నా యన్నయ్యగారు, కుశుఁ డని పేరు. భరతాశ్రమమునుండి మరలి వచ్చినాఁడు.

రాము.—వత్సా, ఆయుష్మంతు నీతని ఇటకుఁ బిలువుము.

లవు.—అట్లే. [అని పరిక్రమించును.

[అంతట కుశుఁడు ప్రవేశించును.]

కుశుఁడు.—[అద్భుత ధైర్య హర్షములతో ధనుస్సును ఆస్ఫాలించుచు]

సీ. వైవస్వతుని భగవాను మనువుఁ దొట్టి
యేనృపుల్ త్రైలోక్య హితముపొంది
నమరేంద్రునికి సతం బభయదక్షిణ లిచ్చి
లీల నెల్లెడ దిగుల్ దీర్చినారొ,
ఏరాజవసులు ధర్మేతర చరితుల
నృపుల భస్మీకరించు కొఱకుఁ
దమకుం బ్రకృతి సిద్ధధర్మం బయినయట్టి
విక్రమంబును జ్వలింపించినారొ,

తే. అట్టి పవిత్ర నృపులతో నాఁటిమేని,
ధన్య మా నిది మద్భుజాగంబె సఖము
దీప్త దివ్యాస్త్ర విస్ఫురత్తీవ్రకీల
కాంత నీరాజితజ్యంబు కార్ముకంబు. ౧౧

[అని వికటముగా పరిక్రమించును.

రాము.—ఈ క్షత్రియ బాలునందు ఏదో అనిర్వచనీయ మైన పౌరుషాతిరేకము కలదు.

ఉ. చీరికి దృష్టికైకొన దశేష జగత్త్రయ సత్త్వసారముం,
ధీరము నుద్ధతంబు గతి దిగ్గనఁ జేసెడిఁబోలె ధారుణిన్,
గౌరవ మూను వీఁడు గిరికైనడి బాలుఁడ యయ్యు, మాయురే!
వీరమొ దర్పమో యిటులు వీఁడయి యీదెస వచ్చుచున్నదో?

లవు.—అన్నకు జయము.

కుశు.—ఓయి ఆయుష్మంతుఁడా, ఏటి దీనాటి యుద్ధమని?

లవు.—ఆ దేదో ఏపాటిలే. దృప్తభావము మాని, ఆర్యా, వీరియెడల వినయముతో వర్తింపుము.

కుశు.—అది యేల?

లవు.—మహారాజు రఘుపతి ఈతఁడు మాకు మనయందు నెయ్య మూని యున్నాఁడు. నిన్నుఁ జెంతఁ జూచి మిక్కిలి కోరుచున్నాఁడు.

కుశు.—[సతర్కముగా] ఆతఁడు రామాయణకథానాయకుఁడు, బ్రహ్మాండమునకు రక్షకుఁడు.

లవు.—అవును.

కుశు.—ఆ మహాత్ముని పుణ్యదర్శనమును కోరవలసినది గదా. కాని, మనమెట్లు ఆయనను పలికింపవలయునో ఎఱుఁగకున్నాఁడ.

లవు.—గురువునుఁబోలె ఉపచార పూర్వకముగా దర్శింపవలయును.

కుశు.—అహో, అది యెట్లు?

లవు.—అత్యుదారుఁడు సుజనుఁడు చంద్రకేతుఁడు ఊర్మిళా పుత్త్రుఁడు నన్ను ప్రియవయస్యుఁడ నని సఖ్యముచేత చేరుచున్నాఁడు. కనుక ఆ సంబంధముచేత ఈ రాజర్షి మనకు ధర్మము ప్రకారము నాయన.

కుశు.—అటులైన రాజన్యుని యెడల నను వినయము సంపాదనీయము గాదు.

లవు.—అన్నా, ఈ మహాపురుషుని జూడుము, కీర్తి ప్రభావగాంభీర్యములు వీరి వివిధలోకాతీత సుచరితాతిశయములను సూచించుచున్నవి.

కుశు.—[చూచి]

తే. బాపురే! ప్రసాదాత్మ మీరూప మేమి!
పావన మహారె! యీతని యనుభవ మేమి!
మాయురే! పాత్రమందు రామాయణకవి
భారతీదేవిఁ బ్రకటించె భాసురముగ. ౧౩

[సమీపించి] నాయనా, ప్రాచేతసాంతేవాసి కుశుఁడు అభివాదనము సేయుచున్నాఁడు.

రాము.—రా రమ్ము, ఆయుష్మంతుఁడా,

తే. అమృతపూరిత వారివాహంబు కరణి
నిద్దమును శ్యామలము నగు నీదుమేనిఁ
గౌఁగిటం బొదువంగ నుత్కంఠ గొంటి
వత్సలత్వంబుచేఁ బరవశ్వ మొంది. ౧౪

[కౌఁగిలించి స్వగతము] ఈ బాలుఁడు ఎవరిపట్టి?

శా. సర్వాంగ ప్రసృతైన్నైజ దేహజ గరిష్ఠస్నేహ సారంబొ? దృ
క్పర్వాకారముఁ దాల్చి వెర్వడిన నచ్చైతనా ధాతువో?
నిర్వృత్తుండొ ప్రహర్ష సంక్షుభిత హృల్లిస్నగ్ధ స్నవౌఘంబుచేఁ?
బర్వించెన్ బలె వీఁడు కౌఁగిట సుధా ప్రస్రవంతిన్ మొయిన్.

లవు.—నాయనా, చండాంశుఁడు నడిమింటికి వచ్చి ఫాలదేశముం గాల్చుచున్నాఁడు. కావున ఇట ఈ వద్దిక్రింద నాయన ఇంచుకసేపు కూర్చుండుఁగాక.

రాము.—వత్సా, నీకిష్టమైనట్లు. [అంగలను పరిక్రమించి కూర్చుంగురు.

రాము.—[స్వగతము]

ఆ. బళిర! ప్రశ్రయంబుఁ జాటించు వహిలోన
నడక, నిలుక, యాసనంబు మొదలు
భావములు వచించుఁ బరఁగు సామ్రాజ్యంబుఁ
గుశునికి లవునికి నకుంఠితముగ. ౧౬

తే. సహజలక్ష్మీ విలాసముల్ చగురు గొల్పుఁ
బ్రతికల మనోరమంబు లౌ పద్మములను,
అమలినం బగుమణిని సాంశులనలె,
విరియు నక్షత్రమును దేనెటిందులనలె. ౧౭

ఈ బాలురయందు మెండుగా రఘువంశ్యుల పోలికల నాయన గాంచుచున్నాను.

తే. యువకపోతంపు మెడఁబోలు నొసలు కన్ను,
మూఁపు లెనసెడి నాఁబోతు మూఁపురమును,
సప్రసాద మృగేంద్ర నిశ్చలము దృష్టి,
స్వరము మంగళ మురజమాంసల కలంబు. ౧౮

[నిపుణముగా పరికించి] అహో ఈ యాకారము నన్నుఁ బోలుట మాత్రమేగాక,

చ. కనఁబడుచున్న వీశిశుయుగంబున నైపుణమీఱఁ జూచినన్
జనకజఁబోలు చందములు సైతము జానుగ నద్ది యద్దియున్;
కనులకు వెండి కానఁబడు క్రైవడి నున్నది వీరిమోములన్
ఘనశతపత్త్రలక్ష్మికి నికాయ్యము ప్రేయసియాస్య మద్దిరా! ౧౯

ఆ. శుక్తిజాచ్ఛదంత శోచిర్న నోజ్జ్వమీ
పెదవి ముద్ర యదియె, పీను లవియె;
నేత్రయుగళి రక్తనీలంబ మైనను,
సుభగతాగుణంపు జోక యదియె. ౨౦

ఇదే వాల్మీకి నివసించు నాశ్రమము. ఇటనేగదా దేవి విడువఁబడినది. శిశువుల యాకృతియు నిది. మఱి అస్త్రములు స్వతః ప్రకాశములు. అనుంది యేదికలదో, దానిని విమర్శించెదను. అప్పుడు చిత్రదర్శనము నా చేసిన యస్త్రాభ్యనుజ్ఞానము నెఱవేఱెనదా? సంప్రదాయము లేక అస్త్రములు కలుగు ననిని వినమైతిమి. ఈసుఖాతిశయమో సందేహములో తేలిపోవుచున్న నా యాత్మను మ్లింపచున్నది. దేవేరి గర్భభారము రెండుగా నెలకొని యుండుటను నేను పలుమాఱు కనియుంటిని [సబాష్పము]

చ. పరిచితి యాక్రాంది నెఱఁ బండిన ప్రేముడి నేకతంబునన్
సరళత విశ్వసించియును సాజపునాన జడేఘలం గనన్,
గరమున గర్భముం దడవి కంటఁ గళన్ గవ లంచు నేన మున్,
సవిని వెన్క నెన్ని దినసంబులకో ప్రియ తాను గన్గొనన్.

[ఏడ్చి] మఱి, వీరి దుదుగునా ఏదేవి యుపాయము చేత?

లవు.—నాయనా! ఏదేమి!

తే. భువనమంగళ మైనమీ మోము దేమి
బాష్పవర్షంబుచేతను బాత్ర మయ్యె
తుహిన జాలంబుచేతను దోఁగినట్టి
పుండరీకంబునం గ్రాలు నిండుసిరికి. ౨౧

కుశ.—ఓయి తాత,

ఉ. ఏయది గాదు దుఃఖము మహీసుత లేమిని రామమూర్తికిన్?
శ్రేయసి నష్టయైన నటవీమయమే గద సర్వలోకముల్.
నేయము దట్టి. దీవిరహనీరధికిన్ దరి గానరాదు, రా
మాయణకావ్యపుం బఠితి నయ్యెను నీవిటు ప్రశ్న చేసెదే! ౨౩

రాము.—[స్వగతము] ఆహో, ఆలాపము కటష్ఠముగా నున్నది. ఇంక ప్రశ్నలడుగ. పోదు డెందమా? ఏల యిట్లు ఆకస్మికముగా చాపలమెత్తి పరుగులు వాఱితివి! లోని దుఃఖమును బయటికి పిగుల్చుకొన్నవాఁడనై శిశుజనము సైతము కనికరించునట్లయితిని. కాని యీ భావమును దాఁగురించెదను. [ప్రకాశము] బాలురారా, రామాయణ మని వింగుము, ప్రాచేతస భగవంతుని సరస్వతీనిష్యంద మంట, సూర్యవంశప్రశస్తి యంట; అందు ఏమేమి యిందుక విం గుతూహలపడుచున్నాను.

కుశు.—ఆ గ్రంథము అంతయు మేము నర్లించితిమి. ఇప్పుడు తటాలున జ్ఞప్తికి వచ్చినవి యీ రెండు పద్యములు బాలచరితంపుఁ గడపటి యధ్యాయములోనివి.

రాము.—ఔన్నా, చదివుము.

కుశు.—

తే. మొదలనే ప్రియ యయ్యె రామునకు సీత
తండ్రి యంగీకరించిన దార యగుట;
అట్టి యాప్రేమ వర్ధిల్లె నామె చేసె
గుణగణముచేత మఱి రూపగుణముచేత. ౨౪

తే. రాముఁడును సీత కాప్రకారింపఁగాను
ప్రాణములకన్నఁ బ్రియుఁడుగాఁ బరిఢవిల్లె;
మానసము మాత్రమే యెందుఁ దా నెఱుంగు
నొండొరుల మీఁదఁ గల ప్రీతియోజనంబు. ౨౫

రాము.—[స్వగతము] ఇది అతి దారుణముగా హృదయ మర్మమున ఉద్ఘాతము చేయుచున్నది! హా దేవీ! ఇట్లే సదా అప్పుడు జరిగినది. ఆహో తుదిలేని విపర్యాస పరంపరచే విప్రలంభాంతములుగా నున్నవి యీ సంసార వృత్తాంతములు!

చ. నిరతిశయంపు నమ్మకపు నిర్భరహార్దము దేది? నా పర
స్పరయతనంబు లేది? రససంభృత కౌతుకకృత్య లేదనో?
హరుసమునందుఁ గుందున హృదైక్యము దేది? నమైనను బరి
స్ఫురణము సేయుఁ గాని, యుడివో దిది పాపపుఁబ్రాణ మక్కటా!

అయ్యో! కష్టముగా నున్నదే!

క. నాకుఁ బ్రియాగుణ సాహ
స్రైకో న్మీలనముచేత నతిపేశలమై
యేకాలము దుస్స్మరమో
యాకాలమె సంస్మరింప నైతిని హా! హా! ౨౭

ఉ. అత్తఱి సించుకించుక మృగాక్షిచనుంగవ యంకురించి యు
ద్వృత్తత కంగవించు చభివిస్తృతి యించుకఁ జెంది కై పిడన్;
చిత్తభవుండు ప్రాయమును స్నేహము భావము నంద గాంచి వే
యెత్తులు డెందమందును మెయిన్ మఱి గోలతనంబు మేకొనన్.

కుశు.—ఇది యొకటి మందాకిని చిత్రకూట వనవిహారమందు సీతాదేవింగూర్చి రఘునాథుని పద్యము:—

క. నీకై విన్యస్తముబలె
నీకొఱలెడి తాళిపట్ట మెదురం గనుమా;
యీ కేసర మందుపయిన్
వికునఁ బూఁబిండుచేఁ బ్రస్పష్టంబుబలెన్. ౨౯

రామ.—[సలజ్జాస్మిత స్నేహకరుణముగా] శిశుజనులు విక్రమ చేలలు, అందులోను ఆశ్చర్యచరులు నాటకులు: హా దేవి! ఆ తావున, ఆ సమయంపు స్వైరవిహారాతి ప్రసంగ సాక్షులను స్మరింతువా? కట్టాకట్టా!

మ. మనమం దెంతు శ్రమాంబు శీతలితముల్ మందాకినీ మంద పా
వనపోతాలు ళితాలకాకులిత భాస్వత్ఫాల చంద్రద్యుతిన్
వినిన్యస్తాగ్నిశిఖాంక నైజసుషమా విద్యోతి గండంబు నే
న నలంకార మనోరమ శ్రుతివిభా ప్రాజ్యంబు నీవక్త్రముల్. 30

[స్తంభితునివలె నుండి సకరుణము] అహో ఏమి యిది!

ఉ. ఆకృతి భావనావళి సుహృద్ధృ సృజించి ఘటించె మ్రోల నాఁ
బైకొని యూఱడించుఁ దివంబాసియు నాప్తజనం బవారణన్;
లోకము పెన్ శ్మశాన మగు లోనివికల్పము శాంతిఁ బొందినన్,
శాకము నొందుచుండుబలె స్వాంతము వెన్కఁదుసాగ్నిరాశిలోన్.

[నేపథ్యమున]

చ. బుడుతల కయ్య మంచు వెఱఁ బొక్కి వసిష్ఠుఁడుఁ బుట్టఁబుట్టువుల్
బడి జనకుండుఁ బంక్తిరథుపట్టపుదేవు లరుంధతీయుతల్
తడవు గమించి యాశ్రమము దవ్వగుటన్ జర మేనిఁ గ్రుంచుటన్
వడి గొనుచున్ శ్రమార్తులయి వ్రాలుచు వచ్చుచు నున్నవా రదే.

రాము.—ఏమీ! భగవంతులు అరుంధతీ వసిష్ఠులును అమ్మయు జనకుఁడును ఇటనే యున్నారా? కట్టా! ఎట్లు వీరిని జూతును! [సకరుణముగా చూచి] అహహా! నాయన జనకుఁడు కూడ ఇటకే వచ్చినాఁ డని పిడుగుదెబ్బ తింటిని మందభాగ్యుఁడను.

ఉ. వియ్యము దొడ్డ దంచుఁ గను వెట్ట వసిష్ఠముఖుల్ ప్రహృష్టులై
యయ్య లపత్య యాతిక మహాంబునఁ గూడినరీతిఁ గాంచియున్
ఇ య్యతిఘోరదుఃఖమున నిస్పృశుఁ గాంచుచుఁ దాతమిత్త్రునిన్
వ్రయ్యన వేయిగా! సరియె! రాముని కెయ్యది దుష్కరం బగున్.

[నేపథ్యమున]

కటకటా!

క. అనుభావ మాత్రముగ సిరి
యునికి గొనిన రాముఁ డల్లు లుద్ధవిడిఁ గనుం
గొని మును కని యెఱిఁగి జన
కునిబోధన నెఱిఁగి మూర్ఛఁ గూలిరి పెలుచన్. ౩౪

రాము.—హా నాయనా జనకుఁడా! హా తల్లులారా!

క. జనకులకు రఘువులకును
బనితం బెది కృత్స్న గోత్రమంగళముగ నం
దును సైత మకరుణుఁడనై బా
పిని నగు నామీఁదఁ గురుణ పృథ నుండి మీకున్. ౩౫

ఇద పోయి సంభావించెదను. [అని లేచును.

కుశలవులు.—నాయన ఇటు ఇటు.

[సకరుణముగా పరిక్రమించి అందఱు నిష్క్రమింతురు.

కుమారప్రత్యభిజ్ఞానము
షష్ఠాంకము సమాప్తము.

సప్తమాంకము.

[అంతట లక్ష్మణుఁడు ప్రవేశించును]

లక్ష్మణుఁడు.—ఓహోయి! నేఁడు భగవంతుఁడు వాల్మీకి బ్రహ్మ క్షత్త్ర పౌర జానపద సమేత మయిన ప్రజలను మమ్ముం గూడఁ బిలిచి సకల మైన దేవాసుర తిర్యగురగనాయక సంయుక్తముగా జంగమమును స్థావరమును గు భూతగ్రామమును తన ప్రభావముచేత ఒక్కెడ సమకూర్చినాఁడు. నన్నును అన్నగారు ఆజ్ఞాపించినారు: "వత్సా, లక్ష్మణా, భగవంతుఁడు వాల్మీకి తనకృతిని అచ్చరలు ఆడఁగాఁ జూచుటకు మనలను ఆహ్వానము చేసినాఁడు. కావున భాగీరథీ తీరమున నొక మనోజ్ఞ స్థానమున నీవు సమాజ సన్నివేశము కావింపవలసినది." అని. నేనును పర్యాప్తమర్త్య రూప మయిన భూతగ్రామమును తగిన తావులం గూర్చుండఁ బెట్టితిని. మఱి వీఁడుగో:—

తే. అధివసించియుఁ బ్రాజ్యరాజ్యాశ్రమమును
దాపసేంద్రుల కష్టవ్రతమును బూని
వామలూరుజ మౌనిపై భక్తిచేత
నన్న యిచటికె యరుదెంచుచున్నవాఁడు. ౧

[అంతట రాముఁడు ప్రవేశించును]

రాముఁడు.—వత్సా, లక్ష్మణా, రంగప్రాశ్నికులు వచ్చియున్నారా?

లక్ష్మ.—వచ్చియున్నారు.

రాము.—ఈ బాలుర నిరువురను చంద్రకేతువుతో సమాన మయిన స్థాన మర్యాదను పొందింపవలసినది.

లక్ష్మ.—ప్రభు స్నేహంబుఁ దార్కొనుటచేత అట్లె కావించితిని. ఇదిగో మఱి రాజాసనము వలుపఁబడి యున్నది. ఆర్యుఁడు కూర్చుండుఁగాక.

[రాముఁడు కూర్చుండును.

లక్ష్మ.—ఓహోయి, ఆరంభింపుఁడు.

సూత్రధారుఁడు—[ప్రవేశించి] భగవంతుఁడు భూతార్థము చెప్పువాఁడు ప్రాచేతసుఁడు సజంగమస్థావరము జగత్తును ఆజ్ఞాపించుచున్నాఁడు:—"మేము ఆర్షంబగు నేత్రముతోఁ జూచి పావనంబును కరుణాద్భుత రసంబునుగా నీప్రబంధమును నిబంధించితిమో, దానిని కార్య గౌరవముచేత హెచ్చరికతో పరికింపుఁడు." అని.

రాము.—ఇట్లు చెప్పుట యైనది; ఏమన,—"మహర్షులు ధర్మములను సాక్షాత్కరించినవారు. అనృతసారములును పరోరజసములును అయిన తత్ప్రజ్ఞానములు ఎటను భంగ మొందవు. కావున వానియందు శంక నహింపఁగూడదు." అని.

[నేపథ్యమున]

హా ఆర్యపుత్త్రుఁడా! హా కుమార లక్ష్మణుఁడా! ఏకాకినిని మందభాగ్యను, దిక్కులేనిదానిని, అడవిలో నొప్పులుపడుచున్న నన్ను ఈ కూరలు ఘాతుక జంతువులు మెసవం జూచుచున్నవి. ఇదె నేను ఓపలేక భాగీరథిలో నన్ను వైచికొనుచున్నాను.

లక్ష్మ.—[ఆత్మగతము] కట్టా! ఇదేదో నాఁటియొకటి యైనది!

సూత్ర.—

తే. దేవి వైశ్వంభరేయి సాధ్వీమతల్లి
రాజు విడిపింపఁగా మహారణ్యమందుఁ,
బ్రసవవేదన పెల్లి సంప్రాప్తమగుడు,
వైచికొనెఁ దన్ను గంగాభవానియందు. ౨

[అని నిష్క్రమించును.

రాము.—[సావేగము] హా దేవి! హా దేవి! క్షణము వేవుము.

లక్ష్మ.—ఆర్యా, నాటక మిది.

రాము.—హా దేవి! దండకారణ్యవాస ప్రియసఖి! రామునివలన నీకు ఈ దైవ దుర్విపాకము!

లక్ష్మ.—ఆర్యా, సమాశ్వసిల్లుము, ప్రబంధార్థమును అవధరింపుము.

రాము.—ఇదె సన్నద్ధుఁడను, వజ్రమయుఁడను.

[అంతట ఒడిలో ఒక్కొక్క దారకుని నుంచుకొన్నవారై పృథ్వీభాగీరథులు పట్టుకొనఁగా సీత ప్రవేశించును.]

రాము.—వత్సా, లక్ష్మణుఁడా! అదుగిదె దారకని చిమ్మచీకటిలో పడిపోవుచున్నాను. నన్ను పట్టుకొమ్ము.

పృథ్వీ భాగీరథులు.—

తే. ఊఱడిల్లుము కల్యాణి యూఱడిల్లు,
నీదె పున్నెంబు; వైదేహి నీదె శివము;
నీరిలోపలఁ గంటి వోనీరజాక్షి,
క్రమ్మ తేజుల రఘువంశకరులఁ గవల. 3

సీత.—[సమాశ్వసించి] ఆహా! ఇరువుర దారకులను కంటిని! హా! ఆర్యపుత్త్రుఁడా! [అని మూర్ఛిల్లును.

లక్ష్మ.—[పాదములలోఁ బడి] ఆర్యా, సంతోషము, వర్ధిల్లుచున్నాము, రఘువంశమునకు శుభ సంతానము మొలచినది. [చూచి] హా! హా! ఏమి! బాష్పము వెల్లిగొని ఆర్యుఁడు ఓపలేక మూర్ఛిల్లినాఁడు. [అని వీచును.

దేవత లిరువురు.—వత్సే, ఊఱడిల్లు మూఱడిల్లుము

సీత.—[ఊఱడిల్లి] భగవతులారా, మీ రెవరు?

పృథ్వి.—ఈమె నీ శ్వశురకులదేవత భాగీరథి.

సీత.—భగవతి, నీకు మ్రొక్కెదను.

భాగీ.—చారిత్రమునకు తగిన కల్యాణ సంపదను పొందుము.

లక్ష్మ.—అనుగ్రహింపఁబడితిమి.

భాగీ.—ఈమె నీతల్లి విశ్వంభర.

సీత.—హా అమ్మా, ఇట్టిదానినిగా నన్నుఁ నీవు చూచితివి!

పృథ్వి.—రావే పుత్త్రీ.

[అని ఒండొరుల కౌఁగిలించుకొని మూర్ఛిల్లుదురు.

లక్ష్మ.—ఆహా! ఆర్యను గంగాపృథ్వులు అనుగ్రహించినారు.

రాము.—[చూచి] ఇది కరుణాంతరముగాఁ గదా ఉన్నది.

భాగీ.—విశ్వంభరకూడ వ్యథ నొందుచున్నదఁట; జయించినది యపత్యవాత్సల్యము. అట్లు గాదు; చేతనగలవారి కెల్ల నిది యొక సంసార తంతువు, మోహంపు ముడిలోనిది; ఎప్పటికిని త్రెవ్వక హృదయమునందుండునట్టిది. వత్సే వైదేహీ, భూతధాత్రి, ఊఱడిల్లుఁడు, ఊఱడిల్లుఁడు.

పృథ్వి.—[ఆశ్వసిల్లి] సీతను గని యూఱడిల్లుట యెట్లు?

తే. రక్కసునియొక్కఁ జెఱ మున్ను యొక్కటియును,
ద్యాగము సుదుస్సహంబు రెండవది యిదియు—

భాగీ.—

దైవము పచేళిమంబయి దఱియ దాని
ద్వారములు మూయఁ దరమె యే ప్రాణికైన? ౮

పృథ్వి.—భాగీరథి, సరిగా చెప్పితివి, కాని ఇది రామభద్రునికి యుక్తమా?

తే. బాల్యమునఁ దాను బాలుండు పట్టినట్టి
పాణి నాతండు గొనఁడు ప్రమాణముగను,
నన్నుఁ గొనఁడు జనకునిఁ గొనండు వహ్నిఁ
గొనఁ, డనుస్మృతిఁ గొనఁడు, సంతతిని గొనండు. ౯

సీత.—హా! ఆర్యపుత్రుని స్మరింపనైతిని.

పృథ్వి.—సీ! నీ కార్యపుత్రుఁ డేవఁడు!

సీత.—[సలజ్జాస్రము] పోనీ, అమ్మ చెప్పినట్లే.

రాము.—అమ్మా! పృథ్వీ, ఇట్టివాఁడ నైతిని.

భాగీ.—భగవతీ, వసుంధరా, క్షమింపుము. సంసారమునకు దేహమువుగదా. మఱి, యెఱుఁగనిదానివలె అల్లునిపై కోపించెదవేమి?

శా. స్త్రీయం దల్లెను ఘోరదుర్యశము; లంకాద్వీపమం దగ్నిచే
భూయిష్ఠస్తుత మా విశుద్ధి నెటు సమ్మంగా మానుషుం డిందులన్?
ఈ యుర్వీప్రజఁ గొల్చుచో కులధనం బిక్ష్వాకువంశ్యాళికా,
నీయిక్కట్టునఁ జిక్కి ఘూర్ణిలెనుఁడు తా నిం కేమి సేయుం గటా. ౬

లక్ష్మి.—దేవతలు అవ్యాహతమయిన సర్వభూతహృదయజ్ఞానము కలవారు గదా. అందులోను భాగీరథిమాట చెప్పవలయునా? కావునఁ అమ్మా నీ కిదె నానమస్కారము.

రాము.—అమ్మా, నీవు భగీరథ వంశంబునందలి నీప్రసాదమును నెఱవేర్చితివి.

పృథ్వి.—నిత్యము మీకు ప్రసన్నురాలను. అయిననా పట్టికిఁ గలిగిన శోకావేగము వచ్చి. రాకలోనే నాకు గన్పట్టుచున్నది. ఎఱుఁగనిదానను గాను రామభద్రుఁ డీ సీతయందుఁ గల స్నేహమును.

ఆ. దైవవశమున నతఁడు దయితను విడనాడి
యెరియుచున్నయట్టి యొడఁదతోడ
బ్రదికి యున్నవాఁడు ప్రజల పుణ్యమునను
సకల జగదతీత సత్త్వమునను. ౭

రాము.—గురువులు గర్భరూపులయందు కరుణాపరతంతులు సుమా.

సీత.—[ఏడ్చుచు, కృతాంజలియై] అమ్మా నన్ను నీ యంగములందు విలయ మొందింపుము.

రాము.—మఱి యేమి చెప్పనున్నది?

భాగీ.—శాంతము, విలయ మొందక వేయియేండ్లు ఉండుము.

పృథ్వి.—నీ పుత్రులను నీవు చూడుకొనవలయును.

సీత.—అనాథ నైతిని, ఇఁక నవి యేల?

రాము.—హృదయమా, వజ్రమవు సుమా.

భాగీ.—ఏమి! సనాథవే నీవు, అనాథ వెట్లు?

సీత.—మందభాగినికి నాకు సనాథత్వ మెక్కడిది?

భాగీ.—

క. లోకైక మంగళంబును
నీకరణిని నిన్ను నీవ యెగ్గింతేలా;
మాకు సయితము పవిత్రత
నీకూటమిచేత హెచ్చె నిరుపమ సాధ్వీ. ౮

లక్ష్మ.—ఆర్యా, వినుము.

రాము.—లోకము వినునుగాక.

[నేపథ్యముః కోలాహలము.]

రాము.—ఇది ఏదో అద్భుతతరము.

సీత.—ఏమి యిది! అంతరిక్షమెల్ల ప్రజ్వరించుచున్నది!

పృ. భా.—ఆహా తెలిసినది.

తే. క్రమముగఁ గృశాశ్వ కౌశిక రాము లనుచు
గురుపరంపర వేనికిఁ గుదురుకొనియె,
నవియె యావిర్భవించుచున్నవి మునమునఁ
గైదువులు మొత్తముగ జృంభకములతోడ. ౯

[నేపథ్యమున]

తే. వందనము నీకు నోదేవి, వసుధపుత్త్రి,
గతిసుమీ మాకు నీ పుత్త్రకద్వయంబు;
అట్లు గాదె రఘూద్వహుం డానతిచ్చెఁ
జిత్రదర్శనవేళ నీచిత్త మలర? ౧౦

సీత.—సంతోషము, అస్త్రదేవతలు స్ఫురించుచున్నారు

లక్ష్మ.—ఆర్యా, నీవు చెప్పి యుంటివి "తప్పక నీప్రసూతిని ఇవి భజంచును" అని.

పృ. భా.—

క. పరమాస్త్రములారా! జో
హారు! మీచేపట్టుచేఁ గృతార్థలము కదుఁ;
ఇరువుర నిసుఁగులఁ గూడుఁడు
పరిభావన సేసినంత; భద్రము మీకుఁ. ౧౧

రాము.—

తే. కుందుఁదరఁగలు విస్మయానందఘనుల
కూడలిం బడి సడలి యాకులత నెనసి,
అట్టి దిట్టిది యని పల్కనలవి గాని
యొక దశావిశేషమును నా కొసఁగె నిపుడు. ౧౨

పృ. భా.—పట్టీ సంతోషింపుము. నీపుత్రకు లిప్పుడు రామభద్రతుల్యులైనారు.

సీత.—భగవతులారా, వీరి కిపుడు క్షత్త్రియోచితకర్మ నెవరు చేయుదురు?

రాము.—

తే. అల వసిష్ఠర్షి పాలింప నలరునట్టి
రఘువులకుఁ దానె వంశవర్ధన ధురీణ
సీతయును నక్కటక్కటా శిశులకొఱకు
గానకున్నది సంస్కర్త్రిఁ; గనుదు నెట్లు! ౧౩

భాగీ.—పుత్త్రి, ఆ చింత నీకేల? ఈ నిసుఁగులను పాలు విడిచిన తర్వాత వాల్మీకి భగవంతునికి అప్పగించెదము. ఆయన వీరికి క్షత్త్రకృత్యముం గావించును.

తే. అమ్మ సీత, వసిష్ఠుండు నాంగిరసుఁడు
నెట్లొ, ప్రాచేతసుండును నట్లె చూనె,
జనకులయు రఘువులయును సంతతులకుఁ
దాన రెండిటికిని గురూత్తంసుఁ డగును. ౧౪

రాము.—భగవతి చక్కఁగా ఆలోచించినది.

లక్ష్మ.—ఆర్య, నిజముగా విన్నవించెద, ఆయాయుపాయములచేత ఈ శిశువులు కుశలవు లని యూహించెదను.—ఎట్లన—

క. వీరలు జనిసిద్ధాస్త్రులు,
చేరినవా రిరువురును బ్రచేతసుపుత్త్రుల్;
నీరూపమె గలవీరలు
బారావర్షముల వయసు పరఁగెడువారల్. ౧౫

రాము.—ఈ బాలురే వారని నేనును తేలిపోవుచున్న హృదయముతో మోహ మొందుచున్నాను.

పృథ్వి.—రావే పట్టీ, పాతాళమును పవిత్రము గావింపుము.

రాము.—హా ప్రియా, లోకాంతరమున కేఁగితివే!

సీత.—అమ్మా, నన్ను నీయవయవములయందు విలయమొందింపుము. ఇట్టి యీ జీవలోక పరివర్తమును అనుభవింప సమర్థను గాను.

రాము.—ఏ ముత్తరము చెప్పునో!

పృథ్వి.—స్తన్యమును వీడువఱకు నానియోగంబున పుత్త్రకులను కాచుకొనుము. అవల నీయిచ్చచొప్పునం గావింపుము.

భాగీ.—అది సరి! [గంగా పృథ్వీ సీతలు నిష్క్రమింతురు.

రాము.—ఏమి? వైదేహి విలయమే సమకూడినది! హా దేవి! దండకారణ్యవాస ప్రియసఖి! హా చారిత్రదేవతా! లోకాంతరమును దగరితివి! [మూర్ఛిల్లును.

లక్ష్మ.—భగవంతుఁడా, వాల్మీకి. కావుకావుము. ఇదియా నీకావ్యార్థము!

[నేపథ్యమున]

వాదిత్రమును తొలఁగింపుఁడు. లోకులారా! జంగమస్థావర సమేతులు ప్రాణధారులు మర్త్యామర్త్యులు, గాంచుఁడు వాల్మీకి భగవంతునిచేత అనుజ్ఞాతమయిన పవిత్రాద్భుతమును!

లక్ష్మ.—[చూచి]

తే. మథనమునఁబోలె గాంగ మంభంబు కలఁగెఁ,
బ్రహ్మ దేవర్షి సంబాధ్య నాకసంబు;
అచ్చెరువు! లేచె నార్య తోయంబునుండి
ద్వ్యనదీదేవి భూదేవి తోడఁగాఁగ. ౧౬

[నేపథ్యమున]

క. లోకార్చ్యశ్రీ, యో మనుగంధతే,
మాకుం గూర్పుము పృథివికి మందాకినికిన్;
సీకరమున నిడితి మిదే
నీకోడలి సీతఁ బుణ్యనిరతన్ సాధ్విన్. ౧౭

లక్ష్మ.—ఆశ్చర్య మాశ్చర్యము! ఆర్య చూడుచూడు. [చూచి] కట్టా, ఇంకను ఆర్యుఁడు మూర్ఛఁదేరఁడు. [అంతట అరుంధతియు సీతయుఁ బ్రవేశింతురు.

అరుంధతి.—

తే. త్వర వహింపుము! నాపట్టి త్వర వహింపు!
విడుము శాలీనతను సీత, వేగ లెమ్ము.
లెమ్ము బ్రతికింపు నాపట్టి రామభద్రుఁ,
బ్రియతమస్పర్శమైన నీశయముచేత. ౧౮

సీత.—[సంభ్రమంబునఁ దఱిసి రామునిఁ దాఁకుచు] ఆర్యపుత్త్రుఁడు సమాశ్వ సిల్లును గాక.

రాము.—[సమాశ్వసిల్లి, సానందము] ఓహో! ఏమి యిది! [చూచి హర్షాద్భుతములతో] అహో సలజ్జ దేవి! అమ్మ అరుంధతి, ఋశ్యశృంగ శాంతా సమేతులు గురువు లందఱును!

అరుం.—బాలకా, ఈమె భగీరథ గృహదేవత ప్రసన్నురాలు గంగా భగవతి.

[నేపథ్యమున]

జగత్పతీ రామభద్రుఁడా, చిత్ర దర్శనమందు నన్నుఁగూర్చి నీ పలికిన యీ పలుకును స్మరింపుము—ఏమనఁగా "అట్టి నీవు అమ్మా కోడలియందు అరుంధతియుం బోలె మేలు తలంచుదానవు కమ్ము" అని. అంగులను నేను ఋణము తీర్చుకొంటిని.

అరుం.—ఈమె నీయత్తగారు భగవతి వసుంధర.

[నేపథ్యమున]

మున్ను పత్నిను పరిత్యజించునప్పుడు ఆయుష్మంతుఁడు చెప్పియుండెను—ఏమన "భగవతి వసుంధరా, శ్లాఘ్యను నీ కూఁతును కాపాడుము జానకిని" అని. ప్రభు వయిన బాలుని యీ మాటను జరిపితిని.

రాము.—ఎట్లిది! మహాపరాధము కావించిన వానిని నన్ను భగవతు లిరువురును కనికరించినారు! [ప్రణమిల్లును.

అరుం.—ఓహోయి పౌరజానపదులారా, ఈమె యిట్లు జాహ్నవీ వసుంధరా భగవతులచేత స్తుతయై నా చేతియందు అటఁగా అరుంధతిచేతియందు సమర్పిత యైనది. పూర్వమే అగ్ని దేవుఁడు పుణ్య చారిత్రమును నిర్ణయించిన యీమెను బ్రహ్మాది దేవతలు స్తుతించిరి. అట్టి యీమెను సూర్యవంశపుం గోడలిని దేవయజనసంభవను సీతను రాముఁడు వెండియుఁ గ్రహించుటకు మీర లే మనియెదరు?

లక్ష్మ.—ఇట్లు ఆర్య అరంజోతి తెలివి చెప్పఁగానే ప్రజలును సకలమయిన భూతగ్రామంబును ఆర్యను సీతను నమస్కరించుచున్నారు; లోకపాలురును సప్తర్షులును విరుల వానలతో పూజించుచున్నారు.

అరుం.—జగత్పతీ రామభద్రుఁడా!

క. ప్రియను సహధర్మచారిణి
నియోజితను జేయవయ్య నియమంబు బడిన్
బయిఁడిప్రతికృతికిఁ బుణ్యా
శ్రయముం బ్రకృతిని దురంగ సవనమునందున్. ౧౯

సీత.—[స్వగతము] ఎట్లుండు నార్యపుత్త్రుఁడు సీతాదుఃఖమును కడిగివైచుటకు.

రాము.—భగవతి యాదేశించినట్లు.

లక్ష్మ.—కృతార్థుఁడ నైతిని.

సీత.—బ్రతికితిని.

లక్ష్మ.—ఆర్యా, నిర్లజ్జుఁడను లక్ష్మణుఁడను ప్రణమిల్లుచున్నాను.

సీత.—బాలుఁడా, ఇట్టివాఁడవుగా చిరకాలము జీవింపుము.

అరుం.—భగవంతులారా, వాల్మీకీ, సీతిని కుశలవులను సీతాగర్భసంభవులను రామభద్ర పుత్త్రులను ఉపనేతులం జేయుము. [నిష్క్రమించును

రామ లక్ష్మణులు.—సంతోషము, అట్లే ఇది.

సీత.—[సబాష్పాకూతము] ఏరీ నా పుత్త్రకులు?

[అంతట వాల్మీకియు కుశలవులును ప్రవేశింతురు.]

వాల్మీకి.—శిశువులారా, కుశలవులారా, ఈయన రఘుపతి, మీ నాయన; ఈయన లక్ష్మణుఁడు మీ చిన్ననాయన; ఈమె సీతాదేవి మీయమ్మ. ఈయన రాజర్షి జనకుఁడు మీ మాతామహుఁడు.

సీత.—[సహర్ష కరుణాద్భుతముగా చూచి] ఏమి నాయనయా!

కుశలవులు.—హా! నాయనా! హా! అమ్మా! హా! మాతామహా!

రాము.—[సహర్షము ఆలింగించి] ఓయి నిసుఁగులారా, పుణ్యాన దొరకితిరి.

సీత.—రా పట్టీ కుశా, రా పట్టీ లవా; ఇరువురు నొక్కుమ్మడి నన్ను జన్మాంతరగతను చిరము కౌఁగిలింపుఁడు.

కుశలవులు.—[అట్లు చేసి] ధన్యుల మైతిమి.

సీత.—భగవానుఁడా, ప్రణమిల్లుచున్నాను.

వాల్మీ.—పట్టీ, ఇట్టి దానవే చిర ముండుము.

సీత.—అహో! నాయన, కులగురువు ఆర్యాజనము సభర్తృక శాంతాదేవి లక్ష్మణునితోడ సుప్రసన్నులు ఆర్యపుత్త్రులవారు, కుశ లవులును గూడ కనఁబడుచున్నారు! ఈ యానందముచేత పరవశ నగుచున్నాను.

[నేపథ్యమున కలకలము.]

వాల్మీ.—[లేచి చూచి] లవణుని ఉన్మూలించి మధురానాథుఁడు వచ్చినాఁడు.

లక్ష్మ.—కల్యాణములు సానుబంధములు.

రాము.—ఇదంతయు అనుభవించుచునే నమ్మకున్నాను. అటు గాదు, ఇదే అభ్యుదయముల స్వభావము.

వాల్మీ.—రామభద్రుఁడా, నీ కింకను ఏమి ప్రియమును గావింతును?

రాము.—ఇంతకన్నను బ్రియ మొకటి యుండునా? అయిన నిది యగుఁగాక.

శా. గంగాలక్ష్ములు వోలె నీకథ జగత్కల్యాణమై కాంతమై,
త్రుంగం జేసి యఘంబు శ్రేయములసందోహంబుఁ బొందించుతన్;
రంగత్ప్రజ్ఞక వాక్చతుర్ముఖ కవిప్రష్ఠోక్తి నీసత్కృతిన్
రంగంబందు బుధవ్రజం బభినయారాద్ధన్ విభావించుతన్. ౨౧

[అందఱు నిష్క్రమింతురు.

సమ్మేళనమను సప్తమాంకము సమాప్తము.

ఉత్తర రామచరిత్ర నాటకము

సమాప్తము.

పద్యసూచిక

పద్యము.	పుట.
అంతటఁజే	68
అకటసీత	14
అజితమూ	68
అట్లనంగ	16
అడ్డముగ	42
అతిశయిత	62
అత్తజేనిఁచు	82
అధివసించి	84
అనియత	50
అనుదినమె	37
అనుభావ	83
అపుడుప్రియ	10
అమృతరూ	79
అమృతమయ	43
అమ్మసీత	89
అరిదిగ	53
అర్థముల	4
అర్మిలినిగాని	4
అలఁతికిన్క	62
అలఁతుల్	7
అలవసిష్ఠశ్రీ	89
అలవసిష్ఠుండు	1
అనునిముఖంబు	4
అవనియమర	47
అశ్వమిదె	60
అసురాధీశ	45
అహహాయీ	11
ఆకృతిభావ	62
ఆతతపద్ధ	65
ఆదినమున్	9
ఆనందంబిడు	2
ఆమహాపుర	73
ఆయనదొడ్డ	53
ఆయెనుమున్న	51
ఆవృత్తంబిది	9
ఆశిఖరులిచె	25
ఆసడించుట	34
ఇట్టివారు	29
ఇతఁడెమీ	52
ఇతిహాసంబు	67
ఇదిసంగ్రామ	67
ఇనకులజ్యే	67
ఇరుదంపతు	37
ఇరుమైఁగంక	55
ఇరువురక	71
ఇవియపత్య	65
ఈకుహారంబు	25
ఈగఁడెవం	70
ఈదవ్వున	28
ఈప్రదేశంబు	18
ఈవనలుండు	50
ఈవనిమాకు	17
ఈవల్లిగృహ	42
ఈవిశసాశని	58
ఈవుమదీయ	39
ఈసకిలక్ష్మ	13
ఉందురుజ్యా	70
ఉందురేనట్టి	60
ఉష్ణమధుర	48
ఊఁటిల్లు	85
ఋషులువెత్తి	69
ఎందుమోదంబు	23
ఎక్కటివై	70
ఎక్కడనింట	26
ఎచటఁగపీ	44
ఎదను	16
ఎదిప్రియ	72
ఎదిమనోర	66
ఎదియొవనికి	26
ఎవఁడితం	77
ఏకార్యముచే	14
ఏదద్వైతము	13
ఏమునునీ	69
ఎయ్యదిగాదు	81
ఏవురైనను	54
ఏలయానదేవి	2
ఏసాధుశుద్ధ	14
ఐననుఁ	3
ఒంటిముని	62
ఒక్కొకకేల	9
ఒసఁగును	19
ఓనిషాద	19
ఓయికఠోర	40
ఓలవారూ	63
కౌనిదిమాల్య	11
కంటివెండియు	25
కట్టాలోకులు	5
కనఁబడు	80
కమరిడాల్	72
కళితమద	25

పద్యము.	పుట.
కలువదళం	38
కాంతతోడి	38
కానఁగుచున్న	24
కావవిరాము	59
కుందుఁదరఁగ	89
కుడికరమ	22
కైదువునెత్త	66
కోర్కులను	69
క్రమముగ	88
క్రిందనీడను	22
క్వణితకింకి	71
గంగాలక్ష్మలు	93
గిరికుంజేభ	62
గుంజన్నికుంజ	27
గూఢహేతువో	75
గొండిలులఁ	87
గోడుగుడుపు	15
గోదావరీవారి	27
ఘోరప్రక్రియ	50
చంద్రశేఖుండ	74
చకితసారంగ	40
చరణగతాధ్వ	8
చెలఁగుఁబ్రి	18
చిరమునకు	26
చెట్టులును	33
జనకరఘు	16
జనకులకు	88,6
జలమునివ్వరి	39
జన్మపరపూర్తి	5
జ్యారసన	61
జ్యోతియావిర్భ	54
డెందమునలీన	32
తనయగన్గి	2
తపముసేయు	21
తపములయు	65
తరులుఫల	39
తలకట్టుఁ	71
తిలకింపఁ	9
తృష్ణచేనీదు	47
తెలియదెందు	31
తేజుఁగలాఁడు	76
తేనియతావి	24
తొడిమకెడ	30
తొలుతనెయ్యు	53
త్రయ్యాత్మ	68
త్వరవహింపు	90
దీనిమహాశిరం	26
దురమువిని	61
దేవిపాడిషి	41
దేవియాగార	7
దేవివైశ్వంభ	85
దెసవళిత	87
ధరనీబాష్ప	10
నలువకుంబోతె	1
నవఘోరాభి	58
నాకుఁబ్రియా	82
నాయనగారు	7
నిజమువాక్కున	70
నిన్నమొన్నటి	67
నిన్నువిశ్వంభ	4
నిరతిశయు	81
నిర్వృతిస్నేహ	74
నిష్కూజితం	24
నీకైవిన్యస్తము	82
నీవలన	14
నీవలవంబవి	52
నీవుకృతాంతు	22
నీవుచీరిన	68
నృపచముల	76
నెలసువిభా	68
నేతికంటక	48
నేరనిముగుదా	15
న్యాయ్యమైన	67
పరమాస్త్రము	88
పరిచితియా	80
పలువిరక్త	73
పల్లవోప	44
పాయకక్షోభి	42
పాలిబ్రుస్విన	30
పాఱుదల	26
పిన్నతతి	15
పుత్త్రిలకు	8
పూచిపూవని	37
పూనికతోడ	41
పెండ్లిసమయ	12
పొమ్మకల్యాణి	33
ప్రియనుసహా	91
ప్రియుఁడవత్యం	64
ప్రావఁగలోక	74
బళిరప్రక్రియ	79
బాపురే	78
బాలయునల్లు	56
బాల్యమున	86
బుడుతల	83
బ్రహ్మహితము	76,6
భువనమంగళ	80
భూరమణుండ	53
మధనమున	90
మదకలమల్లికా	10
మనమందెంతు	82
మానఘనుల	59
మానసములోన	49
మానుషుల	51
ముందఱిలోల	31
మునుపుద్వాహ	44

పద్యము.	పుట.	పద్యము.	పుట.	పద్యము.	పుట.
మెఱుఁగిడిన	66	వియ్యము	83	సగరమఖాశ్వ	8
మొదలనే	81	విరిఁదమూనెత్తమ్మి	75	సరవినుపాయ	46
మోదకోకా	38	వీనిశకు	62	సరసేందీవర	55
మ్రోలనను	64	వీరలుజని	89	సరిపడదాఱు	41
మ్లానజీవిత	12	వెదకుదురెల్ల	23	సర్వవిధముల	2
యమునా	16	వెనుకన్దోఁక	59	సర్వాంగస్రుత	79
యురకపోత	79	వెలికిఁబ్రిదుల	28	సహజలక్ష్మి	79
రక్కసులయిక్క	86	వెల్లిదరుల	40	సిరికరణి	51
రమణమీతండ్రి	6	వేనవేలాంటి	64	సుఖమొ	12
రసమొకఁడె	47	వైరముగాంత	74	సురశిల్పి	72
రాముఁడును	81	వైవస్వతుని	77	స్నేహశిర	41
లోకార్చ్య	90	వ్రీలునుగాని	41	స్మేరలోకభది	36
లోకులకు	15	శశరక్షోద	29	స్వరువున	21
లోకైకముగ	88	శుక్తికాచ్ఛ	80	స్వేదరోమాంచ	44
వందనమునీకు	88	శ్రమభయ	12	హరిచందన	33
వరుసాప్త	54	శ్రీలెసంగ	4	హరువగు	36
వాసిగ	6	శ్యామస్నిగ్ధ	23	హాప్రాణేశ్వరి	46
వినయశిశుత్వ	56	సకియయిదె	20	హేతుశూన్య	36

The India Printing Works, Madras